A-000479

సంపుటము - II
నెం. 5

24 ఫిబ్రవరి, 1997,
సోమవారము.
(శక సం. 1918,
ఫాల్గుణం - 5)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

		పేజి నెం.
1.	సభా కార్యక్రమం:	369
	చిన్న ఫాతిమాపై అత్యాచారం, హత్య విషయమై వాయిదా తీర్మానం అనుమతించుట గురించి.	
2.	ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు	381
3.	ప్రకటన:	401
	చిన్న ఫాతిమాపై అత్యాచారం, హత్య గురించి.	
4.	సభా సమక్షములో పెట్టిన పత్రము :	404
	సభా కార్యక్రమ సలహా సమితి తీసుకున్న నిర్ణయాలపై నివేదిక.	
5.	ప్రభుత్వ బిల్లు :	404
	1997, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) (సవరణ) బిల్లు (ప్రతిపాదించడమైనది.)	
6.	జీరో అవర్	404

(తరువాయి మూడవ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము,
హైద్రాబాదునందు ముద్రించబడినది,
1997.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ యనమల రామకృష్ణుడు
ఉప సభాపతి	:	శ్రీ ఎన్.మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీమతి వై.సీతాదేవి
		శ్రీ జి.అప్పల సూర్యనారాయణ
		శ్రీమతి కె. ప్రతిభా భారతి
		శ్రీ కర్రా సుబ్బారెడ్డి
		శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్
		శ్రీ డి.రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	:	శ్రీ సి. వెంకటేశన్
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ బి.సుబ్బారావు
		శ్రీ ఎస్.డి.కమలాకర్
ఉప కార్యదర్శులు	:	శ్రీ బి.వి.శర్మ
		శ్రీ ఎమ్.హెచ్.కేశవరావు
		శ్రీ కె.తుల్జానందసింగ్
		శ్రీ అహమద్ అతావుల్లా
		శ్రీమతి టి. అంజనిబాయి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ టి.వి.సత్యనారాయణ
		శ్రీ కె.వి.డేవిడ్ జ్ఞానకవ్
		శ్రీ ఖాజా మొయినుద్దీన్
		శ్రీ ఆర్.భాస్కరన్
		శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి
		శ్రీ ఆర్. అంజయ్య
		శ్రీ సయ్యద్ అహమద్
		శ్రీ ఎస్.వి.రామిరెడ్డి
		శ్రీమతి వి. విజయకుమారి
		శ్రీమతి ఇందిరాగాంధి
		శ్రీ పి.కాశిరాజు
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ వి. లక్ష్మీనారాయణ

అధికార నివేదిక

(పదవ శాసనసభ)

(పదవ సమావేశము : పదవ రోజు)

సోమవారము, ఫిబ్రవరి 24, 1997

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది)

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

సభాకార్యక్రమం

చిన్న ఫాతిమాపై అత్యాచారం, హత్య విషయమై వాయిదా తీర్మానం అనుమతించుట గురించి.

శ్రీ పి.జనార్ధనరెడ్డి (ఖైరతబాద్):- సార్. మేము అడ్జర్నుమెంటు మోషను యివ్వడం జరిగింది. ఒక మైనర్ బాలికను హత్యచేయడం జరిగింది.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):- మైనరు బాలికను హత్య చేశారు సార్.

Sri Asaduddin Owaisi:- You please adjourne the House.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- ఒక మైనరు బాలికను మర్డరు చేశారు సార్. ఎడ్జర్నుమెంటు మోషను అలవ్ చేయండి.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అడ్జర్నుమెంటు మోషను అలవ్ చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముందు నన్ను చెప్పనివ్వండి. I have received one Adjournment Motion given notice by Sri P.Janardhan Reddy, Sri M.Kodanda Reddy, Sri D.Nagender, Sri M.Sashidhra Reddy, Sri Kanna Lakshmi Narayana, Sri E.Pratapa Reddy, Sri K.R.Suresh Reddy, Sri N.Varadarajulu Reddy, Sri Asaduddin Owaisi and Sri Mohd. Amanuallah Khan with regard to the Rape and Brutal Murder of Kumari Fathima on 22-2-1997 at Sabitha Apartments in Banjara Hills, Hyderabad - Has been Disallowed.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- ఇది చాలా యింపార్టెంట్ విషయం సార్. రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవు సార్.

Sri Asaduddin Owaisi: Speaker Sir, it is a murder case. It is very important issue. the Minister has to give reply.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు నోటీసు యివ్వండి. آپ نوٹس دیجئے۔

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- కేపిటల్ సిటీలో యిది జరిగిందండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 304ఎలవ్ చేస్తానండి. ఈరోజు మైనారిటీస్ యిష్యూ కూడా డిస్కషన్ వుంది.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- ఇది యింపార్టెంట్ యిష్యూ సార్. నగరంలో యిటువంటివి ఎన్నో కేసులు జరుగుతున్నాయి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్. 304 క్రింద యిస్తాను.

శ్రీ పి.ఇంద్రారెడ్డి(చేవెళ్ళ):- ముస్లిం గర్ల్‌కు అన్యాయం జరిగిందండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చెప్పాను కదండీ, 304 కింద యిస్తానని. ఈరోజు మైనారిటీస్ యిష్యూ కూడా డిస్కషన్‌కు వుంది.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- 304లో ఏమవుతుందండీ.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరు నోటీసు ఇవ్వండి. రేపు ఎలవ్ చేస్తాను.

شری محمد امان اللہ خان:۔ یہ اہم مسئلہ ہے۔ آپ اس پر بات کرنے دیجیے۔

శ్రీ సిహెచ్.రాజేశ్వరరావు (పిరిసిల్ల):- సార్. 304యిచ్చామంటున్నారు. ఈ సబ్జెక్టు స్పెషల్‌గా పేపర్ల ద్వారా మంత్రిగారికి తెలిసింది. దయచేసి మంత్రిగారు సుమోటో దాని మీద చర్యతీసుకుని రేపు ఉదయం అసెంబ్లీలో రిప్లయి యివ్వమనండి. ఇంక మేము నోటీసు ఇచ్చే అవసరం లేదు. దీనినే మీరు నోటీసుగా భావించండి.

شری محمد امان اللہ خان:۔ ایک مسلم لڑکی کا مسئلہ ہے۔ آبروریزی کرنے کے بعد قتل کیا گیا۔

Sri Asaduddin Owaisi (Charminar):- Speaker Sir, it is a second incident in Khiratabad area. Just last month itself one minority girl was kidnapped and taken to Bombay where she was reped. There is some gang going-on with the support of politicians.

Sri P. Ashok Gajapathi Raju:- The Home Minister is willing to give a statement after the question Hour is over.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- గౌరవ సభ్యులు చెప్పినట్లు, కుమారి ఫాతిమా అనే సుమారు 16సంవత్సరాల బాలిక రేప్‌చేయబడి, మర్డరు చేయబడింది. ఈ సంఘటన తేది 21-2-97న 7గంటలకు జరిగింది. ఈ విషయంలో ఆమె తల్లి బీజం బీబీ గారు కంప్లయింటు యిచ్చారు. ఆ కంప్లయింటు మీద ఉత్తమ్‌కుమార్ అనే అతనిని అరెస్టు చేయడం కూడా జరిగింది. ముఖ్యమంత్రి గారు వెంటనే ఒక లక్షరూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం జరిగింది. జరిగిన సంఘటన మీద చర్యలు కూడా తీసుకుంటున్నాం.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- మైకు యివ్వండి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 304 క్రింద రేపు యిస్తానని చెప్పాను కదండీ.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా యిస్తే సరిపోతుందాండీ? ప్రభుత్వం బాధ్యత తీరిపోతుందా? ఎఫ్ఐర్మేషన్ ఎమోషనును అలవ్ చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దిస్‌అలవ్ చేశానని చెప్పాను కదండీ. క్లియర్‌గా చెప్పాను.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- ఉత్తమ్‌కుమార్ అనే అబ్బాయిని అరెస్టు చేయడం జరిగింది. లక్షరూపాయలు ఎక్స్‌గ్రేషియా యివ్వడం కూడా జరిగింది. తగు చర్యతు తీసుకుంటున్నాము.

شری اسدالدین اویسی :۔ اس میں دو ایشو ہیں ۔

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- దీని మీద జుడీషియల్ ఎంక్వయిరీ వేయండి.

Sri Asaduddin Owaisi: Speaker Sir, I will protest

مسٹر ڈپٹی اسپیکر :۔ اویسی صاحب آپ بیٹھ جائیے ۔ میں آپ کی تحریک التواء کو نامنظور کردیا ہوں ۔

شری اسدالدین اویسی :۔ مجھے بات کرنے کا موقع دیجیئے ۔

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- జరిగింది చాలా సిగ్గుచేటైన విషయం. 304కాదు. అఫ్ఐర్మేషన్ మోషను అలవ్ చేయండి.

శ్రీ ఇ.ప్రతాప్‌రెడ్డి (ఆత్మకూరు):- 304లో ప్రాబ్లం సాల్వ్ కాదండి.

مسٹر ڈپٹی اسپیکر :۔ کل ۳۰۴ پر بات کرسکتے ہیں ۔

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- మైకు యివ్వండి సార్.

شری محمد امان اللہ خان :۔ اس سے بڑھ کر اور کوئی اہم مسئلہ نہیں ہے ۔ ہمیں بات کرنیکا موقع دیں ۔

9-10 ఉ. **Sri Asaduddin Owaisi:-** Speaker Sir, this is a second incident in less than 3months in Khairatabad area. Just last month itself one minority minor girl was kidnapped, and taken to Bombay where she was raped by some group of people. There is one gang consisting of 5 to 8 people

supported by some influential politicians. These people are particularly trying to molest minority women. Since it is a public important issue, I request you to give me an opportunity to submit my suggestion to the Government for taking necessary firm action against the culprits and do justice to the victim. I also request the Government to take an immediate and stringent action not to recur such incidents in the state. These rapes and murders are happeing not only in Hyderabad twin-cities but also throughout the state regularly.

(Interruptions)

(Amidst interruptions Sri Asaduddin Owaisi staged a walk-out)

Sri Mohd.Amanullah Khan:- Speaker Sir, she is a minority girl, 14years old. What is this Sir?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- నేను ఏలా చేయడంలేదు. కూర్చోండి. అమానుల్లాఖాన్ గారూ, 304 క్రింద రేపు డిస్కషన్‌కు వస్తుంది.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్ :- మైక్ ఇవ్వండి. నేను సజెషన్ ఇస్తాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వెంకటేశ్వర రావుగారూ, చెప్పండి.

శ్రీ బి. వెంకటేశ్వర రావు (మధిర):- అధ్యక్షా, ఇలాంటి మానభంగాలు జరగడం అనేది చాలా తీవ్రంగా ఉంది కాబట్టి దీనికి కఠినమయిన చర్యలు తీసుకోవాలి. మీరు 304క్రింద అనుమతిస్తున్నాము అన్నారు కానీ ఇది జరిగింది హైదరాబాద్ పట్టణంలో కాబట్టి ఈ క్వశ్చన్ అవర్ అయ్యే లోపల హోంమంత్రిగారు వివరాలు తెప్పించి సభకు అందజేస్తే సరిపోతుంది.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- ఇంకా వివరాలు ఏమిటి అధ్యక్షా, వెంటనే చర్య తీసుకొని అరెస్ట్ చేశాము. ఎక్స్‌గ్రేషియా కూడా ఇచ్చాము.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- మేము కూడా సజెషన్ ఇస్తాము. నాకు కూడా అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇంకా దీనిమీద చెప్పేది ఏమీ లేదు.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- కాంగ్రెస్‌వాళ్లు అని ఇవ్వరా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కాంగ్రెస్ అని ఇవ్వకపోవడం కాదు. మీరుఎడ్జర్నమెంట్ మోషన్‌కు ఇస్తే మేము డిసెలా చేశాము.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- ఇది బర్నింగ్ ఇస్యూ. ఇంపార్టెంట్ ఇస్యూ కాబట్టి సజెషన్ ఇవ్వనివ్వండి. అన్ని పార్టీలను చెప్పనివ్వండి. ఈవిధంగా ఇంతకు పూర్వం ఎన్నిసార్లు చేయలేదు సార్?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- అన్ని పార్టీల సజెషన్స్ తీసుకోండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరు అనవసరంగా టైమ్ వేస్ట్ చేస్తున్నారు.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- మేము కాదు. తమరు చేస్తున్నారు. అన్ని పార్టీలకు ఇచ్చి మాకు ఇవ్వరా?

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- మేము సజెషన్ ఇస్తాము.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- మేము సజెషను ఇస్తాము.

శ్రీ ఎం.కోదండరెడ్డి (ముషీరాబాద్):- ఈ విషయంలో మా అభిప్రాయం చెప్పవద్దా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్- కోదండ రెడ్డిగారూ, ఎడ్జర్న్‌మెంట్ మోషన్ డిసెలో చేశాను.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- మీరు రెజెక్ట్ చేసినా, మా అభిప్రాయం మేము చెప్పవద్దా?

శ్రీ పి.జనార్ధనరెడ్డి: మా అభిప్రాయం చెప్పనివ్వండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- అన్ని పార్టీల అభిప్రాయం చెప్పమనండి.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- మైనారిటీ బాలికను రేప్‌చేసి, హత్యచేస్తే, దాని విషయంలో సభ్యుల అభిప్రాయం తెలుసుకోరా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రేపు మీ అభిప్రాయం చెప్పండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- రేపటి విషయం కాదు. ఇప్పుడు చెప్పవద్దా?

శ్రీ ఎం. కోదండరెడ్డి:- సమాజంలో ఇటువంటి సంఘటన జరిగితే, రాష్ట్రంలో హత్యలు, మానభంగాలు జరుగుతుంటే శాసనసభలో ప్రభుత్వం దీనిని ప్రస్తావించకుండా ఉంటే ఎట్లా సార్?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- క్వశ్చన్ అవర్ తీసుకొందాము.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- మా అభిప్రాయం వినండి సార్.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- మైక్ ఇవ్వండి సార్.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- మా అభిప్రాయం వరకు వినండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- క్వశ్చన్ అవర్ వద్దా?

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:-క్వశ్చన్ అవర్ వద్దు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- క్వశ్చన్ అవర్ కొనసాగించండి మాకు అభ్యంతరం లేదు కానీ ముందు మా అభిప్రాయం వినండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- క్వశ్చన్ అవర్ లోపల ఇన్ఫర్మేషన్ వస్తుంది.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- కాంగ్రెస్‌పార్టీ ప్రధాన ప్రతిపక్షం. కనీసం రికార్డులోకి రావడానికి మా అభిప్రాయం వినండి.

ఇట్లాంటి సమస్య వచ్చినప్పుడు అన్ని పార్టీల అభిప్రాయం తీసుకోవాలి. దానివలన సమస్య పరిష్కారం అవుతుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పటికి ఆల్‌రెడీ అరగంట అయిపోయింది. ముందు క్వశ్చన్ అవర్ జరగనివ్వండి.

శ్రీ పి.జనార్ధన రెడ్డి: క్వశ్చన్ అవర్ వద్దు సార్.

(తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యురాలు శ్రీమతి కె.ప్రతిభాభారతి లేచి గట్టిగా మాట్లాడసాగారు)

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- 14సంవత్సరాల బాలికకు ఈవిధంగా అన్యాయం చేయడం జరిగింది.

శ్రీ పి.జనార్ధన రెడ్డి: మాకంటే ముందు మీరే చెప్పాలి.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- 14సంవత్సరాల మైనర్ బాలిక. ఇంతకంటె ముఖ్యమయిన ఇస్యూ ఏముంది?

Sri P. Ashok Gajapathi Raju:- speaker Sir, I want to submit that the Home Minister has agreed to give a statement after the question Hour. Whatelse they want more than this?

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మాకు రూల్స్ రెగ్యులేషన్స్ చెబుతున్నారా సార్? మేము స్కూలు పిల్లలం కాము. రూల్స్ రెగ్యులేషన్స్ తెలుసుకొనే సభకు వచ్చాము. ముఖ్యంగా అశోక్ గజపతిరాజుగారి పాఠాలు అవసరం లేదు. మా హక్కు కాబట్టి మిమ్ములను అడుగుతున్నాము. మా అభిప్రాయం చెప్పడానికి దయచేసి అవకాశం ఇవ్వండి.

శ్రీ పి.జనార్ధన రెడ్డి: సార్, ముందు మైక్ ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి నా మాట వినండి.

Sri Mohd. Amanullah Khan:- Speaker Sir, what is it Sir? she is 14years old minor girl. It is very important Sir.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- జనార్ధనరెడ్డి గారికి, అమానుల్లాఖాన్ గారికి, బిజెపివారికి, లక్ష్మీపార్వతికి కూడా అవకాశం ఇవ్వండి. మా అభిప్రాయం మేము చెబుతాము.

శ్రీ డి.నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- మైక్ ఇవ్వరా? ప్రభుత్వం మైనారిటీల గురించి మాట్లాడుతుంది కానీ, వారికి అన్యాయం జరిగితే మాట్లాడడానికి అవకాశం ఇవ్వరా? మైక్ ఇవ్వండి.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ శాసనసభ్యులు శ్రీ ఇ.ప్రతాప్‌రెడ్డి, శ్రీ డి.నాగేందర్ స్పీకర్ పోడియం వద్దకు వచ్చి డెప్యూటీ స్పీకర్‌తో వాదించసాగారు. మిగిలిన కాంగ్రెస్‌పార్టీ గౌరవ సభ్యులు తమ స్థానాలనుండి లేచి నిలబడ్డారు).

శ్రీ డి.నాగేందర్:- మైక్ ఇవ్వండి సార్. ఏమిటిది?

శ్రీమతి కె.ప్రతిభా భారతి (ఎచ్చెర్ల):- ప్రభుత్వం దానిపై చర్య తీసుకొన్ని తరువాత ఇంకా చర్చ ఎందుకు అధ్యక్షా?

శ్రీ డి. నాగేందర్:- మీరే ఈవిధంగా అంటే ఎట్లాగండీ?

శ్రీమతి కె.ప్రతిభా భారతి:- కాంగ్రెస్ వారికి ఈ విషయంలో మాట్లాడే హక్కు లేదు సార్?

శ్రీ డి.నాగేందర్:- మీ ప్రభుత్వానికి హక్కు లేదు. మాట్లాడితే మైనారిటీలు అంటారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్, మీ సీట్లలో కూర్చోండి. ప్లీజ్ కూర్చోండి.

శ్రీ డి.నాగేందర్:- ఓట్లు ఆడిగినప్పుడు మైనారిటీ గురించి చేస్తున్నాము అంటారు. మొన్న కూడా ముఖ్యమంత్రిగారు చెప్పారు.

శ్రీమతి కె.ప్రతిభా భారతి:- అధ్యక్షా, దీనిపై బి.జె.పి. వారికి, మిత్రపక్షలకు మాట్లాడే హక్కు ఉందిగానీ, కాంగ్రెస్‌వారికి మాత్రం లేదు.

శ్రీ డి.నాగేందర్:- మీకు ఆసలు లేదు. మా పార్టీకి అవకాశం ఇస్తారా లేదా? చెప్పండి మీరు.

(అంతరాయం)

9.20 ఉ॥ (శ్రీ ముంతాజ్ అహ్మద్ ఖాన్ స్పీకర్ పోడియం వద్దకు వెళ్ళారు. శ్రీ ఎం.డి. అహ్మద్‌ఖాన్ వెల్‌వద్దకు వెళ్లారు)

(శ్రీ పి.ఇంద్రారెడ్డిచే అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్. ఇంద్రారెడ్డి గారూ, మీరు హోంమంత్రిగా పనిచేశారు. మీరు ఎంతవరకూ న్యాయం చేశారు? మీరు చెబితే ఎట్లా?

(అంతరాయం)

కూర్చోండి ఇంద్రారెడ్డిగారూ, మీరు నోటీసు ఇవ్వలేదు. మీరంచరూ ముందు మీ మీ ప్లేసెస్‌లో కూర్చుంటే నేను మాట్లాడతాను. లేకపోతే మీ ఇష్టం.

శ్రీ పి.ఇంద్రారెడ్డి:- (వెల్‌వద్దకు వచ్చి) ఒక మైనర్ బాలికపై అత్యాచారం చేస్తే మీరు మాట్లాడరా? ఇది ఎంక్వైరీ చేయించండి. జుడీషియల్ ఎంక్వైరీ చేయండి.

(అంతరాయం)

శ్రీ ఎ.మాధవరెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు దృష్టికి తీసుకువచ్చినపుడు ప్రభుత్వ పరంగా తీసుకున్న చర్యల గురించి చెప్పాము.

(శ్రీ పి.ఇంద్రారెడ్డి, శ్రీజి.లింగప్ప స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు)

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- జుడీషియల్ ఎంక్వైరీ వేయించండి.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇంద్రారెడ్డి గారూ, ప్లీజ్ మీరు కూర్చోండి. మీరందరూ మీ మీ స్థానాలలో కూర్చోండి.

(సభ్యులందరూ తమ తమ స్థానాలకు వెళ్ళి కూర్చున్నారు)

అశోక్‌గారూ, ఇప్పుడు.....

(తిరిగి తీవ్ర అంతరాయం)

మీరందరూ కూర్చోకపోతే ఎట్లా? నేను ఆయనకు అవకాశం ఇవ్వలేదండి. ప్లీజ్, నేను చెప్పేది వినండి. ఈరకంగా మీరు చేస్తే, రేపటి నుంచి టి.వి. టెలికాస్ట్ బంద్ చేయమని చెబుతాను. మీరు టి.వి.లో కనపడాలని, కావాలని ఈ రకంగా చేస్తున్నట్లు కనపడుతోంది.

I will tell them not to telecast from tomorrow onwards if you do like this.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- ఇంత సీరియస్ ఇష్యూ మీకు పట్టదు. మీరు ఈరకంగా మాట్లాడడం మాకు సిగ్గనిపిస్తుంది. ఇది ఇంపార్టెంట్ ఇష్యూ కాదా అని అడుగుతున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Sir. today we have important business to transact. For half-an-hour this has been going on. They have given adjournment motion. You have disallowed it. You have requested the Government to make a statement. The Hon'ble Minister for Home has also agreed to make a statement on that. There is no problem from the Government side. We are not going to shield anybody. People are also observing.

(Interruptions)

Mr. Deputy Speaker:- People are also observing.

Sri P. Ashok Gajapathi Raju:- On Friday it has happened. They have requestred to take it up immediately after the Question-Hour. They

have requested that even 304 should not be taken up, Calling Attention should not be taken up and Zero-Hour should not be taken up because a discussion has to take place, on the Minorities problems and wakf properties. wer have agreed on behalfof the Government. Now, they are eating their own time. If they consistentlystall the proceedings of the House it is not good.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- ఇదేనా సర్, వారు చెప్పేది మంత్రిగారికి మైనారిటీల మీద ఉండే మర్యాద ఇదేనా?

(తిరిగి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్, మీకు 304లో అవకాశం ఇస్తాను.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- సర్, ఈవిషయంలో మా అభిప్రాయం తీసుకోవడంవల్ల సమస్య పరిష్కారమవుతుంది.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్, వద్దండీ. ఇది క్రొత్తగా ఒక అనవాయితీ అయిపోతుంది. మీరు జీరో అవర్‌లో రైజ్ చేసుకోండని చెప్పాను. మీలాంటి పెద్దలు కూడా సహకరించకపోతే ఎట్లా? చాలా ఇబ్బంది అవుతుంది.

శ్రీ ఎం.కోదండ రెడ్డి:- సర్, ఇది మా హక్కు. ఒక మైనర్ బాలికను మానభంగం చేశారు. ఈ విషయంతో మా సలహా వినండి. మా అభిప్రాయం తెలుసుకోండి.

(డా॥ శివరాంచే అంతరాయం)

మీ వ్యవహారం ప్రజలు చూస్తున్నారు....

(అంతరాయం)

(శ్రీ డి.నాగేందర్, శ్రీ ఎం.డి. అమానుల్లా ఖాన్, శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి, శ్రీ ముంతాజ్ అహ్మద్ ఖాన్ స్పీకర్ పోడియం వద్దకు వెళ్ళారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను ఎవరికీ అవకాశం ఇవ్వలేదు. నాగేందర్ గారూ మీరు చీటికి మాటికీ ఇలా పోడియం వద్దకు రాకండి. మీరు ఈవిధంగా మాట్లాడకూడదు. kindly allow me to conduct the proceedings. Please take your seats.

(అంతరాయం)

స్పీకరుకు కూడా మైనారిటీలు, మెజారిటీలు ఏముంటాయండీ? ఇక్కడకు వచ్చాక ఇంపార్షియల్‌గా ఉండాలి. మీరు ఈవిధంగా మాట్లాడకూడదు.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- మా పార్టీ ప్రొటెస్ట్ చేస్తోంది. అవకాశం ఇవ్వండి.

(సభ్యులందరూ తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు)

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- అధ్యక్షా, కుమారి ఫాతిమా అనే మైనర్ బాలికను 22వ తేదీన అత్యాచారం చేసి హత్య చేయడం జరిగింది. ఈ విషయం పై నేనూ, అమానుల్లాఖాన్ గారూ రోడ్ నెం.2, బంజారాహిల్స్‌కు వెళ్ళడం జరిగింది. పోలీసు కమిషనర్‌ను పిలిచి మాట్లాడడం జరిగింది. అత్యాచారం చేయబడ్డ అమ్మాయి మర్డర్ చేయబడడం కూడా జరిగింది. ఆ అమ్మాయి తల్లి కంప్లయింట్ ఇవ్వడం జరిగింది. మర్డర్ చేసిన వారిని ఎవరిని అరెస్టు చేశారు? ఇంకా ఒకరిని ఎందుకు అరెస్టు చేయలేదు? మైనర్ బాలిక కేసే కాకుండా నగరంలో, రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు, స్త్రీలకు రక్షణ లేదు. మహిళలను మానభంగం చేసి హత్య చేస్తున్నారు. ఈ ఒక్కకేసే కాదు. ఎంతోమంది 304ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. ఒక మైనర్ బాలికపై అత్యాచారం, హత్య జరిగాయని చెబితే, లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్‌గారు మా టైమ్ మేము తీసేస్తున్నామని చెప్పడం చాలా విచారకరం., సిగ్గుచేటు. ప్రభుత్వం తరపున ఇటువంటి మాటలు వస్తుండడంచాలా విచారకరం. మీ ఇబ్బందులకు తెలిసి కూడా మేము కాంగ్రెసు పార్టీ తరపున ప్రజల దృష్టికి తీసుకువస్తూ వుంటే మా గొంతులు నలిపేస్తున్నారు.

9.30 ప.

పి.పి.యం వారికి మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు. యం.ఐ.యం.కి అవకాశం ఇచ్చారు. మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వలేదు. ఈ రోజు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చింది మేమే. మాకు అవకాశం ఇవ్వమంటే ఇవ్వడం లేదు. ఛైర్ మీద ఉన్నవారు మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వనందున మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము. ఈ అమ్మాయికి జరిగిన అన్యాయానికి సంబంధించి ప్రభుత్వం ఎటువంటి స్టేట్‌మెంట్ ఇవ్వడం లేదు. ప్రభుత్వం, ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదు. మహిళ మీద అత్యాచారం జరిగినా ఈ ప్రభుత్వం ఎటువంటి రక్షణ కల్పించడంలేదు. ఆ అమ్మాయిని చంపడం జరిగింది. కాబట్టి ఈ విషయంలో జ్యూడీషియల్ ఎంక్వయిరీ కావాలి. ఆ అమ్మాయి కూలి, నాలి చేసుకుని బ్రతికే అమ్మాయి. రేప్ చేసి హత్య చేయడం అన్యాయం. కాంగ్రెస్ పార్టీ తరపున జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయవలసిందిగా డిమాండ్ చేస్తూ, మాకు మాట్లాడడానికి అవకావం ఇవ్వనందున ప్రొటెస్ట్ చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ ఎ.మాధవరెడ్డి:- గౌరవ సభ్యులు కేవలం రాజకీయలబ్ధి కోసం వాకౌట్ చేశారు. జరిగిన సంఘటన మీద చర్య తీసుకున్నాము. కంప్లయింట్ వచ్చింది. ఎక్స్‌గ్రేషియా ప్రకటించాము. ఒకరిని అరెస్ట్‌కూడా చేశామని చెప్పాను. తగు చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నాను. రాజకీయ లబ్ధికోసం ఇదంతా చేస్తున్నారు. ఇటువంటి విషయంలో ప్రభుత్వం వెనుకంజ వేయదు.

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- స్పీకర్ సార్...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రేపు 304లో ఇస్తామన్నారు కదా.

Sri P.Ashok Gajapathi Raju:- Sir, I am very much pained. sir. I am extremely pained. Speaker is the custodian of the House. When a political party or a group leader of a political party gets up and raises an allegation against the Chair, then it reflects on the entire House. Sir, you are the repository of this House.

Sri P. Janardhan Reddy :- We have right to protest.

Sri P.Ashok Gajapathi Raju:- Sir, they have right to protest. But. right to protest does not mean filibustering for half-an-hour thus ruining the Question-Hour, raising allegation on the Chair and rushing to the Podium of the Speaker. Is it protest? Sir, you may kindly recall that in the Buisiness Advisory Committee it was clearly decided that nobody should go to the Podium. If it is done, it automatically entails in suspension. You have defined 'Podium' by marking like that of Westminister in the Parlimentary Democracy. On the request of the Members you have removed even the line. Still, there is no decency. Where are we? If he wants to protest, what I suggest is let him not protest on the Chair.

شری محمد امان اللہ خان :۔ ہم اس چیز کو برداشت نہیں کرسکتے ۔ ہم نے ایک تحریک التواء دیئے تھے لیکن آپ نے اسکو نامنظور کردیا ۔ ہم اسپر ناراض ہیں ۔ ہفتہ کے روز ایک ۱۴ سالہ لڑکی جو بہت ہی غریب تھی اس لڑکی کو لیجا کر سری دھر ، اُتم کمار تیسرا لڑکا ان تینوں نے ملکر زبردستی اٹھاکر لے گئے اور اس لڑکی کے ساتھ زبردستی آبروریزی کئے اور اس لڑکی کو بجلی کے شارٹ دینے کے بعد اس معصوم اور غریب لڑکی کا قتل کیا گیا۔ وہاں پر اسکی مدد کرنیوالا کوئی نہیں تھا ۔ میں اور مسٹر جنار دھن ریڈی صاحب نے کمشنر پولیس سے بات کئے اور ان سے کہا کہ اس لڑکی کے افراد خاندان کو دھمکیاں دیئے جارہے ہیں ۔ جو لڑکے قتل کئے ان لوگوں کے پیچھے کس کا ہاتھ ہے ۔ اسکی جانچ پڑتال کیلئے [illegible] انکوائری کرانیکی ضرورت ہے ۔ ایسے مرڈر روز آنہ ہورہے ہیں ۔

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఆప్ కల్ బాత్ కీజియే.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- యహ్ బహుత్ హీ అహం మసలా హై. హమ్ నే జో తహ్రీక్ ఇల్తవా దీ హై, ఉస్ పర్ బహస్ కరనే కీ ఇజాజత్ దీ జాయే. ఇస్ సే ఔర్ కోయీ అహం మసలా నహీం హై. ఆప్ నే హమారీ తహ్రీక్ ఇల్తవా కో నామంజూర్ కర్ దియా హై. యహ్ జో వాకియా హువా హై ఉస్ తాల్లుక్ సే జుడీషియల్ ఎంక్వైరీ కరవానే కీ జరూరత్ హై. ఇస్ తాల్లుక్ సే హోమ్ మినిస్టర్ సాహబ్ కో చాహియే కి ఏక్ బయాన్ దేం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఇస్ తాల్లుక్ సే ఆప్ కల్ బాత్ కీజియే.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- సవాలాత్ కే బాద్ ఇస్ వాకియా పర్ బాత్ కరనే కా మౌకా దేం ఔర్ హోమ్ మినిస్టర్ సాహబ్ కో చాహియే కి ఏక్ బయాన్ దేం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఆప్ వక్త్ ఖరాబ్ కర్ రహే హైం.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- ముఝే ఇస్ సే ఇఖ్తిలాఫ్ హై. ఏక్ కమ్ ఉమ్ర్ మాసూమ్ లడ్కీ కా దిన్ దహాడే కత్ల్ హో రహా హై. ఆప్ కోయీ బాత్ నహీం కర్ రహే హైం. మైం హోమ్ మినిస్టర్ సాహబ్ సే మతాలబా కర్తా హూం కి కమ్ అజ్ కమ్ వక్ఫా సవాలాత్ కే బాద్ ఏక్ బయాన్ దేం.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- గౌరవ సభ్యులకు విషయం వివరంగా చెప్పాను. స్టేట్‌మెంట్ కావాలంటే క్వశ్చన్ అవర్ తరువాత ఇస్తాను...

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- హౌజ్‌లోకి ముఖ్యమంత్రిగారు వస్తున్నారు. క్వశ్చన్ అవర్ తరువాత స్టేట్‌మెంట్ వస్తుందా లేదా వారినే చెప్పమనండి... దీనికయినా ముఖ్యమయిన ఇష్యూ ఉందా?

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రేపు 304లో డిటైల్డ్‌గా వస్తుంది... మంత్రిగారు మీ దగ్గర సమాచారం ఉంటే క్లియర్‌గా చెప్పండి.

శ్రీ ఎ.మాధవరెడ్డి: వా వర్డ ఉన్న సమాచారం చెప్పాను. అయినా వారు సాటిస్‌పై కావడం లేదు. 304క్రింద అడ్మిట్ చేస్తామన్నారు. చేయమనండి. నాకు అభ్యంతరం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారి దగ్గర ఉండే సమాచారం ఇచ్చారు. అంతకన్నా లేదు. రేపు 304 క్రింద ఇవ్వండి...

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు:- క్వశ్చన్ అవర్ తరువాత స్టేట్‌మెంట్ ఇస్తాము. దాని పైన డిస్‌కస్ చేయండి. వుయ్ విల్ బేక్ ఫర్మ్ యాక్షన్. స్పీకర్‌గార్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. క్వశ్చన్ అవర్ అవుతూనే స్టేట్‌మెంట్ ఇస్తారు. స్టేట్‌మెంట్ అయిన తరువాత వారిని అడగమనండి. అప్పుడు ఏమి చర్య తీసుకోవాలన్నా తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వుయ్‌విల్ బేక్ యాక్షన్ టుడే ఓన్లీ. అగ్రీడ్.

డాక్టర్ అజ్మల్ రెహమాన్,ఎస్. (విశాఖపట్నం):- ముఖ్యమంత్రిగారు ఎంతో హుందాగా చెప్పారు. ఖాన్‌గారు, మేము నాయకులమే కదా. కాంగ్రెస్‌వారు మైనారిటీ నాయకులా? గత 50సంవత్సరాలుగా మైనారిటీలకు వీరు ఏమి ఏమి చేశారు? మైనారిటీలకు సంబంధించి ముఖ్యమంత్రి స్పందిస్తూ ఇంత బాగా చెప్పిన తరువాత ఆమానుల్లాఖాన్ గారు మేము ఊరుకున్నాము. కాంగ్రెస్‌పార్టీ వారికి ఏమి వచ్చింది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారి గురించి మీకు ఎందుకు?

(అంతరాయం)

డాక్టర్ అజ్మల్ రెహమాన్.ఎస్:- కాంగ్రెసు వారు లేనప్పుడు ఎందుకు మాట్లాడుతున్నారని మేడమ్ అంటున్నారు.

ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

కడపజిల్లా చుండుపల్లి వద్ద యురేనియంను వెలికి తీయుట

81-

*1898- శ్రీ బద్ధం బాల్‌రెడ్డి:- గనులు, భూగర్భ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కడపజిల్లా, చుండుపల్లి మరియు ముళ్ళపల్లి వద్ద ఉన్నతశ్రేణి యురేనియంను కనుగొన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దానిని వెలికితీయుటకు యోచించిన చర్యలేమి?

గనులు, భూగర్భ శాఖ మంత్రి (డాక్టర్ ఎ. చంద్రశేఖర్) :- (అ) అవునండి. ఆంధ్రప్రదేశ్‌లో కడప జిల్లాలోని టి.మండపల్లి (మండపల్లి) ముల్లపల్లి (మల్లపల్లి) లలోని బేస్‌మెంట్ గ్రానైటిక్ రాళ్ల పగుళ్లలో ముఖ్యమయిన కాన్‌సెంట్రేషన్‌లో యురేనియం ఉన్నది.

(ఆ) కనుగొన్న యురేనియంకు సంబంధించి, ఆర్థిక స్థాయంపోషక శక్తిని నిర్ధారించడానికై అన్వేషణాత్మక డ్రిల్లింగు, ప్రయోగశాల అధ్యయనాలతో సహా సవివరమయిన అన్వేషణ పని చురుగ్గా సాగుతున్నది.

9.40 ఉ॥ శ్రీ బద్ధం బాల్‌రెడ్డి:- అధ్యక్ష, కడప జిల్లాలోని మండుపల్లి, ముళ్ళపల్లిలో ఉన్నత శ్రేణి యురేనియంను కనుగొన్న మాట నిజమేనా అంటే 'అవునండీ' అని మంత్రిగారు సమాధానం చెప్పారు. దానిని ఎప్పుడు కనుగొన్నారు? ఏ సంవత్సరంలో కనుగొన్నారు?

యురేనియంను వెలికి తీసేందుకు ఉద్దేశించిన చర్యలేమి? అని ప్రశ్నిస్తే ఆర్థిక స్వయంపోషక శక్తిని నిర్ధారించడానికై అన్వేషణాత్మక డ్రిల్లింగు, ప్రయోగశాల అధ్యయనాలతో సవివరమైన అన్వేషణ సాగుతోందని చెప్పారు. ఈ పనిని ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పోరేషన్ వారికి అప్పజెపుతున్నారా? లేక ప్రయివేటు వారికి అప్పజెపుతున్నారా? లేకపోతే దేశ, విదేశ సాంకేతిక నిపుణులకు అప్పజెపుతున్నారా? ఆర్థిక స్వయం పోషకశక్తి మన రాష్ట్రానికి లభించే విధంగా వచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందా?

డా.ఎ.నంద్రశేఖర్:- అధ్యక్షా, 1980వ సంవత్సరములో కేంద్ర ప్రభుత్వ అటామిక్ ఎనర్జీ శాఖవారు దీని విషయమై రీసెర్చ్ ప్రారంభించారు. కాబట్టి ఎ.పి.ఎం.డి.సి.వారు తీసుకునే అవకాశం లేదు. ఇది అటామిక్ ఎనర్జీ శాఖకి సంబంధించింది. వీరు ఆల్రెడీ సర్వే కూడా చేశారు.

శ్రీ ఇ.ప్రతాప్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ యురేనియం నిక్షేపాలు ఫారెస్ట్ ఏరియాలో ఉన్నాయా? లేక నాన్ ఫారెస్ట్ ఏరియాలో ఉన్నాయా? ఫారెస్ట్ ఏరియాలో ఉంటే కేంద్ర ప్రభుత్వం పర్మిషన్ తీసుకొంటారా? సెన్ వాటా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్తుందా? రాదా?

డా.ఎ.నంద్రశేఖర్:- అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం దీని విషయమై రీసెర్చ్ చేస్తున్నది. గౌరవ సభ్యులు ఈ ప్రాంతం ఫారెస్ట్ ఏరియాలో ఉందా? అని అడిగారు. ఇది ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఏరియాలో ఉండవచ్చు. అలాగే వేరే సర్వే నెంబర్లలో కూడా ఉన్నది. కడప, నల్గొండ, కర్నూలు, మహబూబ్‌నగర్, చిత్తూరు జిల్లాలలో దీనిని కనుగొన్నారు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- వారి ఇన్‌వెస్టిగేషన్ ఎప్పుడు పూర్తి అవుతుంది?

డా.ఎ.నంద్రశేఖర్:- ఇది కేంద్ర ప్రభుత్వంకి సంబంధించింది. దీనిపైన మనం ఏమి చర్చ చేయాల్సిన అవసరం ఉంది. దీనిని సీక్రెట్‌గా ఉంచాల్సి వస్తుంది. కాబట్టి ఇక్కడ చర్చకూడా అక్కరలేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

Mr. Deputy Speaker:- Q.No.1741is postponed at the request of the Member.

Now Q.No. 4162

సింగరేణి బొగ్గుగనులను కేంద్ర ప్రభుత్వానికి అప్పగించుట

83-

*4162- సర్వశ్రీ బి.ఎస్.ఎల్. నాయకర్ (సంపర), యస్.మధుసూధనాచారి (కొంచేటు), గాది లింగప్ప (గూడె), పి.ఇంద్రారెడ్డి:- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆంధ్రప్రదేశ్ సింగరేణి బొగ్గుగనుల కంపెని నిర్వహణను కేంద్ర ప్రభుత్వానికి అప్పగించుటకు ప్రభుత్వమునకేదేని ప్రతిపాదన కలదా;

(ఆ) అయినచో, రాష్ట్ర మరియు ఆ కంపెని ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టియందుంచుకొని విధించిన షరతులేవి?

ముఖ్యమంత్రి తరపున భారి మద్యతరహ నీటి పారుదల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు) :- (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బి.ఎస్.ఎల్.నాయకర్:- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ సింగరేణి కాలరీస్ కంపెనీ యాజమాన్యాన్ని కేంద్ర ప్రభుత్వానికి అప్పగించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా? అని అడిగితే లేదండి అని చెప్పారు. సంతోషం. ఈ సంస్థ ఎంత నష్టాలతో నడుస్తోంది. ఆ నష్టాలను పూడ్చడానికిప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకొంటోందా?

శ్రీ పి.ఇంద్రారెడ్డి:- అధ్యక్ష, 1995వ సంవత్సరం మార్చ్ నాల్గవతేదీన ఆనాటి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు గారు కేంద్ర ప్రభుత్వానికి ఈ సంస్థ విషయమై ఒక లేఖ వ్రాయడం జరిగింది. సింగరేణి సంస్థ కార్మికుల సంక్షేమం కోసం, వారి యొక్క డిమాండ్స్ గురించి ఈ శాసనసభలో ఒక తీర్మానం పాస్ చేసిన విషయం కూడా గౌరవ సభ్యులందరికీ తెలుసు. ఆరవ వేతన బోర్డుని కాన్‌స్టిట్యూటట్ చేయాల్సినదిగా కోరగా, ఆ సందర్భంగానే ఈ మొత్తం వ్యవహారాన్ని కేంద్ర ప్రభుత్వం శ్రీ ఎన్.టి.రామారావు గారు వ్రాసిన ఉత్తరానికి జవాబు వ్రాస్తూ మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న గనులను కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోకి తీసుకోవాలన్న ఆలోచన ఉందని రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలతో నివేదిక పంపమని వ్రాయడం జరిగింది. కానీనేడు ప్రభుత్వం ఉత్పన్నం కాదని, లేదని సమాధానం చెపుతున్నారు. రోజు రోజుకి సింగరేని సంస్థలో బొగ్గు విషయంలో లావాదేవీలు, అక్రమాలు జరుగుతున్నాయి. కోట్లాది రూపాయల నష్టం జరుగుతోంది. ఎక్స్‌ప్లోజివ్ మెటీరియల్, డ్రెస్ మెటీరియల్, హెల్‌మెట్స్ తదితర విషయాలలోనూ, ప్రొక్లేమ్స్ విషయంలోనూ మన రాష్ట్రములో కొనుగోలు చేయకుండా ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసి కోట్లాది రూపాయలు ముడుపులు పుచ్చుకొంటున్నదందువల్ల ఈ సంస్థకి నష్టము వస్తోంది. ఆరవ వేజ్ బోర్డు కాన్‌స్టిట్యూట్ చేసి పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటోంది? మంత్రిగారు సవివరంగా సమాధానం చెప్పాలి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, సింగరేణి కాలరీస్ సంస్థ దాదాపు 900కోట్ల రూపాయల నష్టాలతో నడుస్తున్నది. ఈ సంస్థను మెరుగుపరచి ప్రొడక్షన్ ఇంక్రీజ్ చేసి రేపు రాబోయేరోజులలో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ వాటాల వారిగానే రివైవ్ చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. మిగతా ప్రశ్నలకు సంబంధించి సెపరేట్‌గా ప్రశ్నలు వేస్తే సమాధానం చెపుతాను.

Mr. Deputy Speaker:- Q.No.3142 is postponed at the request of the Memeber.

Now, Q.No. 3156.

ఎం.సి.హెచ్. మార్కెట్ సముదాయాలు

85-

*3156- శ్రీమతి వై.సీతాదేవి (ముదినేపల్లి), సర్వశ్రీ సి.కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్), ఆర్.చంద్రశేఖర రెడ్డి (వనపర్తి) :- పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) హైదరాబాదు నగరపాలక సంస్థవారు, అబిడ్స్, కోఠి, పంజగుట్ట, అమీర్‌పేట, చార్మినార్, నారాయణగూడ, చిక్కడపల్లి, బేగంబజార్ మరియు సికింద్రాబాదులలో 20 మార్కెట్ సముదాయాలను కల్గియున్న విషయం వాస్తవమేనా;

(ఆ) హైదరాబాదు నగరపాలక సంస్థ ఎస్టేటు అధికారి అద్దెదారులనుండి అద్దెలను సక్రమముగా వసూలు చేస్తున్నారా;

(ఇ) 1300, దుకాణాదారులలో 400మంది మాత్రమే అద్దెలను చెల్లిస్తున్న విషయం, మిగిలిన 900మంది ఏమి చెల్లించక తప్పించుకుంటున్న విషయం వాస్తవమేనా;

(ఈ) హైదరాబాదు నగర పాలక సంస్థ ఆర్థిక దుస్థితిని ఎదుర్కొంటున్నదా; ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకొనుటకు ఆస్థి వన్నును పెంచుటకు మారుగా అద్దె బకాయిలను నిక్కచ్చిగా వసూలు చేస్తుందా?

మునిసిపల్ పరిపాలనా శాఖమంత్రి (శ్రీ బి. సత్యనారాయణ మూర్తి) :-

(అ) అవునండీ.

(ఆ) అద్దెకు ఉన్నవారి నుండి అద్దెలను సక్రమంగా వసూలు చేయడం జరుగుతున్నది. కొన్ని ఉత్తరువుల మూలంగా ఐదు కేసులలోనూ, 306మంది ఎగవేతదార్లనుండి అద్దె వసూలు కావడం లేదు.

(ఇ) హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనుకు జంటనగరాలలోని వివిధ ప్రదేశాలలో ఉన్న 36మార్కెటు/ఆపీసు కాంప్లెక్సులలో మొత్తం 2284షాపులు/మల్టీలు మొదలైనవి ఉన్నాయి. 306మంది ఎగవేత దారులనుండి తప్ప అద్దెకు ఉన్న వారందరినుండి సక్రమంగా అద్దెలను వసూలు చేయడం జరుగుతున్నది. ఎగవేత దారు లపై తగిన చర్య తీసుకోవడం జరుగుతున్నది. 5కేసులు కోర్టులో పెండింగులో ఉన్నాయి.

(ఈ) ఎగవేత దారులనుండి అద్దె వసూలుకు తగిన చర్య తీసుకోవడం జరుగుతున్నది.

శ్రీమతి వై.సీతాదేవి:- అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానం చాలా వేగ్‌గా ఉందని చెప్పక తప్పదు. ఏరియా వైజ్ ఎంతెంత రెంజ్ ఒక్కొక్కషాప్‌కి ఫిక్స్ చేశారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్‌రేటు క్రింద ఆ వ్యత్యాసం ఎంత? రెంట్ ఏరియర్స్ ఎంత ఉన్నాయి? రివిజన్ చేసి ఎన్ని సంవత్సరాలైంది? పన్ను ఎగవేత దార్లు 306మందిని ఎవిక్ట్ చేయడానికి ఏమేమి చర్యలు తీసుకొంటున్నారు? వారందరిని ఎప్పటిలోగా ఎవిక్ట్ చేస్తారు? రీ ఆక్షన్ పెడతారా? డిలాపడేటెడ్ కండిషన్‌లో ఎన్ని మునిసిపల్ షాప్స్ ఉన్నాయి?

శ్రీ బి.సత్యనారాయణ మూర్తి:- అధ్యక్షా, ఈ సంవత్సరం ఎరియర్స్ 131లక్షల రూపాయలు ఉంది. 162షాప్స్ వేకెంట్‌గా ఉన్నాయి. రివిజన్ గురించి కూడా గౌరవ సభ్యురాలు అడిగారు. ఉన్న వాస్తవాలు అంగీకరించక తప్పదు. 1972-73 నుంచి చాలా షాప్స్‌కి రివిజన్ కాలేదు. చేయాల్సి ఉంది. వసూళ్ళు కూడా సక్రమంగా కావడం లేదు. త్వరలోనే కార్పొరేషన్ ద్వారా ఎరియర్స్ వసూలు చేయడానికి ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన నిర్ణయం తీసుకొని తప్పకుండా చర్యలు తీసుకొంటుందని హామీ ఇస్తున్నాను. 120షాప్స్ డిలాపడేటెడ్ కండిషన్‌లో ఉన్నాయి.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- అధ్యక్షా, మునిసిపల్ కార్పొరేషన్‌కి సంబంధించి దాదాపు 100కోట్ల విలువచేసే షాపింగ్ కాంప్లెక్సులు ఉన్నాయి. నామినల్ రెంట్ 10లక్షలు కూడా రావడం లేదు. దీనిని రివైవ్ చేసి కార్పొరేషన్ యొక్క ఆర్థిక పరిపుష్టి పెంచడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గతంలో రాజకీయ కారణాలతోనూ, లేక ఇష్టం వచ్చిన వారికి షాప్స్‌ని 5రూపాయలకు నామినల్ రెంట్‌పై ఇవ్వడం జరిగింది. అది అర్జెంటుగా రిపైజ్ చేసుకోవాలి. అబిడ్స్‌లో బుద్ధభవనం కాంప్లెక్స్‌లు కట్టారు. ఇందులో చాలా ఖాళీలు ఉన్నాయి. కారణమేమంటే ఇప్పుడు ఆఫర్ చేస్తున్న రెంట్ ఎక్కువగా ఉందని, కొన్ని షాప్స్ యొక్క వాస్తు సరిగాలేదని అంటున్నారు. అందుచేతనే కాంప్లెక్సులు ఆక్యుపై చేయలేదని జనాలు అంటున్నారు. దీనిని రెక్టిపై చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మోండా మార్కెట్‌లో 1300షాప్స్ ఉన్నాయి. అందు నాలుగు వందల షాప్స్ వారు మాత్రమే రెంట్ పే చేస్తున్నారు. మిగతావారు పే చేయడం లేదు. పత్రికలలో వార్తలు వచ్చాయి. వారిపైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

9-50 ఉ. శ్రీ బి.సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా. ఇప్పుడు 5,6వేల రూపాయలు అద్దె ఉన్న షాపులు 1972-73లో 100/-రూపాయలుగా ఫిక్సు చేశారు. వీటిని రివిజన్ చేయడానికి త్వరలోనే నిర్ణయం తీసుకుంటాము. 122షాపులు ఖాళీగా ఉన్నాయి. కొన్ని డిలాప్‌డేటెడ్ కండిషన్సులో ఉన్నాయి. వాస్తు ప్రకారంగా లేవని కొంతమంది వర్తకులు రాక ఖాళీగా ఉన్నాయి. వాస్తు ప్రకారం ప్రవేశించలేని వాటిని రిపేరు చేయడమో, లేకపోతే ప్రభుత్వ కార్యాలయాలకు ఇవ్వడమో త్వరలోనే ఒక నిర్ణయం తీసుకొంటామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారికి వ్రాత మూలకంగా అధికారులు ఇచ్చిన సమాచారంలో చాలా దాపరికాలు ఉన్నాయి, పూర్తి సమాచారం ఇవ్వలేదు. మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన ఎస్టేటు ఆఫీసరు లీజ్‌దారులతో కుమ్మక్కైనారు. ఉదాహరణకు చిక్కడపల్లి మార్కెట్ చాలా పెద్ద మార్కెటు. దాంట్లో ఈరోజు వరకు ఒరిజినల్ ఎలాటీస్ లేరు; సబ్‌లీజ్‌కు ఇచ్చారు. ఏ ఉద్దేశ్యంతో మున్సిపల్ కార్పొరేషన్ వాళ్ళు కట్టారో దానికి వ్యతిరేకంగా ఈరోజు వరకు కనీసం అద్దె కూడా ఇవ్వకుండా ఎస్టేటు ఆఫీసర్సుతో కుమ్మక్కై, ఈ వ్యవహారాలు అన్నీ జరుగుతున్నాయి. కాయకూరలు, ఇతర నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండడానికి మార్కెటు పడితే కొంతమంది అక్రమంగా ఆక్రమించుకొన్నారు. మంత్రిగారు స్వయంగా అన్నీ మార్కెటులు ఇన్‌స్పెక్టు చేయండి. అధికారులు తప్పుడు దోవ పట్టించారు. తప్పుడు సలహా ఇచ్చారు. దీని పైన ఏవిధంగా చర్య తీసుకొంటారో కాని దీని విషయంలో మున్సిపల్ కార్పొరేషన్‌కు పెద్ద ఎత్తున నష్టం జరుగుతున్నది.

శ్రీ బి.సత్యనారాయణ మూర్తి:- అధ్యక్షా, వసూలు సక్రమంగా కావడం లేదని దాంట్లో లోపాలు ఉన్నాయి నేను అంగీకరించాను. రివిజన్ చేయవలసి ఉన్నదని నేనే అంగీకరించాను. తప్పనిసరిగా త్వరలోనే ఒక నిర్ణయం తీసుకొంటాను. కొంతమంది గుండాలు ఆక్రమించుకొని వసూలు కాకుండా అవరోధం కల్గిస్తున్నారు. అద్దె వసూలు చాలా అధికమొత్తంలో రావలసి ఉన్నది. జంట నగరాలకు సంబంధించిన శాసనసభ్యులతో చర్చించి త్వరలోనే చర్య తీసుకొంటామని తమ ద్వారా సభ్యులకు హామీ ఇస్తున్నాము.

శ్రీ ఒవైసీ బాల్‌రెడ్డి:- అధ్యక్షా, మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కట్టిన మార్కెటు యార్డు అన్ని చాలా మటుకు పాతవిగా ఉన్నాయి. చాదర్‌ఘాట్, అమీర్‌పేట్, లాల్‌దర్వాజ, నారాయణగూడా మొదలైన మార్కెట్లు కూలిపోయే పరిస్థితి ఉంది. పుత్లీబౌలీ, బుద్ధపూర్ణిమ కాంప్లెక్సు, అబిడ్స్ కాంప్లెక్సు కట్టిన విధంగా మున్సిపల్ కార్పొరేషన్ ఒక నిర్ణయానికి వచ్చిందా లేదా? పాతవాటికి రెంట్లు ఎప్పుడో ఫిక్సు చేశారు. మళ్లీ పెంచే పద్ధతికి ప్రభుత్వం రాకూడదని మీ ద్వారా మనవిచేస్తున్నాను. కొత్తగా కట్టిన కాంప్లెక్సుల్లో చాలా మటుకు అవకతవకలు జరుగుతున్నాయి, ఎలాట్‌మెంటు జరగడంలేదు. 5కేసులు మాత్రం పెండింగ్‌లో ఉన్నాయి అంటున్నారు. ఇది నిజమైనది కాదు. అక్కడ ఉన్న ఎస్టేటు ఆఫీసరు అవకతవకలకు గురైన విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిని, స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకొచ్చినా ఏమాత్రం చర్య తీస్కోవడం లేదు. ముఖ్యమంత్రి గారి పర్యటన సందర్భంలో సబ్జిమండీలో మినీ మార్కెటు కడతామని చెప్పడం జరిగింది. 200సంవత్సరాల నుంచి ఉన్న సబ్జిమండిని షిప్టు చేయడం జరిగింది. ఈ యొక్క మార్కెటును మున్సిపల్ కార్పొరేషన్ ఎప్పుడు చేపడుతుంది అని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ బి.సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, 162మార్కెట్లులో కొన్ని శిధిలావస్థలో ఉన్నాయి. కొత్తవాటిని కట్టడానికి ఆలోచన చేసి త్వరలోనే కార్యక్రమం చేపడతాము. ఎస్టేటు ఆఫీసరు కుమ్మక్కైనారని చెబుతున్నారు. వారికి తెలిసిన సమాచారం ఇవ్వమనండి. తప్పనిసరిగా నేను ఎంక్వైరీ చేయించి చర్య తీసుకుంటాను.

శ్రీ పి.కృష్ణయాదవ్:- అధ్యక్షా, మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైద్రాబాదు వారు పన్నులు పెంచవలసిన అవసరం ఉంది. జంటనగరాలలో కార్పొరేషన్సుకు సంబంధించినటువంటి మార్కెట్సులో ఒరిజినల్ ఎలాటీస్ ఇప్పటివరకు అక్కడ వున్నారా? 15, 20 సంవత్సరాల క్రితం ఈ మార్కెట్సు ఎలాట్ చేశారు. బినామీ పేర్లతో ఎవరు ఉన్నారో క్షుణ్ణంగా పరిశీలించాలి. ఈ కార్పొరేషన్‌కు సంబంధించిన కేసులు 5 కేసులు పెండింగులో ఉన్నాయని చెప్పారు. జవాబులో 3300మంది ట్యాక్స్ ఎగవేశారనే విషయాన్ని మంత్రిగారు ఒప్పుకొంటున్నారు. జంటనగరాలలో ఎవరు ఉన్నారో వాళ్ళపేర్లు సభ ముందు ఉంచాలని అదే విధంగా కార్పొరేషన్‌కు ఆదాయం రావడానికి శ్రద్ధ తీసుకొంటున్నారని కోరుతున్నాను.

శ్రీ బి.సత్యనారాయణ మూర్తి:- అధ్యక్షా, 3వేల మంది కాదు 306మంది. తప్పనిసరిగా 306మంది పేర్లు సభముందు ఉంచుతాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, నానియోజకవర్గంలో ఫరీద్ మార్కెట్టుకు

డబ్బు కూడా కేటాయించారు. ముఖ్యమంత్రిగారు పాత పట్టణానికి వచ్చినప్పుడు అంగీకరించి ఆర్డర్సు కూడా ఇచ్చారు. ఇప్పటివరకు సంవత్సరం అయిపోయింది. చార్మినార్ నియోజకవర్గంలో చౌక్ ఉన్నది. కూరగాయలు, మాంసం, కోళ్లు అమ్ముతారు. ముఖ్యమంత్రిగారు కూడా ఇన్స్పెక్ట్ చేశారు. దానిని రీకనష్ట్రక్షన్ చేస్తారా అని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బి.సత్యనారాయణ మూర్తి:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు వాగ్దానం చేసిన దాని మీద మేము యాక్షన్ తీసుకుంటున్నాము.

శ్రీ డి.నాగేందర్:- అధ్యక్షా, జంటనగరాలలో ఉన్న షాపింగ్ కాంప్లెక్సుల ద్వారా మున్సిపల్ కార్పొరేషన్‌కు రెవెన్యూ వస్తుంది. ఎన్నో సందర్భాలలో వైట్ పేపర్ ద్వారా రాష్ట్ర దివాళాతనాన్ని చెప్పారు. అబిడ్సు, కోటీ చాలా ప్రయిమ్ ఏరియా అక్కడ స్క్వేర్ ఫీటు చాలా కాస్ట్‌లీగా పోతున్నది. గతంలో ఎంతో మంది చెప్పారు. వాళ్లు రిప్రజంటేషన్సు కూడా మాకు ఇవ్వడం జరిగింది. దీనిని మీరు ఒక ఆక్షన్ పద్ధతిలో పెట్టినట్లయితే ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది. ట్రాన్స్‌పరన్సీ కూడా ఉంటుంది. ప్రత్యేకించి అబిడ్స్‌లో ఉన్నటువంటి కాంప్లెక్స్‌లో నరైనటువంటి ప్రైవసీ లేదు. పార్కింగ్ ప్లేస్ ఎక్కువగా ఇచ్చారు. అలాంటిది ఓపెన్ ఆక్షన్‌పెట్టినట్లయితే ప్రభుత్వానికి మంచి ఆదాయం వస్తుంది. మంచి సూచనలు, సలహాలు ఇచ్చాము, ప్రభుత్వం పాటించాలని కోరుతున్నాను.

10.00 ఉ॥

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి:- డిమాండ్ అడిగారు, అది రూ.2,00,000/-ల డిమాండ్ నర్. షాప్సుకు ప్రైవసీలేదని చెప్పారు, వాటిని పంపమనండి, యాక్షన్ తీసుకుటుంటాము.

డెప్యూటీ స్పీకర్:- క్వశ్చన్ నెం.1954. సింగిల్ సప్లిమెంటరీ.

నగరపాలక సంస్థల ఆర్థిక స్థితి

86-

*1954- సర్వశ్రీ కె.సుబ్బరాజు (విజయవాడ), సి.హెచ్.విద్యాసాగరరావు (మెట్‌పల్లి), బద్దం బాల్‌రెడ్డి, బి.వెంకటేశ్వరరావు, పి.రామయ్య (నిడుమోలు), ఎన్.రాఘవరెడ్డి (నక్రేకల్), జె.వెంకయ్య (అల్లూరు), శ్రీమతి పి. భారతి (నత్తెనపల్లి), సర్వశ్రీ బి. సత్యనారాయణ (పేనుగొండ) సి.హెచ్.విఠల్‌రెడ్డ (నర్సపూర్):- పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(ఆ) రాష్ట్రంలోని నగరపాలక సంస్థ మేయర్లు, పట్టణపాలక కౌన్సిళ్ళ అధ్యక్షులు, నగరపాలక సంస్థల, పట్టణపాలక కౌన్సిళ్ళ ఆర్థిక పరిస్థితులను మెరుగుపర్చడానికి మరిన్ని అధికారాలనుకోరిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఏ విషయాలలో మరిన్ని అధికారాలడిగారు, ఈ విషయంలో ప్రభుత్వం తీసికొంటున్న చర్యలేవి?

బి.సత్యనారాయణ మూర్తి :- (ఆ) అవునండి.

(ఆ) కేంద్ర ప్రభుత్వ ఆస్తులపై పన్ను విధింపు, కేబుల్ టెలివిజన్ ఆపరేటర్లపై వినోదపు పన్ను, అన్యాయాక్రమణ రుసుములు, గ్రంథాలయ సెస్సు వసూలు విషయాలలో వారు మరిన్ని ఆర్థికపరమైన అధికారాలను కోరారు. మోటారు వాహనాల పన్ను, టోర్‌గేట్ పన్ను మొదలైన వాటి విషయంలో గ్రాంట్లు, వ్యవహారాల కేటాయింపును పెంచాలని అభ్యర్థించారు. ఈ విషయాలన్నీ రాష్ట్ర ఆర్థిక సంఘం పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ కె.సుబ్బరాజు :- అధ్యక్షా, నగరపాలక సంస్థ మేయర్లు, మున్సిపల్ చైర్మన్‌లు కోరినటువంటి వాటిలో ఆర్థికపరమైన అధికారాలు, పాలనాపరమైన అధికారాలు రెండూ ఉన్నాయి. కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీలయొక్క ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలకే సరిపోతుంది. మంత్రిగారు చెప్పిన వాటిలో రెండు, మూడు విషయాలు మాత్రమే ఉన్నాయి. పంచాయితీలకు ఇస్తున్న పద్ధతిలో కార్పొరేషన్లకు కూడా సినరైజ్ ఛార్జీలు ఇవ్వవలసి ఉన్నది. విద్యుత్ బిల్లుకు సంబంధించి, మంచినీటికే సంబంధించి కూడా కమర్షియల్ రేటు వసూలు చేస్తున్నారు. ఈ విషయంలో రాయితీ ఇవ్వాలి అని కోరుతున్నారు. వాహనాల మీద పన్నులను కూడా ఉపసంహరించరకోవాలని కోరటం జరుగుతున్నది. గ్రంథాలయాలకు సంబంధించి ప్రతి రూపాయికి 8పైసలు వసూలు చేసే అధికారం గ్రంథాలయ సంస్థలకు ఇస్తున్నారు. మున్సిపాలిటీలకు అవి ఏర్పాటు చేసుకొనుటకు 50శాతం రాయితీ కల్పించమని కోరటం జరుగుతున్నది. మోటారు వాహనాలు, ఎక్సైజ్‌లకు సంబంధించి పన్ను వసూలు చేసే అధికారం కూడా తమకే ఉండాలని కోరుతున్నారు. పాలనాపరమైన అధికారాలను లక్షలాది ప్రజలచేత ఎన్నుకోబడినటువంటి మేయర్లు, చైర్మన్‌లకు ఇవ్వకుండా హరించివేసి, కమీషనర్లకు దత్తత చేశారు. దీనిని మార్చడానికి ఏమి చర్యలు తీసుకోబోతున్నారని వారు నన్ను అడిగారు. కమిషనర్‌కు రూ.20,00,000/-లు ఖర్చు పెట్టడానికి అధికారం ఇచ్చారు. అదే మేయర్లకు గాని చైర్మన్‌లకు గాని కనీసమైనటువంటి అధికారాలు కూడా లేవు. వారి అధికారాలు పెంచటానికి ఏమి చర్యలు తీసుకోబోతున్నారు? ఆర్థిక సంఘం సిఫార్సు చేస్తుందని చెప్పారు. అవి ఎప్పటిలోగా వస్తుంది? ఎప్పటిలోగా అమలు జరుపుతారు?

శ్రీ బి.సత్యనారాయణమూర్తి:- ఫైనాన్స్ మేటర్స్ అన్నీ ఫైనాన్స్ కమిషన్ చూసుకుంటుంది. కేబుల్ టి.వి. గ్రంథాలయాల సెస్సు, సినరైజ్, మోటారు వాహనాలు, టోల్‌గేట్ మొదలైనవి ఫైనాన్స్ కమిషన్ రిపోర్ట్ రాగానే తగిన చర్యలు తీసుకుంటాము. పాలనాపరమైన ఆమోదాలు గతంలో ముఖ్యమంత్రిగారు ఇచ్చారు. రూ.50,000/-ల వరకు శాంక్షన్ చేసే అధికారం మేయర్ స్కీమ్ క్రింద వారికి ఇచ్చారు. గతంలో కార్పొరేషన్ కమిషనర్‌కు రూ.20,00,000/-ల శాంక్షన్ వపర్ ఉండేది. దానిని రూ.10,00,000/-లకు తగ్గించమని మేయర్లు కోరటం జరిగింది. ఆవిధంగానే తగ్గించాము. సాక్షను రెవ్యూ చేసే అధికారం అడిగారు, ఇచ్చాము. హాస్పటల్స్ మందులు కొనుగోలు చేసే అధికారం కావాలంటే ఇవ్వడం జరిగింది. అలాగే ఫ్లాట్స్ మోడ్రనైజేషన్ చేసే అధికారం అడిగారు, ఇవ్వడం జరిగింది. విజయవాడ కార్పొరేషన్‌లో కొన్ని బహిరంగ స్థలాలను వేలం వేసుకొనే అధికారం అడిగారు, ఇవ్వడం జరగింది. మేయర్లకు సిబ్బంది పర్యవేక్షణ అధికారం కూడా కోరగానే ఇవ్వడం జరిగింది. పరిపాలనా పరమైన అంశాలు ఇంకా కొన్ని ఉన్నాయి. పరిశీలించి ఉత్తర్వులను ఇవ్వటం జరుగుతుంది. ఆర్థికపరమైన విషయాలు

మాత్రం తప్పనిసరిగా ఫైనాన్స్ కమీషన్ రిపోర్ట్ రాగానే అవసరమైన నిర్ణయాలు తీసుకొని ఉత్తర్వులు జారీ చేస్తాము.

శ్రీ సిహెచ్.విద్యాసాగర రావు:- రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలు దాదాపు 10సంవ్సరాల క్రితం వరకు ఆడిట్‌కాని మాట వాస్తవమేనా? రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలు కలెక్ట్ చేసినటువంటి డబ్బు కేవలం జీతభత్యాలకు మాత్రమే సరిపోతున్న పరిస్థితి ఉందనడం వాస్తవమేనా? 74వ రాజ్యాంగ సవరణ ద్వారా రాష్ట్రంలో ఉన్నటువంటి మున్సిపాలిటీలకు విధిగా 15సబ్జెక్ట్‌లు ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. అది షెడ్యూల్ 12లో పెట్టడం జరిగింది. దీనిని ఆచరించుటకు ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తుంది. జి.ఓ.ఎమ్.ఎస్.నెం.833, తేది. 11-10-96ద్వారా జగిత్యాల, మంచిర్యాల, భూంగనూరు తదితర మున్సిపాలిటీలకు లక్షలాది రూపాయలు ఎన్నికల ముందు మీరు ప్రొవైడ్ చేసిన మాట వాస్తవమేనా?

శ్రీ బి.సత్యనారాయణ మూర్తి:- గౌరవ సభ్యులు డిమాండ్స్‌లో లేనటువంటివి, ప్రత్యేకంగా కొన్ని మున్సిపాలిటీల గురించి ప్రశ్నించారు. దీనికై వేరే క్వశ్చన్ ఇవ్వండి, సమాధానం అందచేస్తాము.

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:- మున్సిపల్ చైర్ పర్సన్స్‌కు సంబంధించిన ప్రశ్నకు సమాధానం ఇవ్వలేదు. వాళ్లకు కావలసిన అధికారాలు, వారిచ్చిన వినతిపత్రంలో వారికి చెందవలసిన 15సబ్జెక్ట్‌లు ఇస్తూ, మీరు కమీషన్ రిపోర్ట్ ఇవ్వవలసిన అవసరం లేదని, టాక్సెస్ వాళ్ళే వసూలు చేసుకుని స్వావలంబన డెవలప్ చేసుకుంటామన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో ఎందుకు జాప్యం చేస్తుంది? రెండవది మీరు జి.ఓ.ఎమ్.ఎస్.నెం.833క్రింద కొన్ని మున్సిపాలిటీలకు లక్షలాది రూపాయలు ఇచ్చారు. మిగతా మున్సిపాలిటీలకు కూడా ఈవిధంగా ఇస్తారా?

శ్రీ బి.సత్యనారాయణమూర్తి:- 15అంశాలు అన్నారు. కొన్ని అధికారాలు అప్పుడే ముఖ్యమంత్రి గారు చైర్ పర్సన్స్‌కు ఇవ్వడం జరిగింది. సాఫ్ట్ రెవ్యూ చేసే అధికారం చైర్‌పర్సన్స్‌కు ఇవ్వడం జరిగింది. ఖాళీగా ఉన్న స్థలాలను అమ్ముకుని మార్కెట్ కాంప్లెక్స్‌లు కట్టుకుంటామన్నారు. అదేశాలు ఇవ్వడం జరిగింది. శానిటేషన్, వాహనాల కొనుగోలు గురించి అడిగారు, అవి కూడా ఇవ్వడం జరిగింది. కొన్ని పరిశీలనలో ఉన్నాయి. తప్పనిసరిగా అవసరమైన ఉత్తర్వులు ఇస్తాము. కొన్ని మున్సిపాల్టీలకు ప్రత్యేకంగా నిధులిచ్చారని విద్యాసాగరరావు గారు చెప్పారు. రాజమండ్రిలో శానిటేషన్ అవసరం వచ్చింది. అందుకు ముఖ్యమంత్రిగారు వెంటనే కొన్ని నిధులు మంజూరు చేశారు. అత్యవసరంగా భావిస్తే అవి మంజూరు చేస్తాము. విద్యాసాగరరావుగారి దృష్టిలో ఏమైనా ఉంటే పంపించమనండి. శాంక్షన్ చేస్తాము.

(అంతరాయం)

శ్రీ బి.వెంకటేశ్వరరావు:- నాకంటే ముందు మాట్లాడిన శాసనసభ్యులు చాలా విషయాలు మాట్లాడారు. దురదృష్టం ఏమంటే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను మున్సిపాలిటీలుగా చూస్తుంటే రాష్ట్రం వాటిని పంచాయితీ బోర్డులుగా చూస్తున్నది. 1992లో మున్సిపాల్టీలకు, కార్పొరేషన్లకు ఉన్నటువంటి అధికారాలను హరిస్తూ అనాడు ఉన్న ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకున్నది.

కొత్తగా ఎన్నికలు జరిగిన తరువాత సెప్టెంబర్, 1995లో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ చైర్మన్‌లు సమావేశమై తీర్మానం చేసి, ఆ సందర్భంలో గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారిని కలిసారు. ఈ విషయాన్ని పరిశీలిస్తామని చెప్పారు. కొత్త మంత్రిగారు వచ్చిన తరువాత మరల విజయవాడలో జనవరి 15న కలిసి సుదీర్ఘమైన మెమురాండం ఒకటి ఇచ్చారు. ప్రజా ప్రాతినిధ్య చట్టప్రకారం ఎన్నుకోబడినటువంటి కార్పొరేషన్ మేయర్ల, మున్సిపల్ చైర్మన్ల అధికారాలను కమీషనర్‌కు కట్టబెట్టడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించడం జరిగింది. మున్సిపాలిటీలకు ముఖ్యంగా వచ్చే ఆదాయ మార్గాలైన వినోదపు పన్ను, వెహికల్స్ పై పన్నులను కేంద్రం రాష్ట్రాలు వసూలు చేస్తుంటే ఏవిధంగా కొల్లగొడుతుందో, అదే విధమైన అధ్వాన్న పరిస్థితి ఇక్కడ కూడా నెలకొని ఉంది. వాళ్లకు రూ.45,00,000/-రావాలి. పువ్వాడ నాగేశ్వరరావు గారు, నేను, ఆ చైర్మన్‌గారు ముఖ్యమంత్రిగారిని కలిసాము. దానిని వెంటనే రిలీజ్ చేస్తామన్నారు. తాత్సారం చేయడంవల్ల చాల నష్టం ఉంది. ఎప్పటిలోగా చేస్తారు? వారి అధికారాలను నిర్దిష్టంగా చెప్పండి. చట్టబద్ధంగా ఎన్నికైనటువంటి వారిని వదిలిపెట్టి కమిషనర్‌కు అధికారాలు ఇవ్వటంలో ఔచిత్యం ఏమిటి? 74వ రాజ్యాంగ సవరణ చెప్పారు. అధికారాలను కమిషనర్‌కు ఇవ్వడంలో ఔచిత్యం ఏమిటి? అని మున్సిపల్ మంత్రిగారిని అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకొని సమాధానం చెబితే బాగుంటుంది.

10-10 ప. శ్రీ వి.సత్యనారాయణ మూర్తి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు కమిషన్ రిపోర్టు ఎప్పటిలోగా వస్తుందని అడిగారు. రిపోర్టు 31-5-1997లోపల వస్తుంది అధ్యక్షా, రాగానే ఫైనాన్స్ మ్యాటర్‌కు సంబంధించిన విషయాలు పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అలాగే ఖమ్మం మునిసిపాలిటీ గురించి రిపోర్ట్ ఇచ్చామని చెప్పారు. ఈరోజే దానిని పరిశీలించి తప్పనిసరిగా చర్య తీసుకుంటామని తమ ద్వారా హామీ ఇస్తున్నాను.

శ్రీ పి.జనార్దనరెడ్డి:- అధ్యక్షా, నగరపాలక సంస్థల ఆర్థిక పరిస్థితి చాలా అధ్వానంగా ఉంది. కొన్ని కొన్ని చోట్ల పారిశ్రామిక సంస్థలు వసూలు చేస్తున్నటువంటి వృత్తిపన్ను నగర పాలక సంస్థలు, మునిసిపాలిటీలకు అందడం లేదు. వాటిని ప్రభుత్వమే తీసుకోవడం జరుగుతున్నది. ఈ వృత్తిపన్నును మునిసిపాలిటీలకే ఇవ్వాలి. అలాగే గత అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు 10 కోట్ల రూపాయలు, కుడాకు 3 కోట్ల రూపాయలు రోడ్లు తదితర అభివృద్ధి పనుల నిమిత్తం విడుదల చేస్తామని చెప్పారు. ఒట్టి మాటలేనా, లేక ఆ డబ్బును రిలీజ్ చేస్తున్నారా?

శ్రీ వి.సత్యనారాయణ మూర్తి:- శివారు మునిసిపాలిటీలకు వృత్తిపన్ను అందడం లేదని గౌరవ సభ్యులు చెప్పారు. ఆ విషయాన్ని పరిశీలిస్తాము. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు ముఖ్యమంత్రిగారు ప్రకటించింది రూ.11.50 కోట్లు అధ్యక్షా, వారు 10 కోట్లు అని చెప్పారు. ఇంతవరకు రూ.6కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. పనులు అవుతున్నాయి. మిగతా మొత్తాన్ని కూడా రిలీజ్ చేస్తాము. కుడాకు కూడా ఆ డబ్బు రిలీజ్ చేస్తాము.

(అంతరాయం)

శ్రీ పి.జనార్దనరెడ్డి:- అధ్యక్షా నేను మంత్రిగారికి మనవి చేసేదేమంటే ఎక్కడయితే ఇండస్ట్రీస్ ఉన్నాయో, వారు వసూలు చేస్తున్నటువంటి వృత్తిపన్నును మునిసిపాలిటీలకు ఇవ్వడంలేదు. మునిసిపాలిటీలలో సిబ్బందిలేక పారిశుధ్య పనులు నిలిచిపోయాయి. రంగారెడ్డి

జిల్లాలోని తొమ్మిది మునిసిపాలిటీలలో సరియైన సిబ్బంది లేక డ్రైనేజీలు లీకవుతున్నా పట్టించుకొనేవాడు లేడు. అలాగే నీటి కనెక్షన్స్ ఇచ్చేవారు లేరు. కాబట్టి ఈ వృత్తిపన్నును ఎప్పటినుండి మునిసిపాలిటీలకు చెల్లిస్తారు?

శ్రీ బి.సత్యనారాయణ మూర్తి:- వృత్తిపన్నుకు సంబంధించిన విషయాలను అధికారులతో సమీక్షించి తప్పనిసరిగా మునిసిపాలిటీలకు అందజేస్తాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- అధ్యక్షా, రాష్ట్ర వ్యాపితంగా అనేక కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు చాల కాలం నుంచి ఉన్నాయి. వీటికి అంత రిలీజ్ చేశాము, ఇంత రిలీజ్ చేశాము అంటూన్నారు కాని, నేను స్పెసిఫిక్‌గా ఖమ్మం మున్సిపాలిటీ గురించి చెప్పగలుగుతాను. 52 లక్షల రూపాయలు ప్రభుత్వం ఖమ్మం మునిసిపాలిటీకి బకాయి ఉన్నదో, ఎప్పటిలోగా ఇస్తారు? కనీసం సంవత్సరం ఆఖరులోగానైనా రిలీజ్ చేస్తారా?

శ్రీ బి.సత్యనారాయణ మూర్తి:- అధికారులతో మాట్లాడి మార్చి నెలఖరులోగా మూడవ, నాల్గవ క్వార్టర్లకు సంబంధించిన మొత్తాలను రిలీజ్ చేస్తాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- క్వశ్చన్ నెం.3595...

(అంతరాయం)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు హైదరాబాదు సిటీ విషయంలో కమీషనర్ లేరు, స్పెషల్ ఆఫీసర్ ఉన్నారు. హైదరాబాదు పరిసర మునిసిపాలిటీలకు కూడా ఎన్నికలు జరగలేదు. గతంలో కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంలో హైదరాబాదు మెగాసిటీ ప్రాజెక్టుకు రూ.937 కోట్లతో ఒక పథకం తయారు చేశారు. రోడ్ల వెడల్పు తదితర అభివృద్ధి కార్యక్రమాలతో హైదరాబాదును సుందరవనంగా తీర్చిదిద్దడానికి గాను గత ప్రభుత్వాలు రూ.100కోట్లు కేంద్రం నుంచి తీసుకురావడం జరిగింది. ఇప్పుడు రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉంది. కేంద్రంలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం ఉంది. మెగాసిటీ క్రింద ఈ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత, లేకపోతే శ్రీ చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఎంత గ్రాంట్లు తీసుకువచ్చారు? మెగాసిటీ క్రింద 1993-94నుండి 1996-97వరకు ఎంత మొత్తం తీసుకువచ్చారు?

శ్రీ బి.సత్యనారాయణ మూర్తి:- అధ్యక్షా, డిమాండ్‌లో గత సంవత్సరం చంద్రబాబు నాయుడుగారు కేంద్రం నుంచి ఎంత నిధులు హైదరాబాదు మెగాసిటీకి తీసుకువచ్చారు మొదలైన వివరాలన్నీ డిమండ్‌లో తెలియజేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

10.20 ఉ॥ **శ్రీ సిహెచ్ విఠల్ రెడ్డి:-** అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వ ఆస్తులపై పన్ను విధింపు కేబుల్ డివిజన్ ఆపరేషన్‌పై వినోదం పన్ను, అన్యాక్రమణల రుసుములు, గ్రంథాలయాలపై పన్నులు యివన్నీ వున్నాయి గదా, వీనిని గురించి చట్టంలో మార్పులు తీసుకువచ్చి ఈ అధికారాలు మున్సిపాలిటీలకు, కార్పొరేషన్‌కు యిస్తారా? యిచ్చినట్లయితే ఆదాయం పెరుగుతుంది.

శ్రీ బి.సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, నేను యింతకుముందే గౌరవ సభ్యులు అడిగినపుడు చెప్పాను. 31-5-97న కమీషన్ రిపోర్టు వస్తుంది. రిపోర్టు రాగానే తప్పనిసరిగా

అందులో కొన్ని పరిశీలన చేసి ప్రభుత్వం కొన్ని ఆమోదించి ఆర్థిక పరిపుష్టిని పెంచుకోవడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

సామాజిక ఆరోగ్య మార్గదర్శకుల పథకం

87-

*3595-(డబ్ల్యూ)- సర్వశ్రీ జక్కా వెంకయ్య, పి.రామయ్య, బి.వెంకటేశ్వరరావు, ఎన్.నర్సింహారెడ్డి (నల్గొండ), డి.రాజగోపాల్ (ఆచంట), కె.రాములు (ఇబ్రహీంపట్నం), కె.బొజ్జి (భద్రాచలం):- వైద్య, ఆరోగ్య శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) భారత ప్రభుత్వం ప్రవేశపెట్టి సామాజిక ఆరోగ్య మార్గదర్శకుల పథకాన్ని నిలిపివేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు గల కారణము లేవి:

(ఇ) పై పథకమునకు బదులుగా, మారు మూల. వైద్యసదుపాయాలు అందుబాటులో లేని ప్రాంతాలలో వేద ప్రజలకు ప్రత్యామ్నాయ వైద్య పరిచర్యకులను ఏర్పాటు చేయుటకు ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వానికున్నదా;

(ఈ) లేనిచో, ఆ కార్యక్రమాన్ని పట్టష్ట పరచుటకు గాను అవసరమైన మార్పులు చేసి ఆ పథకాన్ని పునరుద్ధరించుటకు ప్రభుత్వం పునఃపరిశీలిస్తుందా?

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (డాక్టర్ ఎన్.జనార్దనరెడ్డి):- (అ) అవునండీ.

(ఆ) కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నత అధికార సంఘం సిఫారసులపై. రాష్ట్ర ప్రభుత్వం, 21-3-94 తేదీగల ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ (హెచ్2) శాఖ, ఆర్.టి.నెం.419 జి.ఓ.లో, 1-10-1993నుండి గ్రామీణ ఆరోగ్య మార్గదర్శక పథకాన్ని నిలిపివేసింది.

(ఇ) రాకపోకలకు వీలుకాని ప్రాంతాలతో సహా. మారుమూల ప్రాంతాలలోని 3000 మంది జనాభా అవసరాలను తీర్చడానికి ఒక్కొక్క ఉప-కేంద్రంలో ప్రస్తుతం ఒక పురుష హెల్త్‌వర్కరును ఒక మహిళా హెల్త్ వర్కరును నియమించడమైంది.

(ఈ) అటువంటి ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదు. ఈ పథకాన్ని పునరుద్ధరించవలసిన అవసరం ఏదీ లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జక్కా వెంకయ్యగారూ, సింగిల్ సిప్లిమెంటరీ ప్లీజ్.

శ్రీ జక్కా వెంకయ్య:- అధ్యక్షా, గతంలో 17వ తేదీన ప్రారంభంలో దీనిని సభ దృష్టికి తీసుకువచ్చాము. యిది చాలా కీలకమయినది. పథకం చేశాము. వారికి పంపించాము. వీరికి పంపించాము అని మంత్రిగారు సమాధానం చెప్పారు. దయచేసి ఈ నెలాఖరులోగా మరొక రోజు యిప్పించండి. చర్చ జరుగకపోతే దీనివల్ల ఉపయోగం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అలాగేనండి, పోస్ట్‌పోన్ చేస్తున్నాం. క్వశ్చన్ నెం.3235, సింగిల్ సప్లిమెంటరీ.

పదవతరగతి పరీక్షలలో సున్నా ఫలితాలు

88-

*3235- శ్రీ జి.విజయరామారావు (గజ్వేల్), శ్రీమతి వై.నీతాదేవి, శ్రీ ఎ.జె.వి.బి.మహేశ్వరరావు (అల్లవరం), శ్రీమతి కె. ప్రతిభా భారతి, సర్వశ్రీ పి.జనార్దన్ రెడ్డి, డి.యల్.రవీంద్రా రెడ్డి (మైదుకూరు), ఎం. కోదండరెడ్డి, కె.ఆర్.సురేష్ రెడ్డి (బాలకొండ), జె.సి.దివాకరరెడ్డి (తాడిపత్రి), కె.లక్ష్మీనారాయణ (పెదకూరపాడు), ఇ. ప్రతాపరెడ్డి, డి.నాగేదండ్, చిక్కాల రామచంద్రరావు (తాళ్ళరేవు):- పాఠశాల విద్యా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1996లో జరిగిన పదవ తరగతి పరీక్షలలో జంటనగరాలలోని 27పాఠశాలలు (16 ప్రభుత్వ పాఠశాలలు, 11 ఎయిడెడ్ పాఠశాలలు) సున్నా ఫలితాలు పొందిన విషయం వాస్తవమేనా;

(ఆ) గత సంవత్సరం 13 పాఠశాలలు మాత్రమే సున్నా ఫలితాలు పొందిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, క్షీణతకుగల కారణాలేవి. దానిని అరికట్టుటకు ప్రభుత్వం తీసికొన్న చర్యలేవి?

సెకండరీ విద్యాశాఖ మంత్రి (శ్రీ.కె.ఇ.ప్రభాకర్):- (అ) లేదండి.1996, మార్చిలో జరిగిన ఎస్.ఎస్.సి. పబ్లిక్ పరీక్షలలో జంటనగరాలలో 13 ప్రభుత్వ పాఠశాలలు, 6 ఎయిడెడు, అన్-ఎయిడెడు పాఠశాలలు మొత్తం 19 పాఠశాలలు 'సున్నా' శాతం ఫలితాలను సాధించాయి.

(ఆ) అవునండి.

(ఇ) ప్రతి జిల్లాకు, జిల్లా ఉత్తీర్ణతల శాతాన్ని దృష్టిలో పెట్టుకుంటూ, పాఠశాలవారీగా లక్ష్యాలను నిర్ణయించడం జరిగింది. అంతే కాకుండా, జిల్లా స్థాయి తక్కువ ఫలితాల కమిటీలు కూడ ప్రతిపాఠశాల ఫలితాలను సమీక్షిస్తూ, వాటి ఫలితాల మెరుగుదల కోసం చర్యలు తీసుకుంటాయి. లెక్కలు, సైన్స్, ఇంగ్లీషు వంటి కష్టమయిన సబ్జెక్టులలో ఎస్.సి.ఇ.ఆర్.టి. వారు శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. కంప్యూటర్ల సహాయంతో ప్రతి ఉపాధ్యాయుని పనితీరును సమీక్షించడమవుతున్నది. ఫలితాలను మెరుగుపరచడం కోసం పాఠశాలల్లో ప్రత్యుపాయ బోధనా, ప్రత్యేక శిక్షణా తరగతులను ఏర్పాటు చేయడమవుతున్నది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులను నియమించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగింది.

డాక్టర్ జి.విజయరామారావు:- అధ్యక్షా, జీరో ఫలితాలను సాధించడంలో జంటనగరాలు అగ్రస్థానాన్ని ఆక్రమించుకొంటున్నాయి. 1990లో 5 ప్రభుత్వ పాఠశాలల్లో జీరో ఫలితాలు మరి ప్రయివేట్ పాఠశాలల్లో ఒకటే ఉంది. అలాగే 1995లో 9 ప్రభుత్వ పాఠశాలల్లో జీరో ఫలితాలు మరి ప్రయివేట్ పాఠశాలల్లో 5 వున్నాయి. మరి 1996లో మాత్రం ఇది 16 ప్రభుత్వ పాఠశాలల్లో జీరో ఫలితాలున్నాయి. ప్రయివేట్ సెక్టార్‌లో ఎయిడెడ్ స్కూళ్లలో, ప్రయివేట్ స్కూళ్ళలో కేవలం జీరో ఫలితాలు 11 స్కూళ్ళలో వచ్చాయి, యిది కేటా చూస్తే ప్రతి సంవత్సరం జీరో ఫలితాలు

ప్రభుత్వ పాఠశాలల్లో విపరీతంగా పెరుగుతోంది సార్. మరి ఈ గత 5 సంవత్సరాలు, 10 సంవత్సరాలు అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వపరంగా ఈ జీరో ఫలితాలు రావడానికి కారణాలు ఏమిటి? Sir, the number of schools registering zero percentage is increasing year after year. This has been happening particularly in the case of Government Schools. My specific question through you to the Government is - What are the areas in which schools were registering zero percentage, and the causes responsible for that. What is the action taken by the govemmnt to prevent this trend, especially in Government Schools?

శ్రీ కె.ఇ.ప్రభాకర్:- అధ్యక్షా, జంటనగరాలలో తక్కువ ఫలితాలను, జీరో ఫలితాలను సాధించిన స్కూళ్లను ఎన్.ఇ.ఆర్.టి. వారు దత్తత తీసుకున్నారు. దాదాపు ప్రతి సబ్జెక్ట్‌కు సంబంధించి వారంవారం పరీక్షలు నిర్వహించడం, పబ్లిక్ పరీక్షల్లో అడిగే ప్రశ్నలకు తగు సమాధానాలను అభ్యసింపజేయడం మొదలైనవి ఎన్.ఇ.ఆర్.టి.వారు చేపడుతారు. ఈ విధంగా వారు అడాప్షన్ తీసుకున్నారని మన గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- పోస్ట్‌పోన్ చేయండి సార్.

మిన్టర్ డెప్యూటీ స్పీకర్:- పోస్ట్‌పోన్ చేశామండి. ప్లీజ్ కూర్చోండి.

(అంతరాయం)

షంషాబాద్ మండలంలో కంట్రాక్టరు అక్రమంగా డబ్బును డ్రా చేయుట

89-

*3824-వర్యశ్రీ సిహెచ్.రామచంద్రా రెడ్డి (వాయలపాడు), జి.వీరాశివారెడ్డి (కమలాపురం), పి.కేశవ్ (ఉరవకొండ),శ్రీమతి కె. ప్రతిభా భారతి:- పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) షంషాబాద్ మండలంలో నిరక్షరాస్యులైన నానజ్‌పూర్ సర్పంచ్, రామంజపూర్ సర్పంచ్‌లకు చెందిన వరుసగా పదకొండు మరియు మూడు చెక్కులపై సీలుతో సహా వారి సంతకాలను ఫోర్జరీ చేసి ఒక కంట్రాక్టరు రూ.14,85,864/- (అక్షరాలా పదునాలుగులక్షల ఎనభై ఐదువేల ఎనిమిది వందల అరవై నాలుగు రూపాయలు) మొత్తాన్ని డ్రా చేసిన విషయం వాస్తవమేవా;

(అ) అయినచో, ఆ మొత్తాన్ని రాబట్టుటకు తీసికొన్న చర్యలేవి?

పంచాయతీ రాజ్ శాఖ మంత్రి (డాక్టర్ కోడెల శివప్రసాదరావు) :-

(అ) (అ) శ్రీ భూపాల్‌రెడ్డి అనే ఒక కాంట్రాక్టరు, రామానుజాపూర్‌కు చెందిన రెండు చెక్కులు, వానాజీపూర్‌కు చెందిన 11 చెక్కులను ఉపయోగించారు. కొత్తపల్లి, రాహుల్‌పల్లి, కొల్లూరు గ్రామ పంచాయతీల సర్పంచుల సంతకాలను ఫోర్జరీ చేసి, హైదరాబాదులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు గృహకల్ప బ్రాంచి మండి రూ.14,85,864/-ల మొత్తాన్ని డ్రా చేశారు.

ఆ కాంట్రాక్టరు, నానాజీపూర్, రామానుజాపూర్ గ్రామ పంచాయతీల చెక్కులు, కార్యాలయ ముద్రలు ఉపయోగించాడు. అంతేగాసీ, శంషాబాదు మండలంలోని వానాజీపూర్, రామానుజాపూర్ గ్రామపంచాయతీల నిధులను డ్రా చేయలేదు. నీవిలు కాంట్రాక్టరు శ్రీ భూపాల్‌రెడ్డి నుండి 17-10-1996 తేదీన రూ.12,66,500/-ల మొత్తాన్ని రాబట్టడమయింది. రంగారెడ్డి జిల్లా, డి.టి.ఓ. కార్యాలయానికి చెందిన సీనియరు ఆకౌంటెంటు, శ్రీ కె.కామరయ్య నుండి రూ.75,000/-లను రాబట్టడమయింది. పోలీసులు అపరాధులను కస్టడీలోకి తీసుకున్నారు. ఈ కేసు ఇంకా రాజేంద్ర నగరు పోలీసు స్టేషను పరిధి క్రింద పోలీసుల దర్యాప్తులో వుంది. నిందితులను ఆ తరువాత బెయిలుపై విడుదల చేయడం జరిగిందని నివేదించారు.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- అధ్యక్షా, మంత్రిగారు జవాబు చెబుతూ ఆంధ్రలో ఫ్రాడ్ జరిగిందని చెప్పి ఒప్పుకున్నారు. నేను గౌరవ మంత్రిగారికి ఒకటి తెలియజేస్తున్నాను. ఆ కాంట్రాక్టర్స్ యిష్టం వచ్చినట్లు, డబ్బు వాడుకోవడం, ఫోర్జరీలు కూడా చేస్తున్నారు సార్. వీళ్లందరినీ కూడా బ్లాక్‌లిస్ట్‌లో పెట్టవలసిన అవసరం ఎంతైనా వుంది. ఉవిధంగా ఫ్రాడ్ జరిగినటువంటి కేసులు ఎన్నో వున్నాయి. ప్రతి ఒక్కరిపైన కేసు పెట్టడం, కోర్టుకు వెళుతున్నాం సార్. దే ఆర్ గెట్టింగ్ బెయిల్ సార్. ఈజీగా బెయిల్ తెచ్చుకుంటున్నారు. మరి బ్రహ్మాండంగా కాంట్రాక్ట్ చేసుకుంటున్నారు. దే ఆర్ ఎర్నింగ్ ఎ లాట్ ఆఫ్ మనీ సార్. అందుకని వీళ్ళందరినీ బ్లాక్‌లిస్ట్‌లో పెట్టవలసిన అవసరం ఎంతైనా వుంది. యిటువంటి కేసులు మరి ప్రభుత్వం దగ్గర ఎన్ని వున్నాయో చెప్పమని గౌరవమంత్రిగారిని తమరి ద్వారా ప్రశ్నిస్తున్నాను.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- ఈ యొక్క కాంట్రాక్టర్లపైన వివిధ కేసులను బనాయించడం, చీటింగ్ క్రింద గాని, ఫోర్జరీ క్రిందగాని వివిధ సెక్షన్‌ల క్రింద వాళ్ళపై కేసులను పెట్టడం జరిగింది. అంతేగాకుండా బ్యాంకులనుండి డ్రా చేసిన రూ.14.85 లక్షల మొత్తాన్ని కూడా రికవరీ చేయడం జరిగింది. యింకా రూ.1.44లక్షలను రాబట్టడానికి చర్యలు తీసుకుంటున్నాం. యిలాంటి కేసుల గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే, గౌరవసభ్యులు ఏమైనా సమాచారం యిస్తే చర్యలు తీసుకుంటామని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

సాహెబ్ నగర్‌లో ఎర్రమట్టి అక్రమ త్రవ్వకం

90-

*1354-(ఏ)- సర్వశ్రీ పి.జనార్ధన రెడ్డి, ఎం.కోదండరెడ్డి, కె.ఆర్.సురేష్ రెడ్డి, డి.వాగేందర్:- రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నాగార్జునసాగర్ జాతీయ రహదారి ప్రక్కన ఉన్న కప్పరాయ చెఱువు ఒడ్డువను, హైదరాబాద్ నగర శివారులోని సాహెబ్ నగర్‌లో బతుకమ్మకుంట చెఱువు దగ్గరకూడా, రెవెన్యూ మరియు అటవీ అధికారుల కుమ్మక్కుతో, గత పది సంవత్సరాలుగా ఎర్రమట్టి అక్రమ త్రవ్వకాలు కొనసాగుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఈ అక్రమ త్రవ్వకాలతో ప్రమేయం ఉన్న వ్యక్తులెవరు, వారిపై తీసుకున్న చర్యఏమి?

రెవెన్యూశాఖ మంత్రి (శ్రీ టి.దేవేందర్ గౌడ్):- (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

10-30 ఉ. శ్రీ పి.జనార్ధనరెడ్డి:- నాగార్జునసాగర్ హైవేకు ప్రక్కన వున్న కప్పరాయ చెరువు ఒడ్డునను, హైదరాబాదు నగర శివారు అయిన సాహెబ్‌నగర్‌లోని బతుకమ్మకుంట చెరువు దగ్గర రెవిన్యూ మరియు అటవీ అధికారుల రహస్య సమ్మతితో అక్రమంగా ఎర్రమట్టిని త్రవ్వి తీసుకుంటున్న విషయం వాస్తవమేనా? ప్లాట్లు చేసి అమ్ముతున్నారు. అది చాలదు. అదికూడా క్వశ్చన్‌లో ఇచ్చాము. అయితే, యీ అక్రమ త్రవ్వకాలతో ప్రమేయం ఉన్న వ్యక్తులు ఎవరు? వారిపై ఏమి చర్య తీసుకున్నారు? మీ ద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటే, ఇంతకుముందు చెరువులను రక్షించాలనే ఉద్దేశ్యంతో మినిస్టరు గారు మీటింగుకు పిలవడం జరిగింది. మా పార్టీ తరపున శ్రీ ఎం.కోదండరెడ్డి గారు హాజరయ్యారు. ఆయన హుడా చైర్మన్‌గా వుండి ప్రొటెక్షన్ చేయాలనే ఉద్దేశ్యంతో ఎన్నో చర్యలు తీసుకోవడం జరిగింది. యీ చెరువుల్లో ఎర్రమట్టిని తీసుకుపోవడమే కాకుండా ప్లాట్లు చేసి అమ్ముతున్నారు. ప్రభాకరరెడ్డి. వైస్‌రాయ్ హోటల్ యజమాని, ముఖ్యమంత్రిగారికి సన్నిహితుడు, స్నేహితుడు యిక్కడ యీ చెరువులో 70ఎకరాలు ప్లాట్లు చేసి అది అమ్మడం జరుగుతూ వున్నది. ఒకవైపు గవర్నమెంటు ఏమో చెరువులను ప్రొటెక్టు చేస్తామంటున్నారు. ఇక్కడ ఏమో ప్లాట్లు చేస్తూ అమ్ముతున్నారు. మా దృష్టికి ఎన్నోసార్లు తీసుకువావడం జరిగింది. పేపర్లో కూడా రావడం జరిగింది. చెరువులను ప్రొటెక్టు చేస్తామంటున్నారు. ఎక్కడ చేస్తున్నారు. 66 నుంచి 70 ఎకరాల వరకు వున్నది. మధ్య కాల్వండు వాల్ పెట్టి, ఎర్రమట్టి త్రవ్వుతూ, ప్లాట్లు చేస్తున్నారు. వైస్‌రాయ్ హోటల్ యజమాని, ప్రభాకరరెడ్డిగారు యివన్నీ చేయడం జరుగుతోంది. దీనిపై ఏమి చర్య తీసుకుంటారో తెలియచేయాలని మంత్రిగారిని అడుగుచున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్:- ఇది 202 సర్వే నెంబరులో 71 ఎకరాల 8 గుంటలు వున్నది. ఇది 1954లో వారు పర్చేజ్ చేశారు. తరువాత ప్రభుత్వానికి పట్టాదారుకు మధ్య కొన్ని రోజులు కేసు నడిచింది. ఫైనల్‌గా గవర్నమెంటు, మీ ప్రభుత్వం వున్నప్పుడే రెండుసార్లు కూడా అప్పుడే పర్మిషన్ ఇచ్చింది. దానికి కోర్టు డైరెక్షన్‌ను ఇంప్లిమెంటు చేయాలని గవర్నమెంటు ఆర్డరు కూడా వేశారు. దాని ప్రకారంగా వారియొక్క టైటిల్ మీద వున్న సమస్యను ఆ విధంగా వారు తీర్చారు. ఆ తరువాత మళ్ళీ హుడా చైర్మన్ దగ్గరికి వెళ్ళింది. వాటర్‌బెడ్, రిక్రియేషన్ జోన్‌గా వున్నది వాస్తవం, అప్పుడు హుడా వారు వీరికి పర్మిషన్ ఇచ్చారు. కన్‌సర్‌వేషన్ జోనల్ ఏక్టు నుంచి పర్మిషన్ ఇచ్చారు. ఛేంజ్ చేశారు. తరువాత కొన్ని కండిషన్స్ పెట్టి వాటర్ లెవెల్స్ టు బెడ్ ఏరియాను వదిలిపెట్టి, మిగతా దాంట్లో ప్లాట్లు చేసుకోవచ్చునని బెంటెటివ్ లే అవుట్ ఇవ్వడం జరిగింది. దాని ప్రకారం వారు లే అవుట్ ప్రకారం చేస్తున్నారు.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- ఇది ఇంపార్టెంటు క్వశ్చన్....

(ఇంటరప్షన్స్)

శ్రీ పి.ఇంద్రారెడ్డి:- కలెక్టరుగారు చెప్పింది ఏమిటంటె....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కూర్చోండి ప్లీజ్...

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- తప్పుదారి పట్టిస్తున్నారు మినిష్టరు గారు. చెరువు గవర్నమెంటు లాండు. వైస్‌రాయ్ హోటల్‌లో ఆశ్రయం ఇచ్చారని ఆ రోజుల్లో ఎన్‌టిఆర్‌కు. వీరికి వివాదం వచ్చినపుడు అక్కడ వుండడానికి బోర్డింగు అండ్ లాడ్జింగు సౌకర్యం చేశారని. వారికి యివ్వడం జరిగింది. దీనికి హౌసు కమిటి వేయండి? ప్రూవ్ చేస్తాము. చిత్తశుద్ధి వున్నట్లయితే వెంటనే మంత్రిగారు హౌసు కమిటీకి ఒప్పుకోవాలి. మంత్రిగారు హౌసుకు రాంగ్. ఫాల్స్, తప్పుడు సమాచారం యిస్తున్నారని మీ ద్వారా తెలియచేస్తున్నాను. దీనిమీద హౌసు కమిటీ వేయండి?

శ్రీ టి.దేవేందర్ గౌడ్:- గౌరవ సభ్యులు అనవసరమైన విషయాలను ప్రస్తావిస్తున్నారు. మీ ప్రభుత్వంలోనే యీ పర్మిషన్స్ ఇచ్చారు. మీరు ఇచ్చారు. Sir, I am well prepared to answer these points.

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- హౌసు కమిటి వేయండి?...

శ్రీ టి.దేవేందర్ గౌడ్:- అనవసరంగా దురుద్దేశ్యంతో అలిగేషన్ చేస్తున్నారు. It is not good. The Government is prepared to answer.

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- హౌసు కమిటి వేయండి?

శ్రీ పి.ఇంద్రారెడ్డి:- హౌసు కమిటి వేయండి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- క్వశ్చన్ అవర్ యీజ్ ఓవర్..... జీరో అవర్...

(ఇంటరప్షన్స్)

శ్రీ పి.ఇంద్రారెడ్డి:- ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రికార్డులోకి పోదు...

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ.మాధవరెడ్డి:- అధ్యక్షా.....

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- హౌసు కమిటీ వేయాలి.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి (పాతపట్నం):- హౌసు కమిటీ వేయాలి. దానిమీద ఎంక్వయిరీ వేయండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం.కోదండరెడ్డి:- క్లారిఫికేషన్ రావలసివుంది సార్...

శ్రీమతి ఎన్.లక్ష్మీ పార్వతి:- ఎన్‌టిఆర్ గవర్నమెంటును కూల్చేయడానికి...

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- హౌసు కమిటి వేయండి? మంత్రిగారు ఇంతకు ముందు మీటింగు పెట్టారు. యిది కావాలి?

శ్రీ పి.ఇంద్రారెడ్డి:- ఇది 30 కోట్ల రూపాయల ప్రభుత్వ భూమి...

శ్రీ జి.ముద్దు కృష్ణమ నాయుడు (పుత్తూరు):- మీరు చేసినా తప్పే, వారు చేసినా తప్పే...

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కూర్చోండి ప్లీజ్...

శ్రీ జి.ముద్దు కృష్ణమనాయుడు:- యిది గవర్నమెంటు సొమ్ము....

శ్రీ పి.ఇంద్రారెడ్డి:- ప్రభుత్వ భూమిని రక్షించడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు?...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:-మిమ్మల్ని ఎలా చేయలేదండి?...

(ఇంటరప్షన్స్)

శ్రీ పి.ఇంద్రారెడ్డి:- కలక్టరు ఉత్తర్వులు ఇచ్చారు.

The land belongs to Government and Collector himself had declared that . I got papers with me. ఏమిది తమాషా? ఏమనుకుంటున్నారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మినిష్టరు గారిని చెప్పనీయండి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్:- ఆ ఉత్తర్వు ఏమిటో ఇవ్వమని చెప్పండి? ఎవరికి ఇచ్చారు? మాకు ఎవరిని రక్షించాలనే ఉద్దేశ్యం లేదు. చాలా స్పష్టంగా వుంది. గత ప్రభుత్వం నుంచి పర్మిషన్స్ అన్ని ఇచ్చారు.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు:- తప్పు అయితే కరెక్టు చేయండి?

(ఇంటరప్షన్స్)

శ్రీ టి.దేవేందర్ గౌడ్:- వారు వినదలచుకోకుంటె నేను చెప్పేది ఏమీ లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పర్మిషన్ లేకుండా మాట్లాడకూడదు. మినిష్టరును చెప్పనీయండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి.ఇంద్రారెడ్డి:- అసెంబ్లీలో చెప్పనీయండి? లేకుంటే, చెట్టుకింద నడిపించండి? ప్రభుత్వ భూములను యీరకంగా కబ్జాపెడుతుంటే...

(ఇంటరప్షన్స్)

10.40 ఉ॥ శ్రీ పి.కేశవ్:- ఇది శాసనసభ అధ్యక్షా, సభను, శాసన సభ్యులను కించపరిచే విధంగా ఉందని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి. ఇంద్రారెడ్డి గారూ కూర్చోండి.

శ్రీ పి.ఇంద్రారెడ్డి:- ఆంధ్రావారు వచ్చి తెలంగాణాకు అన్యాయం చేస్తున్నారు. నాకు అవకాశం ఇవ్వండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం.కోదండరెడ్డి:- అధ్యక్షా, ఒక్క నిమిషం సర్....

శ్రీ పి.ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, మా రంగారెడ్డి జిల్లాలో...

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కోదండ రెడ్డిగారూ మాట్లాడడం.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- అధ్యక్షా, రెవెన్యూ మంత్రిగారు తమ సమాధానంలో ఇది 77ఎకరాల 8 గుంటలు - ప్రయివేటు భూమి అన్నారు. తమరి ద్వారా మనవి చేస్తున్నాను. మంత్రిగారు మరొక మాట అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే పర్మిషన్స్ ఇవ్వబడినట్లు చెప్పారు. వారికి సమాచారం తప్పుగా అంది ఉండవచ్చు. ఇది ప్రభుత్వ ధ్యేయయం. నేను హుడా చైర్మన్‌గా ఉండగా మీటింగ్ పెట్టడం జరిగింది. కావాలంటే ప్రభుత్వం ఆ రికార్డ్స్, మీటింగ్ మినిట్స్ అన్నీ తెప్పించుకోమనండి. రంగారెడ్డి జిల్లా కలెక్టర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్, సంబంధిత మునిసిపల్ కమీషనర్, 9 మునిసిపాలిటీల కమీషనర్స్, ఉన్నతాధికారులతో సమావేశం పెట్టి, హైదరాబాదు చుట్టు ప్రక్కల గ్రౌండ్ వాటర్ చెడిపోకుండా, నష్టపోకుండా ఉండాలంటే చిన్న చెరువులు కానీ, పెద్ద చెరువులు కానీ కాపాడుకోవాలని నిర్ణయించడం జరిగింది. ఈ మధ్యనే రెవెన్యూ మినిస్టర్‌గారు ఇదే శాసనసభలో రెండు, మూడు సందర్భాలలో ఇటువంటి ప్రశ్నలు వస్తే, చెప్పారు. ముఖ్యమంత్రిగారు కూడా స్పందించి చెప్పారు.'ఎన్' కాపాడాలి అన్నారు. మొన్ననే మంత్రిగారికి ఆలోచన వచ్చింది. ఫ్లోర్ లీడర్స్‌ని పిలిచారు. వారి అభిప్రాయం చెప్పారు. మా అభిప్రాయాలు చెప్పాము.ఇది కాపాడుకోవాలి. శాసనసభలో కూడా గట్టి చట్టం తేవాలనే అభిప్రాయం వారు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇటువంటి పర్మిషన్స్ ఇవ్వలేదు.

(అధికార పక్షం నుండి 'ఇచ్చారు' అనే మాట వచ్చింది.)

నేను స్పష్టంగా తెలియపరుస్తున్నాను. నేను ఒకటే అడుగుతున్నాను. నిజమే. ప్రభుత్వ భూమా, ప్రయివేటుదా అనే తగాదా ఉంది. దీని విషయంలో విచారణ చేస్తే బయటకు వస్తుంది. ఇది వాటర్ బెడ్ ఏరియానా, కాదా? వాటర్ బెడ్ ఏరియా అయితే, చెరువు ఉంటే- ఆ చుట్టుప్రక్కల కాలనీ వస్తుంది కనుక ఇది కనుక డ్రై అయితే, అక్కడి వారికి నీటికి ఇబ్బంది వస్తుంది. వారికి నీరు ఎక్కడ నుంచి వస్తుంది? కనీసం బోర్ వేసుకునే అవకాశం కూడా ఉండదు. ఆ ఏరియాను కాపాడుతారా? ఊరకంగా జవాబు రాకుండా, మీరే ఇచ్చారు అంటూ మాట్లాడడం సరైనది కాదు. ఈ ప్రభుత్వం తాము చెప్పిన దానికి నిలబడుతుందా? కట్టుబడి ఉంటుందా? ఆ సర్వే నెంబరు మీద విచారణ చేస్తే వాస్తవాలు బయటకు వస్తాయి. కనుక హవుస్ కమిటీ వెయ్యాలి. వాస్తవాలు వస్తాయి. దాని మీద ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవసరం ఉంటుంది. ఎంక్వయిరీ చెయ్యండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి.ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కూర్చోండి మంత్రిగారు సమాధానం చెబుతారు.

శ్రీ పి.ఇంద్రారెడ్డి:- ఏమనుకుంటున్నారు? ఏమిటది. మాకు అవకాశం ఇవ్వండి. సిగ్నిటరీస్....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇవ్వను. మంత్రిగారూ చెప్పండి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్:- నేను ఎందుకు ఆ ప్రభుత్వం అని చెప్పానంటే జనార్ధనరెడ్డిగారు పదే పదే ఈ ముఖ్యమంత్రిగారు ఎవరికో ఫేవర్ చెయ్యడానికి అని ప్రతిసారీ అంటున్నారు కనుక చెప్పడం జరిగింది.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- నిజమే.

(ఇంటరప్షన్స్)

శ్రీ టి.దేవేందర్ గౌడ్:- హవుస్ కమిటీ అంటున్నారు. మేము రికార్డ్స్ అన్నీ మీ వద్ద ఉంచుతాము. ఫ్లోర్ లీడర్స్‌ని చూడమని చెప్పండి. బిగినింగ్ నుంచీ అన్ని రికార్డ్స్, టైటిల్ మీద వచ్చింది. ఎవరెవరు చూసి ఏ సందర్భాలలోఎట్లా ఎట్లా పర్మిషన్స్ ఇచ్చారు అనేవన్నీ మీ ముందు పెడతాను. మీరు డిసైడ్ చెయ్యండి. ఫ్లోర్ లీడర్స్‌ని చూడమనండి. ఆ తరువాత మీరు కావాలంటే, అట్లాగే చేస్తాము. మేము అన్ని వివరాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పుడు అవసరం లేదు. రికార్డ్స్ పెడతామన్నారు. కూర్చోండి ప్లీజ్.

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- ఒక్క సెకెండ్ సర్. ఇవన్నీ తప్పించుకునే మాటలు. మైక్ ఇవ్వండి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- అధ్యక్షా,.....

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- సార్, అవకాశం ఇవ్వండి...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నో. విఠల్ రెడ్డిగారూ చెప్పండి.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:- గౌరవ రెవెన్యూ మంత్రిగారు రికార్డ్స్‌ను మీ ముందు పెడతామన్నారు. ఫ్లోర్ లీడర్స్ చూడవచ్చు అన్నారు. ఏదయినా అవకతవకలు ఉన్నా, చట్టవిరుద్ధంగా పర్మిషన్స్ ఇచ్చినా, రికార్డ్స్‌లో తెలుస్తుంది. మీరు ఫ్లోర్ లీడర్స్ నిర్ణయం ప్రకారం ఏ విధంగా విచారణ చెయ్యాలో డిసైడ్ చేస్తే బాగుంటుంది. డేట్ చెప్పమనండి.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, ఒక సజెషన్, మాకు ఇవ్వండి. ఇది 70ఎకరాల భూమి. చెరువు ఉంది. చెరువులను రక్షించాలని మంత్రిగారు మీటింగ్‌లో చెప్పడం జరిగింది. దాన్ని ప్లాట్స్ చేస్తున్నారని చెప్పాము.

శ్రీ సి.కృష్ణయాదవ్:- మంత్రిగారు రికార్డ్స్ పెడతామన్నారు. ఇంకేమిటి?

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, తమరు చెప్పండి వారికి. వారిని ముందు కూర్చోమనండి. డేట్ చెప్పమనండి. ఎప్పుడు పెడతారు?

శ్రీ టి.దేవేందర్ గౌడ్:- రేపే పెడతాను. రేపే అన్ని రికార్డ్‌ని మీ ముందు పెడతాను.

శ్రీ పి.ఇంద్రారెడ్డి:- ప్లాట్స్ చేసి అమ్మేస్తున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మంత్రిగారు రికార్డ్ పెడతామన్నారు. చూడవచ్చు. హోం మినిస్టర్ గారు స్టేట్‌మెంట్ ఇస్తారు.

ప్రకటన

చిన్న ఫాతిమాపై అత్యాచారం, హత్య గురించి

శ్రీ ఎ.మాధవరెడ్డి:- అధ్యక్షా, శ్రీమతి బీజాన్ అలియాస్ బీబీ 45 సంవత్సరాలు, ఆమె కుమార్తె చిన్న ఫాతిమా వయస్సు సుమారు 16 సంవత్సరాలు. బీజాన్ తన తల్లి అమీనా బేగ్. మేనకోడలు పెద్ద ఫాతిమాలతో పాటు బంజారాహిల్స్ రోడ్ నెం.2లోని నబీతా అపార్ట్‌మెంట్స్ సర్వెంట్ క్వార్టర్‌లో సుమారు 5 సంవత్సరాల నుంచీ ఉంటూ, ఇంటి పనులు చేస్తూ ఉంటుంది. అదే ప్రెమిసిస్‌లోని ఫ్లాట్ నెం.5లో శ్రీధర్, దామోదర రెడ్డి ఉంటారు. ఉత్తమ్ కుమార్ అనే అతడు ఈ ఫ్లాట్ నెం.5కి అప్పుడప్పుడూ వచ్చేవారు. 21-2-97 సాయంత్రం సుమారు 6 గంటలకు ఉత్తమ్‌కుమార్ ఇక్కడకు వచ్చి శ్రీధర్‌ని కలిశారు. 7గంటల ప్రాంతంలో చిన్న ఫాతిమా టెర్రెస్ మీద గల బాత్‌రూమ్‌కి వెళ్ళింది. ఎంతసేపటికీ బయటకు రాకపోతే బీజాన్ తన తల్లితో వెదకడానికి వెడితే, ఫ్లాట్ నెం.5 వద్ద ఉత్తమ్‌కుమార్, మరొకరు తన కుమార్తెను రూమ్‌నుండి వరండాలోకి తెచ్చి, రూమ్‌కి తాళం వేసుకుని వెళ్లడం చూసింది. ఉత్తమ్ కుమార్ తనను ఫ్లాట్‌లోకి లాగి, శ్రీధర్‌తోపాటు అత్యాచారం చేసి గొంతు నులిమినట్లు చెప్పి, చిన్న ఫాతిమా స్పృహ కోల్పోయింది. తాను ఆమెను 'నిమ్స్' తీసుకువెడితే డాక్టర్ పరీక్షించి, చనిపోయినట్లు చెప్పారు. బంజారా హిల్స్ పోలీస్ స్టేషనుకు రాత్రి గం. 12.30కు ఫిర్యాదు చేశారు. దాని ప్రకారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం.81/97- ఐ.పి.సి.376, 302 క్రింద నేరం నమోదు చెయ్యడం జరిగింది. మృతురాలు చిన్న ఫాతిమా శవాన్ని శవ పరీక్షకు గాంధీ హాస్పటల్‌కు పంపారు. శవపరీక్ష జరిగి 22-2-97సాయంత్రం శవాన్ని తల్లికి అప్పగించారు. ముద్దాయి ఉత్తమ్ కుమార్‌ని 22-2-97న అరెస్టు చేశారు. మిగతా వారికోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. శవ పరీక్ష రిపోర్టు అందాలి. దర్యాప్తు కొనసాగుతోంది. చిన్న ఫాతిమా కుటుంబానికి రు.1లక్ష ఎక్స్‌గ్రేషియా ప్రకటించబడింది.

(ఇంటరప్షన్స్)

10-50 ఉ॥ **Sri Asaduddin Owaisi:-** Sir, let there be C.B.C.I.D. enquiry so that we could know the true facts.

(Interruptions)

C.B.C.I.D. enquiry should be ordered. Let the facts come out.

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి:- చెప్పండి సర్ సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ వేస్తారా, లేదా? జుడిషియల్

ఎంక్వయిరీ వేస్తారా, లేదా? జుడీషియల్ ఎంక్వయిరీ వేయమని మేము అడిగాము.

శ్రీ ఎ.మాధవరెడ్డి:-జనార్ధన రెడ్డగారు, ఒవైసీ గారు సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ చేయించమంటున్నారు. తప్పకుండా సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీకి అప్పగించడం జరుగుతుంది.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- సర్.సర్....

శ్రీ బద్దం బాల్ రెడ్డి:- మా సభ్యుల అభిప్రాయాలు చెప్పనివ్వండి సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ వేయమని సభ్యులు అడిగారు. మంత్రిగారు ఒప్పుకున్నారు. ఇంకా ఏమిటి? కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ పి.నాగేశ్వరరావు (ఖమ్మం):- సర్ ఇవ్వాళ తేదీ 24. హెల్త్ మినిస్టర్ గారు ఖమ్మం హాస్పిటల్ జరిగిన దానిపైన వివరణ ఇస్తామన్నారు. హెల్త్ మినిస్టర్ గారు ప్రామిస్ చేశారు.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- సర్. సర్....

శ్రీబద్దం బాల్‌రెడ్డి :- సర్.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీకి ఒప్పుకున్నారు కదా. ఇంకా ఎందుకు?

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- మైక్ ఇవ్వండి సర్. ఇంత పెద్దఘోరమైన సంఘటన జరిగిన తరువాత అంత ఈజీగా తీసుకుని హోం మినిస్టర్ గారు చెబుతున్నారు మేము జుడీషియల్ ఎంక్వయిరీకి డిమాండ్ చేశాము. కాని మీరు సి.బి.సి.ఐ.డి. అంటున్నారు. లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా ఆల్‌రెడీ సి.ఎం.గారు ఎనౌన్స్ చేశారు. పిల్ల చచ్చిపోయింది. నిలవడానికి చోటు లేకుండా ఉన్నారు. ఫుట్‌పాత్ మీద ఉన్నారు. వారికి ఒక ప్లాట్ ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నో డిస్కషన్ ఆన్ ఇట్.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- 100 గజాల ఇళ్ళ స్థలం ఇవ్వండి.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- నేను మొదలే చెప్పాను. గౌరవ సభ్యులు అడగక ముందే ముఖ్యమంత్రి గారు లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. తరువాత గౌరవ సభ్యులు చెప్పిన అభిప్రాయం ప్రకారం సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీకి ఒప్పుకున్నాము.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- వారికి నిలుచోవడానికి చోటు లేదు. రెవిన్యూ మినిస్టర్ గారిని చెప్పమనండి. అడిగీ అడిగీ గొంతు పోతున్నది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :-వారు చెప్పారు. కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ మహ్మద్ అమానుల్లా ఖాన్:- 100 గజాల స్థలం ఇవ్వమనండి.

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- నర్ జీరో అవర్ సర్.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- స్పీకర్ సర్, స్పీకర్ సర్.. వినండి సర్. కోటు చేకగదిని జరిగింది.

(ఈ సందర్భంలో శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్, శ్రీ ముంతాజ్ అహ్మద్ ఖాన్ పోడియం వద్దకు వెళ్ళి ఇవ్వించాలని డిమాండ్ చేయసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ మీరు వెళ్ళి కూర్చోండి. ప్లీజ్ టేక్ యువర్ సీట్స్.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇస్తే సరిపోయిందా? స్థలం ఇవ్వించండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రెవిన్యూ మినిస్టర్ గారు ఏమయినా చెబుతారా?

శ్రీ ఎ.మాధవరెడ్డి:- ఎలిజిబిలిటీ ఉంటే ఎక్కడైనా వీకర్ సెక్షన్ హౌసింగ్ కోటా క్రింద హౌస్ సైట్ పట్టా వస్తుందేమో చూసి చేస్తాము.

(శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్, శ్రీ ముంతాజ్ అహ్మద్ ఖాన్ గార్లు తమ తమ సీట్ల వద్దకు వెళ్ళి కూర్చున్నారు.)

Sri Asaduddin Owaisi:- Deputy Speaker Sir, the reason why we are demanding house site patta is that the building society is asking her to move out because of this controversy. They are making her shelterless. It is the responsibility of the Government to provide house site to her on humanitarian grounds. There are so many land grabbers who occupied Banjara Hills. This is a valid demand and we request you to give her patta.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- చనిపోయిన పిల్ల తల్లి కూలి పని చేస్తుంది. ఇల్లు లేదు. కలక్టర్ గారికి చెప్పి ఇల్లు ఇప్పిస్తే సరిపోతుంది కదా?

శ్రీ ఎ.మాధవరెడ్డి:- వీకర్ సెక్షన్ హౌసింగ్ ప్రోగ్రాం క్రింద ప్లాట్ ఇచ్చి ఇల్లు కూడా ఇస్తాము. సి.ఎం.గారు అలొరెడీ లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఎనౌన్స్ చేశారు. ఇంకా ఏమిటి?

శ్రీ మహ్మద్ అమానుల్లా ఖాన్:- రెవెన్యూ మినిస్టర్ గారితో చెప్పించండి. రికార్డులలోకి రానివ్వండి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్:- వారు ఎలిజిబుల్ పూర్ పీపుల్ కనుక వారికి హౌస్ సైట్ ఇచ్చి వీకర్ సెక్షన్ హౌసింగ్ ప్రోగ్రామ్‌లో ఇన్‌క్లూడ్ చేస్తాము.

Sri Asaduddin Owaisi:- It is the discretion of the Minister.

Sri T.Devender Goud:- O.K., we will give.

Mr. Deputy Speaker:- All papers are deemed to have been placed on the Table of the House.

సభ సమక్షములో పెట్టిన పత్రము

వ్యాపార్యక్రమ సలహా సమితి తీసుకున్న నిర్ణయాలపై నివేదిక

A copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 21st February, 1997.

Mr. Deputy Speaker: - I request the Minister for Municipal Administration to move the motion for introducing the Bill.

ప్రభుత్వ బిల్లు

1997, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) (సవరణ) బిల్లు

Sri B.Satyanarayana Murthy:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 1997."

Mr. Deputy Speaker :- Motion moved. The question is :

"That leave be granted to intrance the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 1997".

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(ప్రతిపాదించడమైనది)

జీరో అవర్

11-00 ఉ. శ్రీ పి.వాచేశ్వరరావు:- అధ్యక్షా, ఖమ్మం హాస్పిటల్‌లో ఒక మైనారిటీ బాలికకు సంబంధించిన రైట్ ఐ రిమూవ్ చేసిన దాని మీద అందరితో మాట్లాడి ఒక వివరణ ఇస్తామని మొన్న శాసనసభలో హెల్త్ మినిష్టరు గారు చెప్పారు. నేను ఖమ్మం వెళ్ళి వచ్చాను. మైనారిటీస్‌తో మాట్లాడి ధర్నా కార్యక్రమాన్ని ఎత్తి వేయించి మంత్రిగారి మీద ఉన్న నమ్మకంతో ఇక్కడకు వచ్చాను. మైనారిటీస్ వారు కూడా, వారితో మాట్లాడారు. అన్‌కండిషనల్‌గా ఇలాంటి విషయాలు భవిష్యత్తులో రిపీట్ కాకుండా మైనారిటీస్ యొక్క మనస్తత్వాన్ని, వారి మనో భావాలను దృష్టిలో పెట్టుకొని పర్సనల్ లా తీసి, ఆ విధంగా ఇంటర్‌పియర్‌గాకుండా వుండాలని మంత్రిగారు ఏ ఏ అంశాల మీద కోరుతున్నారో, ఆ విధంగా అక్కడ నష్టం జరిగింది. పీలింగ్స్ వచ్చాయి. డాక్టర్స్‌తో మాట్లాడాను. అన్ కండిషనల్‌గా రిగ్రేట్స్ ఎక్స్‌ప్రెస్ చేయడం కోసం. అలాగే

చనిపోయిన తరువాత అనాథ బాలుడు తొమ్మిది నెలల కుర్రవాడి విషయంలో ఎంతో కొంత నష్ట పరిహారం కనీసం ఒక రూ.25,000లకు తగ్గకుండా ఆ కుర్రవాడికి ఇచ్చి, ఆర్ఫనేజ్ హోమ్‌లో జాయిన్ చేసి, విద్య గరిపేదానికి ప్రయత్నం చేస్తే మంచిదని విజ్ఞప్తి చేస్తున్నాను. ముస్లింలు వున్నా, హిందువులు ఉన్నా అక్కడ సెక్యులర్ భావాలు కలిగిన టౌన్. ప్రశాంత వాతావరణంలో వాళ్లు అంగీకరించి ధర్నా కార్యక్రమాన్ని ఆపు చేశారు. రిగ్రేట్ ఎక్స్‌ప్రెస్ చేసి ప్రశాంత వాతావరణం వెలకొల్పడం కోసం కనీస నష్టపరిహారంగా రూ.25,000లకు తగ్గకుండా ఇప్పించడానికి మంత్రిగారు ఒక ప్రకటన చేస్తే ప్రాబ్లం సాల్వ్ అవుతుంది. అప్పుడు నేను చేపిన కృషికి కూడా తోడ్పాటు లభించినట్లు అవుతుంది. దయచేసి ఈ విషయంలో మంత్రిగారు స్పందించాలని కోరుతున్నాను.

తా.ఎన్.జనార్దనరెడ్డి:- అధ్యక్షా, ఆ ముస్లిం యువతి కంటిని తీసిన విషయంలో రిపోర్టు తెప్పించుకోవడం జరిగింది. We have discussed with all the Hon'ble Members and the Government have sent a circular to all the DM & HOs and all the District Headquarters Hospitals saying that if any Muslaman either Lady or Gent is dead, no organ of his/her should be removed in future without prior consent of the family members or of the deceased before death. It seems that the Members of the Lions Club, Khammam, the elders of the Khammam, Local MLA and other Community people have come to an understanding yesterday that the Doctor had already expressed his regrets. The members of the Lions Club spoke to me. They are feeling about what had happened and it has been agreed to pay the child either for educational purpose or for any other purpose. We will see that the Doctor is not made in-charge of the Hospital in future. This decision we have taken Sir.

Sri Asaduddin Owaisi:- What about transfer sir. He promised that he would transfer the Doctor.

శ్రీ పి.హెచ్.విద్యాసాగరరావు:- అధ్యక్షా, శాసనసభలో జరిగిన విషయంలో మన దేశ రాజ్యాంగానికి అనుగుణంగా సెక్యులర్ భావాలను ముందుకు కొనసాగించే విధంగా వుండాలి. నేను గౌరవనీయులు అమానుల్లాఖాన్‌గారు, అసదుద్దీన్ ఓవైసీగారు అలాగే నాగేశ్వరరావు గారికి తమ ద్వారా మనవి చేసుకొంటున్నాను ఇందులో హిందూ, ముస్లిం అనే ప్రశ్న కాదు. ఒకచట్టం వుంది ఆయన రీగ్రేట్ చెబుతున్నారన్నారు. రిగ్రేట్ చెప్పేందుకు మంత్రిగారు రిపోర్టు తీసుకొని చర్యలు తీసుకోమనండి. అధ్యక్షా, ఆర్గాన్స్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు సంబంధించి ఈ రాష్ట్రంలో ఏ ముస్లిం యువకుడు అయినా, యువతి అయిన కళ్లు పోగొట్టుకొని దయనీయ హృదయాలతో నాకు కళ్లు కావాలనే పరిస్థితిలో కళ్లు ఒక హిందువుకు ఇచ్చే అధికారం లేదా? శాసనసభలో ప్రొసీడింగ్స్ ఏవిధంగా పోతున్నయనేది నేను మంత్రిగారిని అడుగుతున్నాను. ఇది చట్టంలో ఇన్‌కార్పొరేట్ కాలేదు. ఇన్ కార్పొరేట్ గాకుండానే మరల జవాబు చెబుతున్నారు. అసలు ఏమిటది? మన ఆంధ్రప్రదేశ్‌కాదు, దేశ వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఎంతో బాధ్యత గల వారు వున్నారు. ట్రాన్స్‌ప్లాంటేషన్ గురించి ఎన్నో వివరణలు ఇచ్చారు. హిందువులు, ముస్లింలు

అందరికి కళ్లు కావాలి. కాబట్టి కళ్లు పొందగలిగిన వాళ్లే దరఖాస్తు పెట్టుకొని సరోజినీదేవి హాస్పటల్‌లో వారి కళ్లు ఇవ్వాలి. కేవలం మైనారిటీలకే కళ్లు ఇవ్వాలనా? హిందువులకు యివ్వడానికి వీలు లేదా? ఈ పద్ధతి ఏమిటి? ఆ విధంగా చట్టాన్ని ఎనాక్ట్ చేయండి. కానీ చట్టం సవరించకముందే తీయడానికి వీలు లేదు, పర్మిషన్ ఇవ్వడానికి వీలు లేదు అనేది ఏమిటి? What is this policy, I don't understand.

11.10 ఉ॥ **Sri Asaduddin Owaisi:-** The Hon'ble Member may be ignorant of the Muslim Personal Law. Rights have been guaranteed to us by the constitution of India itself. Based on that, we are putting forward our opinion.

(Interruptions)

We have a right to protect our rights. If a person is ignorant of the Muslim Law, he can go and study it. What is this Sir. Our complaint is valid. Our feelings are hurt. Our sentiments are hurt.

Sri Mohd. Amanullah Khan:- You have to protect the Muslim Personal Law.

Sri Ch.Vidyasagar Rao:- What is the present enactment? You must understand it.

Dr. Abdul Rehman S. :- He is misleading.

Sri Ch.Vidyasagar Rao:- We are not misleading. We have thoroughly gone through the Quran.

Sri Asadudding Owaisi :- Then, why your people have demolished Babri Mazjid ?..... This is important issue Sir. The Member has gone on record. The Member is ignorant of Muslim Law. You come to my rescue.

(Interruptions)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి. జనార్ధనరెడ్డిగారూ, మాట్లాడండి.

Sri Asaduddin Owaisi:- He is misleading. He is giving concoctedstatements.

آپ کو کچھ بھی نہیں معلوم ۔ مسلم پرسنل لا کے بارے میں ودیا ساگر صاحب آپ کو کچھ بھی نہیں معلوم ۔ آپ ہی لوگ ہیں بابری مسجد کو توڑنے والے ۔

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఆమె తరుపున విల్లింగ్ నెస్ ఉందా, లేదా? మంత్రిగారు సభను పెడత్రోవ పట్టిస్తున్నారు.

Sri Asaduddin Owaisi:- He is ignorant of Muslim law. Let me go on record Sir.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, పార్వతీపురం ఉప ఎన్నికలలో 6వ తేదీనాడు మరియదాను

అనే వ్యక్తి డబ్బు పంచడం జరిగింది. గవర్నర్ ప్రసంగానికి సంబంధించి మాట్లాడిన సందర్భంలో అశోక గజపతిరాజు గారు ఎల్లో జర్నలిజం' అనే మాట వాడారు. ఇప్పుడు అశోక గజపతిరాజు గారు హౌస్‌లో వుంటే బాగుండేది. వారిని పిలిపించండి సర్. లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ గారు వుండాలి కదా సర్. ఇది జీరో అవర్ అయినప్పటికీ ముఖ్యమైన విషయం అయినందున పిలవమని చెప్పడం మా బాధ్యత. ఉండడం, వుండకపోవడం అనేది ఆయన యిష్టం. రోజూ ఉండే వ్యక్తి ఈరోజు ఎందుకు లేరో, నాకు అర్థం కావడంలేదు.

(ఇంటరప్షన్స్)

ఆయన వుండి, మధ్యమధ్యలో పుస్తకం చదివి మాకు నీతులు చెబుతూ వుండె. అధ్యక్షా, ఆరవ తేదీనాడు పార్వతీపురం బై ఎలక్షన్ జరిగింది. ఎలక్షన్ బూత్ దగ్గర వున్న క్యూలోనే టిడిపి కౌన్సిలర్ మరియదాసు - ఆయన 23వ వార్డు కౌన్సిలర్ - డబ్బు పంచారు. వార్త పేపర్‌లో ఫోటో కూడా వచ్చింది. అశోక్ గజపతిరాజుగారు అక్కడ లాడ్జ్‌లో వుండి పంచిపెట్టడం జరిగింది. ఆర్థికమంత్రిగారు ఆర్థిక యిబ్బందులు లేకుండా అక్కడే వున్నారు. నేను మనవి చేసేది ఏమంటే ఆర్థిక శాఖ మంత్రిగారు ఆర్థికంగా అక్కడ డబ్బు యిబ్బంది లేకుండా చూశారు. మద్యంతో పట్టుబడిన మంత్రి అనుయాయులు' అని పేపర్‌లో కూడా వచ్చింది. మరొక మంత్రి బాలయోగి గారు ఒరిస్సా నుండి మద్యం తెప్పించారు బై ఎలక్షన్ కొరకు. పరిస్థితి ఈ విధంగా వుంది. డబ్బు పంచినట్లు పేపర్‌లో వచ్చిన తరువాత, 10వ తేదీనాడు జూబ్లీ హాలులో ముఖ్యమంత్రిగారు పార్వతీపురం ఉప ఎన్నికలో డబ్బు వెదజల్లిన వ్యక్తి తెలుగుదేశం పార్టీ వ్యక్తి కాదు. కాంగ్రెస్ పార్టీ వ్యక్తి అని చెప్పడం జరిగింది. టిడిపి అధ్యక్షుడు అయిన చంద్రబాబు నాయుడు అవిధంగా చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ విధంగా రాష్ట్ర ప్రజలను తప్పుత్రోవ పట్టించడం జరిగిందని తమ ద్వారా మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి ఈ విధంగా తప్పు త్రోవ పట్టిస్తే ఎలా? హౌస్‌లో రెయిజ్ చేసినప్పుడు శాసనసభా వ్యవహారాల మంత్రి అశోక్ గజపతిరాజు స్వయంగా చెప్పారు ఆయన కాంగ్రెస్ కౌన్సిలర్ అని. పత్రికల్లో వచ్చిందంతా 'ఎల్లో జర్నలిజం' అని వ్యాఖ్యానించారు. లాల్‌జాన్ పాషా గారు కూడా చెప్పారు. మరియుదాసును తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తిగా 'వార్త' దినపత్రికలో పేర్కొన్నప్పుడు పార్టీ నాయకుడు తీవ్రంగా స్పందించి మరియుదాసు కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి అని, తెలుగుదేశం పార్టీ కౌన్సిలరుగా మార్చి ఫోటో అమ్ము చేయడం జరిగిందని చెప్పారు. పార్వతీపురం ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ వారు యిష్టం వచ్చినట్లు డబ్బు వెదజల్లి, బహిరంగంగా ఓటర్లకు మద్యం పంచడం జరిగింది. మద్యనిషేధం పాటించవలసింది పోయి, రాష్ట్ర మంత్రులే పారుగు రాష్ట్రంనుండి మద్యం తెప్పించి ఓటర్లకు పంచారు. ఆ విషయాలన్నీ పేపర్లో వచ్చాయి. ఈ యిస్యూలో లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మంత్రిగారు కాంగ్రెస్ అభ్యర్థి అని చెప్పి హౌస్‌ను తప్పుత్రోవ పట్టించారు. కంటెమ్ట్ ఆఫ్ ది హౌస్ క్రింద, మా ప్రివిలేజ్‌కి భంగం కలిగించే విధంగా మాట్లాడారు. బహిరంగంగా పేపర్ వారికి చెప్పారు. డబ్బు పంపిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ వ్యక్తిగా వారు చెప్పడం జరిగింది. నేను మనవి చేసేది ఏమంటే 1995లో ఎలక్షన్స్‌లో పోటీ చేసినప్పుడు మరియు దాను అనే వ్యక్తి తెలుగుదేశం పార్టీ తరపున బి.ఫారం యిచ్చి కాంటెస్ట్ చేయడం జరిగింది. మేము ఆ పేపర్ కూడా మునిసిపల్ కమీషనర్ నుండి తెప్పించాము. వారు తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసినట్లుగా కమీషనర్ చెప్పారు. కావాలంటే చదివి వినిపిస్తాను.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

శ్రీ కె. లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, ఇది హౌస్ ప్రివిలేజ్‌కి సంబంధించిన విషయం. మాట్లాడితే ఆయన రూల్స్ చదువుతూ వుంటారు.

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- కమిషనర్ గారు వ్రాసిన ధృవీకరణ పత్రం చదువుతాను. పాలకొండ మరియదాను 23వ వార్డు మెంబర్‌గా 1995వ సంవత్సరంలో జరిగిన పురపాలక సంఘ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గుర్తుపై గెలిచి కొనసాగుతున్నారని ధృవీకరించడమైనది. మునిసిపల్ కమిషనర్ ధృవీకరణ పత్రం యిచ్చారు. మరియు దాను తెలుగుదేశం పార్టీ వ్యక్తి కాదు అని అశోక్ గజపతిరాజు చెప్పారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ సి.హెచ్.విద్యాసాగరరావు:- అధ్యక్షా.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- అధ్యక్షా, నన్ను కంప్లీట్ చేయనీయండి. శాసనసభా వ్యవహారాల మంత్రి గారు హౌస్‌ను తప్పుత్రోవ పట్టించడం జరిగింది. రాంగ్ యిన్‌ఫర్మేషన్ యివ్వడం జరిగింది. అదే విధంగా ముఖ్యమంత్రి గారు జూబ్లీ హాలులో ప్రజలను తప్పుత్రోవ పట్టించడం జరిగింది. ముఖ్యమంత్రిగారికి మాటిమాటికీ కాంగ్రెస్ పార్టీని తిట్టడం పరిపాటి అయింది. హౌస్‌ను తప్పుత్రోవ పట్టించిన శాసనసభా వ్యవహారాల మంత్రి అశోక గజపతిరాజును మంత్రివర్గం నుండి డిస్‌మిస్ చేయవలసిందిగా తమ ద్వారా మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

అశోక గజపతి రాజును వెంటనే మంత్రివర్గం నుండి డిస్‌మిస్ చేయాలి. ఒక పేపర్‌లో వ్రాస్తే 'ఎల్లో జర్నలిజం' అని అన్నారు. ఎల్లో జర్నలిజం మీద రూలింగ్ యిస్తామని తమరు అన్నారు. ఎల్లో జర్నలిజం అనే పదం విత్ డ్రా చేయాలి, లేదా రికార్డుల నుండి తొలగించాలని మా పార్టీ తరపున కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్.విద్యాసాగరరావు:- అధ్యక్షా, వన్ సబ్‌మిషన్.

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- అధ్యక్షా, నేను చెప్పేది వినండి సర్.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- నేను చెప్పేది పూర్తి కాలేదు సర్. నేను కంక్లూడ్ చేయడానికి అనుమతి యివ్వండి. ఎల్లో జర్నలిజం అనే పదం విత్‌డ్రా చేయాలి. హౌస్‌ను తప్పుత్రోవ పట్టించిన అశోక్ గజపతిరాజుగారిని మంత్రివర్గం నుండి డిస్‌మిస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్.విద్యాసాగర రావు:- అధ్యక్షా, గౌరవసభ్యుడు జనార్ధనరెడ్డిగారు అన్నట్లుగా నేను మంత్రిగారిని డిస్మిస్ చేయండని అడిగే పరిస్థితి లేదు. నా రిక్వెస్ట్ ఏమంటే తమకు ఒక

పిటీషన్ పంపిచాను. నేను, లక్ష్మీపార్వతి గారు పంపడం జరిగింది. బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ క్రింద, 317 నిబంధన క్రింద రూల్స్ వెయివ్ చేయవచ్చు. రెండుసార్లు శాసనసభలో ప్రస్తావనకు వచ్చింది. రెండుసార్లు సత్యదూరమైన సమాచారాన్ని మంత్రిగారు ఇచ్చారు కాబట్టి బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేయడం జరిగింది. కాబట్టి దానిని కమిటీకి రిఫెర్ చేయండి. అశోక్‌గజపతిరాజుగారు చాల స్పష్టంగా చెప్పారు. అతను కాంగ్రెసు పార్టీలో ఉన్నాడు అని ఆయన చెప్పడం జరిగింది. అయితే 20-2-1997వ తేదీన మున్సివల్ కమిషనర్ అతను తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి గెలిచి, కొనసాగడం జరుగుతున్నదని చాల స్పష్టంగా ఒక ధృవీకరణ పత్రాన్ని ఇచ్చారు....

11.20 ఉ॥

శ్రీ కె.శ్రీహరి:- అది కరెక్ట్.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- మరి అది కరెక్టు అయినప్పుడు, ఇప్పుడు మళ్ళీ వెంటనే ఆ ఫోటో మరియుదాసుది కాదని ఎట్లా చెపుతున్నారు? అందరూ విధిగా పచ్చచొక్కలు వేసుకోవాలని నిర్ణయం తీసుకోవడంతో మీకు అంతా పచ్చగా కనపడుతున్నది కాబట్టి "ఎల్లో జర్నలిజం" గా కనపడుతున్నది. అందుకే ఎల్లో జర్నలిజం గురించి చాల చెపుతున్నారు. కాబట్టి మేము ఇచ్చిన బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ మోషన్‌ను కమిటీకి రిఫెర్ చేయండి, Let it be enquired into.

(ఈ దశలో శ్రీ ఎస్.వి. చిన్న అప్పలనాయుడు మరియు శ్రీ టి.భద్రయ్యలు నిరంతరంగా అంతరాయం కల్గిస్తూ ఉన్నారు)

శ్రీ టి.దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, ఈ యొక్క అంశం వచ్చినపుడు అశోక్ గజపతిరాజుగారు లేరని వాళ్ళు చెపుతున్నారు? జన్మభూమి ప్రోగ్రామ్ యొక్క వర్క్‌షాప్ జరుగుతున్నది. ఆర్థిక శాఖ మంత్రి కాబట్టి వారు అక్కడకు వెళ్ళవలసి వచ్చింది. అధ్యక్షా, ఇంతకుముందు శాసనసభలో అశోక్‌గజపతిరాజుగారు జవాబు చెప్పేటప్పుడు నేను కూడా ఇక్కడి ఉండి వున్నాను. మరియదాసు తెలుగుదేశం పార్టీ వ్యక్తి కాదని ఆయన ఎప్పుడూ అనలేదు...

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి తీవ్ర అభ్యంతరం)

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- రికార్డులు చూడండి...

శ్రీ టి.దేవేందర్ గౌడ్:- నన్ను పూర్తిగా చెప్పనిస్తేనే మీకు క్లారిటీ వస్తుంది. నన్ను చెప్పనీయండి... మొత్తం కంప్లీట్ చేయనీయండి. నేను ఆ రోజు విన్నదాన్ని బట్టి అర్థం చేసుకొన్నది మీకు చెపుతాను. ఆ తరువాత మీ ఇష్టం. ఆరోజు ఏమి చెప్పారంటే మరియుదాసు మా క్యాండిడేటే, మా కౌన్సిలరే, కాకపోతే ఆ ఫోటోలో ఉన్న వ్యక్తి మాత్రం మరియుదాసు కాదు, కావాలంటే ఫోటో చూడండి అని చెప్పడం జరిగింది...

శ్రీ కె.లక్ష్మీనారాయణ:- రికార్డులు తెప్పించండి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్:- కమిషనర్ అటెస్టు చేసిన ఫోటో కాపీ కూడ ఇచ్చారు.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- హౌస్‌లోకి రికార్డులు తెప్పించమనండి.

శ్రీ కె.లక్ష్మీనారాయణ:- హౌస్‌ను అడ్జర్న్ చేసి రికార్డులు తెప్పించండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- ఆ ఫోటోకి ఈ ఫోటోకి డిఫరెన్స్ ఏమిటంటే, ఫలానా వ్యక్తి మరియదాను, అతని ఫోటో ఇది అంటూ కమీషనర్ అటెస్టు చేసిన ఒక కాపీ ఇచ్చాడు. ఆ కాపీ ఇక్కడ ఇవ్వడం జరిగింది. ఆ ఫోటో అతనిది కాదు అని చెప్పడానికి అతను ప్రయత్నం చేశాడు తప్ప ఇంకొకటి కాదు.

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- సార్, జూబ్లిహాల్ దగ్గర ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్ ఇచ్చాడు. మరియదాస్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాదని ఇవ్వడం జరిగింది.

శ్రీ టి.దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, కావాలంటే రికార్డు చూడండి.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, ఇంతకు ముందు అశోక్‌గజపతిరాజు గారు, ముఖ్యమంత్రిగారు హౌస్‌ను మిస్‌లెడ్ చేశారు. ఇప్పుడు దేవేందర్‌గౌడ్ గారు మిస్‌లిడ్ చేస్తున్నారు.

Sri Gade Venkat Reddy (Parchuru) :- The Government should not mislead the House. I request that the records may please be verified before the House is adjourned.

శ్రీ టి. దేవెందర్ గౌడ్:- అధ్యక్షా, ఆరోజు అశోక్ గారు ఏమి చెప్పారో చెప్పాను వారు అర్థం చేసుకోవడానికి. మీరు ఆరోజు ఏవిధంగా అర్థం చేసుకున్నారో నాకు తెలియదు కాని, నేను అర్థం చేసుకొన్నదానిని మీకు ఇప్పుడు చెప్పాను. అవసరమయితే రికార్డులు చూడండి.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- హౌస్‌ను అడ్జర్న్ చేసి రికార్డు చూడండి.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- స్పీకర్ సార్.... వన్ మినిట్...

(ఈ దశలో శ్రీ ఎన్.వి.చిన్నకొప్పుల నాయుడు, శ్రీ టి.భద్రయ్యల నుండి అంతరాయం)

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, ఎంక్వయిరీ వేయండి.

శ్రీ జి.ఆప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, దేవేందర్ గౌడ్ గారు మళ్లీ హౌస్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారు. ముఖ్యమంత్రిగారు కరెక్ట్? దేవేందర్‌గౌడ్ గారు కరెక్ట్?

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- స్పీకర్ సర్... వన్ మినిట్...

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- బ్రాండీలు, విస్కీలు, సప్లయ్ చేసి గెలిచారు. డబ్బులు ఖర్చు పెట్టే గెలిచారు.

శ్రీ కె.లక్ష్మీ నారాయణ:- మాట్లాడితే రూల్స్ చెపుతారు, నీతులు చెపుతారు, ఇప్పుడు రికార్డు తెప్పించమనండి.

Mr. Deputy Speaker:- I will verify the records tomorrow.

(కాంగ్రెస్ సభ్యులు తమ తమ స్థానాల వద్ద నిలబడి రికార్డులు తెప్పించమంటూ కోరారు)

శ్రీ ఎన్.వరదరాజులరెడ్డి (ప్రొద్దుటూరు):- ప్రభుత్వంలో ఉన్నవారు అబద్ధాలు చెపితే ఎట్లా సార్?

Mr. Deputy Speaker:- I have told you that I will verify the records.

శ్రీ జి.అప్పల సూర్యనారాయణ:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ అధ్యక్షా...

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- జీరో అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటి?

శ్రీ కె. భిక్షం (బూర్గం పహాడ్):- అధ్యక్షా... భద్రాచలంలోనే పేపర్ బోర్డు వాళ్లు....

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :- ..... సభలో లేని ఒక వ్యక్తి గురించి, ఒక మెంబర్ గురించి, ఒక మంత్రి గురించి ఎవరయినా సరే లేనప్పుడు మాట్లాడటం జరగకూడదు. లెటజ్ నాట్ డీవియేట్ ది ప్రాసీజర్. We are Members of this August House.

Sri Kanna Lakshmi Narayana:- What Point of Order During Question Hour?

Sri G. Appala Suryanarayana:- Speaker Sir, there are two points. One is the Member (Finance Minister) is not in the House and the other one is the Press notes should not be taken into congnizance.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- ఇప్పుడు బండారం బయటపడింది. ప్రజలకు తెలిసిపోయింది. డబ్బులిచ్చి, త్రాగిపించి గెలిచారు.

శ్రీ ఎం.ఎ.గఫూర్ (కర్నూల్):- అధ్యక్షా, ఏదో ఒకటి చేయండి. ఏమిటి సార్ ఇదంతా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- (కాంగ్రెస్ పార్టీ సభ్యులనుద్దేశించి) ప్లీజ్ కూర్చోండి.

(ఈ దశలో శ్రీ ఎం.ఎ.గఫూర్ మరియు కాంగ్రెస్ పార్టీ సభ్యుల మధ్య వాగ్వివాదం)

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- సార్, హౌస్‌ను అడ్జర్న్ చేసి రికార్డ్స్ తెప్పించండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అవసరం లేదండి.

(ఈదశలో కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండినిరంతరంగా అభ్యంతరం వ్యక్తం అవుతుండటంతో)

శ్రీ ఎం.ఎ.గఫూర్:-సార్ ఏమిటి సార్? స్పీకరుగారు ఒక నిర్ణయం తీసుకోవాలి.

శ్రీ ఎన్.వరదరాజుల రెడ్డి:- వాస్తవ విషయాలు ప్రజలకు చెప్పరా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వాస్తవాల్ని ప్రజలందరూ చూస్తున్నారు. మీరు చెప్పాలా?

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- గవర్నమెంటులో ఉన్న వాళ్లు ఈ విధంగా డబ్బులిచ్చి, మద్యం త్రాగించి... ఛీ సిగ్గుకావాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రికార్డు వెరిఫై చేస్తాను అని చెప్పాను కదండీ... ప్లీజ్ వెంకటరెడ్డిగారు కూర్చోండి.

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- లేదు సార్, ఇది చాల ఇంపార్టెంట్ ఇష్యూ. హౌస్‌ను అడ్జర్న్ చేసి రికార్డు వెరిఫై చేయండి.

Mr. Deputy Speaker:- I will verify the records tomorrow you please sit down. హౌస్‌ను అడ్జర్న్ చేయనవసరం లేదు. ప్రివిలేజ్ మోషన్ కూడా ఇచ్చారు కదా, ఇంకా ఏమి కావాలి?

శ్రీ ఎం.ఎ.గఫూర్:- స్పీకర్‌గారు చెప్పిన తరువాత అయినా కూర్చోండి (కాంగ్రెస్ పార్టీ సభ్యులనుద్దేశించి)

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- సి.పి.ఐ. వాళ్ళు డబ్బులు ఖర్చు పెట్టి గెలిచారంటే నీవు వూరుకొంటావా? మాట్లాడితే కాంగ్రెస్‌వాళ్ళు డబ్బులు ఖర్చుపెట్టారని వాళ్లు చెపుతూ ఉంటే ..... సార్ ఈ గవర్నమెంట్‌కు దమ్ము, ధైర్యం ఉంటే ఎంక్వయిరి వేయమనండి ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ప్లీజ్ కూర్చోండి....

శ్రీ కె. లక్ష్మీ నారాయణ:- ఎందుకు కూర్చోవాలి సార్?

శ్రీ కె. ఏకాంబరం:- అధ్యక్షా భద్రాచలంలోని పేపర్ బొర్డు .....

శ్రీ పి. జనార్ధన రెడ్డి:- మెము కూర్చొం. అతను కాంగ్రెస్ వాడా, తెలుగుదేశం వాడా తేలాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బయట తేలుకుకొండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- సార్, ఈ హౌస్‌లోనే అశోక్‌గజపతిరాజుగారు చెప్పారు. కాబట్టి ఇక్కడే తేలాలి.

11.30 మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ప్లీజ్ కూర్చోండి.
ఉ॥

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- రికార్డులు తెప్పించండి. హౌసును ఎడ్జర్న్ చేయించండి.

SriAbdul Rehman, S.:- Speaker Sir, discussion on minorities. There are more than one crore muslims in the state.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, అశోకగజపతిరాజుగారు సభలో ఏం చెప్పారో నేను ప్రక్కన కూర్చున్నాను కనుక నాకు అర్థమైంది. జీరో అవర్లో అడిగితే ఏం చెప్పగలం? స్పెసిఫిక్‌గా జవాబివ్వడానికి యిక్కడ ఏమి వుంటుంది చెప్పండి.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :- అధ్యక్షా, గౌరవనీయులు జనార్ధనరెడ్డిగారు జీరో అవర్లోలేపారు. జీరో అవర్లో విషయాలు చెప్పారు. చెప్పేక, జీరోఅవర్లో డిస్‌కషను వుండదు. ఉండటానికి వీలు

లేదు. అనవసరంగా మంత్రులు లేచి దానికి రిప్లయి యివ్వడం, మళ్లీ వీరు అడగటం యిది సరైనది కాదు. జీరో అవర్లో పరిశీలన చెస్తామని సమాధానం చెప్పండి. తర్వాత పరిశీలన చేయండి. ఇదీ కార్యక్రమం. దీనికి విరుద్ధంగా వారు స్టేట్‌మెంటు యివ్వడం. వారు సమాధానం చెప్పడం యిదేం పద్ధతి? ఇది ప్రాసీజరాండీ?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా ఇప్పుడే రికార్డులు పరిశీలించి సభలో ఎనౌన్సు చేయండి. వారు సభను తప్పుదోవ పట్టించారు. బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్‌కి రిఫర్ చేయాలి. రిఫర్ చేయండి మీరు రికార్డులు పరిశీలించండి. అనౌన్సు చెయండి. అన్ని రాజకీయ పార్టీల ముందు రికార్డులుంచండి. పరిపాలన ట్రాన్స్‌పరెంటుగా వుండాలి. మీరు ఎనౌన్సు చేయండి.

Mr. Deputy Speaker:- I Will go through the records.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- రికార్డులు చూసి ఎనౌన్సు చెస్తామని చెపితే సరిపోతుంది. ఈ రోజే ప్రకటన చేస్తే బాగుంటుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- రేపు చూద్దాం. ఈ రోజుకు ఈ రోజే కావాలంటే ఎట్లా? ఇప్పుడు బిజెనెస్ చూద్దాం. I will verify them tomorrow.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి :- అధ్యక్షా, అధ్యక్షా, ఒక్కనిముషం మాట్లాడనివ్వండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, ఒక్కసారి లక్ష్మీపార్వతి గారికి అవకాశం యివ్వండి. ప్రజలందరికీ అనిపిస్తోంది, కావాలని వారి గొంతు నొక్కేప్రయత్నం చేస్తున్నారని. ఆ అనుమానం రాకుండా వారికి ఒక అవకాశం యివ్వండి .

శ్రీ కె.లక్ష్మీనారాయణ:- కాదండీ, ఈరోజే రికార్డులు చూడాలండీ.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రేపు వెడదామండీ. you cannot demand. I have told you that I will verify the records tomorrow.

Sri Kanna Lakshmi Narayana:- To-day only they should be verified. The Government has misled the House.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- టుమారో అని చెప్పాను. కాదంటే ఎట్లా? రేపు వెడదామని చెప్పాను కదా?

(అంతరాయం)

We will refer them tomorrow.

శ్రీ పి.రామస్వామి (మహరాజ్ గంజ్):- 20 నిమిషాల నుంచి నిలబడివున్నామండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేనేం చెయ్యను? కూర్చోండి.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- హౌసు ఎర్జర్ను చేసి, రికార్డు తెప్పించండి.

Mr. Deputy Speaker:- Please..... not now రేపు చూద్దామని చెప్పాను కదా. రికార్డులు రేపు హౌసులో సబ్మిట్ చేస్తామని చెప్పాను కదా?

శ్రీ పి.అశోక గజపతిరాజు:- అధ్యక్షా, నాపైన నేను సభలో లేనపుడు....

శ్రీ సిహెచ్.విఠల్ రెడ్డి:- మొదట మంత్రులను అదుపులో పెట్టండి. తర్వాత మమ్ములను అదుపులో పెట్టండి. ఎవరిని పేరుపెట్టి పిలుస్తారో వాళ్ళే లేవాలి. వేరే వాళ్ళు లేచి మాట్లాడటానికి వీలు లేదు.

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:- (నవ్వుతూ) విఠల్‌రెడ్డి గారి పేరు మీరు పిలిచారా సార్?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారు సజెషన్ యిచ్చారంతే.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- నేను సజెషన్ యిచ్చాను.

శ్రీ పి.అశోక గజపతిరాజు:- అధ్యక్షా, నేను జన్మభూమి వర్క్‌షాపుకి వెళ్లినపుడు యిక్కడ నాపైన ఒక నింద వేయడం జరిగింది. ఈ సభనునేనేదో తప్పుదోవ పట్టించానని. పార్వతీపురంలో పురపాలక సంఘంలో ఒక కౌన్సిలరు వున్నారు. మరియదాస్ పేరు మీద.

11.40 ఉ. ఆయన తెలుగుదేశం పార్టీకి చెందినవాడు కాదని నేను చెప్పినట్లు ఒక అపోహ వచ్చిందని నేను అనుకొంటున్నాను. నేను ఈ హౌస్‌ను తప్పుదోవ పట్టిస్తున్నాని నా మీద నిందలు వేశారు. నేను గతంలో కూడా చాలా క్లియర్‌గా చెప్పాను. ఈ ఎల్లో జర్నలిజం గురించి చెబుతూ. ఆనాడే తమరికి ఈ న్యూస్ అయిటం కూడా పంపాను. ఆ ఫోటోగ్రాఫ్ కూడా ఆరోజే పంపాను. పంపుతూ ఏమన్నానంటే, Sri Maria Dass is a Telugu Desam Councillor. He won on the TDP ticket. But, he is not in that photograph. The gentleman in the photograph is a person who this gentleman has defeated in that election and who contested on the Congress ticket. అని కూడా తమరికి చెబుతున్నాను. తమరు రికార్డులు వెరిఫై చేయండి. Since it is raised, I am submitting all these papers and also an attested copy of the Commissioner. There is nothing on that. ఈరోజు ఒక ప్రెస్ ఆర్టికల్ చూశాను. This continued insistence on yellow journalism అందుకే నాకు అర్థం కావడంలేదు. This House has better things to discuss rather than yellow journalistic streaks.

(అంతరాయం)

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- రికార్డులు తెప్పించండి సార్.

(అంతరాయం)

మంత్రిగారు చేసిన తప్పులకు ఎల్లో జర్నలిజం అనడం మంచిది కాదు. ముందు మైక్ ఇవ్వండి సార్.

(అంతరాయం)

మాకు మైక్ ఇవ్వండి సార్, ఆయన ఎల్లో జర్నలిజం అని చెబుతున్నారు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఎల్లో జర్నలిజం అనడానికి గల కారణాలు ఏమిటో చెప్పారు. ఉన్న వాస్తవాలు మరుగుపరచడానికి అది ఎల్లో జర్నలిజం అన్నారు. ఆ మాటకు మీరు కొత్త థియరీ కనిపెట్టారా?

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- మీరు రికార్డులు తెప్పించండి. వాళ్లు ఆల్‌రెడీ ఎల్లో కలరు. వాళ్లు ఇతరులను ఎల్లో జర్నలిజం అంటున్నారు. వాళ్ళే ఎల్లో బట్టలు వేసుకొన్నారు.

(అంతరాయం)

మీరు రికార్డులు తెప్పించి చూడండి. అందులో ముఖ్యమంత్రి గారి స్టేట్‌మెంట్ కూడా ఉంది. మరియాదాస్ తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ కాదని ఉంది. కానీ ఫోటోలో మరియాదాస్ ఉన్నారు. మేము చూపించాము. వార్త పేపర్లో ఫోటో కూడా వచ్చింది. అందులో మరియాదాస్ వున్నారు.

Mr. Deputy Speaker:- I will verify the records.

శ్రీ పి.అశోక గజపతిరాజు:- తమరి ద్వారా గౌరవ సభకు మనవి చేసేది ఏమిటంటే....

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- గౌరవ సభ అని మాకు కూడా తెలుసు. ఆయన ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుంటే...

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- మంత్రిగారికి మైక్ ఇస్తారు, మాకు ఇవ్వరా? మరియాదాస్ ఆ ఫోటోలో వున్నారు. మేము ప్రూవ్ చేస్తాము.

శ్రీ పి.అశోక్ గజపతిరాజు:- మరియాదాస్ తెలుగుదేశం పార్టీ సభ్యులే. బయటి సభ్యుడు కాదు. ఖచ్చితంగా చెబుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎప్పుడు కావాలంటే అప్పుడు రికార్డులు కావాలంటే ఎక్కడనుండి వస్తుంది. Tomorrow I will verify the records.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- ఆర్థిక మంత్రి అశోక్‌గజపతి రాజుగారు డబ్బులు పంచడం జరిగింది. ఇంకొక మంత్రి బ్రాందీ, విస్కీలు పంచడం జరిగింది. అవిధంగా మీరు ఈ 3 ఎలక్షన్లు గెలవడం జరిగింది.

శ్రీ పి.అశోక్ గజపతిరాజు:- అధ్యక్షా, హౌస్‌ను ఈ విధంగా స్టాల్ చేయించడం మంచిదికాదు. కాబట్టి మీరు ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలి.

Mr. Deputy Speaker:- I will verify the records.

Sri P.Ashok Gajapathi Raju:- Please verify the records publicly.

Mr. Deputy Speaker:- I will verify the records tomorrow. వెరిఫై చేసి అందులో వుంటే కనుక తప్పకుండా తీసివేస్తాను. జనార్ధనరెడ్డిగారూ, మీరు సీనియర్ నాయకులు. దయచేసి కోపరేట్ చేయండి. వెంకట రెడ్డిగారూ, హౌస్‌ను ఈవిధంగా స్టాల్ చేయడం మంచిది కాదు. ఏదన్నావుంటే నేను వెరిఫై చేస్తానని చెబుతున్నాను కదా.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- ఒక్క నిముషం ఇవ్వండి.

శ్రీ గాదె వెంకట రెడ్డి:- నా పాయింట్ చెప్పనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి నామాట వినండి.

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- వెంకటరెడ్డి గారికి అవకాశం ఇవ్వండి.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- అధ్యక్షా, ఇందులో ఒక వాదన వచ్చింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వాదన లేదులెండి. అనుమానం వచ్చింది. దానికి చెప్పాను. ఇక వదిలివేయండి. భిక్షంగారు... మాట్లాడండి.

శ్రీ కె.భిక్షం:- అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో పేపరు పరిశ్రమ స్థాపించడానికి కావలసిన రాయితీలు అనేకం ప్రభుత్వం కల్పించింది....

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- వాస్తవాలు చెబితే ఎల్లో జర్నలిజం అంటున్నారు. వాస్తవాలు చెప్పవద్దా? వారు చేసే పనులు ప్రజలకు తెలియవద్దా. అన్నీ మూసిపెడితే బాగుంటుంది. వాస్తవాలు చెప్పవద్దు. ఏది ఇంపార్టెంట్ ఇస్యూనో ఏది కాదో మాకు తెలుసు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇక తరువాత బిజినెస్‌కు వెడదాము. వదిలివేయండి. ఇంక జీరో అవర్ వద్దు.

శ్రీ ఎం.ఎ.గఫూర్:- ఇదేమిటి సార్, మాకు హక్కులు వుండవా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- గంటనుండీ చెబుతూనే వున్నారు కదా.

(బి.జె.పి. శాసనసభా పక్ష నాయకులు శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు గారు తను స్థానం నుండి లేచివచ్చి కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులతో మాట్లాడుతూ నిలబడ్డారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాసాగర రావు గారూ, ప్లీజ్ మీ సీటుకు వెళ్లి కూర్చోండి. భిక్షం గారూ మీరు కూడా దయచేసి కూర్చోండి.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- సర్, రికార్డులు వెరిఫై చేయించండి. వెంకటరెడ్డి గారు మాట్లాడతారు. ఒక్క నిమిషం మైకు ఇవ్వండి.

Mr. Deputy Speaker:- Tomorrow I will verify the records.

శ్రీ కె.లక్ష్మీనారాయణ:- సర్, మీరు ఆ కుర్చీలో కూర్చుని కుర్చీకి అన్యాయం చేస్తే ఎట్లా? మీరు వెంకటరెడ్డి గారికి అవకాశం ఇస్తానని అన్నారు. మీరు అధికార పార్టీ వారికి ఇట్లా భయపడితే కష్టం.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను అలా ఎవరికీ భయపడను. మీకు అవకాశం ఇస్తానని నేను అనలేదు. దయచేసి మీరు కూర్చుని కోపరేట్ చేయండి.

(తిరిగి అంతరాయం)

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- సర్. అవకాశం ఇస్తానని మీరే చెప్పి ఇప్పుడు ఇవ్వనంటే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జనార్ధన రెడ్డిగారూ, పద్ధతి ప్రకారం రానివ్వండి. మీకు కూడా అవకాశం ఇస్తాను. సి.పి.ఐ., సి.పి.ఎం. వారిని కానివ్వండి. భిక్షంగారూ, మీరు మాట్లాడండి.

శ్రీ కె.భిక్షం:- అధ్యక్షా, ఖమ్మం జిల్లాలోని బూర్గంపాడు మండల పరిధిలో, సారపాక గ్రామం వద్ద ఐ.టి.సి. కంపెనీవారు ఒక పేపర్ పరిశ్రమను స్థాపించారు. అక్కడ పరిశ్రమను స్థాపించడానికి కావలసిన అనేక రాయితీలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. అక్కడ ఆ పరిశ్రమలో అనేక అవకతవకలు జరుగుతున్నాయి. ప్రభుత్వం కాని, అధికారులు కాని. ఎవరూ పట్టించుకోని పరిస్థితి ఉంది.

(కాంగ్రెసు పార్టీ సభ్యులచే తిరిగి తీవ్ర అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రేపు రికార్డులను చూస్తామని చెప్పాను కదా?

Sri T.Jeevan Reddy:- Let the records be verified.

మీరు రికార్డులను వెరిపై చేయండి. గతంలో సభను మధ్యలో వాయిదా వేసే రికార్డులను వెరిపై చేసిన సంఘటనలున్నాయి.

(తీవ్ర అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఏమిటండీ, శాసన సభనే రద్దు చేయమంటున్నారు మీరు, అటువంటి మాటలు చెప్పకండి.

(అంతరాయం)

శ్రీ సి.హెచ్.విద్యాసాగర రావు:- సర్, నేను ఒక సజెషన్ ఇస్తాను. మంత్రిగారు చెప్పిందేమిటంటే, వారు తెలుగుదేశం పార్టీ వారేనని అంటున్నారు. అందులో డిస్‌ప్యూట్ లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రామయ్యగారూ మీరు ఒక సజెషన్ ఇవ్వండి.

శ్రీ పి.రామయ్య:- అధ్యక్షా, మరియదాను తెలుగుదేశమేనని మంత్రిగారు అంగీకరిస్తున్నారు. ఆ ఫోటో మాత్రం మరియదాసుది కాదని అంటున్నారు. అది రికార్డులు వెరిపై చేస్తేనే కాని తెలియదు. ఆ రికార్డులను మీరు వెరిపై చేయండి. కాని దానికోసం టైమ్

చేస్ట్ చేస్తానంటే ఎట్లా? అది ఇప్పుడే చేస్తారో, రేపు చేస్తారో అది మీ ఇష్టం. ఇప్పుడు మాత్రం జీరో అవర్ కంటిన్యూ చేయండి. ఆ పైన తమ ఇష్టం. రికార్డులను పరిశీలించే విషయం తమ పరిధిలో ఉన్న విషయం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వెంకటరెడ్డిగారూ, మీ సజెషన్ ఏమిటో చెప్పండి. హౌజ్ రన్ అయ్యేటట్లు సజెషన్ ఇవ్వండి.

శ్రీ గాడె వెంకట రెడ్డి:- స్పీకర్ సర్, పార్వతీపురంలో జరిగిన బై ఎలక్షన్లలో మరియదాసు తెలుగుదేశం వాడా కాదా అని...

(అంతరాయం)

Different versions have come. Let me explain the position and suggest a way out. ఇది పేపర్లో వచ్చింది. మీరు కొంచెం ఓపిక పట్టాలి. దీనిని మేము రెయిజ్ చేశాము. తెలుగుదేశం కౌన్సిలర్ పార్వతీపురం బై ఎలక్షన్లలో డబ్బులు పంచారని మేము రెయిజ్ చేశాము. ఆ తరువాత ఆనాడు అశోక్ గజపతిరాజు గారు ఏమన్నారంటే, అతను తెలుగుదేశం కౌన్సిలర్ కాదు, కాంగ్రెసు వాడే, ఈ డబ్బు పంచారు. ఈ రకమైన పద్ధతులను మీరే అవలంబిస్తున్నారని చెప్పడం జరిగింది. మొట్టమొదట జీరో అవర్‌లో అన్ని డాక్యుమెంట్లతో జనార్ధన రెడ్డి గారు క్లియర్‌గా చెప్పారు. తరువాత మునిసిపల్ చైర్మన్ ఆయన తెలుగుదేశం వాడు కాదనే అభిప్రాయంతో స్టేట్‌మెంట్ కూడా ఇచ్చారు. తరువాత చంద్రబాబు నాయుడుగారు, అశోక్ గజపతిరాజుగారూ కూడా కౌన్సిలర్ తెలుగుదేశం పార్టీవాడు కాదని చెప్పారు.

మరియదాసు తెలుగుదేశం పార్టీ టికెట్ మీద పోటీచేసి కౌన్సిలర్‌గా కంటిన్యూ అవుతున్నాడని చెప్పిన తరువాత ఈ పేపర్‌లో ఉన్న ఫోటో మరియదాసుది కాదని చెప్పడం మిస్టేకెన్ స్టేట్‌మెంట్. ఇది మిస్‌లీడింగ్‌గా వున్నది. సర్, మరియ దాసు కాంగ్రెస్ పార్టీకి చెందినవాడు. కాంగ్రెస్ పార్టీ వారు డబ్బులు పంచారు అనీ చెప్పడం మిస్‌లీడింగ్‌గా స్టేట్‌మెంట్. మేము రెయిజ్ చేసినపుడు అశోక్ గజపతిరాజుగారు సభలో లేరు. దేవేందర్ గౌడ్ గారు కూడా ఈ విధంగా చెప్పడం జరిగింది. That is another misleading Statement. ఈ విధంగా చెప్పి, ఆ కౌన్సిలర్ డిఫిటెడ్ కౌన్సిలర్ అని ఈవాళ చెప్పారు. అందుచేత, Different Versions have come at different times. It is, therefore, the duty of the Chair to respect the words of the Opposition Memebers and verify the records. అందుచేత రికార్డులను వెరిపై చేసి మా హక్కులను పరిరక్షించవలసిన బాధ్యత స్పీకరుగా మీమీద వున్నది. మా జనార్ధన రెడ్డిగారు చెప్పింది కనుక సత్యదూరమైతే దానిని డిస్‌మిస్ చేయవలసిన అవసరం వుందని చెప్పాము. అంతే కాని కౌంటర్‌గా మాట్లాడి ఏదో చెప్పాము. ఏదో చేశాము అన్న పద్ధతి సరియైంది కాదు. రికార్డులు చూడడం తప్పు కాదు, మీద చూడండి. ఒకగంటో అరగంటో తీసుకోండి. ఈ సెషన్ పూర్తయ్యే లోపల - అంటే ఒంటిగంట, రెండు గంటల లోపల రికార్డులను చూసే పద్ధతిని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మీరు ఏదో సమాధానం చెప్పారు. మీరు మళ్లీ సి.పి.ఐ. వారిని పిలిచి, సి.పి.ఎం. వారిని పిలిచి, జీరో అవర్ అనడం - ఇది చాలా అన్యాయం. You have to Safeguard the intereste of the members. ఈ విషయం వరకూ పర్మిషన్ ఇవ్వండి. We will agree for that.

శ్రీ పి.నాగేశ్వర రావు :- సర్, గతంలో ఇటువంటి వివాదాస్పద అంశాలు వచ్చినపుడు రికార్డులను వెరిపై చేశారు. అప్పుడు హౌజ్‌ను ఎడ్జర్న్ కూడా చేశాము. There is a procedure already adopted. నేను రిక్వెస్ట్ చేసేది, జీరో అవర్ అయిన తరువాత రికార్డులు వెరిపై చేయడానికి పార్టీకి ఒకరు చొప్పున వెళ్లి వెరిపై చేద్దాము. టీ బ్రేక్ ఇచ్చి, సభా సమయం వృధా కాకుండా చేద్దాము. వారికీ తృప్తి ఉంటుంది. వీరికీ తృప్తి వుంటుంది. అశోక్ గజపతిరాజు గారు కూడా డిఫెండ్ చేసుకోవడానికి వీలుంటుంది. I suggest that the House may be adjourned only after Zero Hour for tea break. During tea break of fifteen minutes, we can verify. గతంలో కూడా చేశాము. ఇటువంటి జటిలమైన అంశాలు వచ్చినపుడు గతంలోకూడా ఎడ్జర్న్ చేసి వెరిపై చేశాము.

శ్రీ సిహెచ్.విద్యాసాగర రావు:- సర్, ఇందులో సమస్య ఎక్కడ వచ్చిందంటే అశోక్ గజపతిరాజు గారు చాలా స్పష్టమైన ఇంగ్లీషు మాట్లాడడం, తెలుగు మాత్రమే అస్పష్టంగా ఉండడం వల్ల పెద్ద చిక్కు వచ్చింది. వారు అనేది, ఫోటోలో వున్న వ్యక్తి మాత్రం మరియదాసు కాదు, కాని మరియదాసు మాత్రం తెలుగుదేశం వాడని వారు క్లియర్ చేస్తున్నారు. కాని చిక్కేమిటంటే, లాల్ జాన్ బాషా గారు అసలు ఆయన తెలుగుదేశం పార్టీవాడు కానే కాదని చెప్పారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లాల్ జాన్ భాషా గారికి, ఈ హౌజ్‌కూ సంబంధం లేదు.

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:- ముఖ్యమంత్రిగారు కూడా ఆయన తెలుగుదేశం పార్టీ వాడు కాదని అన్నారు. ఇప్పుడు పువ్వాడ నాగేశ్వరరావు గారు చెప్పినట్లు జీరో అవర్ తరువాత రికార్డులను పరిశీలించవలసిన అవసరం వుంది. ఈ రోజు మీ సమక్షంలో రికార్డులను పరిశీలించే విధంగా ఒక రూలింగు ఇవ్వండి. మళ్లీ ఎక్స్‌పన్లేషన్ అదీ ఇస్తే, సమస్య పెరుగుతుంది తప్ప, పరిష్కారం ఉండదు.

12-00 మ. Sri P.Ashok Gajapathi Raju:- The other day I spoke. Today, I have spoken. Kindly verify the records. If I have deviated from what I said on the other day please publicly censure me. If Janardhana Reddy has deviated from the records, please censure him for wasting the time of this august House. మీరు అలా చేస్తేనే తప్ప ప్రజలకు తెలియదు.

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- నాకూ అవకాశం ఇవ్వండి....

Sri P. Ashok Gajapathi Raju:- Sir, neither I have the business of wasting the time of this august House nor I have even the intention to do so. Throughout the day they have wasted the time of this Houe. ఆరోజు చెప్పాను. ఈరోజు చెప్పాను. మళ్లీ ఈరోజు రెండవసారి చెబుతున్నాను. There is a Councillor by name Maria Das in the Parvathipuram Municipality, who belongs to the Telugu Desam Party and who won on the Cycle Symbol during the Municipal elections.

(అంతరాయం)

శ్రీ కె.లక్ష్మీనారాయణ:- రికార్డ్ తెప్పించండి.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- చిక్కు ఎప్పుడు వచ్చిందంటే, కొందరికి మరియాదాస్ అంటే అభిమానం ఉండవచ్చును. నేను కాదని అనడంలేదు. I am entitled to my opinion. ఒక పత్రికలో ఫొటోగ్రాఫ్ పబ్లిష్ చేశారు. మళ్లీ ఈరోజు ఫొటోగ్రాఫ్ పబ్లిష్ చేశారనే మాట వాస్తవం. నాకు కళ్లున్నాయి. నేను చూసాను. ఆ ఫోటో గ్రాఫ్ ఏమిటి? క్రింద వ్రాసింది ఏమిటి, కొంచెం పరిశీలించినట్లయితే అందరికీ అర్థమవుతుంది. ఇప్పుడు డబ్బు పంచుతున్నారని క్యాప్షన్.. అసలు డబ్బు పంచే శక్తి కాంగ్రెస్‌కి తప్ప ఎవరికి ఉంది?

(అంతరాయం)

అది ఇంకొక సంగతి. ఆ రూల్స్ లోకి వెళ్తను. It is an offence under the Election Commission law. ఎవరయినా, ఏ ఓటరుకయినా లంచం ఇచ్చి ఓటు కొనుక్కోవడం చట్ట వ్యతిరేకం. ప్రజాస్వామ్య వ్యతిరేకం. It deserves to be condemned by all political parties, all democractic forces and should be taken up with the Election Commission. There is a redressal in the mechanism for this. This House is not redressal of mechanism for election disputes. మరియాదాస్ ఆర్డినరీ ఫోటో పట్టుకుని ఆ ఫోటో ప్రక్కన పెట్టి చూసాను. అసలు పోలికలు లేవు. మరియాదాస్ ఫోటో కాదని కొందరు పెద్దలు చెప్పవచ్చును. మున్సిపాలిటీవారి నుండి సదరు సర్టిఫికేట్ తెప్పించుకున్నాను. Within the rules of the Election Commission... ఒక సర్టిఫికేట్ తెచ్చి తమరికి ఈ నింద వచ్చేటప్పుడు అప్ప జెప్పాను. నేను హౌజ్‌ని మిస్‌లీడ్ చేయడం అనేది న్యాయం కాదు. ప్రివిలేజ్ మోషన్ ఈ రోజు మొదటిసారి. Throughout my political career - as Member in the Opposition for ten years or in the ruling party for a couple of years, for the first time. I am hearing that I should be referred to the Privileges Committee. తమరికి అలా అనిపిస్తే ఐయామ్ సారీ. నేను ఏ గౌరవ సభ్యుడి హక్కు హరించడానికి ప్రతయ్నం చేయలేదు. కాదు అసలు ఆ ఆలోచనే లేదు. అటువంటి ప్రయత్నము లేదని తమరికి తెలియజేస్తున్నాను. శాసనసభ వ్యవహారాల మంత్రిగా తమరి ద్వారా గౌరవ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. స్పీకర్‌గారి ఆధ్వర్యంలోబి.ఏ.సి.లో అసలు ఈరోజు మైనారిటీస్, వక్ఫ్ గురించి చర్చించాలని, జీరో అవర్, 304, 74కాల్ అటెన్షన్ ఉండకూడదని ఫ్లోర్ లీడర్స్ అంతా అనుకుఆన్నకే ఆ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ నిర్ణయాన్ని అమలు చేయలేకపోతున్నాము. అందుకు బాధపడుతూ ధన్యవాదాలు చెబుతూ, నమస్కరిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

(అంతరాయం)

Sri Gade Venkata Reddy:- Sir, you get the records and verify. జీరో అవర్ అయిన తరువాత ఒప్పుకున్నారు కదా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అలాగే.

శ్రీ కుంజా భిక్షం:- అధ్యక్షా, ఖమ్మం జిల్లా బూర్గంపాడు నియోజకవర్గంలో సారపాక గ్రామం ఉంది. అక్కడ ఐ.టి.సి. పేపర్ పరిశ్రమ ఉంది. అక్కడ అవకతవకలు జరుగుతున్నా ఎవరూ, ఏ అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పరిశ్రమ రూల్స్ ప్రకారంగా...

శ్రీ పి.నాగేశ్వరరావు:- ఏ మంత్రిగారు నోట్ చేసుకుంటున్నారు. ఎవరూ చేసుకోవడం లేదు. వారు మరియొక సారి చెబుతారు.

శ్రీ కె. భిక్షం :- అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో బూర్గంపాడు శాసనసభా నియోజవర్గంలో సారపాక ప్రక్కనే ఐ.టి.సి. కంపెనీ వారు పేపర్ మిల్‌ని నిర్మించారు. ఆ పేపర్ మిల్‌లో అనేక అవకతవకలు జరుగుతున్నాయి. కనీస చట్టాలను కూడా వారు అమలు చేయనటువంటి పరిస్థితులు ఉన్నాయి. అక్కడి 15, 16 సంవత్సరాల నుండి అనేక మంది కార్మికులు పనిచేస్తున్నారు. వారిని నేటికి కాంట్రాక్ట్ లేబర్ క్రిందనే చూపిస్తూ తప్పించు కొంటున్నారు. ప్రభుత్వ చట్ట ప్రకారం 240 రోజులు ఉద్యోగి రెగ్యులర్‌గా పనిచేస్తే ఆయనను పర్మనెంట్ చేయాలని ఉంది.వీరు 16 సంవత్సరాల నుంచి చేస్తున్నా పర్మనెంట్ చేయలేదు. వీరు బానిసల్లాగా పనిచేస్తున్నారు. ఈ కంపెనికి ప్రభుత్వం ఎన్నో రాయితీలు ఇచ్చింది. ఇటువీ భూమినీ, నీటిని తదితరాలను ఇవ్వడం జరిగింది. ఈ పరిశ్రమ విడుదల చేసే వ్యర్థ పదార్థములు, మురుగునీరు గోదావరిలో ప్రవహింస్తోంది. రోడ్లు పైన కూడా ప్రవహిస్తోంది. వీటిని ఎవరూ పట్టించుకొనే పరిస్థితి లేదు. ఆ కాంట్రాక్ట్ లేబర్‌ని ఇంతవరకు రెగ్యులరైజ్ చేయడం లేదు. నెల రోజుల నుంచి నిరుద్యోగులైన యువకులు నిరాహారదీక్షలు చేస్తున్నారు. వారిని ఎవరూ పటించుకొనే పరిస్థితి లేదు. స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని 6-పాయింట్ ఫార్ములా ఉంది. లయినా ఉద్యోగాలు కల్పించక వేరే రాష్ట్రాల నుంచి తీసుకువచ్చి ఉద్యోగాలు ఇచ్చారు. ఈ కంపెనీ వారు భూమిశిస్తు, వాటర్ సెస్ ఎగ్గొడుతున్నారు. కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా అన్యాయం చేస్తున్నారు.

Sri Basheeruddin Babu Khan:- Sir, with regard to the issue of employment of local labour and their regularisation pending for many years in so far as it related to the Labour Department I have made a note of it and I will pass on the issue to the Labour Department through the Hon'ble Minister for Labour for taking suitable action in the matter.

శ్రీ సిహెచ్.రాజిరెడ్డి (జనగాం):- అధ్యక్షా, ప్రస్తుతం ఈ సభలో విద్యుచ్ఛక్తి శాఖ మంత్రిగారు లేరు. హోం శాఖ మంత్రి గారూ లేరు. వారిని పిలిపిస్తే బాగుంటుంది. ఎవరైనా నోట్ చేసుకొంటే బాగుంటుంది. వరంగల్ జిల్లా జనగాం నియోజకవర్గంలో కరెంట్ సమస్యపైన నాలుగు పర్యాయాలు ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తెచ్చాను. ముఖ్యమంత్రిగారు 9గంటల పాటు విద్యుత్‌ని ఖచ్చితంగా సరఫరా చేస్తామని అంటున్నారు. వాస్తవంగా రైతుల దగ్గరకు వెళితే, కరెంట్ మోటర్ స్విచ్ ఆన్ చేస్తే ఒక్క నీటి చుక్క కూడా రావడం లేదు. నా నియోజక వర్గంలో 500ఎకరాలలో పంట ఎండి పోయింది. దీనిని స్వయంగా సి.ఇ., డి.జి., ఎస్.ఇ. తదితరులందరూ గ్రామ గ్రామాలకు తిరిగి చూశారు. తీవ్రమైన లో ఓల్టేజ్ సమస్యతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకు వెళితే పోలీసులు జోక్యం

చేసుకొని 56మంది పైన నాన్ బెయిలబుల్ కేసులు పెట్టారు. వారంతా వనపర్తి గ్రామానికి చెందిన హరిజనులు. నేడు రైతాంగం తీవ్రమైన ఆందోళనతో ఉంది. బండ్‌లు, రాస్తారోకోలు నిర్వహిస్తున్నారు. నేడు రెండు వేలమంది రైతులు నానా అవస్తలు పడి హైదరాబాద్‌కి వచ్చి ఉన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించాల్సి ఉంది. పేదవారి పైన కేసులు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేయకండి. 5 మెగావాట్ల ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తే కొంత సమస్య పరిష్కారమౌతుంది. కాలనుపాక వద్ద 132 కె.వి.సబ్ స్టేషన్‌కి హైదరాబాద్ షాపూర్‌నగర్ నుండి ఇస్తే తప్ప అక్కడ జనగామ ప్రాంతములో ఉన్న రైతులకు ఒక్క ఎకరంకి కూడా నీరు వచ్చే పరిస్థితి లేదు. ఈ రోజు వారంతా ఏడుస్తున్నారు. అవస్థల పాలౌతున్న పరిస్థితి ఉంది. మా నియోజక వర్గం నుండి ఒక కోటి ముప్పై లక్షల రూపాయలు అనాథరైజ్‌డ్ కనెక్షన్స్ రెగ్యులరైజ్ చేయడానికి నేనే స్వయంగా కట్టాను. అయినా అక్కడ ఇంప్రూవ్‌డ్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వలేదు. లింగాలగానిపురం, సింగరాజుపల్లి సబ్‌స్టేషన్. అడవి కేశాపురం, బచ్చన్నపేట ఈ 50 గ్రామాలలో రైతులు బజార్న పడ్డారు. సమస్య పరిష్కారం కాలేదు. ఈ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి. ఎండిపోయిన పంట పొలాలలకు పంట నష్టం కూడా ప్రభుత్వం ఇవ్వాలి. లేకపోతే రైతులు బ్రతికే పరిస్థితి లేదు. ఫుల్ వోల్టేజి పవర్‌తో 9 గంటలైనా విద్యుత్ సరఫరా సక్రమంగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.శ్రీహరి:- గౌరవ శాసనసభ్యులు శ్రీ రాజిరెడ్డి. జనగాం నియోజక వర్గంలో రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను నా దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా వనపర్తి గ్రామం నుంచి వచ్చిన 56మంది రైతులు విద్యుత్ సబ్ స్టేషన్ పైన జరిగిన సంఘటనలతో వారి పైన కేసులు పెట్టడం జరిగింది. కొలనుపాకలో లో ఓల్టేజి సమస్య, 132/33కె.వి.పవర్ సప్లయి రాలేదని అన్నారు. ఈ విషయాలను గౌరవ ముఖ్య మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకొంటాము.

శ్రీ సి హెచ్.విద్యాసాగర్‌రావు:- అధ్యక్ష, ప్రభుత్వ పాఠశాలల్లో నున్నా రిజల్ట్ వచ్చినట్లుగా జీరో అవర్‌లో మేము ఇచ్చే వివిధ నజషన్స్‌కి ప్రశ్నలకు మంత్రులు ఇచ్చే సమాధానాలు వాటిని పరిశీలిస్తే శాసనసభలో కూడా జీరో ఫలితాలు వస్తున్నాయి. కృష్ణా జిల్లాలోని నూజీవీడులో ఫ్రూట్ రిసెర్చ్ సెంటర్ ప్రారంభించడానికి గతంలో ఫౌన్డేషన్ స్టోన్ వేయడం జరిగింది. వందలాది ఎకరాల భూమిని సేకరించడం జరిగింది. కానీ అక్కడ ఈ రిసెర్చ్ సెంటర్‌ని ప్రారంభించలేదు. అక్కడ పండ్ల తోటలు పెంచుతున్న రైతులకు సలహాలు ఇవ్వడానికి అగ్రికల్చర్ ఆఫీస్ ఉంది. ఆ కార్యాలయములో పూర్తి స్థాయిలో సిబ్బంది లేనందువల్ల రైతులందరూ నష్టపోతున్నారు. ప్రభుత్వ పరంగా వారిని ఆదుకోడానికి రిసెర్చ్ సెంటర్ని ఎప్పుడు నిధులు కేటాయించి ప్రారంభిస్తారు? అక్కడ ఉన్న అగ్రికల్చర్ ఆఫీస్‌లో పూర్తిస్థాయి సిబ్బందిని ఎప్పుడు నియామకం చేస్తారు? మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి.అశోకగజపతి రాజు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఈ రీసెర్చ్ సెంటర్ గురించీ, అగ్రికల్చర్ ఆఫీస్ వారు అడ్వయిజ్ ఇవ్వడం లేదని చెప్పారు. I will bring it to the notice of the concerned Minister to examine and to take necessary action.

(శ్రీ జి.అప్పల సూర్యనారాయణ అధ్యక్ష స్థానములో ఉన్నారు)

12-20 మ. **శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు:-** అధ్యక్షా, ఫౌండేషన్ స్టోన్ వేసినారు వందల ఎకరాలు తీసుకొన్నారు అది ప్రారంభోత్సవం చేస్తామని ఎస్యూరెన్సు ఇవ్వవచ్చు కదా?

శ్రీ పి.అశోకగజపతి రాజు:- అధ్యక్షా, ఇది క్రాస్ ఎగ్జామినేషనా లేకపోతే జీరో అవర్ మెన్షనాండి.

Sri Ch.Vidyasagar Rao:- No, I am not cross-examining...

శ్రీ పి.అశోకగజపతిరాజు:- అధ్యక్షా, ఇది క్రాస్ ఎగ్జామినేషన్ అంటే This is O.K. One sentence here and one sentence there....

Sri Ch.Vidyasagar Rao:- It is not cross-examination. Nobody is an an accused. You are not an accused to cross-examine.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, ఉస్మానియా ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్లో మొన్న ఆపరేషన్ జరిగేటప్పుడు కరెంటు పోతే పేషెంటు చనిపోయినాడు అండీ. ఉస్మానియా ఆసుపత్రి పెద్ద ఆసుపత్రి దాంట్లో కరెంటు గురించి ఇబ్బంది అవుతుంది. ఎక్సరే ప్లాంటు. అల్బాసౌండు పనిచేయడం లేదు. పేద వాళ్లకు మందులు కూడా లేవు. ఉస్మానియా ఆసుపత్రి గురించి ఎన్నోసార్లు అసెంబ్లీలో చర్యలు తీసుకోవాలని చర్యకు వచ్చింది. ఉస్మానియా ఆసుపత్రికి బ్రేకు లేకుండా కరెంటు ఇవ్వాలి. ఎక్స్‌రే ప్లాంటు, అల్బాసౌండు మిషన్లు పనిచేయాలి. దాని గురించి అడ్వైజర్ కమిటీ పెట్టి ఎం.ఎల్.ఎలను ఇన్‌వాల్వ్ చేసి ఉస్మానియా ఆసుపత్రి అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీ ద్వారా చెబుతున్నాను.

Sri P.Ashok Gajapathi Raju:- Speaker Sir, we have made a note of what the Hon'ble Member has said. It will be brought to the notice of the Health Ministry for necessary action.

Sri Asaduddin Owaisi:- Speaker Sir, recently the Municipal Corporation of Hyderabad has taken up the demolition work. Now their argument is that those people are illegal encroachers or they started their 'dabbas' or whatever it is, on the Government land. The point is that these people, if you accept the version of the Municipal Corporation of Hyderabad, are paying the property tax and road tax. They have also valid receipts for them. They have also been paying some money to the Section Officers of the Town Planning Section, Municipal Corporation of Hyderabad. which is called 'mamool'. But suddenly the M.C.H. people have gone demolition-spree. This has caused economic hardship to the poor people. Even today. an hour back in Mughalpura the demolition has taken place. Sir, through you I request the Government to put an end to this demolition-spree as these people were

given permission by the Municipal Corporation to set up their business over there. Poor people like paan shop owners and who do tyre and tube business are put to lot of economic hardship by the demolition. They depend on their business only for their survival. Sir, through you I request the Government to take a lenient view and to take strong action against those Officers who have been taking money from them and who have been issuing receipts. Whether it is legal or illegal, I am not going into it. But what about the poor people? Where will they be accommodated? In the guise of eviction, all of them are put to economic hardship. This is a serions issue. Sir, I request you to call all the City M.L.As. Let us have a discussion. Let us be taken into confidence by the Government.

Sri P.Ashok Gajapathi Raju:- Speaker Sir, what the Hon'ble Member has said has been taken note of. It will be brought to the notice of Municipal Administration Minister for consideration and, if it warrants. action.

చైర్మన్:- శ్రీ గాదె లింగప్ప

(అంతరాయం)

శ్రీ సి.కృష్ణయాదవ్:- అధ్యక్షా పార్టీకి ఒకరు మాట్లాడాలి.

చైర్మన్:- లక్ష్మీపార్వతి విత్‌డ్రా చేసుకొంటేను వారికి ఇచ్చాను.

(అంతరాయం)

Sri K.R.Suresh Reddy:- That is your discretion, Sir.

Sri P.Ashok Gajapathi Raju:- Speaker Sir, every political party, as a convention, gets zero Hour mention. Now a political party member cannot depute another political party. That party is never there. It is never acceptable, much less after amendent to X Schedule of the constitution. That part is very very clear. If, in the discretion of the Speaker, he has asked any other private member, or any member is asked to give his mention, that is a diffrent issue. But the convention does not come that way.

శ్రీ గాదె లింగప్ప:- అధ్యక్షా, అనంతపురం జిల్లాలో తాడిపత్రి నియోజక వర్గంలోని యాడిక్ మండలంలో భాగ్యమ్మ భర్త, అతని తమ్ముడు. ఆమె మామ గొర్రెలను కాచుకొని బ్రతికేటటువంటి కుటుంబం. వాళ్ల ముగ్గురు గొర్రెలు కాపరులుగా రాత్రిపూట గొర్రెల దగ్గరకు పోయినారు. ఆ ఇంటిలో ఇద్దరు స్త్రీలు ఉన్నారు. భాగ్యమ్మ రాత్రిపూట ప్రక్కఇంటికి టి.వి. చూడడానికి పోయినప్పుడు జయకృష్ణ తప్పతాగి అమెను తరిమి కొట్టడం జరిగింది. తరుముకొంటూ వస్తే అమె పరుగెత్తుకొని వచ్చి ఇంటిలోనికి వెళ్లి తలుపు వేసుకొంటే చేతులో బాకు పెట్టుకొని

తలుపు తీయకుంటే కిరోసిన్ పోసి ఇంటిని తగులు పెడతామని ఇద్దరు స్త్రీలను బెదిరించారు. తలుపు తెరిచిన వెంటనే బలవంతంగా భాగ్యమ్మను బయటకు లాగి బయట గొళ్ళెం పెట్టి ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే ప్రాణం తీస్తామని బెదిరించి తీసుకొనిపోయి మానభంగం చేయడం జరిగింది. ఆమె భర్త అయిన గొల్ల రామకృష్ణకు ఒక వ్యక్తి ద్వారా ఈ విధంగా జరిగిందని భార్య కబురు పంపితే అవమానం భరించలేక మందు త్రాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. చేయపట్టుకొని లాగాడు మానభంగం చేయలేదని అక్కడ ఉన్న సి.ఐ., వి.ఎ.ఓ.లు అత్యాచారం జరగలేదని చెప్పారు. కడుపునొప్పి తట్టుకోలేక మందు త్రాగి చనిపోయినాడని చెప్పి కిరోసిన్ పోసి తగలపెట్టడం జరిగింది. అక్కడ రాజకీయ నాయకులు ఆ గ్రామానికి వెళ్ళి విచారణ చేస్తే భాగ్యమ్మ స్వయంగా నన్ను అత్యాచారం చేశారని చెప్పడం జరిగింది. అవమానం భరించలేకనే ఆత్మహత్య చేసుకొన్నాడని మీకు న్యాయం జరగాలని చెప్పి అక్కడ ఆమె చెప్పడం జరిగింది. ఈ రాష్ట్రంలో స్త్రీల యొక్క మానాలకు రక్షణ లేదు, మనుష్యులకు రక్షణ లేదు. ధనానికి రక్షణలేదు. తాడిపత్రి, యాడిక్ పోయే దారుల్లో బస్సులను గుండాలు దారిదోపిడీలు, లూటీలు చేసినటువంటి సంఘటనలు పత్రికల్లో వచ్చాయి. అనంతపురం జిల్లాలో చెన్నకొత్తపల్లి మండలంలో నాగసందునిగేట్లలో రేప్ చేసిన గ్యాంగ్‌ని ఇంతవరకు అరెస్టు చేయలేదు. గుత్తి పట్టణంలో 8వ తరగతి చదువుతున్న కృష్ణవేణి అనే అమ్మాయిని అల్లరి మూకలు గొడవచేస్తే ఆమె బెదరబడి చెప్పుతో కొడితే మరుసటిరోజు మళ్ళీ స్కూలుకి వెళ్ళి గలాటా చేస్తే అవమానం భరించలేక ఉత్తికల్లు గ్రామాలలో ఆత్మహత్య చేసుకొని చనిపోవడం జరిగింది. మానభంగాలు జరిగితే గౌరవ కుటుంబానికి చెందిన స్త్రీలు చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారు. ప్రభుత్వం దృష్టికి వచ్చినా, పోలీసు స్టేషన్‌కు వెళ్ళినా న్యాయం జరిగే పరిస్థితి లేదు. సారాయి ముఠాలు, పోలీసులు చట్టాపట్టాలు వేసుకొని రౌడీజం చేస్తూ, ఉంటే పోలీసు స్టేషన్‌కు వెళ్ళి కంప్లయింటు ఇచ్చే పరిస్థితి లేదు. అందువల్ల ప్రభుత్వం మానప్రాణాలకు ఆస్తులకు రక్షణ విషయంగా చర్యలు తీసుకోవాలి. నిందితులను అరెస్టు చేయాలి. భాగ్యమ్మపై అత్యాచారం చేసిన వారిపై కేసు బుక్ చేయాలి. వెనుకబడిన కులానికి చెందినటువంటి స్త్రీపైన మానభంగం జరిగితే ఆమె చనిపోతే ప్రభుత్వం ఇంతవరకు స్పందించలేదు. సిగ్గుతో ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. వీరిమీద 302 కేసు బుక్ చేసి ఆమె సర్వం కోల్పోయింది ఆమెకు చాలా బలహీనత్వం ఉంది కాబట్టి ప్రభుత్వం 5లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇస్తూ వారిపైన క్రిమినల్ కేసు పెట్టాలని మీ ద్వారా కోరుతున్నాను.

12-30 ప్ర॥ శ్రీ కె.శ్రీహరి:- అధ్యక్షా, గౌరవసభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చిన విషయం చాలా దారుణమైన సంఘటన. ఈ విషయాన్ని హోం మినిస్టర్ గారి దృష్టికి తీసుకువచ్చి తగిన చర్యలు తీసుకునేందుకు ప్రయత్నిస్తాను.

శ్రీ కె.దయాకరరెడ్డి (కొత్తకోట):-అధ్యక్షా, ఇరిగేషన్ అండ్ సైనాప్స్‌కు సంబంధించిన ఇష్యూ ఇది. అన్ని ప్రాజెక్ట్‌లకు నిధులు విడుదలవుతున్నాయి కాని, ఏప్రిల్‌లో కంప్లీట్ కావలసిన జూరాల ప్రాజెక్ట్‌కు మాత్రంనిధుల బ్యాన్ పెట్టారు. రాష్ట్రంలో ఉన్నటువంటి మిగతా ప్రాజెక్ట్‌లకు బ్యాన్ ఎత్తేసారు. దాని మీద ఎట్లా బ్యాన్ పెట్టారు? బిల్లుల చెల్లింపు జరగలేదు. గత సంవత్సరం ఎల్.ఓ.సి.లోనే రూ.1కోటి 58లక్షలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. ఆ డబ్బు ఇంకా రిలీజ్

కాలేదు. అంతేకాకుండా ఈ సంవత్సరం బేలెన్స్ ఎల్.ఓ.సి. రూ.2కోట్లు ఉంది. అక్కడ వున్న కాంట్రాక్టర్లు అంచరూ కూడా వాళ్ల సామాన్లు కూడా వదిలేసి పోయే పరిస్థితి ఉంది. సిమెంట్ యజమానులు ఆ బిల్లుల చెల్లింపు కోసం హైదరాబాద్ వచ్చి తిష్టవేసి కూర్చున్నారని పత్రికలలో వచ్చింది. ఈ ప్రాజెక్ట్ యొక్క ఎల్.ఓ.సి. ఫైల్ ఫైనాన్స్ సెక్రటరీ గారి వద్ద పెండింగ్‌లో వుంది. ఐ డోంట్ నో ది రీజన్స్ వై ఇట్ ఈజ్ పెండింగ్. మిగతా ప్రాజెక్టులకు మొన్నమొన్ననే నిధులను విడుదలచేసి, మా ప్రాజెక్ట్‌కు సంబంధించినవి ఎందుకు పెండింగ్ పెట్టారు? నా బార్డ్ ఛైర్మన్ కోటయ్యగారు ప్రాజెక్ట్‌కు చూసి ప్రాజెక్ట్‌ను ఏప్రిల్‌లోగా కంప్లీట్ చేస్తే ఇంకా నిధులు ఇస్తామని ప్రామిస్ చేస్తే, నిధులు పూర్తిగా ఇచ్చి కంప్లీట్ చేయలేని పరిస్థితిలో ఎందుకు ఉన్నాము? ఎందుకు ఇంకా ఈ ఎల్.ఓ.సి. ఫైనాన్స్ సెక్రటరీ వద్ద పెండింగ్‌లో వుంది. అది మా జిల్లాకున్న ఒకే ఆశాజ్యోతి. మా జిల్లాలో వున్నటువంటి 13మంది శాసనసభ్యులు కన్నీరుతో తెప్పించుకున్న ప్రాజెక్ట్ అది. పోయిన సంవత్సరం అందరం కష్టపడి కొంతవరకు పనిచేయించుకోగలిగాము. ఈ సంవత్సరం ఎందుకు అది పెండింగ్‌లో పెట్టారు? మా జిల్లా మీద ఎందుకు సవతి ప్రేమ చూపిస్తున్నారు? ఎందుకు అక్కడ వున్న ప్రజలను, కాంట్రాక్టర్లను ఇబ్బంది పెడుతున్నారు? ఈ విషయాన్ని వెంటనే పరిష్కరించవలసినదిగా మీ ద్వారా మన ఫైనాన్స్ అండ్ ఇరిగేషన్ సెక్రటరీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఏప్రిల్‌లోగా పనులు జరగాలంటే డబ్బు వెంటనే రిలీజ్ చేయాలి. అవసరమైతే అదనపు నిధులివ్వాలి. ఇప్పుడున్న పరిస్థితులలో నీరు కెనాల్స్‌లో రెడీగా వున్నప్పటికీ అది పారదు. కాబట్టి గవర్నమెంట్ తక్షణమే స్పందించాలని మీ ద్వారా నేను వారిని కోరుతున్నాను.

శ్రీ కె.శ్రీహరి:- అధ్యక్షా, జూరాల ప్రాజెక్ట్‌కు సంబంధించి ఎల్.ఓ.సి.ఇంకా రిలీజ్ కాలేదని చెబుతున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి, మేజర్ ఇరిగేషన్ మినిస్టర్ దృష్టికి తీసుకువస్తాను.

శ్రీ కె.జానకిరామ్ (నరసాపూర్):- అధ్యక్షా, మా నియోజకవర్గంనకు సంబంధించిన విషయం. నాది హైలాండ్ ఏరియా. రైతులు నీరు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. మొన్న సారవలో హెవీ రెయిన్స్, తుఫానువల్ల పంట నష్టం జరిగింది. ఇప్పుడు దాళవా వేస్తే అక్కడి రైతులు నీరు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. 5,6 అడుగులు ఉండవలసిన నీటిమట్టం 3,4 అడుగులు మాత్రమే ఉంది. అక్కడ చేలన్నీ బీడుపడిపోయాయి. మా శెట్టిపేట ఇ.ఇ.గారిని అడిగితే గోదావరిలో నీరు లేదని అంటున్నారు. ఇంతకు ముందు ఇంతకంటే నీటిమట్టం తక్కువగా ఉన్నప్పటికీ నీరు బాగా అందించారు. మీ ద్వారా ఇరిగేషన్ మినిస్టర్ గారిని దీని మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

డాక్టర్ మెట్ల సత్యనారాయణ రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు తమ ద్వారా తెలియచేసిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది. ప్రస్తుతం గోదావరిలో నీటిమట్టం తక్కువగా ఉన్న మాట వాస్తవమే. వాటర్ మేనేజ్‌మెంట్ ద్వారా రెండవ పంటకు ఏ విధమైన అంతరాయం కలుగకుండా కంప్లీట్ చేయడానికి తగిన చర్యలు తీసుకోబడతాయని తెలియచేస్తున్నాను.

ప్రకటన

బోగస్ ఎస్.సి., ఎస్.టి. సర్టిఫికేట్స్ గురించి

శ్రీ కె.శ్రీహరి:- అధ్యక్షా, ఎస్.టి., ఎస్.సి. బోగస్ సర్టిఫికేట్స్‌కు సంబంధించి ఫిబ్రవరి 19న అసెంబ్లీలో చర్చ జరిగింది. సంపూర్ణ సమాచారం అందించాలని ఆ చర్చలో సభ్యులు అడిగిన మేరకు ముఖ్యమంత్రిగారు స్పందించి త్వరలోనే సంపూర్ణమైన సమాచారం అందిస్తామని ఆరోజు హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ఈ రోజు స్పీకర్‌గారి సమక్షంలో పూర్తి వివరాలను, ఇయర్‌వైజ్ బ్రేక్ అప్, డిస్ట్రిక్ వైజ్ బ్రేక్ అప్, యాక్షన్ ఏవిధంగా తీసుకున్నామో, వివరములు సభకు సమర్పించటం జరిగింది. ఇంకా చాలా కేసులు వెరిపై చేయవలసిన అవసరం ఉంది. డిసిప్లినరీ ప్రొసీడింగ్స్‌ను ఇనీషియేట్ చేయవలసిన అవసరం ఉంది. వీటికొరకై ఒక స్పెషల్ డ్రైవ్‌ను టేకప్ చేసి ఏప్రిల్ 30, 1997లోపు అన్ని కేసులలో తగు రీతిగా చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటామని తెలియచేస్తున్నాను.

శ్రీ సిహెచ్.విద్యాసాగర్‌రెడ్డి:- ఒక క్లారిఫికేషన్. సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ గారు ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించిన సమాచారం టేబుల్ మీద పెట్టారు. కాని ఇందులోమీరు ఇంతవరకు విచారణ జరిపిన కేసులు ఎన్ని? అన్న వివరాలు ఇవ్వలేదు. ఎవరెపరిపైన విచారణ చేశారో, పేర్లు ఇస్తామని చెప్పారు. పేర్లు ఇవ్వలేదు. ఎవరి మీద చర్య తీసుకున్నారు? ఎవరిని రిమూవ్ చేశారు? అన్న వివరాలు ఇచ్చినచో సభ్యులు అవగాహన చేసుకుంటారు.

శ్రీ కె.శ్రీహరి:- అధ్యక్షా, దీనిలో 4 డిఫరెంట్ స్టేట్‌మెంట్స్ ఉన్నాయి. అయితే గౌరవ సభ్యులు అడిగిన విధంగా పేర్లు లిస్ట్ అవుట్ చేయలేదు. 1,339పేర్లు కూడా ఉన్నాయి గౌరవ సభ్యులకు అందచేస్తాము.

శ్రీ సిహెచ్.రాజేశ్వరరావు:-1,339 మంది అండర్ ఎంక్వయిరీనా?

శ్రీ కె.శ్రీహరి:- ప్రభుత్వం దృష్టికి వచ్చింది 1,339. వెరిపై చేసిన తరువాత జెన్యూన్ ఎన్ని. బోగస్ ఎన్ని తేల్తాయి.

శ్రీ సిహెచ్.రాజేశ్వరరావు:- ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించినటువంటి ప్రత్యేక రాయితీలు దుర్మార్గంగా, దురాక్రమణచేసి, వాటిని ఫాల్సిపై చేసిన అధికారాలు, సంబంధించిన వారిని రాజ్యాంగ ద్రోహము చేసినందుకు ఎటువంటి శిక్షలు ఇంతవరకు తీసుకున్నారు? ఇప్పుడు తీసుకోబోతున్నారు?

శ్రీ కె.శ్రీహరి:- అధ్యక్షా, కొన్ని వివరాలు దీనిలో ఇచ్చాము. పేపర్‌లో థర్డ్ స్టేట్‌మెంట్‌లో ఉంది. ఇప్పటివరకు స్టేటస్ వెరిఫికేషన్‌లో ఎన్ని బోగస్ అని తేలాయో, ఎంతమంది కేస్ట్ సర్టిఫికెట్స్ కేన్సిల్ చేశామో, ఎంతమందిని ఉద్యోగాలనుండి తీసివేశామో, ఎంతమందిమీద డిసిప్లినరీ యాక్షన్ ప్రొసీడింగ్స్ పెట్టామో చెప్పాము. ఈ విషయమై ముఖ్యమంత్రి గారు తగిన చర్యలు తీసికొనుటకు ఏప్రిల్ 30, 1997 వరకు సమయం ఇవ్వడం జరిగింది. ఈ నిర్ధిష్ట సమయంలోగా మిగిలిన కేసులను వెరిపై చేసి తగిన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాము.

12.40 మ. అధ్యక్షా, అవన్నీ కూడా ఇందులో ఇచ్చాము. మూడవ స్టేట్‌మెంట్‌లో ఉన్నాయి. ఇప్పటివరకు స్టేటస్ వెరిఫికేషన్‌లో ఎన్ని బోగస్ సర్టిఫికెట్స్ తేలినవి, ఎంతమంది కాస్ట్ సర్టిఫికెట్స్ క్యాన్సిల్ చేశాము, ఎంతమందిని ఉద్యోగంలో నుంచి తీసేశాము, ఎంతమంది మీద డిసిప్లినరీ ప్రొసీడింగ్స్ కూడా పెట్టాము అనే విషయాలు చెప్పాము అధ్యక్షా, అయితే ఈ ప్రాసెస్ స్లోగా జరుగుతున్నది. ముఖ్యమంత్రిగారి ఆదేశం మేరకు 30-4-1997 వరకు మొత్తం ఈ స్టేటస్ వెరిఫికేషన్స్ కంప్లీట్ చేసి, వాళ్ళందరిపైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటాము. 30.4.97 వరకు సర్టిఫికెట్లు అన్ని వెరిఫై చేయడం డిసిప్లినరీ ప్రొసీడింగ్స్ ఇనిషియేట్ చేయడం, బోగస్ కాస్ట్ సర్టిఫికెట్స్ అన్ని క్యాన్సిల్ చేయడం, ఉద్యోగం నుంచి తీసేసే కార్యక్రమానికి ప్రభుత్వం క్రీకారం చుడుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ సి.హెచ్.రాజేశ్వరరావు:- సార్, క్రిమినల్ యాక్షన్ టేకెన్‌బై సి.బి.సి.ఐ.డి. అన్నారు, నంబరాఫ్ పర్సన్స్ డిస్మిస్డ్ అన్నారు., నంబరాఫ్ కేసెస్ అండర్ ప్రొసెస్ అన్నారు. క్రిమినల్ యాక్షన్ తీసుకొని ఎంతమందిని జైలుకు పంపించారు? ఏ స్టేజిలో ఉంది క్రిమినల్ యాక్షన్? ఇందులో డిస్మిస్ చేయడం కాదు. డిస్మిస్ చేయడం ప్రారంభం మాత్రమే. క్రిమినల్ యాక్షన్ ఎంతమంది మీద తీసుకున్నారు? ఎంతమంది మీద కఠిన శిక్షలు వేశారు?

శ్రీ కె.శ్రీహరి:- శిక్షలు పడినవారి సంఖ్య 2గా చూపించడం జరిగింది అధ్యక్షా, క్రిమినల్ కేసులు పెట్టబడిన వారి సంఖ్య చాల ఎక్కువగా ఉంది. ఆ డీటెయిల్స్ అన్నీ 30-4-97 లోపల కంప్లీట్ చేసి సభ దృష్టికి తీసుకురావడం జరుగుతుంది.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, మొన్న ముఖ్యమంత్రి గారు కూడా ఉన్నారు. జవాబు ఇచ్చారు. ఎవరయితే ఫాల్స్ కాస్ట్ సర్టిఫికెట్స్ ఇచ్చి ఉద్యోగాలు చేస్తున్నారో వాళ్ళ గురించి, మరి కొంతమంది ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్. అధికారుల విషయంలో కూడా చెప్పడం జరిగింది. ఐ.ఎ.యస్., ఐ.పి.యస్. అధికారుల పేర్లు రెండే ఇచ్చారు. ఇంకా ఇతర ఉద్యోగుల మీద కూడా కేసులు నడుస్తున్నాయి. సార్, మేము పేర్లడిగితే, సంఖ్య ఇచ్చారు సార్. ఇదేమి న్యాయం సార్? ఈరోజు సంఖ్య ఇచ్చి ఇంకొక రోజు పేర్లంటారు. ఎందుకు టైం వేస్ట్? ఇది ఇంపార్టెంట్ విషయం సార్. యస్.సి, యస్.టిల పేర్లు చెప్పకొని వేరేవాళ్ళు ఉద్యోగాలు చేస్తున్నారు. అది మంచిది కాదు అని కోరడం జరుగుతూంది సార్. తమరి ద్వారా మనవి చేసేదేమంటే 1339మంది పేర్లు, ఎంతమందికి శిక్ష పడింది, శిక్ష పడ్డవారి పేర్లేమిటి? ఈ వివరాలన్నీ ఎప్పటిలోగా తమ టేబుల్ మీద పెడతారని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ కె.శ్రీహరి:- యస్.సి., యస్.టి. బోగస్ సర్టిఫికెట్స్ తీసుకొని ఉద్యోగాలు చేసేవారిపైన, అవర్టిఫికెట్స్ ఇచ్చిన అధికారులపైన కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. దానికనుగుణంగానే ఈ సమాచారమిచ్చాము. అయితే 1339 పేర్లను కూడా నేను గౌరవసభ్యులకు ఒక్కరోజులోపే అందజేస్తాను. అవన్నీ నా దగ్గర తయారుగా ఉన్నాయి. అయితే 30-4-97 వరకు ఈ కేసులన్నింటినీ పైనలైజ్ చేసి, చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని నేను తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అర్జీల సమర్పణ

చైర్మన్:- పిటీషన్స్... సుబ్బరాజు గారూ...

శ్రీ కె.సుబ్బరాజు:- అధ్యక్షా, పిటిషన్స్‌కి వెళ్లేముందు మన లెజిస్లేచర్ విభాగంలో ఉన్నటువంటి వాటిని కూడా పరిశీలన చేయవలసిందిగా సాంఘిక సంక్షేమ మంత్రిగారిని కోరుతున్నాను. లెజిస్లేచర్ విభాగంలో కూడా బోగస్‌వి ఉన్నాయి. అవి కూడా పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా ఈ పిటిషన్ రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో ఉన్నటువంటి పెన్షన్ పొందుతున్నటువంటి స్వాతంత్ర్య సమరయోధులకు పంబంధించిది. వారు నెలకు రు.500మాత్రమే పెన్షన్ పొందుతున్నారు. ఈ పెన్షన్‌తో ఇప్పుడున్నటువంటి ధరవరలకు చాల ఇబ్బంది పడుతున్నారు. ఇతర రాష్ట్రాలలో వీరికి నెకలు రు.1000/-లు వరకు ఆయా రాష్ట్రాలలోనే స్వాతంత్ర్య సమరయోధులకు ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా దాదాపు రు.1000/-ల నుంచి రు.1500/-ల వరకు ఇవ్వడం జరుగుతూంది. మన స్టేట్ పెన్షన్ కూడా రు.500/-లనుండి రు.1000/-ల వరకు ఇవ్వవలసిందిగా స్వాతంత్ర్య సమరయోధులు సమర్పించినటువంటి పిటిషన్‌ను తమ ద్వారా ప్రభుత్వానికి పంపిస్తున్నాను.

(పిటిషన్ పంపించారు)

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ):- అధ్యక్షా, నల్గొండ జిల్లా మఠంపల్లి మండలంలోని యాతవాకిలి గ్రామలో ప్రభుత్వ పంచదాయి భూమి సర్వే నెం.52-58లో పది పేద హరిజన కుటుంబాలకు 1978లో పట్టాలు ఇవ్వడం జరిగింది. కాని ఇంత వరకు వారికి ఆ భూమిని చూపించలేదు. కేవలం సర్టిఫికెట్స్ పొంది వాటిని దాచిపెట్టుకోవడం జరుగుతోంది. ఆ భూమి ఎవరి కబ్జాలో ఉందో ఆ ధనిక రైతులు ఈ హరిజనుల మీద దౌర్జన్యం చేసి, వారి మీద కేసులు కూడా పెడుతున్నారు. 1978లో అలాట్ అయిన భూమి ఇంతవరకు వారికి దక్కకపోవడంలో అధికార్ల నిర్లక్ష్యం ఎంత ఉందో అర్థమవుతున్నది. ఈ పిటీషన్‌ను తమ ద్వారా పిటిషన్ కమిటీకి పంపుతూ, దీనిపైన వెంటనే విచారణ జరిపించి, తగిన చర్యలు తీసుకొని పేద హరిజనులకు భూమిని ఇప్పించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(పిటీషన్ పంపించారు)

శ్రీ డి.చినమల్లయ్య (ఇందుర్తి):- అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో వీణవంక మండలంలోని కోరుకొల్లు, మామిడాలపల్లి, వల్లభాపురం, కిష్టంపేట తదితర గీత పారిశ్రామిక సహకార సంఘ సభ్యులను ఆ గ్రామాలలో ఉన్నటువంటి కొంతమంది భూస్వామ్య వ్యక్తులు చట్టవ్యతిరేకంగా రు.18/-లు ఇవ్వవలసియుండగా, వందరూపాయలు ఇస్తెగాని చెట్టుఎక్కనివ్వం, సగం కల్లు పోస్తే గాని కల్లు గీయనీయం అని చెబుతున్నారు. నవంబర్/డిసెంబర్‌లో ప్రారంభం కావలసిన మామలాలు డిసెంబర్/జనవరి వరకు కూడా ప్రారంభం కాలేదు. ఏదో అడ్జస్ట్ చేసుకొనమని చెప్పాము. నేను రైతాంగానికి వ్యతిరేకం కాను. గీసేవానికే చెట్టుపైన హక్కుండాలి. వీలైతే నష్టపరిహారం ఎక్కువ చేయాలి గాని వాళ్లకు వాళ్లనే కొట్లాడుకోమని చట్టవ్యతిరేక పద్ధతులలో వారిలో వారినే కలహించుకొనే పద్ధతిని అరికట్టమని కోరుతూ నాలుగయిదు గ్రామాల సభ్యులు పిటిషన్స్ ఇచ్చారు. తమకు పంపిస్తూ, వెంటనే చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(పిటిషన్ పంపించారు)

శ్రీ యన్.నరసింహారెడ్డి:- సార్, హజ్ యాత్రికుల విషయంలో వ్యాక్సినేషన్ గురించి సియానత్ పేపర్లో ఆదేశాలు ఇచ్చారు. నల్గొండ జిల్లాలో 60మంది హజ్ యాత్రికులున్నారు.

వాళ్లంతా వాక్సినేషన్ కొరకు నల్లగొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిగారిని కలిస్తే మాకు ఎటువంటి ఆదేశాలు రాలేదని చెబుతున్నారు. దయచేసి ఈ హజ్ యాత్రికులకు వాక్సినేషన్ ఇచ్చి, సర్టిఫికెట్లు ఇవ్వవలసిందిగా తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా పిటిషన్ కమిటీకి మెమోరాండంను సమర్పిస్తున్నాను.

(పిటిషన్ పంపించారు)

శ్రీ బి.దుర్గాప్రసాదరావు (గూడూరు):- అధ్యక్షా, గడిచిన మూడు రోజుల నుండి గూడూరు యస్.కె.ఆర్.గవర్నమెంటు కాలేజి యస్.సి., యస్.టి., బి.సి.విద్యార్థులు రిలే నిరాహారదీక్షలు. రాస్తారోకోలు చేస్తున్నారు. వారికి అటాచ్డ్ హాస్టల్ లేని కారణంగా మెస్ ఛార్జీలు రు.320/-లకు బదులు రు.220/-లు ఇస్తున్నారు. అదేవిధంగా ఇతర ప్రభుత్వ కళాశాలల్లో అటాచ్డ్ హాస్టల్ లేనటువంటి విడవలూరు, బుచ్చిరెడ్డిపాలెం ప్రయివేట్ కాలేజీకి రికగ్నిషన్ ఇచ్చి వాళ్లందరికీ మెస్ ఛార్జీలు ఇస్తుంటే హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషనర్ గారు సోషల్ వెల్ఫేర్ కమిషనర్ గారి నుండి జి.ఒ.రాలేదని చెబుతున్నారు. ఆ విద్యార్థులు నడిరోడ్లో కంచాలను పెట్టుకొని గత మూడు రోజులనుంచి దయనీయ పరిస్థితిలో ఉన్నారు. ఇటువంటి పరిస్థితులలో అనేక రాజకీయ శక్తులు ఏకమై వారిని పక్కదారి పట్టించే ప్రమాదం ఉన్నది. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ఒకే జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలలకు వేర్వేరు ప్రభుత్వ ఉత్తర్వులు వర్తిస్తాయా? దీనికిగల కారణములు ఏమిటి? ఈ విషయాలను సంపూర్ణంగా విచారణ చేసి, తగు ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరుతూ, పిటిషన్ను పిటిషన్ కమిటీకి తమ ద్వారా పంపిస్తున్నాను.

(పిటిషన్ పంపించారు)

శ్రీ జి.గోవర్ధన్ (కామారెడ్డి):- అధ్యక్షా, శాంప్రసాద్ అనే విద్యార్థి ఎమ్సెట్ పరీక్షలో 94వ రాంకు రాగా వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజీలో ఆర్కిటెక్చర్ సీటు అలాట్ చేయడం జరిగింది. దాని ప్రకారం రు.3750/-లకు డి.డి. కూడా తీసుకోవడం జరిగింది. కాని ఆ కాలేజీవారు 24-1-97న రు.2000/-లు ఫీజుగా చెల్లించాలని చెప్పడం జరిగింది. 1-2-97వ తేదీన కాలేజీకి వెళ్లితే మీకు ఫ్రీ కోట క్రింద సీటు తప్పుగా ఇచ్చాము. మీరు ఇప్పుడు రు.22,500/-లు పేమెంట్ సీటు క్రింద డబ్బు కట్టి మీరు కాలేజీకి రావలెనని చెప్పడం జరిగింది. అతడు చాల పేద విద్యార్థి రు.22,500/-లు కట్టిపేమెంట్ సీటు పొందే పరిస్థితిలో లేదు. కాబట్టి ఇతనికి ఫ్రీ సీటు ఇప్పించి, బాధ్యులైన వారి మీద కఠినచర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

(పిటిషన్ పంపించారు)

శ్రీ ఎ.జె.వి.ముచ్చుమహేశ్వరరావు:- సార్ ఇది ఒ.యన్.జి.సి.కి సంబంధించిన విషయం. ఆ సంస్థ కార్యకలాపాలు నా నియోజకవర్గంలో జరుగుతున్న సంగతి మీ అందరికీ తెలిసినదే. అక్కడ పెట్రోల్ వెలికితీసే కార్యక్రమంలో అక్కడి నిరుద్యోగులను ఉద్యోగాలలో తీసుకోవడం లేదు. అలాగే మన ప్రభుత్వం వేసిన రోడ్లను, వంతెనలను పాడుచేస్తున్నా, ఒక్క పైసా పెట్టి వాటిని బాగుచేయించడం లేదు. అక్కడి నిరుద్యోగ యువకులు ఈ సమస్యను పరిష్కరించమని కోరుతూ దరఖాస్తు చేశారు. అలాగే చెల్లపల్లి తదితర సమీప గ్రామాలలోని నిరుద్యోగ

యువకులు అక్కడ ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ చేసుకున్న దరఖాస్తులను తమరికి పంపుతూ. తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(పిటిషన్ పంపించారు)

ప్రకటన

18-2-97నాడు జవాబు చెప్పబడిన ఎల్ఎక్యూ నెం.4082కి సంబంధించి ఇచ్చిన ఇతర వివరముల సూచి

Chairman:- I am to announce to the House that the Minister for Major and Medium Irrigation has furnished the details of arears due from the consumers of L.T. users, as assured by him on the Floor of the House while answering L.A.Q.No.4082 on 18th February, 1997. The Members desiring to pursue the details may please approach the Office of the Hon'ble Speaker.

లఘు చర్చ

అల్ప సంఖ్యాక సమస్యలు మరియు వక్ఫ్ ఆస్తులపై

12.50 ము॥

డాక్టర్ అబ్దుల్ రెహమాన్, ఎస్. :- మైనారిటీల గురించి ఏమైంది సార్.

ఛైర్మన్:- హౌస్‌ను అవనీవండి. డెప్యూటీ స్పీకర్ గారు చూస్తున్నారు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ఛైర్ మాటను కూడా నమ్మలేనటువంటి పరిస్థితులలో హౌస్ వుంటే... ఛైర్ హౌజ్ ప్రామిస్‌డ్. ఎడ్‌జర్న్ చేసి రికార్డును వెరిపై చేస్తామన్నారు. వారిని పిలిచి....

ఛైర్మన్:- అదేమీ లేదండి. యిటీజ్ ఆల్‌సో యూన్ యింపార్టెంట్ యిష్యూ. మైనారిటీస్‌ను అవనీవండి. ఎలాగు ఎస్యూరెన్స్ యిచ్చారు కదండీ.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- వుయ్ మస్ట్ హావ్ ది బిలీఫ్ ఆన్ ది ఛైర్. మేము నమ్ముతాము సార్. మీమాటను కూడా కాదనే పరిస్థితి హౌస్‌లో వస్తే.....

Sri Asaduddin Owaisi:- Sir, this has been decided in the BAC. It was decided with everybody's consent. sir, postponing minorities issue became a practice. This has happened in the last Assembly Session also. Please do not take it easy.

డాక్టర్ అబ్దుల్ రెహమాన్, ఎస్.:- మైనారిటీస్‌ను మోసం చేసింది మీరే.

(అంతరాయం)

చైర్మన్:- ఆ ఎన్యూరెన్స్‌కు స్టాండ్ అవుతున్నాం. డిస్‌కషన్స్ కానివ్వండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- మీమీద మాకు నమ్మకం వుండాలి. యు హావ్ ప్రామిస్డ్ ఆన్‌ది ఫ్లోర్.

(అంతరాయం)

డాక్టర్ అబ్దుల్ రెహమాన్, ఎస్. :- అధ్యక్షా, మీరు మా రెస్క్యూకు రావాలి.

చైర్మన్:- చర్చలు కానివ్వండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- యిది అన్యాయం సార్. మీరు తప్పుకొనిపోతే ఎలా?

చైర్మన్:- ఎన్యూరెన్స్ యిచ్చాము. అంతేగాక హౌస్ అవుతోంది.

శ్రీ కె.సుబ్బరాజు:- ఒక సబ్‌మిషన్ సార్ : గౌరవనీయులైన డెప్యూటీ స్పీకర్ గారు చెప్పారు కొంత సమయం యిచ్చి మనం లోపల చర్చిద్దామని. కాని రెండు అంశాలు అర్థం చేసుకోవాలి. మైనారిటీస్‌కు సంబంధించి గతంలో నుంచి పెండింగ్‌లో వున్నాయి. యిది చాలా ముఖ్యమైన విషయం. సమయం కూడా చాలదు. అది చర్చించవలసిన అవసరం ఉంది. లోపల కూడా చర్చలు జరగాలి. నా వుద్దేశం ఏమంటే అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన వారు కూడా దయచేసి లోపల కెరిపై చేస్తే హౌస్ నడుస్తుంది. తరువాత ఆది తెలియజేయడానికి అవకాశం వుంటుంది. ఆ రకంగా రెండు పర్‌పస్‌లు నెరవేరుతాయి. అలా చేస్తే రెండు నెరవేరుతాయని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

చైర్మన్ :- సుబ్బ రాజు గారూ అడ్వయిజ్ యిచ్చారు చూడండి.

శ్రీ పి. జనార్థనరెడ్డి :- అధ్యక్షా, యిప్పుడు సుబ్బరాజుగారు మాట్లాడారు. వారి సలహానే చెబుతున్నాను. ఈ మైనారిటీల విషయం చాలా ముఖ్యమయినది సార్. ప్రజలందరికీ కూడా యిది ముఖ్యమయినది. మైనారిటీ విషయంలో మొన్న ఆ అమ్మాయిని రేప్ చేస్తే మొట్టమొదటి సారిగా మా కాంగ్రెస్ పార్టీ తరపున మేము ఉదయం వాయిదా తీర్మానం యివ్వడం జరిగింది. ఎవ్వరు యివ్వకపోతే మేము ఉదయం వాయిదా తీర్మానం యివ్వడం జరిగింది సార్. మేము మైనారిటీల విషయంలో గాని, వీకర్ సెక్షన్స్ విషయంలోగాని మా పార్టీ తరపున ఈ విషయాలను అసెంబ్లీ దృష్టికి తీసుకురావడం, స్పీకర్ దృష్టికి తీసుకరావడం, ప్రభుత్వ దృష్టికి తీసురావడం జరుగుతోంది సార్. దీన్ని గురించే మాట్లాడుతున్నాం సార్. మైనారిటీస్ గురించి జీరో అవర్‌లో చర్చ జరిగింది. చర్చలో డెప్యూటీ స్పీకర్ ఒప్పుకోవడం జరిగింది. ఒక రోజు కాదు రెండు రోజులు మాట్లాడండి. కాదనటం లేదు. ఈ మైనారటీస్ గురించి జీరో అవర్ తర్వాత హౌస్ అడ్జర్న్ అవుతుంది. ఫ్లోర్‌లీడర్స్‌ను పిలిపించి మాట్లాడుతామని చెప్పడం జరిగింది.

మా కాంగ్రెస్ పార్టీ సైన ముఖ్యమంత్రిగారు, లాల్‌జాన్‌పాషా గారు అశోక్‌గజపతిగారు అబాండాలు వేయడం జరిగింది. కాంగ్రెస్ వాళ్ళు డబ్బులు పంచిపెట్టడం జరిగిందని చెప్పారు. వారే డబ్బులు పంచిపెట్టడం జరిగింది. అది వాళ్ల అలవాట్లు. తెలుగుదేశం పార్టీ వాళ్లు డబ్బులు. మద్యం పంచి మూడు బై ఎలక్షన్స్ గెలవడం జరిగింది. ఈవిధంగా వాళ్లు ఎన్నికలలో చేయడం జరుగుతోంది. యిది అక్రమం, అన్యాయం. వాళ్లు కాంగ్రెస్ మీద దుమ్మెత్తి పొస్తున్నారు. మీ ద్వారా మనవి చేసేదేమంటే డెప్యూటీ స్పీకర్ గారు చెప్పినట్లు హౌస్‌ను వాయిదా చేయండి.

రికార్డు వున్నాయి, చూడండి. లైవ్ టి.వి.కవర్ చేస్తోంది. టి.వి.చూడండి. తర్వాత ముఖ్యమంత్రిగారు బయట మరియాదాస్ కాంగ్రెస్ అభ్యర్థి అని చెప్పడం జరిగింది సార్. లాల్‌జాన్‌పాషా గారు కూడా చెప్పడం జరిగింది. అశోక్‌గజపతిగారు కూడా చెప్పడం జరిగింది. ఆ ఫోటోలో వున్న వ్యక్తి మరియాదాస్ అని యిపుడు కూడా చెబుతున్నాం సార్. మేము ప్రూవ్ కూడా చేస్తామని మీ ద్వారా తెలియజేస్తున్నాను అధ్యక్షా.

ఛైర్మన్:- డెప్యూటీ స్పీకర్ లోపల ఉన్నారు. ఫ్లోర్ లీడర్స్ చర్చలకోసం...

శ్రీ పి.జనార్ధన్ రెడ్డి:- యిది కూడా ముఖ్యమైన విషయమే సార్, సార్; జీరో అవర్ తర్వాత 11 గంటలకు కూడా యిచ్చేది ఏమిటి సార్. వారు కూడా అంటున్నారు సార్. మా పార్టీ మీద వారు దుమ్మెత్తిపోస్తున్నారు. మా వాళ్ళు డబ్బులు పంచారని చెప్పి, వాళ్లు డబ్బులు, మద్యం పంచి ఎలక్షన్లలో గెలుపొందారు సార్. దాని మీద జుడీషియల్ ఎంక్వైరీ కావాలని కూడా అన్నాం సార్.

ఛైర్మన్:- ఎట్ ది కన్వీనియన్స్ ఆఫ్ ది హౌస్‌ండీ.

శ్రీ పి.జనార్ధన్ రెడ్డి:- కావాలని వాళ్లు మా పార్టీ మీద దుమ్మెత్తి పోస్తున్నారు సార్. అబద్ధాలు చెబుతున్నారు. డబ్బులు పంచుకొంటూ, మద్యం పంచుకొంటూ వాళ్లు ఎన్నికలలో గెలిచారు. ఆర్థిక శాఖామంత్రి గారు ప్రక్క రూములో వుండి డబ్బులు, మద్యం పంచడం జరిగింది. బాలయోగి మినిస్టర్‌గారు మద్యం సప్లై చేయడం జరిగింది సార్. మీకు మనవి చేసేదేమంటే మీరు హౌస్‌ను అడ్జర్న్ చేయండి సార్.

ఛైర్మన్:- చీఫ్‌విప్‌గారు చెప్పండి. డెప్యూటీ స్పీకర్ గారు ఈ పనిమీద లోపలికి వెళ్లారు. నన్ను ప్యానల్ స్పీకర్‌గా కూర్చోమన్నారు, కూర్చున్నాను. ఆ పని ఆయన చూస్తున్నారు. లీడర్స్ వెళ్లండి. వెళితే మైనారిటీస్ గురించి చర్చించవచ్చు.

శ్రీ ఆర్.చంద్రశేఖర్ రెడ్డి:- అధ్యక్షా, రికార్డును వెరిఫై చేయడానికి ఒక పద్ధతి వుంది. ఫ్లోర్ లీడర్స్ స్పీకర్ ఛేంబర్‌కు వెళ్లాలని మెస్సేజ్ వుంది సార్. రికార్డ్‌ను అక్కడ వెరిఫై చేయాలి. మైనారిటీల యిష్యూ మీద మనం టి.ఎ.సి.లో డిసైడ్ చేశాం సార్. ఈ విషయాన్ని టేకప్ చేయాలని కోరుతున్నాను.

Sri Gade Venkata Reddy:- Sir, I am on a Point of Order. Sir, this a question of Ruling given by the Hon'ble Speaker to this august House. The Ruling holds sanctity and has to be implemented. That is the fundamental point. Sir, you are also present in the House at that time. Mr. Hon'ble Deputy Speaker has given an assurance to the House stating that after Zero Hour the House will be adjourned to enable all the Floor Leaders to attend a meeting to be held in Speaker's Chambers. But that assurance was not kept up. That is the fundamental point.

Chairman:- Actually, he is on that job.

Sri Gade Venkata Reddy:- Sir, please consider the assurance given by the Hon'ble Speaker. Sir, we have full sympathy for the minorities and we are ready to discuss their problems at length. But what we would like to say is, the ruling party wants to take advantage, at this point of time in the name of minorities. This is not a good practice and this is not a good precedent. so, we request the Hon'ble Chairman to give a Ruling on this aspect. It is a question of Protecting an assurance given by the Hon'ble Deputy Speaker. Please adjourn the House. You adjourn the House for ten minutes and we can come back and take up the discussion and continue it.

1.00 మ॥

Sri Basheeruddin Babu Khan:- Chairman Sir, the congress people are after Maria Das. But in the earlier sessions when the issue of minority welfare, minority problems was raised the Government wanted to take up but this could not be taken up because of the kind of procedure going on. Even now, Hon'ble Speaker has said there will not be zero hour and we will take up only minority's issue. The Government is prepared to transact business concerning minority's problem but here the congress people are stalling the House. I am afraid, this whole issue has been diluted, time has been lost. there is nothing Government can reply to it because there is no time here. I wish to submit that the Government is fully prepared to answer the problem but I am sorry to state that the congress people have stalled the House and they have wasted the time of the House.

(Interruptions)

చైర్మన్:- ఓవైసీ గారూ, మాట్లాడండి.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, తమరు రూలింగ్ యివ్వండి.

చైర్మన్ :-తరువాత ఛాన్స్ యిస్తాను.

Sri Asaduddin Owaisi:- In the last B.A.C. Meeting it was decided to take up minority welfare issue and there will be no zero hour and no matters under rule 304. I request you to give a ruling on this issue. Let us continue with this. We request you to go for discussion as there are so many important points to be discussed.

I once again to request that discussion on minority welfare should immediately be started.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, మాకు అవకాశం యివ్వండి. మేము ఒక యిస్యూ లేవనెత్తాము. దాని మీద డెప్యూటీ స్పీకర్‌గారు, జీరో అవర్ తరువాత, హౌస్ ఎడ్జర్న్ చేసి రికార్డులు చూస్తామని అన్నారు. గాదె వెంకటరెడ్డిగారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తి రూలింగ్ యివ్వండని అన్నారు. మైనారిటీస్ యిస్యూ డిస్కస్ చేయడానికి ఫ్లోర్ లీడర్స్ వుండకూడదా? ఇది మాత్రం యింపార్టెంట్ యిస్యూ కాదా? ఫ్లోర్ లీడర్స్ డిస్కస్ చేయకూడదా? ఫ్లోర్ లీడర్స్ వెళ్లిపోతే ఎవరు డిస్కస్ చేస్తారు? తమరు రూలింగ్ యివ్వండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- తమరు రూలింగ్ యిస్తేనే మేము కూర్చుంటాము.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- తమరు రూలింగ్ యివ్వండి సార్. డెప్యూటీ స్పీకర్ గారు హౌస్‌లో చెప్పింది పట్టించుకోకపోతే ఎలా?

డాక్టర్ అబ్దుల్ రెహ్మాన్, యస్. :- అధ్యక్షా. మైనారిటీస్‌కు యింత అన్యాయం చేస్తే ఎట్లా? ఈనాడు జీరో అవర్ లేకుండా ఆంధ్ర రాష్ట్రంలోని మైనారిటీస్ సమస్యల మీద చర్చించాలనే నిర్ణయం బిఎసి లో తీసుకోవడం జరిగింది. తరువాత ఆ నియమ నిబంధనలను కాలరాచి, వేరే డెసిషన్స్‌ను ఫాలో కావాలనడం. మైనారిటీస్‌ను అణగద్రొక్కడానికి చేసే ప్రయత్నంగా నేను భావిస్తున్నాను. అది వారి వల్ల కాదు (కాంగ్రెస్ వారిని ఉద్దేశించి). వారి తరం కాదు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- మైనారిటీస్ గురించి డిస్కస్ చేయడానికి ముఖ్యమంత్రి లేరు. చాలా ముఖ్యమైన యిస్యూ కదా.

శ్రీ పి.అశోక గజపతిరాజు:- స్పీకర్ సర్.

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- అధ్యక్షా, మేము పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తడం జరిగింది. తమరు రూలింగ్ యివ్వండి.

Sri P.Ashok Gajapathi Raju:- The Government is ready to reply to any kind of debate and there is no problem on that score. Infact, in order to give importance to minority's discussion, the B.A.C. has decided that today they keep out the zero hour and matters under rule 304, calling attention and other things etc. The congress Group Leader was also party to B.A.C. proceedings. Unfortunately, he has decided to go back. This is the problem. If they want to do some thing, one of them can go and verify the records. The House will not adjourn, we can continue with the business. After all, we have to address the problems of the people.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి.రాజగోపాల్:- అధ్యక్షా, వారు (కాంగ్రెస్ పార్టీ వారు) టైమ్ వేస్ట్ చేస్తున్నారు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మాకు తెలుసు ఏమి మాట్లాడాలో. మీరేదో పగలపాడినట్లు, మేము కానట్లు మాట్లాడకండి.

చైర్మన్ :- అమానుల్లాఖన్‌గారు, డిస్కషన్ మొదలు పెట్టండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, మాకు మాట్లాడే రైట్‌వుంది.

చైర్మన్:- వారు రూలింగ్ యిన్‌సిస్ట్ చేస్తే ఛాంబర్‌కు వెళ్లి డెప్యూటీ స్పీకర్‌తో మాట్లాడతారు. నేను మైనారిటీస్ యిస్యూ టేకప్ చేస్తాను. అమానుల్లాఖాన్ గారూ, మాట్లాడండి. ఇది నా రూలింగ్.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- ఇది రూలింగా?

డాక్టర్ అబ్దుల్ రెహ్మాన్, యస్. :- తమరి రూలింగ్‌ను క్వశ్చన్ చేసే హక్కు వారికి లేదు.

శ్రీ డి. రాజగోపాల్:- కాంగ్రెస్ వారు రోజూ అదే పనిగా గొడవ చేస్తున్నారు. మాకూ సభలో హక్కులు వున్నాయి. టైమ్ వేస్ట్ చేయకూడదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, యిది సమాధానం కాదు.

చైర్మన్:- మీరు లోపలికి వెళ్లి డిస్కస్ చేయండి. ఇక్కడ మైనారిటీస్ యిస్యూ డిస్కస్ చేద్దాము.

డాక్టర్ అబ్దుల్ రెహ్మాన్, యస్..:- రెండున్నర గంటలనుండి చూస్తున్నాము. మా మైనారిటీస్‌కు హక్కులు లేవా?

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా, చర్చించడానికి టైమ్ కావాలి.

శ్రీ కె.లక్ష్మీనారాయణ:- రేప్, మర్డర్ జరిగినప్పుడు మేము కూడా మైనారిటీస్ గురించి ముందుకు రాలేదా?

శ్రీ సి.హెచ్.విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, మైనారిటీస్ గురించి డిస్కషన్ చేయవలసిందే. ఫ్లోర్ లీడర్స్‌ము ఛాంబర్‌లోకి పోతాము. మైనారిటీస్ డిస్కషన్ కొనసాగించండి. మేము తరువాత వచ్చి సజెషన్స్ యిస్తాము. మేము ఎడ్జర్న్ చేయండని చెప్పలేదు.

(ఇంటరప్షన్స్)

1.10 మ. శ్రీ డి.రాజగోపాల్:- మా హక్కులు రక్షించాలి. ప్రతిరోజు కాంగ్రెస్ వారు ఈ విధంగా చెయ్యడం బాగాలేదు. స్పీకర్‌గారు రూలింగ్ ఇచ్చారు. మా హక్కులని కాపాడాలి. ఈ చర్చ జరగాలి. మాకు సమాధానం కావాలి. మీరు రూలింగ్ ఇవ్వండి. మా హక్కులను కాపాడండి.

Sri Gade Venkata Reddy:- Dealing with irregular activities comes under unparliamentary.

Chairman:- It is not unparliamentary. It is cent percent correct. It is for the convenience of the House I have taken up this issue.

Sri Gade Venkata Reddy:- We feel very sorry to hear such remarks from the Chair. You have created a very bad precedent. We do not want to continue as long as you are in the Chair.

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- మాకు మైక్ ఇవ్వండి.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- ఇదేమిటి సర్....

Chairman:- Every Member has to cooperate. You have to follow the minium principles of democracy.

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- మైక్ ఇవ్వండి. ప్రొటెస్ట్ చేస్తున్నాము.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ. సభ్యుడు శ్రీ గాదె వెంకటరెడ్డి మరియు కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన గౌ. సభ్యులు శ్రీ డి.రాజగోపాల్, శ్రీ పి.రామయ్యల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది.)

చైర్మన్:- ప్లీజ్ కో ఆపరేట్.

శ్రీ డి.రాజగోపాల్:- మా మైం వేస్ట్ చెయ్యరాదు. మాకు హక్కులు ఉన్నాయి. హౌస్‌ని సక్రమంగా నడవనివ్వరా?

చైర్మన్:- ప్లీజ్ కూర్చోండి. స్పీకర్ నిలబడినప్పుడు సభ్యులు కూర్చోవాలి. ఆది పార్లమెంటరీ డెమోక్రసీ.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- మీరు గౌరవాన్ని ఉంచనివ్వడం లేదు. మేము కూర్చోము.

Chairman:- Don't compel the Chair, that is not correct.

Dr. Abdul Rahman, S. :- We are very much particular for this discussion.

Chairman:- Already I have given a ruling on this issue.

శ్రీమతి కె. ప్రతిభాభారతి:- అధ్యక్షా,.....

(ఇంటరప్షన్స్)

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- అధ్యక్షా, మైక్ ఇవ్వండి.

చైర్మన్:- పార్లమెంటరీ ప్రాసీజర్స్ ఉన్నాయి. స్పీకర్ నిలబడగానే మెంబర్స్ కూర్చోవాలి. జనార్ధన రెడ్డిగారూ ఇస్తాను. డోంట్ కంపెల్.

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- జీరో అవర్‌లో రైజ్ చేశాము. పార్వతీపురం విషయంలో రైజ్ చేశాము.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి కె.ప్రతిభా భారతి:- ఇదే ఇష్యూనా రోజంతా? ఈ సభ ఆయన ఒక్కరికేనా? ఏమిటండీ?

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- డెప్యూటీ స్పీకర్‌గారు చైర్‌లో ఉండగా వారు చెప్పారు. జీరో అవర్ తరువాత టీ బ్రేక్ ఇస్తాము. టీ బ్రేక్‌లో రికార్డ్ చూస్తాము అన్నారు. దీనిమీద గాడె వెంకట రెడ్డిగారు పాయింట్ ఆఫ్ ఆర్డర్‌రైజ్ చేశారు. డెప్యూటీ స్పీకర్ గారు చెప్పిన దానికి పేనల్‌లో ఉన్న చైర్మన్ గారు వెనక్కి పోవడం పార్లమెంటరీ పద్ధతేనా?

చైర్మన్:- ఆల్‌రెడీ రూలింగ్ ఇచ్చాను.

శ్రీ పి.జనార్ధనరెడ్డి:- మేము ప్రొటెస్ట్‌చేస్తాము.

చైర్మన్:- చెయ్యండి.

(ఇంటరప్షన్స్)

అలాగే మైనారిటీల పట్ల, వారి సంక్షేమం కోసం గతంలో ఎన్నడూ లేని విధంగా గత రెండు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అనేక కొత్త కార్యక్రమాలు, కొత్త సంక్షేమ కార్యక్రమాలు నిర్దుష్టమైన పథకాలు ఇవ్వని కూడా చేస్తున్నందుకు నేను మొట్ట మొదటగా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. కాని ఇదే సందర్భంలో కొన్ని వాస్తవంగా జరుగుతున్న విషయాలు చెప్పవలసిన అవసరం ఉన్నది. 1996 - 97 వార్షిక బడ్జెట్‌లో మైనారిటీల సంక్షేమానికి రూ. 24 కోట్ల 8 లక్షలు ఏర్పాటు చేసినప్పటికీ, సంవత్సరాంతానికి కేవలం రూ. 1 కోటి 70 లక్షలు మాత్రమే ఖర్చు చేయగలిగింది. దీనివల్ల ప్రకటించినటువంటి అనేక కార్యక్రమలు వెనక్కు వెళ్లాయి. ఉర్దూ టీచర్ల పోస్టులు 750 ఖాళీగా ఉన్నాయి. రెండు సంవత్సరములనుండి పూర్తి చేస్తామని అంటున్నారు. 300ల పోస్టులు కొత్తగా ఏర్పాటు చేస్తామంటున్నారు. అదీ చేయలేదు. ఖచ్చితంగా దానికి కావలసిన చర్యలు తీసుకోవాలి. అందరూ హర్షించే పద్ధతిలో ఈ రాష్ట్రంలో ఉర్దూను 8 జిల్లాలలో ద్వితీయ భాషగా ప్రకటించారు. ఒక సంవత్సరమైనా ఆయా జిల్లాలలో ఇంతవరకు నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేదు. ఆయా జిల్లాలలో ఉర్దూ వెల్ఫేర్ ఆఫీసర్లను నియమిస్తామన్నారు. కాని అది కూడా జరగలేదు. ఉర్దూ భవన్ ఏర్పాటు చేస్తామన్నారు. మన రాష్ట్రం నుండి హజ్‌కు మక్కాకు వెళ్లేవారికి తగిన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కాని చేయలేదు. 3 ఉర్దూ మీడియమ్

5.00 సా॥

రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. కాని ఏర్పాటు చేయలేదు. అలాగే 500 ల ఎకరాల భూమిలో ఉర్దూ విశ్వవిద్యాలయం నిర్మిస్తామన్నారు. ఆచరణకు రాలేదు. బలహీన వర్గాల గృహ నిర్మాణ పథకంలో 10 శాతం మైనార్టీలకు ఇస్తామన్నారు. కాని, అమలు చేయలేదు. తప్పకుండా ఈ విషయం రెవ్యూ చేయాలి. అలాగే అధికార భాషా సంఘం ఛైర్మన్ పదవికి ఉర్దూ తెలిసిన వ్యక్తిని నియమించు తామన్నారు. అది కూడా చేయలేదు. ఉర్దూ మీడియంలో 4 ఐ.టి.ఐ.లు 5 పాలిటెక్నిక్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. అది కూడా చేయలేదు. మైనార్టీలందరినీ కూడా బి.సిలుగా ఏర్పాటు చేయడం జరిగింది. 14 కులాలను ఈ విధంగా ఏర్పాటు చేశారు. కాని కేసు కొట్టలనే ఉంది. అయినప్పటికి కూడా మైనారిటీ వర్గాలందరికి కూడా బి.సిలకు కల్పిస్తున్న స్కాలరషిప్స్ మరియు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి. ఉచితంగా బుక్స్ ఏర్పాటు చేస్తామన్నారు. కాని చేయలేదు. మైనారిటీలకు సంబంధించి రిజర్వేషన్ పాటించటం లేదు. అది అమలు జరిగేట్లు చూడాలి. అలాగే ఒక కొత్త విషయం మన గౌరవనీయులైనటువంటి ముఖ్యమంత్రిగారు చెప్పారు. మసీదులకు మరమ్మత్తు, మదరసాల నిర్మాణం షాదీఖానాల నిర్మాణం చేస్తామన్నారు. వీటికి సంబంధించి అనేక ప్రతిపాదనలు కూడా వచ్చాయి. కాని దురదృష్టవశాత్తు వాటికి నిర్దిష్టమైన నిధులు విడుదల చేయలేదు. నాకు తెలిసి ఈ రెండు సంవత్సరములలో ఒక షాదీఖానా కూడా నిర్మించలేదు. ఈ విషయంలో సరైన చర్యలు తక్షణమే తీసుకోవాలి. ఒక మంచి విషయం ఏమంటే హైదరాబాదు నగరంలో ఎస్.ఎస్.సి ఉర్దూ విద్యార్థులకు సంబంధించి కోచింగ్ సెంటర్స్ 22 ఏర్పాటు చేశారు. ఇవి ఒక్క హైదరాబాదు నగరానికే కాకుండా అన్ని జిల్లాలకు విజయవాడ వంటి ప్రాంతాలలో ఏర్పాటు చేసి ఉర్దూ విద్యార్థులలో ఉన్నటువంటి బేక్‌వాడ్‌నెస్ పోగొట్టి ముందుకు తీసుకోవాలి. వారి ఉత్తీర్ణతా శాతం పెంచాలని మనవి చేస్తున్నాను. హైదరాబాద్ నగరానికి సంబంధించి ముఖ్యంగా ఓల్డ్ సిటీకి సంబంధించి ఎక్కువ మంది ముస్లిం ప్రజానీకం కడు పేదవారు. ముస్లిం మహిళలకు ఇల్లు లేవు. తింటానికి తిండి లేదు. నీడలేదు. బలహీన వర్గాల ఉన్నటువంటి ఈ మహిళల కోర్కెల దృష్టిలో పెట్టుకుని, రంగారెడ్డి జిల్లాలో కావచ్చు. ఇతరత్రా జిల్లాలలో కావచ్చు ఒక్కో కుటుంబానికి 40 చదరపు గజాల స్థలం కేటాయించి ఈ ఇండ్ల సమస్యను తీర్చాలని అలాగే ఓల్డ్ సిటీలోని ఇరుకైన రోడ్లను వెడల్పు చేసి ఆకర్షణీయంగా తీర్చి దిద్దాలని మనవి చేస్తున్నాను. మదరసాలలో జారీచేయబడిన డిగ్రీలకు గుర్తింపు లేకుండా ఉండినది. వీటికి గుర్తింపు ఇవ్వాలి. మైనారిటీ వారు కొద్దిమందే ఉన్నారు కాబట్టి సెలక్షన్ కమిటీస్‌లో మైనారిటీ వర్గాల వారిని నియమించాలి. వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయి. ఆస్తులు రాష్ట్రంలో వేలాది ఎకరాలు ఉన్నాయి. హెచ్చు సంఖ్యలో అవి ఆక్రమణలకు గురవుతున్నాయి. ఖాళీగా ఉన్న భూములను ఖచ్చితమైన లేదా నామ మాత్రమైన రేట్లకు మైనారిటీలకు పంచి పెట్టాలి. ఎండోమెంట్ బోర్డ్‌కు ఏ విధంగా ఖచ్చితమైన నిర్దిష్టమైన పవర్స్ ఉన్నాయో వాటిని వక్ఫ్ బోర్డ్‌కు కూడా అన్వయించాలి. వక్ఫ్ బోర్డ్ ఆస్తులకు సంబంధించి వాస్తవమైన దృక్పథంతో ఆలోచించాలి. పట్టణాలలో వక్ఫ్ బోర్డు ప్రక్క స్థలాలు వెయ్యి, రెండు వేలకు అద్దెకిస్తుంటే వీటిని మాత్రం రూ 40/-లలో 50/- లలో కట్టపెట్టడం జరుగుతుంది. వీటిని అరికట్టాలి. వక్ఫ్ బోర్డ్ ఆదాయాన్ని పెంచుటకు దీనికి మెజిస్టీరియల్

అధికారాలు ఇవ్వవలసిన ఆవశ్యకత కలదు. దేశంలో మహిళల అక్షరాస్యత శాతం 39 గా ఉంటే, మైనారిటీ మహిళలో అది 19 శాతంగా ఉంది. ఎడ్యుకేషనల్ బేక్‌వర్డ్‌నెస్ తొలగించుటకు చర్యలు తీసుకోవాలి. బలహీనవర్గాలకు ఇచ్చినటువంటి బ్యాంక్‌లోన్ల విషయంలో దేశవ్యాప్తంగా చేసినటువంటి సర్వేలో మైనారిటీ వర్గాల కిచ్చిన ఋణాలు కేవలం 2 శాతమే అని తేలింది. ఇంత దయనీయకరమైన పరిస్థితి ఎవరికి లేదు. ఉరకమైన వివక్షత జరుగుతుంది. మైనారిటి కార్పొరేషన్ పేరుతో నిధులు ఇస్తున్నారు. అవన్నీ కేవలం అలంకార ప్రాయంగా ఉన్నాయి. ఈ కార్పొరేషన్ నుండి 10 వేలు కాని, 5 వేలు గాని కావాలన్నా పట్టా ఉందా. ఉద్యోగం ఉందా అనే గ్యారంటీలు అడగటం జరుగుతున్నది. దీనిని నివారించవలసిన అవసరం ఉంది. వీటన్నింటినీ సులభతరం చేయాలి. ఎస్.సి బి.సి కార్పొరేషన్‌లకు సంబంధించి నిధులు సక్రమంగా అమలుజరగాలని కలెక్టర్‌గారు బ్యాంక్‌లయొక్క సమావేశం ఏర్పాటు చేస్తారు టార్గెట్స్ ఫిక్స్ చేస్తారు. మైనారిటీ కార్పొరేషన్‌కు సంబంధించి ఎవరూ పట్టించుకోవటం లేదు. ఉదాహరణకు ఈ కార్పొరేషన్ నిధులు విజయవాడ వంటి పట్టణాలలో కూడా ఎవరూ ఉపయోగించుకోవటం లేదు. డబ్బు వెనక్కు పోతోంది. ఈ విషయమై చర్యలు తీసుకొని టార్గెట్స్ ఫిక్స్‌చేసి, మైనారిటీలకు అందచేయాలి. అనేక ప్రాంతాలలో గణనీయంగా ఉన్న వక్ఫ్ ఆస్తులు వడ్డీ ని పెంచుకోవటానికి తప్ప వేరే పనికి ఉపయోగపడటం లేదు. డబ్బులేక చదువుకోలేని వారిని పెండ్లిచేసుకోవటానికి స్థోమత లేని వారికి ఆదుకోవటానికి ఐ.టి.ఐ. లు పాలిటెక్నిక్‌లు వంటి విద్యా సంస్థలను ఏర్పాటు చేయడానికి ఈ వక్ఫ్ బోర్డు ఆస్తులను ఉపయోగించాలి. మైనారిటీ వర్గాల సంక్షేమంను చెబుతున్న ఈ ప్రభుత్వం హయాంలో గతంలో, 50 సంవత్సరముల స్వాతంత్ర్య చరిత్రలో ఏనాడు లేనటువంటి పద్ధతిలో ఒకమైనారిటీ విద్యాసంస్థ ప్రయివేటు విద్యాసంస్థ ఇంజనీరింగ్ కళాశాల కోసం విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నంలో నిమ్రా ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుమీద కాలేజ్ స్థాపించటం జరిగింది, ఎ.ఐ.సి.టి ఇ వారు కూడా అనుమతినివ్వడం జరిగింది. వాళ్లయొక్క మన రాష్ట్ర ప్రభుత్వం యొక్క డైరెక్షన్‌కు గుణంగా రూ. 2.50 కోట్లు ఖర్చు పెట్టి బిల్డింగ్, లెక్చరర్స్ మొదలైనవన్నీ సమకూర్చుకున్న తరువాత మైనారిటీ వర్గాల సంక్షేమ ప్రభుత్వం ఇవి చెప్పుకుంటున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వటం లేదు.

5.10 సా॥

ఈ రకంగా మైనారిటీ వర్గాలకు సంబంధించినటువంటి విద్యాసంస్థల పట్ల బహుశా కోస్తాలోని అన్ని ప్రాంతాలలో ప్రత్యేక చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. అని మనవి చేస్తున్నాను. అలాగే ఈ విషయంలో జస్టిస్ గోపాల్‌సింగ్ కమీషన్ రిపోర్టు ప్రకారం దేశంలోని 41 జిల్లాలలో మైనారిటీలు అధికంగా ఉన్నారు. మన రాష్ట్రానికి సంబంధించి నిజామాబాదు, గుంటూరు మరియు కర్నూలు జిల్లాలో ముస్లింలు అధికంగా ఉన్నారని ఆ నివేదిక తెలుపుతోంది. అటువంటి ప్రాముఖ్యత గల మైనారిటీల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవలసిన అవసరముందని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే ప్రభుత్వం కోచింగ్ సెంటర్స్ కొత్తగా ఉర్దూ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయవలసిన అవసరమున్నది. విజయవాడ నగరంలో ఒక్క ఉర్దూ జూనియర్ కళాశాల కూడా లేదు. గుంటూరుకో లేక ఇతర ప్రాంతాలకో వెళ్లవలసివస్తున్నది. కాబట్టి విజయవాడలో ఒక ఉర్దూ జూనియర్ కళాశాలను

ఏర్పాటు చేయవలసిన అవసరమున్నది. అలాగే టెక్నికల్ కోర్సులు కూడా ఏర్పాటు చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవలసిన అవసరమున్నది. అలాగే వక్ఫ్‌బోర్డును సరియైన రీతిలోపటిష్టంగా నడపవలసిన అవసరమున్నది. అలాగే వక్ఫ్‌బోర్డును సరియైన రీతిలో పటిష్టంగా నడపవలసిన అవసరమున్నది. సెంట్రల్ వక్ఫ్‌బోర్డును ఏర్పాటు చేశారు. జిల్లాలో కూడా వక్ఫ్ బోర్డులను ఏర్పాటు చేయవలసిన అవసరమున్నది. ఈ వక్ఫ్‌బోర్డులలో నియమించ బడేవాళ్ళు సమగ్రమైనటువంటి అవగాహనకలిగి ఉంది. వాటి ఆస్తు పరిరక్షణకు దోహద పడే వాళ్ళుగా ఉండాలి. ఇప్పటికీ గత ప్రభుత్వంలో నియమించబడినవాళ్ళు కాలపరిమితి ముగిసినా కొనసాగుతున్నారు దీనికి ఉదాసీనంగా వ్యవహరించరాదు. కాబట్టి నిర్దిష్టమైన చర్యలు తీసుకొనడం ద్వారా ఈ ప్రభుత్వం ఏ ఉద్దేశంతో చిత్తశుద్ధితో మైనారిటీల సంక్షేమం కోసం పెద్దయెత్తున ఖర్చు పెడుతున్నారో. ఆ ఉద్దేశాలన్నీ అక్షరాలా అమలు జరిపేందుకు కనీం ఈ మూడవ సంవత్సరంలోనైనా చర్యలు తీసుకొని, తగిన నిధులను సరియైనటువంటి పద్ధతిలో ఖర్చు పెట్ట పూర్తి చేయాలని తమద్వారా విజ్ఞప్తి చేస్తున్నాము.

శ్రీ యం. ఎ.. గఫూర్ :- అధ్యక్షా, ప్రప్రథమంగా ఈ చర్చకు అనుమతించినందుకు మీకు ఈ చర్చలో స్వయంగా ముఖ్యమంత్రిగారు కూడా సభలో పాల్గొన్నందుకు ఆయనకు కూడా నేను హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. అంతేకాకుండా ఇది ఏదో రాజకీయమైనటు వంటి సమస్యగా కాకుండా సామాజిక ఆర్థిక సాంఘికంగా వెనుకబడిన వర్గానికి సంబంధించినటువంటి వారి యొక్క సీరియస్ సమస్య అని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. గవర్నమెంటు వైపు నుంచి వచ్చినటువంటి డాక్యుమెంటులో చాలా సరియైనటువంటి పద్ధతిలో ఇవన్నీ గుర్తించారని నేను భావిస్తున్నాను. గ్రామీణ ప్రాంతలలో వారి జనాభా సుమారు తొమ్మిది శాతంకాగా పట్టణ ప్రాంతాలలో అయితే 22 శాతం కంటే అధికంగా ఉంటుంది. అయినప్పటికీ అల్పసంఖ్యాక వర్గాల వారి జనాభాలో అధిక భాగం దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్నారు. వివిధ ఆర్థిక మద్దతు పథకాలు జనాభాలో వారి దామాషా ప్రకారం అమలు జరగడం లేదు. అల్ప సంఖ్యాక వర్గాల వారు ముఖ్యంగా ఈ వర్గాలకు చెందని మహిళలు విద్యాపరంగా ఆర్థికంగా చాలా వెనుకబడియున్నారు. వారు పేదరికం, అజ్ఞానం, అనారోగ్యం వంటి విషవలయంలో చిక్కుకున్నారు. నేను ప్రభుత్వం దృష్టికి తెచ్చేదేమంటే వారి సమస్యలను చాల సరియైన పద్ధతిలో గుర్తించాను కాని, వాటి నివారణకు మీరు ఏమి చేస్తున్నారని అడుగుతున్నాను. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయింది. ఈ దేశం యొక్క స్వాతంత్ర్యోద్యమంలో వారు కూడా వారి వంతు చాల విలువైన భాగస్వామ్యం అందించారు. దేశ విభజన తరువాత ఈ అల్పసంఖ్యాక వర్గాల వారికి ఏ వాగ్దానాలు చేశారో ఆ వాగ్దానాలకు భంగం జరుగుతున్నది. వారి హక్కులను అణచి వేస్తున్నారు. ఈ కారణంగా వారు పేదరికంవైపు అనారోగ్యం వైపు పోతూ నిరక్ష రాస్యతతో మగ్గిపోతున్నారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. దీనికి ప్రధాన బాధ్యత ఇన్నాళ్లూ కేంద్రంలో ప్రభుత్వాన్ని నిర్వహించినటువంటి కాంగ్రెస్‌దేనని నేను ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అయితే వాళ్ళు ఏమి చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారు. కాంగ్రెస్‌పార్టీ తన పరిపాలనా కాలంలో ఏనాడూ మైనారిటీల సంక్షేమం కోసం అభ్యున్నతి కో సం వారి

న్యాయమైనటువంటి వాటా ఇచ్చేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నించలేదు. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి మైనారిటీలు ఓటుబ్యాంక్ ఈ రోజు ఆ పరిస్థితి లేదు. ప్రజలు ఆ పార్టీకి దూరమై పోతున్నారు. చివరికి వారి మత విశ్వాసాలకు విఘాతం కల్పించారు. వారియొక్క విశ్వాసం దెబ్బతిన్నాక వేరేవైపు చూస్తున్నారు. ముస్లిం ప్రజానీకానికి ఇతరమైనారిటీ వర్గాలకు మీరెంట పెట్టుకునే పద్ధతిలో మీచర్యలు ఉన్నాయని, వారి విశ్వాసాన్ని పొందవలసిన అవసరముందని ప్రభుత్వమును నేను కోరుతున్నాను. బడ్జెట్ కేటాయింపు గతంలో రు. 4.8 కోట్లు ఉంటే మీరు రు. 25 కోట్లకు పెంచడం జరగింది. కాని రు. 25 కోట్లు చేసినప్పటికి నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. బడ్జెట్‌లో ఎంతశాతం వీరికి కేటాయించారు? జనాభాలో 11 శాతం మంది మైనారిటీలు పేదరికంలో అనారోగ్యంలో అజ్ఞానంలో మగ్గుతుంటే ఎంతశాతం వారి సంక్షేమానికి కేటాయించారో ఆత్మ విమర్శ చేసుకొని చెప్పమనండి. కేటాయించింది ఒక్క శాతం కంటే తక్కువ కేటాయించిన మొత్తం కూడా కర్చుపెట్టడం లేదు. ఫండ్స్ రాలేదని చెపుతున్నారు. ఒక్క మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు రు. 5 కోట్లు ఇస్తున్నారు. కేటాయించిన మొత్తాన్ని కూడా పూర్తిగా ఖర్చుపెట్టడం లేదు. కేవలం 10, 12 కోట్లు రూపాయలు మాత్రమే సరిపోదు. జనం కూడా గమనిస్తున్నారు. కాంగ్రెస్ వాళ్ళు ముస్లింలకు ఇఫ్తార్ విందులిచ్చి వాళ్ళు మావైపు ఉన్నారని అనుకుంటున్నారు. కాని తెలుగుదేశం వారు కూడా ఈ పద్ధతిలోనే వ్యవహరించారు. మీరు మైనారిటీలకు మంచి చేస్తారని ఎదురుచూస్తున్నారు. కాబట్టి దయచేసి రు. 25 కోట్లు వెంటనే ఇవ్వాలని నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

5.20 సా. | శ్రీ ఎమ్. ఎ. గఫూర్ :- ఇపుడు మైనారిటీస్‌కు సంబంధించి 25 కోట్లు , 15 కోట్లు 50 కోట్లు ఇది ఆన్సర్ కాదు. నేను బేసిక్‌గా ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం ఏమంటే మీరు చెప్పినటువంటి ఈ మొదటి ప్యానల్ గురించి మీరు మాకు వివరాలు ఇవ్వండి. సోషియో ఎకనామిక్ సర్వే గురించి ఒకసారి రామారావుగారు వున్నప్పుడు మరి ఆరోజు ఉస్మానియా యూనివర్శిటీ వాళ్లతో సర్వే చేస్తామని నాకు తెలిసింది. ఆరిపోర్టు ఇవ్వండి. అవసరమైతే గోపాల్‌సింగ్ రిపోర్టును ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించి వాళ్ళు ఏమి చెప్పారో దయచేసి ఇవ్వండి సార్, మిమ్ములను రిక్వెస్ట్‌చేస్తున్నాము. ఎందుకంటే మీరు ప్రతీది కూడా సైంటిఫిక్‌గా ఆలోచిస్తున్నామని చెబుతున్నారు. కాబట్టి దయచేసి మైనారిటీ ముస్లింల యొక్క ఎకనామిక్ పరిస్థితి సోషల్ పరిస్థితి ఎట్లా ఉన్నది. అని ఒకసారి స్టడీ చేయించండి. సర్వేచేయించి ఆ రిపోర్టును సభ ముందు పెట్టి మౌళికంగా వారియొక్క పరిస్థితులను బాగుచేయడానికిమనం ఏమి చేయాలని చర్చకు పెడితే ఉపయోగం ఉంటుంది. అలాగాకుండా శాసనసభ అంతా 25 కోట్లు 12 కోట్లు లేక 13 కోట్లు అని చర్చించుకుంటుంటే మైనారిటీస్ యొక్క బేసిక్ నీడ్స్ ఫుల్‌ఫిల్ కావు. ఆ రకంగా వారికి న్యాయం జరుగదు. సార్ ఈ మధ్య ఒక పత్రికలో వచ్చింది. ఆ పత్రిక వాళ్లు సర్వే చేసి చెప్పిందేమంటే మైనారిటీకి సంబంధించిన పిల్లలు 15 శాతం మాత్రమే స్కూళ్ళకు పోతున్నారని ఈనాడు 50 సంవత్సరాల తర్వాత కూడా 15 శాతం మాత్రమే స్కూళ్ళకు పోతున్నారు. ఆ పత్రిక ప్రకారం ఆ 15 శాతంలో కూడా 67 శాతం మంది మధ్యలో చదువు ఆపేస్తున్నారు. చదువుకొనసాగించలేక పోతున్నారు.

వాళ్ళ ఆర్థిక పరిస్థితి అది. చదువును మధ్యలో ఆపేసుకుంటున్నారు. ఏ హోటల్లో క్లీనర్‌గానో ఏ మెకానిక్ షాపులో గాలి కొట్టే వారిగానో, పంచర్ చేసే వారిగానో, లేకపోతే వీధిలో ఏదో పని చేసే వారిగానో మారిపోతున్నారు. తర్వాత హైస్కూల్ స్థాయికి 5 శాతం మాత్రమే పోతున్నారు డిగ్రీ స్థాయికి ఒక శాతం మాత్రమే పోతున్నారు. బాలికల్లో మరీ అన్యాయం ఏమంటే కేవలం 6 శాతం మాత్రమే స్కూళ్లకు పోతున్నారు. ఒక పత్రికలో వచ్చినటువంటి వివరం చెబుతున్నాను. అది వాస్తవమా కాదా అని మీరు ప్రభుత్వం వైపు నుండి చెప్పాలి. అవసరమయితే సర్వే చేయించండి.వాళ్లలో లిటరసీ ఎలా పెంచాలని ఆలోచించాలి. వాళ్ళను విద్యావంతులను చేయకుండా సమాజంలో వాళ్ళను భాగస్వాములను చేయకుండా వేరుచేసిపెట్టినట్లయితే ఫలితం మాత్రం దక్కదు వారుదరిద్ర్యంలో మగ్గిపోతున్నారు.

ఉర్దూ టీచర్స్‌కు సంబంధించిన వివరాలను ముఖ్యమంత్రిగారు పరిశీలించవలసిందిగాను నేను కోరుతున్నాను. ఒక సంవత్సరం సమస్య కాదు ఇది. 1994లో 580 టీచర్స్‌కు గాను 50 మాత్రమే పిలప్ చేశారు. 1995లో 530 టీచర్స్ పోస్టులను నోటిపై చేశారు.ఒకటి కూడా ఫిలప్ చేయలేదు. 1997 లో 760 టీచర్ పోస్టులను నోటిపై చేశారు. 350 మాత్రమే ఫిలప్ చేశారు. నేను అడుగుతున్నాను. 30 వేల టీచర్స్ పోస్టులను భర్తీ చేశామని మీరు చెబుతున్నారు. మంచిదే, సంతోషం, ఒప్పుకుంటాను. 30 వేలు కాదు అవసరమైతే ఎన్ని వేలైనా భర్తీ చేయండి.కాని ఉర్దూ టీచర్స్ విషయంలో ఈ రకమైన వివక్షతను పాటిస్తున్నారు. సవతి తల్లి ప్రేమ పాటిస్తున్నారు. ఒకరికి న్యాయం మరొకరిని ఇంకొక న్యాయం అంటే జనం మిమ్ములను నమ్మరు సార్. అందుకే ఆలోచించమని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఆ రోజు విద్యాశాఖామంత్రిగారు హామి ఇచ్చారు. ఈ సభ అయ్యేలోగానే ముఖ్యమంత్రిగారితో మాట్లాడి మీటింగ్ ఏర్పాటు చేస్తామని క్వాలిఫైయింగ్ మార్పు తగ్గిస్తామని ఏదోఒకపద్ధతిలో వేకన్సీలన్నీ ఫిలప్ చేస్తామని చెప్పారు. ఇంతవరకు ఉలుకూలేదు. పలుకూ లేదు. ఈరోజు స్టేట్‌మెంట్‌లో మాత్రం చెబుతున్నారు. అంతేగాకుండా నోటిపై చేసినటువంటి పోస్టులే గాకుండా ఇంకా చాలా ఎక్కువ పోస్టులు ఈ రోజు ఖాళీగా ఉన్నాయి. కనీసం ఉర్దూ అయినా చదువుకుందామంటే, ఆ హక్కుని వారికి ఇవ్వకుండా మనం నిర్లక్ష్యం చేస్తే జనం నమ్మరు. కాబట్టి దయచేసి ఉర్దూ పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని కోరుతున్నాము. అంతేకాకుండా ఎక్కడైనా సరే మైనారిటి పిల్లలు విద్యకోసం మేము స్కూళ్ళకు వెళతామంటే వాళ్లకు అవసరమైన తోడ్పాటు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. లిటరసీ పెంచకుండా వాళ్ళను విద్యావంతులను చేయకుండా ఈ సమాజంలో వాళ్ళను భాగస్వాములను చేయలేము సార్. వారు వెర్పాటుగా ఉన్నారు. దయచేసి ప్రభుత్వం ఈ వైపుగా దృష్టిని కేంద్రీకరించాలని మనవి చేస్తున్నాను.

ఉదాహరణకు పెద్దలు శ్రీ అమానుల్లాఖాన్ గారు వివరంగా చెప్పారు. ఎంప్లాయిమెంట్ గురించి దయచేసి మీరు మాకు చెప్పండి. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ఐ.ఎ.ఎస్ ఆఫీసర్స్ లో ఎంత్తమందిముస్తింలు ఉన్నారు. ముగ్గురు మాత్రమే. అది నాకు తెలిసి సార్, గ్రూప్ వన్ ఆఫీసర్స్‌కు సంబంధించి కొన్ని వందల పోస్టులు ఈ రాష్ట్రంలో ఉన్నాయి. నాకు తెలిసింది తప్పు అయితే సరిచేయండి. వాకు తెలిసి 10 లోపగానే ముస్లిం మైనారిటీస్ వున్నారు

అంతేగాకుండా ట్రాన్స్‌ఫరేన్స్ మాధ్యేయమని మీరు అంటున్నారు. మీరు పారదర్శకతగా ప్రభుత్వాన్ని పరిపాలిస్తున్నామని అంటున్నారు. నేను డిమాండ్ చేస్తున్నాను. ఒక శ్వేతపత్రాన్ని ప్రకటించండి. మైనారిటీల యొక్క స్థితిగతుల మీద మీ లోపంకోసం నేను చెప్పడం లేదు., స్వాతంత్ర్యం తర్వాత ఈ రాష్ట్రంలో మైనారిటీస్‌కు ఏవిధంగా అన్యాయం జరిగిందో ఒకవైట్ పేపర్‌ను పబ్లిక్‌ముందుకు తీసుకురండి. జనాభాలో 11 శాతం ఉన్నప్పటికీ వాళ్ళు ఎంప్లాయిమెంట్‌లో 2,3 శాతం మాగ్రమే ఉన్నారు. ఆ 2, 3 శాతం కూడా ఎక్కువ శాతం పోస్టులు క్లాస్ - 3 క్లాస్ -4 అటెండర్లర్లో జిమేదార్లో డ్రైవర్లో మెకానిక్‌లో తప్ప అంత కంటే పైకి పోయే పిరస్థితులను ముస్లింలకు సమాజంలో కనిపించడం లేదు సార్. దానికి మీరు బాధ్యులు కాదు. గతం నుండి అది వారసత్వంగా వచ్చింది. దయచేసి మీరైన ఈ పరిస్థితిని మార్పు చేసి వాళ్లను కూడా జనజీవన స్రవంతిలో భాగస్వామ్యులను చేసేవారి వారి హక్కులను వారికివ్వాలవి, మీరు చర్యలు తీసుకోవాలని అప్పుడే మీరు ముస్లిం మైనారిటీలకు న్యాయం చేసినవారవుతారు. ఇక్కడ ఒక గైడ్‌లైన్ ఉన్నది ఎంప్లాయ్‌మెంట్‌కు సంబంధించి ఏకారణాల వల్లయినా కావచ్చు. దేశంలో మత కల్లోలాలు జరిగిన తరువాత సెంట్రల్ గవర్నమెంటులో 15 పాయింట్ ప్రోగ్రామ్ అనాడు ఇందిరా గాంధిగారు ఆలోచించారు. ఎంప్లాయిమెంట్ ఎక్కడయినా జరిగిందంటే ఆ రిక్రూట్ మెంట్ బోర్డులో 10 ఉద్యోగాల కంటే ఎక్కువ రిక్రూటమెంటు జరుగుతుంటే ఆ రిక్రూట్‌మెంట్ బోర్డులో ఒకమైనారిటి ప్రతినిధిని ఆ బోర్డులోని పెట్టాలవి స్టాండింగ్ గైడ్‌లైన్స్‌లో ఉన్నాయి. నేను అడుగుతున్నానుసర్. ముఖ్యమంత్రిగారు రివ్యూ చేస్తున్నారా. ఈ రాష్ట్రంలో అమలుచేస్తున్నారా ఇతరచోట్ల ఏమి చేస్తున్నారో మనకుఅనవరం. ఈ రాష్ట్రంలో అమలు చేయడం లేదని చెబుతున్నాను. ఈ రాష్ట్రంలో 15 పాయింట్ ప్రోగ్రామ్ రెవ్యూ కేవలం కాగితాలలోమాత్రమే ఉంది. అంతే తప్ప వాస్తవంగా మైనారిటీ బాగోగుల కోసం దానిని రెవ్యూ చేయడం లేదు. దయచేసి ఈ ఎంప్లాయిమెంట్ విషయంలో వారికి ఈ పద్ధతిలో వాళ్ల వాటా వాళ్లకు ఇవ్వాలి. దీని కోసం ప్రయత్నం చేయాలి.

తర్వాత ఫైనాన్సియల్‌గా వారి యొక్క వృత్తులనుఅభివృద్ధి చేసుకొవడానికి ఆనేక స్కీములు పెడుతున్నారు కాని నా స్వయం అనుభవం వల్లచెబుతున్నాను. ఈ సంవత్సరంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు అప్లికేషన్స్ పెట్టి దానిచుట్టూ తిరుగుతున్నారు. వాళ్ల చెప్పులు అరిగిపోయాయి. యింతవరకు డబ్బులు రాలేదు సార్. ఈ మధ్యలోనే రిలీజ్ చేసినట్లు తెలిసింది. యింకో దుర్మార్గం ఏమి జరిగిందంటే అది బ్యాంకుల సహాయ నిరాకరణ. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్‌లో డైరెక్టులోను సదుపాయం లేదు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్‌వారు మార్జిన్ మనీ ఇస్తారు. కాని ప్రిన్సిపల్ అమౌంట్ వచ్చేసి బ్యాంకర్ ఇవ్వాలి. మీరు చెబుతున్నారు 10 శాతం అన్నింట్లో అమలుచేసామని అసలు ఈ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ దీనిని పూర్తిగా అమలు చేయడం లేదు. దీనికి డబ్బులు ఇస్తున్నప్పటికి బ్యాంకుల వల్ల గాని.అనేక కారణాల వల్ల గాని మైనారిటీస్‌కు న్యాయం జరగడం లేదు. కాబట్టి డైరెక్టు లోన్ సద పాయం పెట్టి కనీసం పావర్టీ అలివియేషన్ వరకైనా నేను పెద్ద పెద్ద మొత్తాలను ఇవ్వమని డగడం లేదు. చిన్న చిన్న వృత్తులు చేసుకునేవారికి చేతివృత్తుల చేసుకునే వారికి మీరు ఈ డైరెక్టులోన్ సదుపాయంను మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్‌లో ఇంట్రడ్యూస్ చేయండి

తర్వాత సబ్సిడీ గురించిఈరోజు మీరు చెప్పారు వెయ్యి రూపాయిలు ఇస్తామని కాని ఆచరణలో లేదు. ఇంతవరకు అమలు కాలేదు. ఈ మధ్యలో ఏమైనా అర్థర్డు ఇచ్చారో ఏమోగాని అది నాకు తెలియదు. క్రింది స్థాయిలో ఇంతవరకు ఒక్క పైసా సబ్సిడీ లేదు. తర్వాత ఎవరికైనా ఒక దురభిప్రాయం ఉందేమో, మైనారిటీస్ ఫైనాన్స్ వారు డబ్బులు తీసుకొని ఇవ్వడం లేదని.. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ఫైనాన్స్ కార్పొరేషన్‌లలో అత్యంత రికవరీ ఉన్నటువంటి సంస్థ ఇది. ఒక విషయాన్ని మనవి చేయడం ఏమంటే ముస్లింలలో డబ్బులు తీసుకొని ఎగవేయాలనే భావన లేదు. వారు కష్ట పడి పని చేయాలనే ఆలోచనతో వున్నారు. వాళ్ళకు చేయూతనివ్వండి. వాళ్ళ వృత్తుల నైపుణ్యాన్ని పెంపొందించండి. డైరెక్టు లోన్‌సదుపాయం కల్పించండి. బ్యాంకర్స్ మీటింగ్లలో రెవ్యూ చేయండి ఆ విధంగా వృత్తి వ్యాపార విషయాలలో వారిక తోడ్పడాలి .

నేను పాయింట్స్ చెబుతున్నాను. సలహాలు ఇవ్వడం లేదు. మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్‌లో ఇంకొక లోపం ఉన్నది. వారు ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగస్తులను జామీను అడుగుతున్నారు. నా అనుభవంతో చెబుతున్నాను. ముస్లింలకు అసలు ఎంప్లాయ్‌మెంట్ లేదని చెప్పడం జరిగింది. ఇద్దరు ప్రభుత్వోద్యోగులకు జామీను తీసుకొనిరావాలి. ఇద్దరు ప్రభుత్వం ఉద్యోగస్తులు దొరకరు. అయ్యా నాకు పాత ఇల్లు ఉంది పెడతానంటే తీసుకోరు. ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగస్తులను తీసుకురావాలి అంటారు. పామ్మనలేక పాగపెట్టినట్టు అన్న సామెత ఈ మైనారిటీస్ మీద ఈ రాష్ట్రంలో జరుగుతోంది. దయచేసి ఈ కండీషన్‌ను తొలిగించపోతే మీరు ఇచ్చిన డబ్బులు పూర్తిగా వినియోగ పడవు. కాబట్టి ఈ సెక్యూరిటీ విషయంలో ఎవరైనా ఫిక్స్‌డ్ అస్సెట్‌ను సెక్యూరిటీగా పెడితే డబ్బు ఇచ్చేటటువంటి పద్ధతి ఒకటి అమలు చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

5.30 సా. ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు సంబందించి ఒక ముఖ్యమైన అంశం ఉన్నది. రాజ్యాంగంలో మైనారిటీలకు ప్రత్యేక స్థానం కల్పించారు. కానీ, ఈ మధ్య ప్రభుత్వం వారు కొత్తగా ఏ ఇన్‌స్టిట్యూషన్స్‌లలో కూడా గ్రాంటు ఇన్ ఏడ్ ఇవ్వమనిచెపుతున్నారు. గ్రాంటు ఇన్ ఏడ్ ఇవ్వక పోతే మైనారిటీలు స్వంతంగా డబ్బులు ప్రోగు చేసుకుని స్కూల్లు, కాలేజీలు నడిపే స్థితిలను ఎడ్యుకేట్ చేసే పరిస్థితి లేదు. గ్రాంటు ఇన్ ఏడ్ ఇవ్వండి? వారి ఇన్‌స్టిట్యూషన్స్‌ను ఎంకరేజ్ చేయండి? నడపలేక మూత వేస్తున్నాను. ప్రత్యేక ఎగ్జాంపుల్ చెప్పదలచుకున్నాను. నాబాధ ఆవేధనను ఇంతకు ముందు ఈ సభలో చెప్పాను. కర్నూలులో యునాని కాలేజీ ఒకే ఒకటి ఉన్నది. దానికి నాలుగు సంవత్సరా లనుంచి గ్రాంటు ఇవ్వడం లేదు. మూసివేసే పరిస్థితుల్లో ఉన్నది. మైనారిటీ ప్రజల విషయంలో మాటలు కాదు చేతలు కావాలి. మూత వేసే పరిస్థితి వచ్చిన తరువాత గవర్నమెంటును నమ్మాలంటే ఎట్లా నమ్ముతారు? దయచేసి కొత్తగా పెట్టే ఇన్‌స్టిట్యూషన్స్‌కు గ్రాంటు ఇన్ ఏడ్ ఇవ్వండి. పాతవాటికి రెన్యూ చేయాలని ప్రభుత్వాన్ని కోరుచునన్నాను. కాబట్టి. ఈ ప్రభుత్వంచేపట్టిన ఆర్థిక అభివృద్ధి మహిళాభివృద్ధి కార్యక్రమాలు చాలా వున్నాయి. టైమ్ లేదు. వాటి వివరాలకు పోను. కొంత సెన్సియర్‌గా చేస్తున్నారు కాని డబ్బులు లేవు. బడ్జెట్ పెంచాలి. ఉర్దూ భాషకు సంబంధించి గవర్నమెంటు నిజంగా అభినందనీయము. 8 జిల్లాలలో 2వ అషియల్ లాంగ్వేజిగా డిక్లేర్ చేశారు. కాని డబ్బులు ఎంత ఖర్చు చేశారు ? దానికి ఎన్ని పోస్టులు క్రియేట్ చేశారు? ఎన్నిచోట్ల

ఆఫీసర్సును వేశారు. కేవలం కాగితాలకే పరిమితమా ? ఎంతో అన్యాయం దయచేసి. ఈ ఉర్దూను మీరు నిజంగా ఎంకరేజ్ చేయదలచుకుంటే ఉర్దూ టీచర్సును భర్తీ చేసి స్కూల్సును ఎంకరేజ్ చేయండి ? మదరసా ఎడ్యుకేషన్‌కన్‌విన్సు చేయండి? బీహార్ గవర్నమెంటు ఈ రెవిన్యూ ఖాతాలో నుంచి 22 కోట్లు ఇస్తున్నది. మదరసా ఎడ్యు కేషన్‌కు ఇస్తున్నారు. స్టడీ చేయండి ? ఇంప్రూవ్ చేయండి? అట్లాగే ఉర్దూ అకాడమీ కి సంబంధించి ఈ రోజు టీచరు పోస్టులకు క్వాలిఫైడ్‌కావడం లేదంటున్నారు. పుస్తకాలు లేవు. ప్రింటింగు చేసే దిక్కు లేదు. నామినల్‌గా ఉన్నది. ఉర్దూ అకాడమీని అభివృద్ధిచేయాలంటే డబ్బులు ఇవ్వాలి. ఈ విచక్షణా భావాన్ని తొలగిస్తామని అంటున్నారు. ఈ సభలోనే ఒక స్కూలు నుంచి ఉత్తరం కూడా వచ్చింది. ముఖ్యమంత్రి, గవర్నమెంటు దృష్టికి తేలదలచు కున్నాము. ఒక హెడ్ మాస్టర్ పిల్లలను మతం పేరుతో, టోపీ పెట్టుకుంటే, టోపీ అని తిట్టి. మతాన్ని తిట్టి వారి విశ్వాసానికి విఘాతం కల్పించారు. నమాజు చేయకూడదు అన్నారు.హౌసులో చర్చలకుతీసుకువస్తే పరిశీలిస్తామని అన్నారు. విచక్షణా భావం లేదు. ఎవరి విశ్వాసం వారికి ఉండి. హెడ్ మాస్టర్‌ది మతం ఏది అయినా కావచ్చు. ఇద్దరు పిల్లలను మతం పేరుతో కించపర్చారని స్పష్టంగా పిటిషన్ పెట్టుకుంటే దాని మీద ఏమీ చర్య తీసుకోకుండా మీరు ఇన్‌డిస్క్రిమినేషన్‌ను ఎట్లా తొలగిస్తామని అంటున్నారు. గవర్నమెంటు సీరియస్‌గా ఆలోచించాలి. క్రింది స్థాయిలో అన్యాయం జరుగుతూ ఉన్నది. వక్ఫ్ బోర్డు గురించి లాస్టులో చెపుతాను. నిజంగా మేము స్పీకర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నాము. మైనారిటీల విషయంలో ఈ హౌసులో చర్యకు వచ్చినప్పుడు వక్ఫ్ భూముల పరిశీలన కొరకు ఒక హౌసు కమిటీని వేశారు. నన్ను కూడా మెంబరుగా వేశారు. వక్ఫ్ ఆస్తుల గురించి ఎవరు చెప్పుకోవల్సి వచ్చినా ఎన్ని గంటలు అయినా చెప్పుకోవచ్చు. ఈరోజు సభను తప్పు దోవ పట్టించే పద్ధతిలో ఇందులో ఒక అంశం ఉన్నది. రాష్ట్రంలో 33 వేల ఎకరాలు వక్ఫ్ భూములున్నాయి. అంతవరకు కర్రెక్టే. అవి వీరి స్వాధీనంలో లేవు అనేది మా అనుభవంతో చెపుతున్నాను. మైనారిటీల భూములు వేల ఎకరాలు ఎక్కడికక్కడ రెవిన్యూ అధికారులు, లాండు గ్రాబర్స్ పంచుకున్నారు. చివరకు ఎగ్రికల్చరు లాండ్సు, శ్మశానాలు సమాధులను కూడా వదల లేదు. బుల్డోజర్సును పెట్టి క్లీన్ చేసి పెద్ద పెద్ద హోటల్స్‌ను ఈ నగరంలో కట్టిన ఉదాహరణలు ఉన్నాయి. వాటికంద సమాధులు ఉన్నాయి. అట్లాగే కడప, కర్నూలు, నెల్లూరు మిగతాచాలా చోట్ల మేము తిరిగాము. అక్కడ, ఎక్కడ పోయినా కూడా సమాధులు ఉన్నాయి. షాపింగు కాంప్లెక్సులున్నాయి. ఎందుకంటే రెవిన్యూ అధికారులు ఏమంటున్నారంటే మాకు సంబంధం లేదు. వక్ఫు బోర్డు వారు కాపాడు కోవాలి అంటున్నారు. వక్ఫు బోర్డు వారికి ఎలాంటి హక్కులు అధికారాలు లేవు. కేవలం వక్ఫు బోర్డు కొత్త ఏక్టు వచ్చిన తరువాత కొంచెం మెరుగైంది. ఈ ఏక్టులో పూర్తిగా పవర్స్ లేవు. కలెక్టరు మీద ఆధారపడాలి. రెవన్యూ డిపార్టుమెంటు మీద ఆధారపడాలి. పోలీసు డిపార్టుమెంటు మీద ఆధారపడాలి. రెవిన్యూ పోలీసు వారు సహకరించకపోతే వక్ఫు బోర్డు ఏమి చేయలేదు. వక్ఫు బోర్డుకు వుండే లోపాలు ఏమిటంటే స్టాఫ్ లేదు. లేని కారణంగా చట్టాలు పవర్స్ లేని కారణంగా ఆఫీసును మాత్రమే మెయిన్‌టెయిన్ చుసుకునే పరిస్థితి ఉన్నది. కాబట్టి దయచేసి నేను ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. వక్ఫు బోర్డుకు ఎండోమెంటుకు ఇచ్చిన

పవర్స్ ఇవ్వండి? అవసరం అనుకుంటే వారి ఆస్థులను వారు వెకేట్ చేయించుకునేటట్లుగా ఎవరి మీద ఆధారపడకుండా చట్టరీత్యా వెకేట్ చేసే పద్ధతి అధికారాలు ఇస్తేఎంతో న్యాయం జరుగుతుంది. మా అనుభవంలోచూశాం. రెవిన్యూ రికార్డ్స్‌చాలా చెట్ల వక్ఫ్ లాండ్సును రెవిన్యూ దగ్గరికి పోయే సరికి సర్కారు భూమి అని వ్రాస్తున్నారు. గవర్నమెంటు భూమి అని, పోరంబోకు భూమి అని వ్రాసిన ఉదాహరణలు ఉన్నాయి. ఒకప్పుడు నిజాం ప్రభుత్వంలో ఇచ్చినవి నిజాం అనేసరికి సర్కారు, పోరంబోకు అని పంపకం జరుగుతూ ఉన్నది. రిజిస్ట్రేషన్ అవుతున్నాయి. ఈ మధ్య జరిగిన ఒక ఉదాహరణ చెపుతాను. కర్నూలు జిల్లాకు సంబంధించి నాకు తెలిసినంతవరకు విషయం చెబుతాను 382 సర్వే నెంబరులో వక్ఫ్ బోర్డు భూమి అని క్లియర్‌గా ఉన్నది స్థానికంగా కొంతమంది లాండు గ్రాబర్స్ రిజిస్ట్రేషన్ చేసి అమ్ముకోవాలనే ప్రయత్నం చేస్తే రిజిస్ట్రేషన్ ఆఫీసులో అబ్జెక్షన్ పెట్టాము. సెక్రటేరియట్‌కు వస్తే ఐ.జ ఆఫ్ స్టాంప్సు అండ్ రిజిస్ట్రేషన్‌కు ఉత్తర్వు ఇచ్చారు. ఆ ఉత్తరం ఏమిటంటె. "Please admit the registration not withstanding the objection raised by the Wakf Authorities ".వక్ఫ్ అధికారులు. ఏమైనా చెప్పండి? మీరు రిజిస్ట్రేషన్ ఎడ్మిట్ చేయండనే పద్ధతిలో అది ప్రభుత్వం వైపు నుంచి ఏ రకంగా జరుగుతోంది. రెవిన్యూ అధికారులు వక్ఫ్ ఆస్తులను ఏదో వ్రాసి పంచి పెట్టారు. మొత్తం 14 ఎకరాలు ఉంటే ఒక ఇంచ్ కూడా మిగల లేదు. నగరంలోని చుట్టు ప్రక్కల ప్రాంతంలో గాని చాలా విలువైన భూములు దురాక్రమణ జరుగుతూ ఉంది. వక్ఫ్ చట్టంలో సవరణ తీసుకు వస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈ సమావేశంలో ప్రతిపాదిస్తారా? ఎప్పుడు ప్రతిపాదిస్తారో తెలియదు కాని వక్ఫ్‌బోర్డుకు అధికారాలు ఇవ్వాలి. ఇప్పుడు, గుట్టల బేగంపేటలో పోలీసు డిపార్టుమెంటు సి.ఎం. గారు వాగ్దానం చేసిన తరువాత కూడా అమలు చేయలేదు. ఎన్నో తంటాలు అధికార్లు పడ్డారు. అరెస్టు చేయలేకపోయారు. పేపర్లో చూపించడానికి వారే అరెస్టు అయ్యారు. సి.ఎం. గారికి, పోలీసు వారికి తెలిపినా కూడా గుట్టల బేగంపేటలో దురాక్రమణ జరుగుతున్నవి . కాబట్టి ఈ చట్టంలో మార్పులు తీసుకుని రండి? వక్ఫ్ బోర్డుకు అధికారాలు ఇవ్వండి ? రెవిన్యూ రికార్డుతో వక్ఫ్ బోర్డ రికార్డును రీకన్‌సైల్ చేయండి? అందుకు ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్‌ను పెట్టండి? ఒక ఆరు నెలలు పెట్టండి.? ఇప్పుడు. క్రిష్టియన్ మైనారిటీస్ కూడా ఉన్నారు. వారి ప్రాబ్లమ్స్ కూడా ఇట్లాగే ఉన్నాయి. వారి భూములు కూడా అన్యాక్రాంతం అవుతున్నాయి. క్రిష్టియన్ ముస్లింల సంక్షేమం కోసం ఎస్.టి. ఎస్.సీ వెల్‌ఫేర్ కమిటీల్లాగా నేను ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నారు. స్పీకరు గారిని అడుగుతున్నాను మైనారిటీల సంక్షేమం కోసం.ఒక కమిటీని పారమ్ చేయడం ఎంతోఅవసరం ఉంది. మైనారిటీ స్టేటస్ సర్టిఫికెట్ ఇచ్చేటప్పుడు చాలా అన్యాయం చేస్తున్నారు. సెంటు పర్సెంటు మైనార్టీసర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. అధికారులు వేధిస్తున్నారు. మైనారిటీ స్టేటస్ సర్టిఫికెట్లు ఇవ్వకుంటే ఇన్‌స్టిట్యూషన్స్ స్కూల్సు క్లోజ్ అయ్యే పరిస్థితి ఉన్నది. అందుకు గైడ్‌లైన్ పెట్టండి. కాబట్టి

5.40 సా॥ అన్ని రంగాలలో మైనారిటీస్ యొక్క అభ్యున్నతి కోసం సర్వే చేయించి ఆ రిపోర్ట్ సభముందు పెట్టాలి. మౌలికంగా వారి జీవితంలో మార్పులు తీసుకురావాలి. 20 కోట్ల రూపాయలు చాలవు చాలా పెద్ద మొత్తంలో బడ్జెటు కేటాయించాలి. అన్ని రంగాలలో మైనారిటీల గురించి సర్వే చేయించి, వచ్చే సంవత్సరమైనా మైనారిటీల అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను.

Sri P. Ashok Gajapathi Raju :- I just wat to remind the House through you Sir, that by 6.30 they should end this debate and give way to take up the Bills. This is what we have agreed to. The Goverment may required half-an-hour for reply. So, that much time should be kept before 6.30 . By 6.30, this should be completed.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- అల్ప సంఖ్యాక వర్గాల సమస్యలు, వక్ఫ్ ఆస్తులకు సంబందించిన ఈ చర్చ జరుగుతోంది. మీ దృష్టికి మైనారిటీల సమస్యలను ఏవిధంగా ఈ ప్రభుత్వాలు ఉపయోగించు కొంటున్నాయో గత 50 సంవత్సరాల నుంచి మనం చూస్తున్నాము. మైనారిటీల సమస్య అనగానే ఒక ఓటు బ్యాంకు గా గుర్తించారు. అలా గుర్తించి ఎలక్షన్స్ ముందు మైనారిటీలకు వరాలు ఇవ్వడం జరుగుతోంది. రాను రాను వారి జనాభా పెరుగుతున్నప్పటికి, సమస్యలు అదే విధంగా ఉన్నప్పటికి కేవలం వరాలకే పరిమితమైంది కానీ, వారి సమస్యలు తీరకపోవడం చాలా దురదృష్టకరం ఈరోజు మన మన రాష్ట్రంలో మైనారిటీలు పేదరికంలో ఉండడానికి కారణం మన యొక్క బాధ్యతలు పూర్తిగా నిర్వర్థించ లేక పోవడమే. ఈ పేదరికం తొలగించడానికి సమస్యలను తొలగించడానికి ఈ శీర్షికలో కొన్ని చెప్పబడ్డాయి. 1. ఆర్థికాభివృద్ధి 2. మహిళాభ్యుదయము 3. విద్యాభివృద్ధి వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, అభివృద్ధి, 5. ఉర్దూ భాషాభివృద్ధి, వికాసం, 6. విచక్షణభావాన్ని తొలగించడం.

ఆర్థికా భివృద్ధి విషయంలో వృత్తి విద్య క్రింద మైనారిటీస్ కార్పొరేషన్ కొంత అమౌంట్ లోన్‌గా ఇచ్చి చేతి వృత్తులు వారు చేసుకోవడానికి మరియు వారి కాళ్ళపై వారు నిలబడేలా ప్రయత్నం చేస్తున్నది. మైనారిటీలకు ఇచ్చే డబ్బు ఆరు కోట్ల రూపాయల నుండి 25 కోట్ల రూపాయలకు పెంచామని అన్నారు. ఈ పెంచిన అమౌంట్‌ని బ్యాంకుల ద్వారా లోన్స్ ద్వారా అందించడంలో బ్యాంకులు సహకరించక పోతే వారు ఎలాంటి లాభము పొందలేరు. మైనారిటీల విషయంలో..

(అంతరాయం)

మా పార్టీ ఈనాడుమైనారిటీస్ కార్పొరేషన్‌కి వ్యతిరేకించింది. కాని మైనారిటీలకు వ్యతిరేకం కాదని తెలయ చేస్తున్నాను. మాట్లాడవద్దంటే కూర్చుంటాము. ఫ్యాషన్ అనో లేక పోతే వేరే ఇనో మాట్లాడడం మంచిది కాదు. పేదరికాన్ని దారిద్ర్యాన్ని అడ్డు పెట్టుకొని ఓట్‌బ్యాంక్ సమకూర్చుకునే వారికి బుద్ధి చెప్పాలని ప్రజలు అనుకొంటున్నారు. ఏదో మైనారిటీల గురించి మాట్లాడితే ఓట్లు వేస్తారని అనుకోవడం మంచిది కాదని తెలియ చేస్తున్నాను.

(అంతరాయం)

సెక్యులర్ ఎవరు, కమ్యునల్ ఎవరు అన్న విధానానికి వస్తే మా భారతీయ జనతాపార్టీ ఎంత సెక్యులరో మీకు తెలసో, తెలీదో. ఈ దేశంలో అల్ప సంఖ్యాకులకు రక్షణ ఉన్నట్లు ఇతర దేశాలలో లేదని మీరు అర్థము చేసుకోవాలి.

Sri Mohd. Amanullah Khan :- Today it is a great joke in Assembly.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- అధ్యక్షా, సభ్యులు విషయాన్ని అర్థం చేసుకోవాలి. పేదరికం గురించి, దారిద్ర్యాన్ని గురించి ఆలోచించడం లేదు. మైనారిటీల ఓటు బ్యాంక్ గురించి వరాలు ఇస్తున్నారు. ఆ వరాలు ఇవ్వడంతో కాలక్షేపమయ్యింది కాని 50 సంవత్సరాలలో అభివృద్ధి చెపుతున్నాను. ఇది తప్పా అని అడుగుతున్నాను. అధ్యక్షా, 1995-96 వ సంవత్సరంలో రెండున్నర కోట్ల రూపాయలు ఇవ్వగా 1996-97 వ సంవత్సరానికి గాను 10 కోట్ల రూపాయలు ఇచ్చామని గొప్పగా చెప్పు కొంటున్నారు. ఏ ఉద్దేశ్యంతో పెంచారు ? వారి దారిద్ర్య నివారణకే కదా? పాత పట్టణాన్ని అభివృద్ధి చేయాలన్న ఆకాంక్షతో ముఖ్యమంత్రి గారు 20 సార్లకు పైనే వచ్చి చరిత్ర సృష్టించి ఘనత దక్కించు కొన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారంగా చర్యలు గైకొని పాత పట్టణం అభివృద్ధి చేయాలి. గతంలో మాస్టర్ ప్లాన్ ప్రకారమే కూలీ కుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి ఏర్పాడినప్పటికి ఈ దశాబ్దంలో 50 కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగింది. దీంట్లో పావు వంతు మాత్రమే అభివృద్ధి అయింది. మనస్ఫూర్తిగా ఈ ప్రభుత్వాన్ని గత ప్రభుత్వాన్ని అభినందిస్తాను. పాత పట్టణాన్ని క్రొత్త పట్టణంగా అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. మతసామరస్యాన్ని, శాంతి భద్రతలను కాపాడాలని చెబుతున్నాను. అల్ప సంఖ్యాక వర్గాల విషయంలో అందరికి రక్షణ కల్పించాలని కోరుతున్నాను. ఈ విషయంలో ఏ ప్రభుత్వమైనా ముందుకు వస్తే అభినందించుతాము. వారికి మా సమాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి. ఇటువంటి విషయాలలో మేము ఒక పార్టీ పరంగా చూడటం లేదు. ఒక మానవతా దృక్పథంతో చూడమని చెపుతున్నాము. మా పార్టీ నిర్ణయం తీసుకొన్నది కూడా అదే. మైనారిటీస్ కమీషన్ విషయంలో హ్యూమన్ రైట్స్ కమీషన్ తీసుకొందామన్నాము. ఈ విషయానికి వచ్చినప్పుడు మేము ముస్లిమ్‌లకు వ్యతిరేకం అనడం భావ్యం కాదని సభ్యులకు తెలియ చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- బాబ్రీమసీదు పడగొట్టిన దాని విషయమై బాల్‌రెడ్డి గార్కి రియలైజేషన్ వచ్చినట్లు ఉంది. ఇప్పుడు ఆయన రిపెంట్ అవుతున్నాడు.

శ్రీ బద్దం బాల్ రెడ్డి :- బాబ్రీమసీదు అనేది వివాస్పదమైన అంశం. అది రామ జన్మభూమి. రామ మందిరం అక్కడ ఉంది. దానిని పునర్నిర్మించడానికి చేస్తామనే విషయాన్ని మన ముఖ్యమంత్రి గారు గుర్తుంచుకొంటే బాగుంటుంది. బాబ్రీ మసీదు అనేది వివాదాస్పదమైన నిర్మాణం

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :- మైక్ ఇవ్వండి సార్. బాబ్రీ మసీదు 452 సంవత్సరాల నుంచి ఉంది. ఒక్కసారే ఏ రాత్రికో వచ్చింది కాదు. ఇది వీరు గుర్తుంచుకోవాలి. ఓట్ల గురించి వీరు మైనారిటీ, మైనారిటీ అని అంటున్నారు. ఇదంతా ఒక ఫ్యాషన్ అయిపోయింది.

శ్రీ బద్దంబాల్ రెడ్డి :- ఓట్ల గురించి కక్కుర్తి పడాల్సిన అగత్యం మాకు లేదు. మాకు అటువంటి దుర్బుద్ధి కూడాలేదు. చరిత్ర మేము చెపుతున్నాము. గమనించాల్సిన అవసరం ఉంది. రాముడు పుట్టిన జన్మ స్థలం పవిత్ర స్థలం అది. అది రామ జన్మభూమి. అక్కడ

రామజన్మస్థలి అనే పోలీస్ స్టేషన్ కూడా ఉంది. బాబర్ ఎవరో ఆక్రమదారులెవరో చరిత్రను పరిశీలించి గమనించాల్సిన అవసరం ఉంది. ఆ విదాలలోకి వెళ్లకుండా బాబ్రీమసీద్ తదితర విషయాలలోకి వెళ్ళి చర్చించాల్సిన అవసరం లేదని తెలయ చేస్తున్నాం. పట్టణ ప్రాంతాలలో మైనారిటీల జనాభా 11 శాతంగానూ గ్రామీణ ప్రాంతాలలో 9 శాతం గాను ఉందని చెపుతున్నారు. మొత్తం జనాభాలో 72 లక్షల మందిలో 11 శాతం వీరి జనాభా ఉందని 1991 సెన్‌సెస్ ప్రకారంగా చెపుతున్నారు. నేటికి ఒక కోటి జనాభా ఉండవచ్చు. మనకు ఉన్న ఉర్దూ స్కూల్స్ మూత పడుతున్నాయి. ఎందుకంటే సరైన క్వాలిఫికేషన్స్ కల అభ్యర్థులు లభించకనో, ట్రెయినింగ్ విషయంలో కొన్ని ఇబ్బందులు రావడం వల్లో పోస్టులను భర్తీ చేయలేక పోతున్నాము. ఈ పట్టణ ప్రాంతాలలో ఉన్న 22 శాతం, 25 శాతం ముస్లిమ్ సోదరులు ఎవరైతే ఉన్నారో వారి స్కూల్స్‌ని నడిపించి ఉర్దూ టీచర్స్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరుతున్నాను. మైనారిటీస్ కార్పొరేషన్ ఏదైతే ఆర్థిక సమాయం చేస్తోందో దానికి బ్యాంకులు వారికి పూర్తిగా సహకరించడం లేదు. ఆ బ్యాంకులు పూర్తిగా సహకరించే విధంగా కలెక్టర్ల ద్వారా గానీ, డిపార్ట్‌మెంట్ ద్వారా గానీ లోన్స్ ఇవ్వడంలో జాప్యం లేకుండా ఇవ్వాలని కోరుతున్నాను. సిటీలో కాకుండా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పేద ముస్లీమ్‌లకు నిరక్షరాస్యత ఉంది. దీనిని తొలగించడానికి ఎక్కువ శ్రద్ధ చూపించాలి. ఈ విషయంలో ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను. మహిళలకు విధి సేకరణ విషయంలో 'డ్వాక్రా' పథకం మాదిరిగా అల్పసంఖ్యాక వర్గాల మహిళలకు 50 శాతం, 50 శాతం కలెక్టర్ల ద్వరా గాని మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా గానీ జరుపుతారా? ఈ విషయమై స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. 'డ్వాక్రా' పథకం కలెక్టర్ల ద్వారా సక్సెస్‌ఫుల్‌గా జరుగుతున్నది. ఈ పథకం రూపొందించినందుకు నేను అభినందిస్తున్నాను. ఈనాడు ఉన్న పేదరికం, దారిద్ర్యం నిరక్ష రాశ్యత తొలగించి మానవతా దృక్పధంతో వారిని ఆదుకోవాలి. ఇవన్నీ చేసినప్పుడే మనం మైనారిటీల పట్ల శ్రద్ధ కనబరచినట్లౌతుంది. ఏదో అంకెల గారడీ కాకుండా, చేతల ద్వారా పనులు చేయించి, కల్పించాలని కోరుతున్నాము.

వక్ఫ్ బోర్డు ఆస్థుల పరిరక్షణలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిపోయింది. కోట్ల రూపాయలు ఉన్నటువంటి వక్ఫ్ బోర్డు ఆస్థులు అన్యాక్రాంతం అవుతున్నాయి. 35 వేలు పైన ఉన్నటువంటి వక్ఫ్ బోర్డు సంస్థలలో ముతవల్లీలు ఉన్నారు. వాల్లు కాజేస్తున్నారా, ఎవరు కాజేస్తున్నారో వక్ఫ్ బోర్డు అస్తవ్యస్తంగా ఉండడం వల్లనే జరుగుతున్నది. 7,285 ఎకరాల భూమిని ఇతర ఆస్థులను అన్యాక్రాంతం చేయడం జరిగింది. వాటిని స్వాధీనం చేసుకొని ప్రభుత్వం స్టాండింగ్ కౌన్సిల్‌ను పెట్ట వక్ఫ్ బోర్డును కాపాడాలని మీ ద్వారా కోరుతున్నాను. హైదరాబాదు సిటీలో ముతవల్లిల నిర్లక్ష్యం వల్ల ఈ గ్రేవ్ యార్డు ల్యాండ్స్ గ్రావింగ్ జరగుతూ ఉన్నది. ఈ యొక్క గ్రేవ్ యార్డు అన్నిటికి కూడా ప్రహరీ గోడలను కట్టాలని మీ ద్వారా కోరుతున్నాము. హైదరాబాదు సిటీలో గ్రేవ్ యార్డ్‌కు కాంపౌండ్ వాల్స్ కడతామని గతంలో ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. ఈ యొక్క కాంపౌండు వాల్సు కట్టించి గ్రేవ్ యార్డ్‌ను కాపాడాలని మీ ద్వారా కోరుతున్నాను. ఈ యొక్క వక్ఫ్ బోర్డు న్యాయమైన పద్ధతిలో నడవాలంటే అక్కడ ఉన్నటువంటి ఆస్థులను కాపాడాలంటే ఎండోమెంటు డిపార్టుమెంటుకు

ఏవిధంగా పవర్‌ఫుల్‌గా ఉన్నాయో వక్ఫ్‌బోర్డుకు కూడా కావాలని మొదటి నుంచి కోరుతున్నాను. ఈ వక్ఫ్ బోర్డు విషయంలో ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని తప్పకుండా ఎండోమెంటు పద్ధతిలో కొనసాగాలని మీ ద్వారా కోరుతున్నాను. మీరు నాకు ఇచ్చినటువంటి అవకాశానికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri Asaduddin Owaisi :- Speaker Sir, in the Note that has been given by the Government regarding the main problems of the Minorities, as many as seven problems have been listed. But the biggest and the main problem for the Minorities is the law and order problem. After the demolition of Babri Mosqu., there were riots, loots and destruction of properties belonging to the Muslims. There were also deaths of innocent people. The situation could not be controlled by the then Congress Government which was very much responsible for the demolition of the Babari Mosque. May youths were booked under TADA Act. In the State of Andhra Pradesh itself, more than 1200 youths were booked under various innocent youths were booked under this Act various Acts of IPC also and there have been excessive use of law and destruction of the property on account of non-provision of safeguards to their lives and properties and therefore the Muslims threw the Congress Party out of power not only in andhra Padesh but also through - out India and at the Centre. Whatever it is, we never forgive either BJP or Congress. though there had been a change in the leader-ship in those parties, these memories will be there for ever. As already stated, the main problems the law and order problem. We hope that this government will concerntrate on this problem, because if we weak on the law and order problem and if you allow the police to use excessive force to book innocent youths under various IPC sections, then ther is a problem. I can give you and example in this regard. After the present Government assumed power, a circular was issued by the Home Department stating that the TADA Act has been finished. It has been renewed in the Parliament. A circular was issued stating that the charge sheet should be filed immediatley. So far, not even a single charge sheet has been filed. Innocent youths who were going back to their houses were arrested even during the Congess regime and were booked under TADA. This is the main law and order problem. In my opinion, may be you don't agree but you may agree that you have factional fihgting in your distrcit, but the main problem here is the law and order problem. In twin cities, there are 60 police

stations. In these Police Station , ther are only eight muslim Inspectors. Through you I request the Government that this disparity should be taken off immediately and at least one sub Inspector representing theMinority coummunity should be posted in each Police Station.

The Note has also stated that the Commissionerate of Minority Welfare will be established at the distrrict level. No doubt, Go has been issued but nowhere, in any district, the Minority Welfare office has been formed. Nowhere in any district and officer has been appointed. In the GO issued, eight districts have been mentioned viz., Nizamabad, Anantapur etc., but we don't find any officer there. Another issue is, regarding the allocation of funds for the minorities welfare. In the last Budget, Rs. 24.81 crores was shown. On 22nd of this month a GO has been issued giving Rs. 6.00 crores to the Minorities Welfare Department. I have the copy of the GO with me. After the Governor's speech, this GO was issued for the year 1996-97 and not for 1997- 98 In this year's Budget, the Government has allocated Rs. 25.00 crores for the Minorities Welfare. There has been only Rs. 19.00 lakhs increase in the Budget whereas the inflation in the State of Andhra Prasdesh has increased upto 16%. This amount of Rs. 25.00 crores is not enough at all. Before the end of April, the remaining Rs. 12.00 crores should be given immediately.

Another thing which the note talks about is Andhra Pradesh Minority Finance Corporation. It has been rightly pointed out by my colleague Sri Gafoor that the margin money was re-leased by the Minority Finance Corporation, but the Banks are reluctant to give the principal amount, because these Banks had made up their mind that they will not get collection if they give loans to minorities. I have requested and demanded even in the last Budget Session that Andhra Pradesh Minority finance Corporation should give direct laons to the minorities as in the case of National Minority Finance Corporation, because the maount which you are allocating, may be that will not serve the majority of the beneficiaries and more beneficiaries will not be able to vail this facility. Even the people who ar availing this facility were made to run from pillar to post. When a letter is sent to the Bank, they say that they are going to released the margin money. The Minority banks like Charminar co-operative Bank have com eup right now. Let these Banks give that loan facility.

There is an Organisation called APEDCO which provides planning and guidance. This APEDCO is a fraud. It is a complete fraud. Government state that they have given Rs. 45.00 lakhs for 1996-97 to educate entrepreneurs as to how to get loan to form their own indusries. These prople are charging money from the people . When the Government has allocated Rs. 45.00 lakhs, what right they have got to take many from these people. In this APEDCO Organisation, there are many corrupt elements. They are trying to make a false buck. Thies Organisation should be banned immediately. Let the Minorities Finance Corporation do this business.

Regarding Vocational Training for Women; We don't know where these programme are held. I have been said that some programme has been held in the old city. As an MLA of the old city, I have not been invited, nor do I know that it has been held. I never read in the news paper that vocational training programme would be held. So much of it is there in the note given, but there is no awareness, there is no publicity. No minority knows that so many things are going on. It is the responsibility of the Government to propogate all the schemes. Regarding Education : Brefore the Cabinet Expansion, the then Hon'ble Higher Education Minsiter called a meeting of all minority MLA' s regarding GO.M.s No.1/94 which is blocking minority schools from being prosperous. In that meeting all of us stated in unison that this Go. Ms. No. 1/94 should be withdrawn immediately. But unfortunately as it was very rightly pointed out by many minority MLAs in that meeting that the Hon'ble Higher Education Minister was conducting the meeting only to save his Cabinet birth. As thought then, nothing has come out of it. Various Charistian Missionaries have got very good meetings. Nearly 35 to 40 delegates were present from different schools. But, he was there only to save his skin as nothing has come out of it. We are told that the file is with the Hon'ble Chief Minsiter. I do not know whether theproposals which we gave are being forwarded to the Hon'ble Chief Minister or not. These Rs. 20.00 lakhs have been provided in 1996-97 budget for improving performance of minorities in competitive exams. Where are these being held? Where are these coaching classes held? It is good on this document, but parctically we don't see.

Sir , there are many Committees viz., Women Welfare Committee, SC Selfare Committee, ST Welfare Committee etc. Why don't we have

Minority Welfare Committee ? As the Govt. is committed for theWelfare of the minorities, let us have a Minority Welfare Committee.

There should be a separat Head of Account for Minorites. Whatever gran the Government gives, we have to go to GAD now. In ordr to avoid this, you careate a separate Head of Account for Minorities. When it come to Demands also, we have tosearch where the Minority Finance Corporation is shown. Minority Finance Corporation come under Industreis Demand'. Other items come under GAD. So, we have to speak both on the Demands of Industries and GAD though we are not concerned. they all should come under one Head. Therefore, let us establish Minority Welfare Committee. Let ther be a separate Head of Account. The statement says that in 1996-97 for Wakf one crore gran-in-aid was given, for Revolving Fund Rs. 20.00 lakhs and Rs. 15.00 lakhs for publication of remaining portion of survey reports. All these amounts come to Rs. 6.05 crores. But, only one crore amount was given to the Wakf Board and that amount has also not been utilised. We are giving numerous representations to the Wakf Board stating that they should construct boundary walls for all the grave-yeards because land gabbers are encoraching and selling them. But they didnot have the capacity even to utilise one crore amount.

In the last Asembly Session, Government has promised that they would bring Wakf Bill, in the next Session and that the executive powers would be given to the Walkf Board on the lines of Hindu Endowment Board, The reason of my stating this is that when we go and complain to the Walf Board whenever we find encraochments and illegal construction on them, the Wakf Board is not in a position to take up the issue. When they write a letter to the ACB and Town Planning of MCH to demolish the illegal constructions, the ACB and Town Planning do not obey theWakf Board's Order. When we go to police, they say that they cannottake up. and ask us to go to the Town Planning authorities. Secretary ,, Wakf Board has given numerous letters, but to no effect.

In the 1995 Act of Wakf Board (Central), there is a provision for establishment of Wakf Tribunal. We came to know that they Wakf Tribunal would be established and that it was in the process of being established andthat it was in the process of being established. I want to know whether this Wakf Tribunal is going to be established, because once the Wakf

Tribunal is established, many legal cases can be automatically dealt with by the Tribunal . There has also been a promise to establish a Commisionerate. I want to know when this Commissionerate is going to be established. This is very important issue. One basic example I would like to give on encroachment of Wakf Board property. It is Darga Mr. Mohd. Despite my numerous complain the land grabbers are continuously in possession of the propery and selling it openly. When I go and compalain to the DSP of Rajendranagar, he tells me "What I can do ?" He says that those people have got valid legal documents. Rajendranagar police should not have been the police people, but should have been the Advocates workihg ina court of law. Wakf Board Secretary has written letters to Rajendranagar Police stating that the land grabbers should be arrested and that there should be a full-stop from seeiing the land. But the police there says "we cannot do that . If we go agianst the court orders, we will be booked for contempt. ' Sir, here, there is no court order or decision. The property in question is worth about Rs. 20-25 crores.

The Wakf Board has not taken any action in 1994 when the Congress was in power in the State. They issued a GO declaring the muslims as belonging to Backward class. Subsequently, This GO was challenged in the High Court. The High Court has quashed it. But it was directed that if theBackward Class Commission thinks so in their just opinion that Muslims can be included in the BCs list, then they can do so. I do not know whether any progress has been made on that point by the Puttaswamy Commission.

In the year 1985-86 when late Sri N.T. Rama Rao was the Chief Minsiter, socio- economic survey was takne up. a report was also given. We do not know, whether this report was followd or not. There have been changes int the Governments in 1989 and 1991 . A Cabinet Sub-Committee was established to look into various minorities. Problems. That report has also been laying with the Government.

Sir, 10 % of houses is reserved undr housing programme for minorities in various DRDA schemes. I can catregoricaly say that this housing scheme has failed completely when it come to the allotment of houses to the minorities. Anywhere in the district, no collecotr can go on

record and say "so and so house has been given to minority". In fact, MLA s themselves are not at allinterested in alloting 10 % of houses to minorities in their Constituenceis.

Sri Gade Venkata Reddy :- One minute Sir, Sorry for interruption. In so far as my Constituency is concerned, 10% reservation for minorities is maintained..

Sri Asaduddin Owaisi :- Ok, I will take back my statement

6.10 సా. | డా. అబ్దుల్ రహమాన్, ఎస్. ఏ- అధ్యక్షా, మైనారిటీస్ యొక్క ప్రాబ్లమ్స్ మీద ఈ చర్చల్లో పాల్గొనే అవకాశం మీరు నాకు ఇచ్చారు. అందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ రోజు ఇంతవరకు మాట్లాడిన సబ్యులు. ఇన్ క్లూడింగు కాంగ్రెసు సభ్యులు శ్రీనాగేందర్‌గారు దగ్గర నుంచి బద్దం బాల్‌రెడ్డి గారు మాట్లాడారు. ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుగారు తీసుకున్న డైరెక్షన్ వల్ల ఎంతో డెవలప్‌మెంటు జరిగింది. ముస్లిం మైనారిటీస్ అడ్మిరైయిరస్. దిస్ ఈజ్ ది ఫస్ట టైమ్ ఇన్ ది హిస్ట్రీ ఆఫ్ ఆంధ్రా. ఆంధ్ర రాష్ట్రావతరణ తరువాత ఈ రాష్ట్రాన్ని తెలుగుదేశం పార్టీ వచ్చేదాకా ఏలిన వారు ఎలక్షన్స్‌లలో తలవంపులు చేసే శపథాలు చేసి వారి ఓట్లు కొల్లగొడుతూవారిని ఎడ్డిక్కుగా మార్చిన సంగతి కూడా చూశాం. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ వచ్చిన తరువాత మైనారిటీలను ఈ రాష్ట్రంలో కేవలం ఓట్లు కోసం కాకుండా వారి విద్య. సామాజిక రంగాలలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందని ఆలోచించి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు అర్పించుకుంటున్నాను. ఎవరు ఏమి చెప్పినా. వున్న యధార్థాలు నేను మీముందు ఉంచదలచుకున్నాను.ముఖ్యంగా రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం రాకముందు అభివృద్ధి కార్యక్రమాలు ప్రక్కకు పెట్టడం జరిగింది. ముందు శాంతియుత సమాజంలో బ్రతకడానికి కూడా అవకాశం లేని ఆ రోజులను కూడా ఒకసారి గుర్తు చేసుకోవలసిన అవసరం ఉన్నది. కనీసం, ఈ రాష్ట్రంలో మేము అంద్రులుగా బ్రతుకుతామనే రోజుల్లో కూడా మతకలహాలు రేపి ఆరోజుల్లో చితక కొట్టి. ఎంతోమందిని చంపిన ఘనత ఎవరికి వున్నదని మీ ద్వారా అడుగుతున్నాను. ఈ రోజు ముఖ్యమంత్రిగారు తీసుకున్న అనేక కార్యక్రమాలు, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ పరిపాలనలోకి వచ్చిన తరువాత మైనారిటీస్ ఫైనాన్సు కార్పొరేషన్‌ను స్థాపించిన ఘనత కూడా తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని మరువకూడదని స్వచ్ఛందంగా చెపుతున్నాను. చిన్న ఎగ్జాంపుల్ చెపుతున్నాను. మైనారిటీస్ ఫైనాన్సు వెల్‌ఫేర్ కార్పొరేషన్ వచ్చిన తరువాత గత 10 ఏళ్లల్లో టోటల్‌రిలీజెస్ 10.8 కోట్లు కాగా, 1995-96లో 1996-97 లో ఈ రెండు సంవత్సరాలలో 10.20 కోట్లు రిలీస్ చేసిన ఘనత శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వానిది అని చెప్పకుండా ఉండలేని పరిస్థితి ఈ రోజు వుంది. ఇటువంట్ పరిస్థితులలో చంద్రబాబు నాయుడుగారు నిన్న అసెంబ్లీలో కూడా చెప్పారు. ఎలక్షన్స్ లేవు. ఇప్పుడు నేను కేవలం ఈ ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లడానికి నిర్ణయించు కున్నాను. అని చెప్పడం చాలా

ముదావహం. ఈ రోజు రాష్ట్రంలో 1991 సెన్సెస్ ప్రకారం 70లక్షల ముస్లింలు ఉన్న ఈ రాష్ట్రంలో 1998 లో ఎక్కువగా ఉండవచ్చు. 10-15 శాతం ఉన్న మైనారిటీస్ వున్న తరుణంలోసుమారు 1/5 పాప్యులేషన్ ఉన్నప్పుడు వారిని ఏ డైరక్షన్‌లో ఎలా తీసుకెళ్ళాలి. ఎలా సామాజికంగా వారి కాళ్ళ మీద వారు ఎలా నిలబడాలనే ఆలోచిస్తున్న ముఖ్యమంత్రిగారిని, చంద్రబాబు నాయుడు గారిని అభినందిస్తున్నాను. ఇంతే కాకుండా మైనారిటీస్ వెల్‌ఫేర్ డిపార్టు మెంటును 1993లో స్టాపేస్తే 1994-95 వరకు 3.9 కోట్లు రూపాయలు ఖర్చు చేస్తే, 1995-96 లో 5 కోట్లు 1996-97 లో 13 కోట్లు ఇచ్చిన ఘనత శ్రీచంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వానిదేయని చెప్పక తప్పదు. 1997-98 లో 25 కోట్లు రూపాయలు అలాట్ చేశారు. అంటే, ఇది ఒక మచ్చుతునకగా చెప్పాను తప్ప వేరే కాదు. ఈ రోజు ఆంధ్ర రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల్లో కూడా భద్రతా భావాన్ని సెక్యూరిటీని కల్పించాము. మేము ఈ రాష్ట్రంలో శాంతి సౌభాగ్యాలతో ఆర్థికంగా, సామాజికంగా విద్యాపరంగా వైద్యపరంగా మిగతా వారితోపాటు వీరిని ముందుకు తీసు కెళ్ళడానికి అవకాశం ఇవ్వడం జరుగుతోందని మైనార్టీ వర్గం వారు అనుకుంటున్నారనేది ఒక నగ్న సత్యం. ఇటువంటి పిరస్థితుల్లో రాష్ట్రంలోనే కాకుండా. దేశంలో ప్రప్రథమంగా 10 శాతం హౌసు నైట్స్‌లో గాని, వీకర్ సెక్షన్స్ హౌసింగులోని రిజర్వేషన్ ఇచ్చినఘనత ఈ ప్రభుత్వానికి కాదా యని మీద్వారా అడుగుతున్నాను. ఉర్దూను 8 జిల్లాలలో సెకండు అఫిసియల్ లాంగ్వేజిగా గుర్తించి మాకు ఎంతో సహాయం అందించిన చంద్రబాబు నాయుడు ఆచంద్ర తారార్కం ముస్లింల మనస్సుల్లో నిలిచి పోతారని తెలియ చేస్తున్నాను. ఇది సత్యం అత్యక్తి, అయితే, ఎక్కువగా

(ఇంటరప్షన్)

పొగడం వారికి ఇష్టం లేదు. కాబట్టి, నేను పొగడను. కాని. వాస్తవాలను మాత్రం ప్రజల ముందు ఉంచవలసిన బాధ్యత ఉన్నది. వారు అన్నారు - ముస్లిం లకు మీరు మంత్రి పదవులు ఇవ్వకూడదా అని అన్నారు. మేము దాన్ని అడిగాము: ఎంఎల్ఏగా తెలుగుదేశం పార్టీ నాయకులను అడిగాము. మీరు మిమ్మల్ని కాపాడాలని ముస్లిం ఎంఎల్ఏలు అడిగితే 10 శాతం డబ్బు ఇచ్చారు. మేము రాష్ట్రంలో తల ఎత్తుకునే విధంగా చంద్రబాబునాయుడు గారు ఇచ్చారు. వెంటనే గ్రాంటు చేసిన ఘనత చంద్రబాబునాయుడిదేనని తెలుపుతున్నాను. అంతేగాని, ఈ శాసనసభ్యులు తలెత్తుకొని నిలబడగలిగేటట్లు చేసిన ఘనత కూడా చంద్రబాబు నాయుడిదే ముస్లింల కొరకు గ్రామాల్లో ఈ రోజు పని చేసే ఎంఎల్ఏలు అని బ్రహ్మాండమైన గౌరవం ఉన్నది.

శ్రీ పి. నాగేశ్వరరావు :- మీరు పొగడడంలో మాకు ఏమీ అభ్యంతరం లేదు. చంద్రబాబు నాయుడు మాకు కూడా స్నేహితులే. ఆయన హాపీగా ఉంటే మాకు కూడా సంతోషమే. స్టేట్‌మెంట్ ఆఫ్ ఫ్యాక్ట్ ఏమిటంటే రామారావు గారు ఉన్నప్పుడు 10 శాతం ఇచ్చారు.

శ్రీ పి. నాగేశ్వరరావు :- అందరు సంతోషంగా ఉండాలని, ఇంకా అభివృద్ధి కావాలని నాయకులం సజెషన్స్ ఇస్తున్నాము. మంచి ఉద్దేశ్యంతో చేస్తున్నాం. వాటిని తీసుకోవాలి. క్రిటిసైజ్ చేయాలని ఎవరూ చెప్పలేదు.

డా. అబ్దుల్‌రహమాన్. ఎస్ :- అధ్యక్షా. ఉదయం చాలా బాధపడ్డాము. ఎందుకంటే ఈ రాష్ట్రంలో ఇంత గణనీయంగా పర్సంటేజ్ ముస్లింలు ఉన్నా కూడా ఆర్థికంగా వెనుకబడిన ముస్లిం మైనారిటీల గురించి మట్లాడడానికి అవ్వకాశం ఇవ్వలేదు. వారు. ఇటువంటి పరిస్థితులలో ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వం నడుం కట్టుకుంది. అన్ని వర్గాలలో ఉన్న పేద, బడుగు వర్గాల ప్రజల కోసం వారి ఇబ్బందులను తొలగించడానికి. పవర్టీ లైన్ నుంచి లిఫ్ట చేయడానికి ఈ రోజు ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందించాలి. నగరంలో ఉన్న ముస్లింలే కాదు, వెనుకబడిన ప్రాంతాలైన శ్రీకాకుళం. విజయనగరం, విశాఖలలో ఈ రోజు ముస్లింలలో చంద్రబాబు నాయుడు అంటే మంచి ఒపీనియన్ ఉన్నది. 6.20 ఈ ముస్లింల కోసం ఈ ముఖ్యమంత్రిగారు ఏమి చేస్తారో అని ఎదురు చూస్తున్న సా. ఈ తరుణంలో కొన్ని సూచనలు కూడా చేయాలి. ముఖ్యమంత్రిగారు చెప్పారు రాష్ట్రాభివృద్ధికి ఒక నిర్మాణాత్మకమైన ప్రతిపక్షాల పాత్ర కూడ మనం పోషించవలసిన అవసరం ఉందని. కాబట్టి ఈ తరుణంలో నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను.

హౌసింగ్ స్కీమ్‌లో నిజంగానే మనం 10 శాతం ముస్లిం మైనార్టీలకు కేటాయించాం. కాని ప్రాక్టికల్‌గా ఇంప్లిమెంటేషన్ ఇంకా సర్‌క్యులేట్ కాలేదు. ఎంతో దీక్షా. దక్షతలతో ముందుకు పోవాలన్న ముఖ్యమంత్రిగారు ముందుకు వెలుతున్న తరునంలో కొన్ని చోట్లు అడ్డంకులుంటున్నాయి. ఈ ముఖ్యమంత్రిగారు వాటిని తొలగించి వెంటనే ముస్లిం మైనార్టీల కోసం వారు ఏవయితే వరాలు ప్రకటించారో వాటి అమలు గురించి ఆలోచించవలసిందిగా నేను తమరి ద్వారా వారిని కోరుతున్నాను.

అదేవిధంగా సి.ఎం. ఇ.వై. కార్యక్రమంలో కూడ రాబోయే కాలంలో 10 పర్సెంట్ ముస్లిం మైనార్టీలకు కేటాయిస్తారా ? అదే విధంగా డి.ఆర్.డి.ఎ., జ.ఆర్.డిపి. స్కీమ్స్‌లో కూడా 3 పర్సెంట్ కేటాయించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డి :- సి.ఎం. ఇ.వై స్కీమ్ క్రింద ముస్లిం మైనారిటీల నుండి ఎన్ని అప్లికేషన్స్ వస్తే అన్నిటికి ఫైనాన్స్ చేస్తాం.

డాక్టర్ అబ్దుల్ రహమాన్ ఎస్ :- థాంక్యూ మంత్రిగారు చాల ఉదారంగా ప్రకటించి నందుకు మా మిస్లిం మైనార్టిలందరి తరపున ధన్యవాదాలు అర్పించుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- మైనారిటీలు అంటే ఒక్క ముస్లింలేలేరు. క్రిస్టియన్ కూడా ఉన్నారు.

డాక్టర్ అబ్దుల్ రహమాన్. ఎస్ :- నేను చెపుతాను. క్రిస్టియన్ గురించి కూడ చెపుతాను. అమానుల్లాఖాన్ గారు చాల చక్కగా చెప్పారు. చాల మందికి ఉర్దూ భాష అంటే ఒక అపోహ ఉంది. అది ఏదో ముస్లింల భాష అని కాదు, అధ్యక్షా, Urdu is an Indian language mostly spoken by Muslims నాప్రక్కనే కూర్చొనే యతి రాజారావుగారు. కోదండరెడ్డిగారు చాలా మంది హైదరాబాదులో ఉన్నవారు నాకన్నా ఉర్దూభాషని బాగా మాట్లాడతారు. వాట్ ఐ మీన్ టు సే ఉర్దు భాష కేవలం ముస్లింలదే అని కాకుండా

భారతదేశంలోని అన్ని ల్యాంగ్వేజీలతో బాటు ఉర్దూని కూడా డెవలప్ చేయాలనే దాని మీద శ్రద్ధ వహించాలి. దీనికి తార్కాణం - ఉర్దూ టీచర్ల రిక్రూట్‌మెంట్ దీని గురించి చెప్పాలంటే కొద్దిగా బాధాకరంగా ఉంది. ఉదాహరణకు ఎం.బి.బి.ఎస్ చదివిన మేము ఇంటర్న్‌షిప్‌కి వెళ్ళితే. ఎం. బి.బి.ఎస్ ఎగ్జామ్ పాస్ అయిన తరువాత కూడ సర్వీస్ కమీషన్‌కు వెళ్ళాలి.మార్క్స్ తెచ్చుకోవాలని అంటూ, దానికి కటాఫ్ మార్క్స్ పెడతారు. ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ సార్. మాట్లాడనీయండి. 85 మార్కులకు ఒక 50 మార్కులు కటాఫ్ పెడతారు. 50 మార్కులు రానిదే వారిని పాస్‌చేయకూడదు అనే విధానం మాత్రం తప్పుడు విధానం. ఎందుకంటే టీచర్స్ చెప్పవలసింది ఉర్దూ. దానికి రప్యా ప్రెసిడెంట్ ఎవరు అని అడగనక్కర్లేదు. అతనికి ఉర్దూ భాషలో మినిమమ్ ల్యాంగ్వేజ్ ఉంటే సరిపోతుంది. కాబట్టి అవిధంగా వారికి రిలాక్షేషన్ చేసి ఉర్దూ టీచర్లను రిక్రూట్ చేసుకోవాలని ఉర్దూ టీచర్లు లేకపోతే ఉర్దూ భాషని చదవలేరు. కాబట్టి ముఖ్యమంత్రిగారు దీని మీద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొంటారని నేను అనుకొంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :-ఇంక 5 నిమిషాలు మాత్రమే తీసుకోండి.

డాక్టర్ అబ్దుల్ రహమాన్ ఎస్ :- సార్ 220 మంది ఉన్నారు. అందులో ఒకడిని మాట్లాడుతుంటే, 15 నిమిషాలు ఇవ్వక పోతే, ఎస్.సి,. ఎస్.టి. ఫైనాన్స్ కార్పొరేషన్ల నుండి వారికి ఎట్లా లోన్స్ ఇస్తారో, అట్లాగే మా మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి ఎక్కువ మార్జిన్ మనీ రిలీజ్ చేయాలి. గవర్నమెంట్ మార్జిన్ మనీని రిలీజ్ చేసినప్పటికీ ముస్లింల బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేటట్లు తిరిగి తిరిగి చివరికి మహాప్రభో ఈ లోన్స్ వద్దు పాడు వద్దు అని వదిలి వేసుకున్న దుష్టాంతాలు ఈ రాష్ట్రమంతటా ఉన్నాయి. కాబట్టి.నేను అడిగేది ఏమిటంటే, కనీసం యాంటి పావర్టీ ప్రోగ్రాంలో అయినా డైరెక్టుగా ప్రభుత్వం నుండి లబ్ధిదారులకు 10 వేల రూ.ల ఋణం అందచేసే సదుపాయం కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను, అయితే ఇందులో రెండు పాయింట్స్ ఉన్నాయి. వైట్ రేషన్ కార్డు పొందేందుకు అర్హతగా వార్షికాదాయం 6 వేల రూపాయల నుండి 11 వేల రూ.లు 12 వేల రూ.లు పెంచారు. అయితే ఇక్కడ దారిద్ర్య నిర్మూలన కార్యక్రమం క్రింద మీరు ఇచ్చే 10 వేల రూ.లు ఋణం పొందాలంటే లబ్ధిదారుని ఆదాయం సంవత్సరానికి 6 వేల రూ.లు నిర్ణయించారు. కాబట్టి దీనిని ఒకసారి గమనించి, దానిని 6 వేల రూ.ల .నుండి 12 వేల రూ.లకు మార్చవలసిందిగా కోరుకుంటున్నాను. అట్లాగే స్వయం ఉపాధి కల్పన కార్యక్రమం క్రింద ప్రస్తుతం సంవత్సరాదాయం 6 వేల రూ.లనుండి 18 వేల రూ.లు ఉన్న దానిని 12 వేల రూ.ల నుండి 36 వేల రూ.లకు పెంచవలసిందిగా తమరి ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుకుంటున్నాను.

ఈ ముఖ్యమంత్రిగారి అధ్వర్యంలో మంత్రివర్గం ఏర్పడిన తరువాత, మొట్ట మొదటి సారిగా మైనార్టీస్ వెల్ఫేర్ శాఖను, ముస్లిం మైనార్టీలకు ఎంతో తోడ్పడాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ తరుణంలో వారు ఇంకా రాబోయే కాలంలో తమిళనాడు, కేరళలో ముస్లింలకు ఏవయితే సదుపాయాలో కల్పిస్తున్నారో, ఏ విధంగా అయితే ఆ రాష్ట్రాల్లో ముస్లింలను బిసిలోచేర్చి, రిజర్వేషన్ సౌకర్యం కల్పించారో, వాటన్నింటిని కల్పిస్తూ, ముస్లిం

ప్రజల మనస్సుల్లో పర్మినెంట్‌గా చంద్రబాబునాయుడు గారు నిలిచిపోయే విధంగా చర్యలు తీసుకోవాలని నేను కోరుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు అర్పించుకుంటూ సెలవు తీసుకొంటున్నాను.

డాక్టర్ ఎస్. ఎ. ఖలీల్ భాషా:- అధ్యక్షా, మన రాష్ట్రంలో సుమారు 15 లక్షల మంది మైనార్టీస్ ప్రజలున్నారు. వీరిలో చాల మంది దారిద్ర్యంలో నివసిస్తున్నారు. ఆదీయును గాక, ఈ ప్రజల్లో నిరక్ష రాస్యత ఇగ్నోరెన్స్ చాల ఎక్కువగా ఉండటం వల్ల చాల కష్టాల్లో ఈ ప్రజలున్నారు. అదియును గాక 80 శాతం వరకు ప్రజలు దారిద్ర్య రేఖకు క్రింద ఉన్నారు. స్వాతంత్ర్యానికి ముందు మైనార్టీప్రజల్లో బ్యాక్‌వర్డ్‌నెస్ ఉండికాని, ఈ 50 సంవత్సరాల్లో సోషల్ బ్యాక్‌వర్డ్‌నస్‌తో బాటు, ఎకనామికల్ అండ్ ఎడ్యుకేషనల్ బ్యాక్‌వర్డ్‌నెస్ కూడా వచ్చేశాయి. ఎందుకంటే ఇంతవరకు ఏలిన ప్రభుత్వాలు మైనార్టీలను అశ్రద్ధ చేశాయి. దాని వల్ల వారు చాల వెనుకబడిపోయారు, అదియును గాక ఇన్ని సంవత్సరాలుగా మైనార్టీ ప్రజల్ని ఎక్స్‌ప్లాయిట్ అండ్ చీటింగ్ చేశారు. కాని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత వచ్చిన ప్రభుత్వాలు మైనార్టీలకు ఎన్నో ప్రామిస్‌లు చేశాయి. ఆచరణలోపెట్ట లేదు. అందుకే ఈ రోజు మైనార్టీస్ ఈ దుస్థితికి చేరుకున్నారు. అదియును గాక మైనార్టీల్లో చాలామందికి ఈ ప్రభుత్వాల పైన నమ్మకం తగ్గుతూ వస్తున్నది. వారిలో ఒక భావం ఏర్పడిపోయింది. ప్రతివిషయంలోనూ వీరిని చిన్న చూపు చూస్తున్నారనే భావన ఏర్పడుతున్నది. అటువంటి సమయంలో చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి వచ్చిన తరువాత ముస్లిం మైనారిటీలకు హౌసింగ్ ప్రోగ్రామ్‌లో 10 శాతం పట్టాలు ఇవ్వడం, డిస్ట్రిక్ట్ సెంటర్లలో షాదీ ఖానాలు ఏర్పాటు చేయడం వల్ల ఇప్పుడు వారిలో ముఖ్యమంత్రిగారి మీద ఒక నమ్మకం ఏర్పడింది. ఈ దినం మైనార్టీస్‌కు ఒక నాయకుడు ఉన్నాడు. మా కష్టాలు అర్థం చేసుకొనే నాయకుడు ఉన్నాడు. మాకేమి భయం లేదు, కాబట్టి మేము కూడ ముందుకు వెళ్ళి ఈ రాష్ట్రాభివృద్ధితో పాలుపంచుకొంటామనే ఉద్దేశంతో ఈ మధ్యనే ఏర్పడుతున్నది.

తరువాత ప్రభుత్వ పరంగా డిస్ట్రిక్ట్ లెవెల్స్‌లో కలెక్టరు మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారులు మైనార్టీలకు స్కీమ్‌ను అందచేస్తున్నారా లేదా ఏ మోతాదులో అందుతున్నాయి. అసలు మైనార్టీస్ స్కీమ్స్ ప్రజల దగ్గరకు వెళ్లుతున్నాయా లేదా అనేది తెలునునో తెలియదో అర్థం కావడం లేదు. అందుకని అ మైనార్టీస్ వెల్ఫేర్ ప్రాబ్లమ్స్‌ను ఆయా డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ బోర్డులో డిస్‌కషన్‌కు పెట్టవలసిన అవసరం ఉంది. అదియును గాక, మైనార్టీస్‌కు సంబంధించిన విషయాలు రివ్యూకు వచ్చినప్పుడు తప్పకుండా మైనార్టీల ప్రజా ప్రతినిధులను పిలవవలసిన అవసరం ఎంతో ఉంది.

అంతేగాక, చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత జిల్లాలో ఉండే మైనార్టీ ప్రజల కష్ట సుఖాలు తెలుసుకుని వాటి ఉపశమింప చేసే ఉద్దేశ్యంతో మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్‌ను డిస్ట్రిక్ట్‌ల్లో ఏర్పాటు చేయడం జరిగింది., నేను మొన్ననే మైనార్టీస్ వెల్ఫేర్ సెక్రటరీ గారిని కలిసాను. రెండు మూడు డిస్ట్రిక్ట్‌ల్లో మాత్రమే ఏర్పాటు చేశాం. తొందరలోనే మిగతా డిస్ట్రిక్ట్‌ల్లో కూడా ఏర్పాటు చేస్తామని కూడా వారు చెప్పడం జరగింది

6.30 సా. తరువాత విద్యాపరంగా ఈరోజు మైనారిటీలు చాలా వెనుకబడి ఉన్నారు. ఎందుకంటే, సంవత్సరాల తరబడి ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన ప్రభుత్వాలు ఉర్దూను నిర్లక్ష్యం చేయడం జరిగింది. పాఠశాలల్లో ఉర్దూ టీచర్లు పోస్టులను భర్తీ చేయలేదు. టీచర్లుంటే పుస్తకాలు లేవు. విద్యాపరంగా మైనారిటీలు వెనకబడి ఉన్నారు. వీరి ఎడ్యుకేషనల్ బ్యాక్ వర్డునెస్సును తగ్గించి వారినికూడా విద్యావంతులను చేసి, మెయిన్‌స్ట్రీములో కలపడం కోసం శ్రీ చంద్రబాబునాయుడు గారు త్వరలోనే 300 టీచరు పోస్టులు భర్తీ చేస్తున్నారు,. మార్చి నెలలోనే ఇది జరుగతుంది. అవే గాక ఉర్దూ పోస్టులు ఖాళీగా ఉన్నవి కూడా వేలో పూర్తిచేస్తామని మాట యిచ్చారు. అది కూడా పూర్తి చేయడం జరగుతుంది. ఎందుకంటే రాష్ట్రంలో ఎక్కువ మంది విద్యావంతులై ఉండి వేలాదిమంది విద్యావంతులైతేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అంతమందిలో ఒక సెక్షను వారు విద్యావంతులు కాకపోవడం రాష్ట్రానికి నష్టం కలిగిస్తుందని, ముఖ్యమంత్రి గారు చొరవ చూపుతున్నారు. వారికి నా ధన్యవాదాలు.

మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు రూ. 10 కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ 10కోట్లు మైనారిటీ ప్రజల అవసరాలను తీర్చడానికి అవసరమైన వారికి చేరడం లేదు. ఫైనాన్సు స్కీము గురించి మైనారిటీ ప్రజలకు అవగాహనలేదు. ఎన్.జి. ఎస్.ఇ కార్పొరేషన్ వారు ఆ ప్రజలు ఎక్కువ వున్నచోటుకువెళ్ళి మేళాలు ఏర్పాటు చేసి, ఆ స్కీమ్సు గురించి చెబుతున్నారు. నిరుద్యోగులకు సహాయం చేస్తున్నారు. కాని మైనారిటీ కార్పొరేషన్ కూడా మైనారిటీలు ఎక్కువ ఉన్న ప్రాంతాలకు వెళ్లి వారిలో అవగాహన కల్పించి స్కీమ్సు గురించి విశదపరిస్తే గాని వారిలో అవగాహన రాదు. పరిశ్రమలో మైనారిటీల ఇన్‌వాల్వుమెంటు చాలా స్వల్పం. కుటీర పరిశ్రమలకు వారు కూలీలుగా వెళ్ళిపోతున్నారు. ఫైనాన్స్ స్కీము గురించి వారికి తెలియకపోవడం ఒకకారణం అయితే, బ్యాంకు సెక్యూరిటీ చూపించలేక పోవడం మరో కారణం, మైనారిటీ ఫైనాన్సు కార్పొరేషన్ మార్జిన్ మనీ కేవలం 20 శాతం ఇవ్వడం, బ్యాంకు షేరు 80శాతం ఉండడం వల్ల మైనారిటీలకు సహాయం చేయడానికి ముందుకు రావడం లేదు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని మైనారిటీ కార్పొరేషను నుంచి మార్జిన్ మనీ 50 శాతం పెంచాలి. అప్పుడే ఇది 100 శాతం విజయవంతం అవుతుంది.

అలాగే ఎడ్యుకేషనల్ రిలాక్షేషన్ కూడా ఇవ్వాలి. మైనారిటీ ప్రజలుచాలామంది ఆటో మొబైల్స్ మరియు ట్రాన్సు పోర్టు రంగాలలోపని చేస్తున్నారు. ఒక మెకానిక్కును తీసుకొంటే ఒక మెకానికల్ ఇంజనీరు (గాడ్యుయేట్) చేయలేని పనిని ఆ చదువురాని వ్యక్తి చేస్తున్నాడు. అతడి అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ఎడ్యుకేషనల్ రిలాక్షేషను ఇచ్చి లోన్సుఇవ్వాలి. చాలామంది మైనారిటీ పిల్లలు ఆటోమొబైలు రంగంలో పనిచేయడం వల్ల వారికి వ్యాధులు కొన్ని వస్తున్నాయి. వారు దారిద్ర్య రేఖ క్రింద దరిద్రంలో ఉన్నారు. వారు వైద్యం చేయించుకొనే పరిస్థితిలో లేరు. వీరిని వైద్య శిబిరాలు నడిపి ఆదుకోవాలని కోరుకుంటున్నాను.

మైనారిటీలు మహిళలు చాలా పేదరికంలో పట్టణాలలో నివశిస్తున్నారు. వీరిని దృష్టిలో వుంచుకొని ఆదుకోవాలని కోరుతున్నాను.

మొట్ట మొదటి సారిగా 1995 లో వక్ఫ్ బోర్డు యాక్టును ఈ దేశంలోనే అమలు చేయండి. ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు గారు. ఇది సభాముఖంగా చెబుతున్నాను. 1-1-95 నుంచి ఇది అమలులోకి వచ్చింది. వచ్చినవెంటనే ముఖ్యమంత్రిగారు చెప్పిన విధంగా వక్ఫ్ బోర్డు ఆస్థులను కాపాడే ఉద్దేశంతో ఒక కోటి రూపాయలను మసీదుల రిపేర్లకు కేటాయించారు. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా ఈ ప్రక్రియ అమలు జరిగింది. ఒక కోటి రూపాయలలో ఒక్కపైసా కూడా దుర్వినియోగం కాకుండా మసీదులకు పంచడం జరిగింది. వక్ఫ్ బోర్డులో రు. 35 వేల ఆస్తులున్నాయి. ఒక లక్ష 33 వేల ఎకరాల భూములు బోర్డుకు ఉన్నాయి. కాని వీటిల్లో చాలా ప్రాపర్టీస్ దురాక్రమణలకు గురయ్యాయి. ఎందుకంటే బోర్డుకు దురాక్రమణ దారునికి వెలివేసే అధికారం లేదు. ఉదాహరణకు సాగరటాకీసు వెనుక గ్రేవ్స్ ఉన్నాయి. వాటిని డీస్ట్రాయ్ చేస్తూ ఉంటే బోర్డు పోలీసులకు కంప్లయింటు ఇచ్చారు. కాని ఆ రిపోర్టును ఇంతవరకూ పోలీసులు రిజిస్టరు చేసుకోలేదు. ఈ విధంగా ఎన్నో ఆస్థులు దురాక్రమణకుగురయ్యే ప్రమాదం ఉంది. గుంటూరులో జామియామసీదు భూములు 250 ఎకరాలున్నాయి. వీటిలో 54 ఎకరాల భూమిని ప్రభుత్వం ఎక్వయిర్ చేసి పేదలకు పట్టాలుగా ఇచ్చింది. కాని 15 ఏళ్ళ నుంచి ఆ సంస్థ వారు కోర్టులో కొట్లాడేరు. కాంపెన్సేషను ఇవ్వలేదు. ఇలా చాలా ఆస్తులు దురాక్రమణకు గురవుతున్నాయి. 1995 యాక్టులో లొసుగులను కరెక్టు చేయాలి. ఈ దినం చిన్నముసిసిపాలిటీ లో పని చేసే ఒక కమీషనరు దురాక్రమదారుణ్ణు 5 నిమిషాలలో బయటకు వెలివేసే అధికారం ఉంది కాని ఈ రాష్ట్రంలో ప్రాపర్టీస్ 35 వేల పాపర్టీస్ కంట్రోల్‌లో ఉన్న బోర్డులకు మాత్రం అధికారం లేదు. బోర్డుకి ఎవిక్షను ఆర్డర్సు యిచ్చే అధికారం ఇవ్వాలని కోరుకుంటున్నాను. వక్ఫ్ బోర్డు కోర్టు కేసులు పరిశీలిస్తే అమీర్‌పేటలో 3 ఎకరాల చిల్లర ఆస్తులు అంజుమన్ ఇస్లామియా (కర్నూలు) వారికి ఉన్నాయి. అక్కడ కొంతకాలం ఉర్దూ కాలేజీ నడిపేవారు. కొన్ని సంవత్సరాలుగా కాలేజీని ఆపివేశారు. హైదరాబాదు - రాజకీయ నాయకులు దురాక్రమణ చేసి కొట్లు, గుడిసెలు అక్కడ వేశారు. కోర్టు వారు చెరొకరికు 50 శాతం. అంజుమన్ ఇస్లామియాకు 40 శాతం అని జడ్జిమెంటు ఇచ్చారు. మనం చేయాల్సింది వక్ఫ్ ఆస్తులను రెండు కంట్రోల్ యాక్టు నుంచి మినహాయించాలని కోరుకుంటున్నాను. వివిధ కోర్టులలో 1200 కేసులు పెండింగు ఉన్నాయి. వీటి స్పీడ్ డిస్పోజల్ కోసం వివిధ ప్రాంతాలలోట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేసి సహాయ పడాలని కోరుతున్నాను.

6.40 సా.

తెలంగాణా రీజియన్‌లో చాలా ఆస్తులు వక్ఫ్ బోర్డు రికార్డులో ఉన్నవి గవర్నమెంటు పోరంబోకుగా నమోదు కావడం వల్ల ప్రజలకు పట్టాలుగా ఇవ్వడం జరిగింది. వక్ఫ్ బోర్డు ఆస్తుల విషయంలో రెవిన్యూ రికార్డ్సును రీకన్సియలైజేషన్ చేయవలసిన అవసరం ఎంతయినా ఉన్నది. ఇది జరగకపోతే బోర్డుకు ఉన్న ఆస్తులు పేపర్ పైన ఉండటమే కానీ అక్కడ రియాలిటీలో ఏమీ ఉండవనీ నేను విన్నవించుకొంటున్నాను. ఇప్పుడు బోర్డు ఆస్తులు ఎన్ని నష్ట పోయామో ఎన్నిమిగిలి ఉన్నాయనేది తెలుసుకోడానికి సీ సర్వే చేయవలసిన అవసరం ఎంతయినా ఉన్నది. ఇంతవరకు టీడీపీ ప్రభుత్వంలో ఎక్కడా వక్ఫ్ బోర్డు ఆస్తులు దుర్వినియోగం కాలేదు. ఈ వక్ఫ్ బోర్డు ఆస్తులనుఅభివృద్ధి చేసుకోవాలసిన అవసరం ఉన్నది. ఎక్కడయితే ఇన్‌కం జనరేట్ చేయని ఆస్తులు కాని

దురాక్రమణకు గురి అయ్యే ప్రమాదం ఉన్న ఆస్తులను కానీ అమ్మి వివిధ మైనారిటీ ప్రజల అభివృద్ధికి ఉదబ్బును ఉపయోగించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను..

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు :- అధ్యక్షా...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్, తమరు ఎలా చేయాలి సర్.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఇప్పుడు ఏమి పాయింట్ ఆఫ్ ఆర్డర్?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- క్లారిఫికేషన్ అడగండి విద్యాసాగరరావు గారికి చాలా అభిమానం ప్రేమ మైనారిటీస్ మీద ఉన్నది. అందుకనే బాబ్రీ మసీదును కూలగొట్టించారు. మరల ఇప్పుడు మాట్లాడాలని చాలా కుతూహలంగా ఉన్నారు. అందుచేత ఏమయినా ఉంటే సప్లిమెంటరీస్‌లో అడగవచ్చు. దయ చేసి కూర్చోండి.

శ్రీ సిహెచ్. విద్యసాగరరావు :- సీరియస్ అయిన విషయం సర్. When I raise a point of order you must allow it, Sir. only one word. It is a very valid point I will show it. Only one sentence.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- ఏమి సీరియస్ లేదు. మీరు మైనారిటీస్ విషయం వస్తేనే సీరియస్ అయిపోతున్నారు. దయచేసి కూర్చోండి.

Sri Ch. Vidyasagar Rao :- Sir, in the inerests of Muslims minorities I am trying to tell. When I say point of order I want to just quote as per the constitution.

శ్రీ ఎం. కోదండరెడ్డి :- అధ్యక్షా. ఖలీల్ భాషాగారు మాట్లాడేప్పుడే నేను తమరిని పర్మిషన్ అడిగాను. తమరు ఇస్తామన్నారు. నేను సజషన్స్ఇస్తాను.

డాక్టర్ అబ్దుల్ రహమాన్ ఎస్ :- సి.ఎం గారు లేచి నిలబడ్డారు. సర్.

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు :- ఆర్టికల్ 29.

(టి.డి.పి నుండి అంతరాయం)

నేను సి.ఎం గారిని గౌరవించి కూర్చుంటాను సర్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- ఇది సభ్యత కాదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- పాయింట్ ఆప్ ఆర్డర్ సర్.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- సి. ఎం. గారు లేచిన తరువాత ఏమి పాయింట్ ఆఫ్ ఆర్డర్ అండీ. నేను మీకు అవకాశం ఇస్తాను. ఇప్పుడు సి.ఎం గారిది అయిపోనివ్వండి.

శ్రీఎం. కోదండరెడ్డి :- నాకు అవకాశం ఇస్తాను అన్నారు.

శ్రీ డి. నాగేందర్ :- ఒక నిమిషం సమయం ఇవ్వండి సర్, సజషన్ ఇస్తానని అంటున్నారు. పెద్ద మనిషి లేచి సజషన్స్ ఇస్తామంటే సమయం ఇవ్వకుండా ఉండడం భావ్యం కాదు సార్.

డా. అబ్దుల్ రహమాన్ ఎస్. :- సి. ఎంగారు పెద్దమనిషి కాదా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- సి.ఎం గారి రిప్లయి అయినతరువాత క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- కోదండరెడ్డి గారు పెద్ద మనిషి కాబట్టే కూర్చున్నారు అదే నాగేందర్ గారు అయితే కూర్చోకుండా గలాటా చేసేవారు. అదే ఇద్దరికీ డిఫరెన్స్ ఆయన పెద్దరికాన్ని ఆయన నిలబెట్టుకున్నారు. ఆయన సజషన్స్ నాకు అవసరం నా రిప్లయి అయిన తరువాత క్లారిఫికేషన్ అడగమనండి. దానికి కూడా సమాధానం చెబుతాను. మైనారిటీ వెల్ఫేర్ మీద చాలా మంది అన్ని పార్టీల వారు మాట్లాడారు. ముఖ్యంగా బి.జె.పి సభ్యుడు బాలాజీ గారు మాట్లాడుతూ బాగా సపోర్ట్ చేశారు. కాని అప్పట్లో విద్యాసాగరరావుగారు సభలో లేరు కాబట్టి ఇప్పుడు ఆయనకు పాయింట్ ఆఫ్ ఆర్డర్ జ్ఞాపకం వచ్చి ఏదో అడ్డం పెట్టాలని మరల ప్రయత్నం చేస్తున్నారని తెలియ చేసుకొంటున్నాను. మైనారిటీ వెల్ఫేర్ అన్నా మైనారిటీస్ అన్నా బి.జె.పి.కి జ్ఞాపకం వచ్చేది పాయింట్ ఆఫ్ ఆర్డర్ తప్ప ఇంక వేరే ఈ హౌస్‌లో రాదు. అందుకని ఇమీడియట్‌గా పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను లేవనెత్తుతున్నారు. అధ్యక్షా, ఈ రోజు మైనారిటీస్ విషయం ఆలోచించినప్పుడు ముస్లింలు కాని క్రిష్టియన్ కానీ, అదర్ మైనారిటీస్‌ను ఈ రాష్ట్రంలో మెయిన్‌స్ట్రీమ్‌లోకి తీసుకోవలసిన అవసరం ఎంతయినా ఉన్నది. ఎవరియితే మైనారిటీలుగా ఉన్నారో వారినందరిని మెయిన్ స్ట్రీమ్‌లో తీసుకు రావడం కోసం అన్ని రంగాలలో వారిని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకువస్తే తప్పమనతో కలవలేని పరిస్థితి వస్తుందని తెలియ చేసుకొంటున్నాను. అందుకని ఆర్థికంగా కాని, సాంఘికంగా కానీ, ముఖ్యంగా విద్యాపరంగా కాని మైనారిటీస్ చాలా వరకు వెనుకబడి ఉన్నారు. ఈ రోజు అందరికంటే కూడా మైనారిటీ మహిళలు చదువు విషయంలో చాలా వెనుకబడి ఉన్నారు. ఈ ఇన్ బ్యాలెన్స్‌ను బ్యాలెన్స్ చేయవలసిన బాధ్యత అందరిపైన ఉన్నది. అయితే ఈ రోజు కాంగ్రెస్ సభ్యులు, మిగతా పార్టీల వారందరు కూడా మాట్లాడుతున్నారు. అయితే గతంలో ఏమీ చేయకుండా ఈ రోజు మేము ఏమీ చేయలేదని మేము మట్లాడకమునుపే వారు వాకౌట్ చేయడమో లేకపోతే అసమస్యపైన ఎన్ని గంటలో వేస్ట్ చేయడం తమరు చూస్తున్నారు. మైనారిటీ వెల్ఫేర్ బోర్డ్‌లో 1993-94వ సంవత్సరంలో కాంగ్రెస్ వారు రు. 2కోట్లు 1994-95 వ సంవత్సరంలో రు. 1 కోటి 87 లక్షలు ఖర్చు పెట్టారు. రెండు సంవత్సరాలలో వారు ఖర్చు పెట్టింది రు. 3 కోట్ల 94 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టారు. అదే మాదిరిగా తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరూత 1995-96 వ సంవత్సరంలో రు. 5 కోట్ల 10 లక్షలు ఖర్చు పెట్టాము. ఈ సంవత్సరంలో రు. 24 కోట్లు బడ్జెట్‌లో పెంచి 1996-97 వ సంవత్సరంలో రు. 13 కోట్లు ఇప్పటికే రిలీజ్ చేశాము. ఈ విధంగా రు. 18.10 కోట్లు ఈ రెండు సంవత్సరాలలో ఖర్చు పెట్టడం జరిగిందని తెలియ చేసుకొంటున్నాను. 1984 వ

సంవత్సరం నుండి 1994 వ సంవత్సరం వరకు వారు ఖర్చు పెట్టింది రు. 10.80 కోట్లు. ఈరోజు ఇప్పటికే రు. 13 కోట్లు రిలీజ్ చేశామని తెలియ చేసుకుంటున్నాము. ఇవన్నీ ఆలోచించినప్పుడు రోజు వారు అధికారంలో ఉన్నప్పుడు ఏమి చేయలేదు. అందుకని నేను ముఖ్యమంత్రి అయిన తరువాత మైనారిటీలకు ఒక పాలసీని ఇంప్లిమెంట్ చేస్తే బాగుంటుందని టైం టు టైం రివ్యూ చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ పాలసీని అనౌన్స్ చేశామని తెలియ చేసుకొంటున్నాను. ఈ రోజు కొద్ది మంది సభ్యులు బడ్జెట్ విషయంలో మాట్లాడినప్పుడు నేను స్పష్టం చేశాను. ఇంకా కొంత మంది ఓవైసీగారు అమానుల్లాఖాన్ గారు ఇంకా ఎక్కువ కేటాయించాలని అడుగుతున్నారు. ఈ సంవత్సరం మనకు ఆర్థిక ఇబ్బందులు వచ్చాయి. ఇప్పటికే రు. 13 కోట్లు రిలీజ్ చేశాము. ఇంకా అవసరం అయితే ఎక్కువ రిలీజ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇంకా ఒక నెల సమయం ఉన్నది రాబోయే సంవత్సరంలో రు. 25 కోట్లే గాకుండా ఇంకా ఎక్కువ ఖర్చు పెట్టడానికి నేను ప్రయత్నం చేస్తాను. ఖర్చు పెడతానని తెలియ చేసుకొంటున్నాము.

అదేవిధంగా 10 శాతం హౌసింగ్ అని చెప్పారు. నేను మంచి ఉద్దేశ్యంతో ఇచ్చాను. ఇంప్లిమెంట్ చేసి తీరుతామని చెబుతున్నాను. ఒకవేళ ఏ నియోజకవర్గంలో అయినా సరే మైనారిటీస్‌లేకపోతే తప్ప వీలైనంతవరకు తప్పని సరిగా 10 శాతం ఇంప్లిమెంట్ చేయాలి. ఆ విధంగా ఇంప్లిమెంట్ చేయాలని మరల ఆదేశాలు ఇస్తాను. దానిని పర్సనల్ గా మానిటరీ చేస్తామని తెలియ చేసుకొంటున్నాను.

ఇకవక్ఫ్ బోర్డు గురించి మాట్లాడారు. ఈ రోజు వక్ఫ్ బోర్డుకు సంబంధించి 35 వేల ఇనిస్టిట్యూషన్స్ ఉన్నాయి. 1.33 లక్షల ఎకరాల భూమి చాలా ఖరీదు అయిన భూమి వక్ఫ్ బోర్డు క్రింద ఉన్నది. ఈప్రాపర్టీ అంతా అన్యాక్రాంతం అవుతూ ఉన్నది. దీనిని కాపాడాలని నిశ్చయంతో ఉన్నాము. అందుకని ఎండోమెంట్స్ యాక్ట్ ప్రకారం ఈ యాక్ట్ తేవాలని ఆలోచిస్తున్నాం. యాక్ట్ రడీగా ఉన్నది. రేపే ఇంటరెస్ట్ ఉన్నమైనారిటీ సభ్యులు కూర్చుని
6.50 | ఒకే అంటే నెక్స్ట్ డే ఈ హౌస్‌లో పెడతాము. అది కూడా ఇమ్మీడియట్‌గా ఫైనలైజ్
సా॥ | చేస్తామని తెలియ చేస్తున్నాను. వాక్ఫ్ ట్రిబ్యునల్ గురించి చెప్పారు. ఆ విషయానికి సంబంధించి నేను ఇప్పుడే సంతకం పెట్టాను. ఇది కూడా కాన్‌స్టిట్యూట్ చేస్తున్నాము. ఎవరైనా ఈ ప్రాపర్టీస్ మిస్ -యూజ్ చేస్తే ట్రిబ్యునల్‌కు ఇమ్మీడియట్‌గా పోవడం కోసం. ఇది కూడ ఫైనలైజ్ చేశాము. అది ఇమ్మీడియట్‌గా ఎఫెక్ట్‌లోకి వస్తుంది.

అదే మాదిరిగా ఓల్డ్ సిటీలో మీరాల దర్గా కోసం రు. 35.00 లక్షలు ఖర్చుపెట్టి పని చేయిస్తున్నాము. అది మీరు చూస్తూనే ఉన్నారు. అదే కాకుండా ఇంతకు ముందు సభ్యులు మాట్లాడినప్పుడు ఇంకొక దర్గా అన్యాక్రాంతం అవుతోందనే విషయం ఒవైసీ గారు చెప్పారు. దానిమీద నేను కాన్‌సన్‌ట్రేట్ చేస్తున్నాను. అక్కడ కొంతమంది ఇళ్లు కట్టుకున్నారు. ఇంకా కొంత ప్రాపర్టీ ఉంది. అది ప్రొటెక్ట్ చేయడం కోసం చర్యలు తీసుకుంటున్నాము. మీర్ మహ్మద్ అత్తాపూర్ విలేజ్ రాజేందర్ నగర్‌లో మొత్తం 400ఎకరాలు ఉంది. అక్కడ ఇప్పటికే ల్యాండ్ గ్రాబర్స్ 1664 మంది ఎన్‌క్రోచ్ చేశారని ఇన్‌ఫర్మేషన్ వచ్చింది. నేను

వీరిపైన యాక్షన్ తీసుకుని, మిగిలిన ప్రాపర్టీని ప్రొటెక్ట్ చేయడం కోసం ఇమ్మీడియట్ యాక్షన్ తీసుకుంటామని చెబుతున్నాను.

గుట్టల బేగంపేట విషయంపైన again Iam telling that Iam very firm on the issue and there is no question of going back. ఆదేవిధంగా సెకండ్ లాంగ్వేజ్ గురించి చెప్పారు. నేను ఎప్పుడో చెప్పాను. ఇంప్లిమెంటేషన్ అవుతోంది. ఇంకా కొన్ని జిల్లాలలో లోతుగా పోవాలంటే ఇది ఎప్పటి నుంచో వచ్చింది కాబట్టి కొంచెం ఆలస్యమవుతోంది. కాని ఇంప్లిమెంట్ చేయాలని స్పష్టమైన ఆదేశాలుఇవ్వడం జరిగింది. ఎక్కడ ఇంప్లిమెంటేషన్ జరగడం లేదో మీరు చెబితే దానిమీద యాక్షన్ తీసుకొంటాము.

ఇంకా కొన్ని జిల్లాలలో ఉర్దూను 2వ లాంగ్వేజ్‌గా డిక్లేర్ చేయమని కోరుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా ఇంకా కొన్ని తెలంగాణా జిల్లాలలో దీనిని డిక్లేర్ చేయమని ఉన్నారు ముందు ఇది స్టెబిలైజ్ చేసిన తరువాత వాటి గురించి ఆలోచిద్దామని మీకు తెలియ చేసుకుంటున్నాను.

మొట్ట మదటిసారిగా హైదరాబాదులో ఉర్దూ యూనివర్సిటీ వస్తోంది. నేను మొన్న మినిష్టరుగారితో మాట్లాడాను. నేషన్‌ల్ లెవెల్‌లో మొదటిసారిగా ఉర్దూ యూనివర్సిటీని తెచ్చిన ఘనత యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి తెలుగు దేశం ప్రభుత్వానికి దక్కింది. ఆ రోజులలో ఎన్ని సంత్సరాలు యాజటేషన్ చేశారు. హైదరాబాదులో ? ఆ రోజులలో ఉర్దూ బచావో అని ఎలక్షన్ల ముందు గుర్తుకు తెచ్చుకుని ఎలక్షన్లు అయిపోయిన తరువాత మరచిపోయారు. ఇంక మీకు ఆ సమస్యలేదు. ఇంక మీకు 'బచావో' గురించి పాటు పడే అవసరం లేదని చెబుతున్నాను.

(నవ్వులు)

మామిత్రులు కాంగ్రెస్ బచావో గురించి చెబుతున్నారు కాని నేను మాట్లాడడం లేదు.

ఇప్పుడే చాలా మంది మిత్రులు చెప్పారు. ఎలాంటి సమస్యలనైనా మనం పరిష్కరించుకునేటప్పుడు, సమస్యలు ఏమి చెబుతున్నారో, వాటిని మనం పరిష్కరించు కోవలసిన అవసరం ఉంది.ఉర్దూ టీచర్ పోస్టులు కొన్నిఖాళీగా ఉన్నాయి. అది మీరు చెబుతున్నట్లుగా 1400 పోస్టులు కాదు. మీమాదిరిగా మాకు దాపరికం లేదు. ఇక్కడ ఏ మాత్రం దాపరికం లేని ప్రభుత్వం ఉంది కాబట్టి 800 పోస్టులున్నాయని తెలియ చేసుకుంటున్నాను. ఇంతకు ముందు రెహమాన్‌గారు ఇంకా కొంత మంది గౌరవ సభ్యులు మాట్లాడినపుడు చెప్పారు. ఇంటర్వ్యూలలో కాని, రిజెన్ ఎగ్జామ్స్‌లో కాని 'కట్ ఆఫ్' మార్కులు తీసుకున్నారు కాబట్టి చాలా మంది రావడం లేదని చెప్పారు. అందుకని మేము ఆర్డర్ ఆఫ్ ప్రయారిటీని తీసుకుని మే నెలలోపల 800 పోస్టులను భర్తీ చేయడం జరుగుతుంది. వచ్చేఅకడమిక్ ఇయర్ లోపలే పోస్టింగులు ఇవ్వడం జరుగుతుందని తెలియచేస్తున్నాను.

(చప్పట్లు)

ఈరోజు ఎడ్యుకేషన్ విషయంలో కొన్ని డిసిషన్స్ తీసుకోవడం జరిగింది. నెక్స్ట్ ఆకడమిక్ ఇయర్ లోపల 3 పాలిటెక్నిక్ కాలేజీలను కర్నూలు వికారాబాదు, తెనాలి లలోస్టార్ట్ చేస్తున్నాము. నంద్యాల, గుంటూరు, నిజామాబాదు 3 ఐ.టి.ఐ.లను స్టార్ట్ చేస్తున్నాము. 4 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను అప్‌గ్రేడ్ చేశాము. జూనియర్‌కళాశాలలుగా అవి హైదరాబాద్, కర్నూలు, గుంటూరు, నిజామాబాదు, లలో అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. అదేవిధంగా 3 న్యూ రెసిడెన్షియల్ స్కూల్స్ ను కూడా స్టార్ట్ చేస్తున్నాము. అవి రంగారెడ్డి, మెదక్, కడప జిల్లాలలో స్టార్ట్ చేస్తున్నాము.

శ్రీ ఎస్ నరసింహారెడ్డి :- సర్, మీరు నల్గొండలో ఒకటి ఇస్తానని ప్రామిస్ చేశారు.

శ్రీఎన్. చంద్రబాబు నాయుడు :- ఒ.కె. నల్గొండకు ఒక రెసిడెన్షియల్ స్కూల్‌ను అదనంగా ఇస్తున్నాము. మొత్తం 4 రెసిడెన్షియల్ స్కూల్స్ ఇస్తాము. అదేవిధంగా షాదిఖానా క్రింద ఫస్ట్ టైమ్ రు. 2.00 కోట్లు రిలీజ్ చేశాము. ఎక్కడైతే మైనారిటీ సోదరులు ఎక్కువ వున్నారో, అక్కడ షాదిఖానాల ఏర్పాటుకు ఆర్డర్స్ పాస్ చేయడం జరిగింది. అది కూడా వర్క్స్ స్టార్ట్ చేయమని చెప్పాము. అమానుల్లా ఖాన్ గారు మాట్లాడినపుడు హాజ్ హౌజ్ ఎందుకు నిలిచిపోయిందని అడిగారు. దానికి రు. 25.00 లక్షలు మంజూరు చేశాము. హైకోర్టులో స్టే వచ్చింది. స్టే వెకేట్ చేయించడానికి ప్రయత్నిస్తున్నాము ఆ రు. 25.00 లక్షలూ చాలకపోతే, ఇంకా ఎక్కువ కావలసి వస్తే, అది కూడా ఇచ్చి, హాజ్ హౌజ్ కనస్ట్రక్ట్ చేయిస్తాము.

మైనారిటీ కమీషన్ గురించి హోం మినిస్టర్‌గారితో మాట్లాడాము. మళ్ళీ లెటర్ వ్రాస్తున్నాము. ఫాలో అప్ చేస్తున్నాము. వీలైనంత త్వరలో తీసుకురావడానికి ప్రయత్నిస్తాము. సెలక్షన్ కమిటీలో ప్రాతినిథ్యం గురించి జి.ఒ ఇస్యూ చేశాము. అన్ని డిపార్ట్‌మెంట్లనూ దానిని ఇంప్లిమెంట్ చేయమంటున్నాము. 10 ఉద్యోగాల కంటె ఎక్కడైనా అవసరం ఉంటే రిక్రూట్‌మెంట్‌ఉంటే తప్పకుండా మైనారిటీ సభ్యుడిని పెట్టమని ఆర్డర్స్ ఇస్యూ చేశాము. అది కంటిన్యూ అవుతుంది. కొంతమంది మాట్లాడినపుడు మైనారిటీ వెల్‌ఫేర్ కమిటీ గురించి చెప్పారు. లెజిస్లేటివ్ అసెంబ్లీ కమిటీ గురించి అడిగారు. అది స్పీకరు గారు చేయాలి. నేను కూడా మీ అందరి తరపున మైనారిటీ వెల్‌ఫేర్ కమిటీ వేయాలని స్పీకరు గారిని నేను కోరుతున్నాను తప్పకుండా వేస్తారనే ఆశ నాకుంది.

అలాగే జి.ఎ.డి క్రింద అకౌంటు ఉందని చెప్పారు. దానిని మార్చవలసిన అవసరం ఉంది. ఈ రోజు ప్రత్యేకంగా డిపార్ట్‌మెంట్ పెట్టాము. కాని ఆ అకౌంట్‌ను అలాగేఉంచారు. ఇకపైన మైనారిటీ వెల్‌ఫేర్ క్రిందనే ఆ అకౌంట్ వస్తుంది. కొంతమంది మాట్లాడుతూ ప్రజెంట్ ఇన్‌కమ్ లెవెల్ 6,000 రూ. వుంది. దానిని రు. 12,000/- చేయమని అన్నారు. అల్‌వెల్‌ఫేర్ ప్రోగ్రామ్స్‌కు రు. 11,000 చేశాము. ఇది కూడా రు. 11,000 యూనిఫామ్‌గా పెంచుతున్నామని మనవి చేస్తున్నాను. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్స్ ప్రెజంట్ లెవెల్.రు. 18,000/- వుంది. దీనిని రు. 24,000/- చేయమని అన్నారు. అది తప్పకుండా రు. 24,000/- చేస్తామని చెబుతున్నాను. మైనారిటీలలో చాలామంది పేదవారున్నారు. డబ్బు ఉన్న వారిని గురించి కాదు. నిజమైన మైనారిటీలు బాగుపడాలి. అంతవరకూ చాలని తెలియ

చేసుకుంటున్నాము. చాలా మంది మాట్లాడుతూ కొన్ని చెప్పారు. డిప్యూటీ స్పీకరుగారు ఈనాడు మైనారిటీస్‌కు చెందిన వారు. ఒక మంత్రిగారు ఉన్నారు. ఒక రాజ్యసభ ఎం.పి ఉన్నారు. యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్‌ను ఒక మైనారిటీ సోదరుని నియమించాలనే ఉద్దేశ్యంతో రికమండ్ చేయడం జరిగింది. మా పార్టీ జనరల్ సెక్రటరీ మైనారిటీస్‌కు చెందిన వారే. ఇంతకంటే ప్రాతినిధ్యం ఎక్కడుంటుంది ? పాపం కాంగ్రెసు వారిని చూస్తే నాకు బాధేస్తుంది. మా సైడు సి.పి.ఓం. సైడు మైనారిటీ సోదరులున్నారు కాని ఇంత పెద్ద పార్టీగా చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ వారికి ఒక్క మైనారిటీ ఎం.ఎల్ఎ కూడా లేరు.

(నవ్వులు)

బి.జె.పికి అవసరంలేదు. సమయం వచ్చినపుడు మీరే ఏమైనా చేయగల సామర్థ్యం మీకుంది. అందువల్ల మీకు అవసరం లేదని చెబుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- ఒక్కబి.జె.పి. మాత్రమే రాజ్యసభలో అపొజిషన్ లీడరుగా సికిందర్ భక్తును చేసింది.

(అంతరాయం)

శ్రీ బద్దం బాల్ రెడ్డి :- ఒక రాజ్యసభ సభ్యుడు, ఫ్లోర్ లీడర్, కేంద్ర మాజీ మంత్రి అయిన సికిందర్ భక్తు గారిని గురించి 'బక్ బక్' అనడంమీకు మర్యాదగా ఉందా? ఇంకా మీరు మైనారిటీస్‌ను ఎట్లా రక్షిస్తారు ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- దానిని రికార్డుల నుండి తీసివేస్తాము లెండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- బాల్ రెడ్డిగారు పాపం చాలా బాధపడుతూన్నారు. జన్మభూమిని మీరు అపోజ్ చేస్తున్నారు. రామ జన్మభూమిని మాత్రం బ్రహ్మాండంగా కొలుస్తున్నారు. మీరు రామజన్మ భూమిని మరచిపోనంత వరకూ, జన్మభూమిని జ్ఞాపకం పెట్టుకునే వరకూ మిమ్మల్ని ఎవరూ నమ్మరు. మీరు ఇక్కడ ఎన్ని మాట్లాడినా ప్రయోజనం వుండదు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- సూర్యచంద్రులు ఉన్నంతవరకూ రామ జన్మభూమి ఉంటుంది. దానిని ఎవరూ మరచిపోలేరు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- మాకూ కాలం వస్తుంది సర్.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- కాలం వస్తుంది కాని మీ ప్రవర్తన మారకపోతే ఏ కాలం వచ్చినా మీరు అక్కడే ఉంటారు. అది మీరు గుర్తు పెట్టు కోవాలని బి.జె.పి.కు ముఖ్యంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ రోజు ఇదే కాకుండా ఇంకా కొన్ని పాయింట్స్ గౌరవ సభ్యులు చాలా మంది చెప్పారు. ముస్లిమ్స్‌కు రిజర్వేషన్ల గురించి చెప్పారు. పుట్టు స్వామి కమీషన్‌లో ఉంది. తొందరలో రిపోర్టు వస్తుంది. ఆ రిపోర్టులో ఎటువంటి సిఫార్సులు వస్తే వాటిని ఇంప్లిమెంట్

7.00 చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని తెలియ చేస్తున్నాము. డైరెక్ట్ లోన్ బ్యాంకింగ్ ద్వారా ఇవ్వాలని అనుకున్నాము. నేషనల్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి డబ్బు తెచ్చి డైరెక్ట్ లోన్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాను. ఇంత డబ్బు అని చెప్పలేను. రు. 10,000 సీలింగ్ పెట్టి డైరెక్ట్ లోన్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాను. ఎడ్యుకేషన్‌కి సంబంధించి సెక్రటరీ వేసాము. ప్రీ సెక్రటరీ రిపోర్ట్ ఇచ్చారు. క్యాబినెట్ మినిస్టర్‌ని పరిశీలించమన్నాము. త్వరలో ఏమీ చర్య అనేది తెలియ చేశాము. నాగేందర్ గారు ఉత్తర్వు గురించి మాట్లాడారు. ఉత్తర్వు ఇచ్చాము. దానిని అమలు చేయలేదని అన్నారు. ఉత్తర్వులన్నీ వారు ఇచ్చి ఉన్నట్లయితే తప్పకుండా వాటిని గుర్తు పెట్టుకుంటాము. సుబ్బరాజు గారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. కాంపిటీటివ్ ఎగ్జామినేషన్ కోచింగ్ సెంటర్స్ హైదరాబాదు, గుంటూరు, కర్నూలు, నిజామాబాద్‌లలో ఉన్నాయి. ఇవి కాకుండా చాలామంది సభ్యులు విజయవాడ ఇంజనీరింగ్ కాలేజ విషయం చెప్పారు. మైనారిటీ కాలేజ్ గురించి ఆలోచిస్తున్నాము. ఏ జిల్లాలో ఇంజనీరింగ్ కాలేజ్ లేదో అక్కడ మైనారిటీ కాలేజీలు ప్రొటెక్ట్ చేస్తాము,

గఫూర్ గారు మాట్లాడుతూ గట్టిగా చెప్పారు. చేసిన పనులు సమర్థించారు. చాలా వరకు వారు చెప్పింది ఇంతకు ముందు మాట్లాడే టప్పుడు కవర్ చేసాను. యూనానికాలేజ్, కర్నూలుకి గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇస్తున్నాను. అది అడ్మిట్ చేస్తాను. లిట్రసీ గురించి చెప్పాలంటే ఎక్కువ ఉర్దూ పాఠశాలలను పెంచి లిట్రసీని పెంచడానికి ప్రయత్నం చేస్తాను.

బాల్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇక్కడ కూడా మైనారిటీ వుమెన్ కోసం మాట్లాడినా రని నేను అనుకోను. అది డ్వాక్రా టైప్‌లో అడిగారు. అర్బన్ ఏరియాలో ఒక స్కీమ్ అన్నారు. అది మైనారిటీలకు కూడా ఉపయోగ పడుతుంది. కేంద్రానికి దీనికి సబంధించి ప్రాశాము. వీలయినంత త్వరలో ఇస్తామని అంటున్నారు. కేంద్రవారు ఇచ్చేవరకూ ఇస్తామని ఆగుతున్నాము. అర్బన్ ఏరియాలో డ్వాక్రా టైప్‌లో మహిళల కోసం ప్రోగ్రామ్‌ని ఆలోచిస్తున్నాము. వెంటనే ప్రభుత్వ ఫండ్స్‌తో ప్రారంభిస్తాము. గ్రేవ్ యార్డర్స్ గురించి కూడా చెప్పారు. మైనారిటీల సమస్య వచ్చినా అందరి సమస్యలు మాట్లాడుతూ అడిగారు. ఇది ప్రొటెక్ట్ చేసుకోవలసిన అవసరం ఉంది. వీటన్నింటికి కాంపౌండ్ వాల్స్ కట్టమని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాము. ఒక టైమ్‌బౌండ్ ప్రోగ్రాం పెట్టి హైదరాబాద్‌లో వీటన్నింటికి కాంపౌండ్ వాల్స్ కడతామని తెలియ చేస్తున్నారు.

ఒవైసీగారు మాట్లాడుతూ డాక్టర్స్ విషయం డైరెక్ట్ లోన్స్, టాడా విషయాలను రిఫర్ చేశారు. టాడా విషయంలో స్పష్టంగా చెప్పను. కాని మొత్తం రివ్యూ చేయిస్తాను. కేసులు ఎన్ని ఉన్నాయో రెవ్యూ చేయించి అన్‌నెససరీ కేసులు విత్‌డ్రా చేయడానికి ప్రయత్నంచేస్తాను. వెంటనే చర్య తీసుకొంటాను. వొకేషనల్ ట్రైనింగ్ గురించి చెప్పారు. వారు చూడలేకపోయారేమో నాకు వచ్చిన సమాచారం ప్రకారం చాంద్రాయణ గుట్ట, హాబీనగర్, సనత్‌నగర్ గంగానగర్, ఇమ్లీబన్, మొదలైన చోట్ల చాలావరకు కండక్ట్ చేశారు. అది వీరి నోటీసుకి వచ్చినట్లు లేదు. వీటన్నింటికి వారంతా కోఆపరేట్ చేయాలని కోరుతున్నాను. మైనారిటీ వెల్‌ఫేర్ అధికారులను

వేయలేదని అన్నారు. వాస్తవం కాదు. హైదరాబాదు రంగారెడ్డి మెదక్ జిల్లాలో పోస్ట్ చేశాము. మిగిలిన 5 జిల్లాల్లో ఒకటి రెండు రోజుల్లో పోస్ట్ చేస్తామని తెలియచేస్తున్నాను. సెపరేట్ బడ్జట్ అని చెప్పాను. వక్ఫ్‌బోర్డ్‌కి ఒక రూల్ చేయడం జరిగింది. మసీదు రిపేర్స్ మొదటిసారిగా అంటే ఇంతవరకూ ఎప్పుడు మసీదులకు సంబంధించి డబ్బులు ఇచ్చేవారు కాదు. ఆ విధంగా వీటికి సంబంధించ డబ్బు కేటాయించాము.

రెహమాన్‌గారు, కలీల్‌భాషాగారు చాలా విషయాలు చెప్పారు. వక్ఫ్‌బోర్డుని స్ట్రీమ్ లైన్ చేయమన్నారు. ప్రాపర్టీస్ ప్రాటెక్ట్ చేయడానికి సూచనలు ఇచ్చారు. వీరిని పిలిపించి రేపో, ఎల్లుండో సూచనలు తీసుకొని ఆ బిల్లుని ఆ బిల్లుని ఫైనలైజ్ చేయాలి.

తెలుగుదేశం పార్టీ మైనారిటీ వెల్‌ఫేర్ కోసం కట్టుబడి ఉంది. లా అండ్ ఆర్డర్ విషయం గురించి చెప్పారు. హైదరాబాదు అసలు మన రాష్ట్రంలో అందరూ చూస్తున్నారు.ఎక్కడ కూడా కమ్యునల్ వాయిలెన్స్ రాకుండా కమ్యునల్ హార్మోని కోసం కృషి చేస్తున్నాము. ఎవరయినా కమ్యునల్ వాయిలెన్స్ క్రియేట్ చేయాలని చూసినా ఇటువంటి వారు ఎంత పెద్దవారయినా నిర్ధాక్షిణ్యంగా వారి పై చర్య తీసుకొంటాము. అందులో ఎట్టి సందేహం అవసరం లేదు.

ఈ ప్రభుత్వం మైనారిటీ వెల్‌ఫేర్ కోసం ప్రయత్నం చేస్తుంది. మైనారిటీల్లో కాన్ఫిడెన్స్ క్రియేట్ చేయడానికి. వారిని ముందుకు తీసుకు రావడానికి కృషి చేస్తున్నాము. ఇందుకుగాను అందరూ సహకరించి ఈ లక్ష్యాన్ని ముందుకు తీసుకువెళ్లడం కోసం సూచనలు ఇవ్వవలసిందిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు సమాధానమిస్తూ, ముస్లిం మైనారిటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేదనే మాట సరి దృష్టికి తెచ్చారు. నేను తమ ద్వారా ముఖ్యమంత్రిగార్ని కోరేది మనవి చేసేది ఏమిటంటే ఏ రాజకీయ పార్టీ అయినా ముస్లిం మైనారిటీల ఓట్లు సంపాదించుకోడానికో వల వేసి అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేయవద్దు. సోషలిజం. సెక్యులరిజం సిద్ధాంతాల మీద నమ్మకం ఉన్న భారతదేశంలో అన్ని రాజకీయ పార్టీలు అదేపంథాలో నడవాలి. అల్పసంఖ్యాక వర్గాలకు ఆర్థికంగా సామాజికంగా, రాజకీయంగా వారిని పైకి తీసుకురావడానికి ప్రయత్నం చేయాలి. అదే కోవలోఅన్ని జరపాలి. ఆ సిద్ధాంతాలు నమ్ముకొని ఉన్నకాంగ్రెస్ పార్టీకి ఇక ముందు ఇలా జరగడానికి వీలు లేదు. కాంగ్రెస్ పార్టీ అదే సిద్ధాంతాల మేరకు కట్టుబడి ఉంది.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు డాక్టర్ చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు క్యాబినెట్ సబ్ కమిటీ వేయడం జరిగింది. ముస్లిం మైనారిటీల సమస్యలు ఆర్థికంగా విద్యాపరంగా ఉద్యోగాల విషయంలో సాంఘికంగా అన్ని విషయాల్లో చర్చించి సదరు రిపోర్ట్‌లో ఇచ్చిన సూచనల మేరకు చేయడానికి ఆ కమిటీ ఉండినది.

(అంతరాయం)

అశోక గజపతిరాజుగారు ఉదయం ఏమి ఉన్నారంటే మైనారిటీ సమస్యలు మాట్లాడడానికి మేము అడ్డుపడుతున్నామని అన్నారు. మేము ఇప్పుడు సూచనలుఇస్తూ ఉంటే ఇలా చేస్తే ఎలా ? ముఖ్యమంత్రిగారిని కోరేదేమిటంటే ఆ రిపోర్ట్ ఏమిటనేది సభ ముందు పెట్టమనండి. దానిలో మంచి మాటలు ఉంటే స్వీకరించి అమలు చేయడానికి ప్రయత్నం చేయమనండి.

7.10 రా॥ అదేవిదంగా జి.ఓ. ఎం.ఎస్.నెం. 86 తేదీ 17.9.94 న శ్రీ విజయభాస్కర్ రెడ్డి గారు ముఖ్యమంత్రింగా ఉన్నప్పుడు ముస్లిమ్ మైనారిటీస్‌కి ఫైనాన్షియల్ ఎడ్యు కేషన్ బెనిఫిట్స్ ఇవ్వడానికి జి.ఓ. తీసుకు రావడం జరిగింది.

(అంతరాయం)

(ఎలక్షన్ ముందు తీసుకువచ్చారని ట్రెజరీ బెంచీల వారు అన్నారు) మీరు అధికారంలోకి వచ్చిన పిదప ఆ జి.ఓని అమలు చేస్తామన్నారు. మరి ఎందుకు అమలు చేయడం లేదు. దీంట్లో వచ్చిన ఇబ్బంది ఏమిటి? సమాధానం సభముందు ఉంచాలని కోరుతున్నాను. ముస్లీమ్ మైనారిటీల తోబాటు 14 కులాలను వెనుకబడిన వర్గాలుగా గుర్తించి జి..ఓ. నెం. 18. తేదీ 6.7.1994 జారీ చేయడం జరిగింది. దీని విషయంలో ప్రభుత్వం విధానమేమిటి? ఇక్కడ చెప్పాల్సిన అవసరం ఉంది.

హైదరాబాదు పాత పట్టణంలో మైనారిటీ స్త్రీల గురించి , యువకుల గురించి బీదవారి గురించి సెట్విన్ సంస్థను స్థాపించడం జరిగింది. దీనికి గాను ,చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక సంవత్సరంలోనే 25 కోట్ల రూపాయల ఫైనాన్సియల్ అసిస్టెన్స్ ఇచ్చారు. దానిని ఇప్పుడు మీరు కొనసాగిస్తారా? దీనికి నిధులు కేటాయిస్తారా? లేదా? స్పష్టముగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోకగజపతిరాజు :- అధ్యక్షా, ముందుగా నిర్ణయించుకున్నప్రకారం ఈ రోజు కల్లా దీనిపై డిస్కషన్ ముగించి బిల్స్ తీసుకొందామని అన్నారు.

శ్రీ ఎం. కేవండరెడ్డి :- అధ్యక్షా, మూతపడ్డ సెట్విన్ సంస్థను నడిపిస్తారా ? ముస్లిం మైనారిటీలకు ఆర్థికపరమైన సహాయం చేసే సంస్థలు. కార్పొరేషన్లు ఏవైతే ఉన్నాయో అవి అధికారులు చేతుల్లో ఉన్నాయి వారి పెత్తనం నడుస్తోంది. మీరు నాన్ ఆఫీషియల్ మెంబర్స్‌ని వేసి బాగా నడవడానికి ప్రయత్నం చేస్తారా?

ముఖ్యమంత్రిగారు చాలా క్యాటగారికల్‌గా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏమి చేయలేదన్నారు. కాబట్టి, ఒకమాట మనవి చేస్తాను. 1979వ సంవత్సరంలో అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం కోసం చట్టబద్ధత కల్పించింది. ఈ విషయం మీ రిపోర్ట్‌లోనే చెప్పారు. జి.ఓ.ఎమ్.ఎస్. నెం. 582 ద్వారా అల్పసంఖ్యాక వర్గాల వారి సంక్షేమ శాఖను ఏర్పాటు చేశాము. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉర్దూ భాషను కాపాడడానికి పెంచి పోషించడానికి కేటాయింపులు చేశాము. ఉర్దూ భాష యొక్క తీపి గురించి మాకు వేరే ముఖ్యమంత్రిగారు చెప్పాల్సిన అవసరం లేదు. ఉర్దూ భాషను పెంపొందించడానికి విద్యా సంస్థలలో ఇంకా అవకాశాలు పెంచడానికి, ఆర్థిక పరమైన సహాయం చేయడానికి వక్ఫ్

ఆస్థులు కాపాడడానికి మీరు కట్టుదిట్టమైన చర్యలు ఏమేమి తీసుకుంటారో చెప్పండి. మమ్ములను విమర్శించడానికి ప్రయత్నం చేయడం మంచిది కాదు. నేనడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు :- గౌరవ నీయులైన ముఖ్యమంత్రిగారు ఇన్ని విషయాలపైనా చాలా స్పష్టముగా నిర్దిష్టముగా హామీలు ఇచ్చినందుకు వారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను. అవి అమలు జరగగలవనే దృఢ విశ్వాసము మేము ప్రకటిస్తున్నాము. విజయవాడ సమీపములో ఉన్న నిమ్రా ఇంజనీరింగ్ కాలేజీకి సంబంధించి నంతవరకు అది ఒక మైనారిటీ కాలేజికోస్తా జిల్లాలో ఉన్న వారంతా వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. దీని గురించి రెండున్నర కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. జవహర్‌లాల్ టెక్నాలజీ యూనివర్సిటీ వారు ఎ.ఐ.సి.టి వారు అనుమతి ఇచ్చారు. ప్రభుత్వం యొక్క అనుమతి కూడా ఇస్తే రేపటి నుంచే అడ్మిషన్స్ జరుపడానికి అవకాశాలు ఉంటాయి. ముఖ్యమంత్రిగారు ఈ విషయాన్ని ప్రత్యేకమైన విషయంగా దృష్టిలో పెట్టుకొని మైనారిటీ వర్గాలకు సహాయం చేయాలని కోరుతున్నాను. అలాగే సాధీ ఖానాల గురించి రెండు కోట్ల రూపాయలు ఇస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న అన్ని నియోజక వర్గాలు 5, 10 లక్షల రూపాయలు ఇస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జక్కా వెంకయ్య :- అధ్యక్షా, మైనారిటీలుగా ఇప్పుడు ముస్లిమ్‌లు, క్రిస్టియన్‌లు ఉన్నారు. ప్రత్యేకించి ముస్లిమ్ జనాభా 11 శాతం ఉంది. వీరికి మైనారిటీస్ కార్పొరేషన్ ద్వారా ఇచ్చే పర్ క్యాపిటా అసిస్టెన్స్ 20, 30 రూపాయలు కంటే ఎక్కువగా లేదు. దీనితో మైనారిటీలైన ముస్లిమ్‌లు అభివృద్ధిలోకి వస్తారని మీరుభావిస్తున్నారా? జాతీయ ఆదాయంలో ముస్లిమ్‌లకు ఆరు శాతమే కేటాయించడం జరిగింది. ఈరకంగా మైనారిటీలు డిస్క్రిమినేట్‌చేయబడ్డారు. వీరిని అభివృద్ధిలోకి తీసుకురావడానికి ఒకక్రాష్ ప్రోగ్రాం పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఉన్న ది కాక మరేదైనా ఆలోచిస్తుందా ? నెల్లూరు జిల్లాలో ఎక్కువ సంఖ్యలో ముస్లిమ్‌లు ఉన్నారు. అక్కడ పాలిటెక్నిక్ పెట్టడానికి వాగ్దానము చేస్తారా ?

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :- అధ్యక్షా, ఈ మూక్‌పలకడం లేదు. అమానుల్లాఖాన్ గారు మైక్ చెడగొట్టారు సార్. మా ఇద్దరి మధ్య ఈ మైక్ జాయింట్ అకౌంట్‌లాగా ఉండి.

(సభలో నవ్వులు)

శ్రీ టి, దేవేందర్ గౌడ్ :- మైనారిటీల సమస్యల పై మిమ్ములను మాట్లాడనీయకుండా మైక్ కో - ఆపరేట్ చేయడం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, సభ్యులందరూ మైనారిటీల గురించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు ఇంద్రుడనీ, చంద్రుడనీ అంటున్నారు. ముఖ్యమంత్రిగారు చంద్రుడి మాదిరిగానే ఉండాలండీ. ఇంద్రుడిగా వద్దు. ఎందుకంటే ఇంద్రుడి క్యారెక్టర్ గురించి చాలా ఉన్నాయి. అధ్యక్షా, హై స్కూల్స్ లో ఉర్దూమీడియం స్కూల్స్‌లో 7 నుంచి

10వ తరగతి వరకు అప్ గ్రేడేషన్ కావాలంటే మేనేజ్‌మంటే కొన్ని వేల రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్స్‌కి ఇది ఎగ్జంప్షన్ ఇవ్వాలి. కొన్ని సందర్భాలలో ఎగ్జంప్షన్ ఇచ్చారు. నేను నా నియోజక వర్గంలో మైనారిటీ స్కూల్ అప్‌గ్రడేషన్ గురించి అమౌంట్ చెల్లించకుండా ఎగ్జంప్షన్ తీసుకొని 10వ తరగతి వరకు తీసుకు వచ్చాను. ఇది గర్వంగా మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు తప్పుపట్టే విధంగా మాట్లాడుతూ ఉంటే కొంచము బాధ కలిగించింది. కాబట్టి చాలా మంది శాసనసభ్యులు , ఇంక్లూడింగ్ ముస్లీమ్ శాసనసభ్యులు కూడా ఆలా ఎగ్జమ్షన్ తెచ్చుకొని చేసుకోలేకపోయారు. నేను ఎగ్జమ్షన్ తీసుకొని అప్‌గ్రేడేషన్ తెప్పించాను. ఎవరైనా పైరపేలు లేకుండా చేయడానికి రాష్ట్రవ్యాప్తముగా ఉర్దూ ముస్లీం స్కూల్స్‌కి అప్‌గ్రెడేషన్ ఇచ్చే సందర్భంలో మేనేజ్‌మెంట్ వారు ఫీజ్ చెల్లించకుండా వారికి ఎగ్జంప్షన్ ఇవ్వాలి. ఆ విధంగా ఒక జి.ఓ ఇవ్వాలని కోరుతున్నాను.

7.20 రా. ఈ రాష్ట్రంలో 72 లక్షల మంది మైనారిటీస్ ఉన్నారని అంటే 11 శాతం ముస్లీమ్‌లు ఉన్నారని నోట్‌లో ఇచ్చారు. చర్చ కూడా అవిధంగానే కొనసాగుతూ వచ్చింది అప్పుడే పాయింటు ఆఫ్ ఆర్డర్ లేవనెత్తుదామని అనుకొన్నాను. మైనారిటీస్ వక్ఫ్ ప్రాపర్టీస్‌కు సంబంధించినది మొదటి భాగంలో ఎప్పుడైతే మైనారిటీస్ అనే పదం వచ్చిందో ముస్లీమ్స్ తో పాటుగా లింగ్విస్టిక్స్‌కు సంబంధించిన బ్రేక్ అప్ ఇతరులు కూడా చట్ట బద్ధంగా నోట్లో ఇవ్వాల్సిన అవసరం ఉంటుంది. చర్చలు కూడా అదే పద్ధతిలో కొనసాగాలి కాని కేవలం ముస్లింలు అనే పదం రావడం జరిగింది. రాష్ట్రంలో ఉన్నటువంటి ముస్లిం సోదరులకు కాని సోదరీమణులకు కాని వాళ్ళయొక్క హక్కులను పరిరక్షింపబడాలి వారి అప్‌గ్రెడేషన్ కోసం ప్రయత్నం చేయాలి కాని బ్రేక్ అప్ లేకుండా నోటు ఇవ్వడం సరైన విషయం కాదు. ఆర్టికల్ 30, 31 లో చాలా స్పష్టంగా ఉంది.

"The word minority has not been defined in the constitution. The term "Minority' includes only those non-dominan groups in the population which possess and which preserves stable ethinic, religious or linguistic traditions or charactgeristics markedly number of persons sufficient by themselves to preserve such traditions or charactaristics and such minorities mist be liable to the State in which they are nationals." ముస్లింలు అనే పదానికి నేను అభ్యంతరం పెట్టడం లేదు. క్రిష్టియన్లు కాని ఇతర లింగిస్టిక్‌కు సంబంధించిన మైనారిటీస్‌కూడా నోటులో ఉంటే హుందాతనంగా ఉండేది. రాజ్యాంగం మనల్ని ఆదేశిస్తుంది. మైనారిటీస్‌ను స్విట్‌అప్ చేసి ఓట్ల కోసం చర్చ చేసి తరువాత ముస్లీం సోదరులను పనికి రాకుండా చేసే పద్ధతి చేస్తున్నారు. ఇది చాలా స్పష్టంగా నిర్దేశింపబడ్డది ఆ కోవలోనే చర్య సాగే విధంగా ఉండాలి కాని నోటు సరిగా లేదు. ముస్లింలకు సంబంధించి డాక్టర్ రెహమాన్ తరువాత సి.ఎం. ఎఫ్.వై. మంత్రిగారు ఉత్సాహంగా లేచి సి.ఎం. ఎంపవర్‌స్కీమ్ క్రింద ముస్లిం దరఖాస్తుదారులందరికిని ఇస్తామని అన్నారు ఇది సరైన పద్ధతి కాదు. ఎగ్జంప్షను విషయంలో ముఖ్యమంత్రిగారికి నేను పదే పదే మనవి చేసుకుంటున్నాను.

ముస్లింలు అంటే ముఖ్యమంత్రి గారు రామజన్మభూమి బాబ్రీమసీదు ఇవి అన్నీ పాతకలలు చెదిరిన కలలు అనిమరొకసారి..... భారతీయ జనతా పార్టీలో ఉన్నటువంటి ముస్లింలు సోదరులు శ్రీ సికిందర్ భక్తకాని,రాజస్థాన్ ఢిల్లీ ప్రభుత్వాలలో మంత్రులుగా చాలా బ్రహ్మాండంగా పని చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ కాని యునైటెడ్ ఫ్రంటు ప్రభుత్వం కాని. కాంగ్రెస్ పార్టీ కాని కేవలం ముస్లింల ఓట్ల కోసమే ప్రయత్నంచేశారు. భారతీయ జనతాపార్టీ దేశ సమగ్రతకు సమైక్యత కోసమే అది పని చేస్తుంది. అదే కావలోనే మేము పోతున్నామని విషయాన్ని మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాము.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్. :- అధ్యక్షా, మైనారిటీస్ ఎస్‌పెషల్లీ మైనారిటీస్ వక్ఫ్ ప్రాపర్టీ చాలామంచి ఇస్యూ అండి ఆవైపు నుంచి ఈ వైపు నుంచి జోక్‌గా తీసుకొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ దగ్గర ఎవరూ మైనారిటీస్ ముఖ్యమంత్రిగారు చెప్పారు తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ మేజర్ ఇండస్ట్రీస్ మినిస్టర్ మైనారిటీస్ అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు డా. జకీర్ హుసేన్ శ్రీ ఫకృద్దీన్ ఆలీ అహమ్మద్‌కు రాష్ట్రపతి పదవులను ఇచ్చారు. కాని బారత రాష్ట్రపతి కాని తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ కాని రబ్బరు స్టాంపే మైనారిటీస్ గురించి నోరు తెరిస్తే ఏమవుతుంది. వారు మాడ్లాడటం లేదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి ఇప్పటి వరకు ముస్లింలకు ఎంతమందికి ఎంప్లాయిమెంటు ఇచ్చారో ఆ విషయంలో మీరు చెప్పండి. ఈ అసెంబ్లీ 330 మంది ఎంప్లాయిస్ ఉన్నారు రేషియో ఏమిటో మీరు చెప్పండి ఐఎఎస్. ఐ.పి.యస్ ఆఫీసర్లో ఎంతమందికి ఇచ్చారో చెప్పండి.ఆంధ్ర ప్రదేశ్ పోలీసులో పోలీసు రిక్రూట్‌మెంట్‌లో 30శాతం ముస్లింలు ఉన్నారని చెప్పారు. 1991 సెన్‌సెస్ ప్రకారం కనీసం 20 శాతం ముస్లింలు అయినా లేరు. సబ్ ఇన్‌స్పెక్టర్లను 400 మందిని అపాయింట్ చేస్తే 13 మంది మాత్రమే ఉన్నారు. ఇది ఏమి రేషియా చెప్పండి? కలక్టర్లు డిప్యూటీ కలక్టరు ఆర్‌డిఓ పోలీస్ సూపరింటెండెంటు రిజైరు అయితే వాళ్ళ పిల్లలకు కనీసం ఇద్దరు పాస్టు అయినా దొరకాలి. మైనారిటీస్ కమిషన్‌కు ఇక్కడ స్కాటరీ పవరు గురించి సెంట్రల్ గవర్నమెంటుకు పంపించారు కాని ఇప్పటి వరకు ఫార్మాలిటీస్ కాలేదు ఉర్దూ అకాడమీకి ఫార్మాలిటీస్ కాలేదు, మైనారటీస్ ఫైనాన్సు కార్పొరేషన్‌కు చైర్మన్ ఇప్పటి వరకు లేరు. ముఖ్యమంత్రిగారు మైనారిటీస్ కమీషన్‌కు వక్ఫ్ బోర్డుకు మీ పార్టీ వాళ్లను పెట్టాలని చూస్తే మంచి మాట కాదు. తెలుగుదేశం పార్టీ అన్ ఎంప్లాయిమెంట్ వద్దు.మైనారిటీ కమీషనుకు వక్ఫ్‌బోర్డుకు ముస్లిమ్‌లలో ప్రాపర్ ఎమెన్‌ంట్ పర్శన్సును పెట్టండి. వక్ఫ్ బోర్డుకు స్కాట్యుటర్ పవర్సు గురించి ఈ సెషన్‌లోనే చేస్తేనే మంచిది. దాని గురించి ముఖ్యమంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

Sri Asaduddin Owaisi :- Mr. Speaker Sir I want to clarify one thing. In this Year's Budget. I hope that there may be some financial backing given to Urdu for the creation of Urdu Translator posts in the 8 districts where Urdu language has been made the Second Language, Secondly sir, it is easy for a Muslim to become a president but it is very

hard for him to get a Government Job. That is the main thing. We want reservation for Muslims in Gvovernment jobs according to the census of our population.

డాక్టర్ అబ్దుల్‌రెహమాన్. ఎస్ :- అధ్యక్షా, మొదటగా రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లా ముఖ్య కేంద్రాలలో షాదీఖానాలు కట్టాలని ముఖ్యమంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాము.

శ్రీమతి వై. సీతాదేవి :- అధ్యక్షా, ముస్లిం మహిళలకు కోర్టు ఆర్డరు ప్రకారం డైవోర్సీలకు వక్ఫ్ బోర్డు కాంపన్ సేషన్ ఎలవెన్సు ఇవ్వాలి.ఈ రోజు వరకు ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన పోలేదు 24 వేల రూపాయలు బిలో పావర్టీలైన్ లోనే ఉన్న వాళ్లకు పైనాన్సు యాలకేషన్ చేసి వక్ఫ్ బోర్డు సెపరేట్‌గా ఐండింటిపై చేస్తారని మేము ఆశిస్తున్నాము. ఎవరూ కూడా వారిని పట్టించుకోవడం లేదు. ఇది చాలా అవసరం.మా రీజియన్‌లో అడవాళ్లకు రెసిడెన్షియల్ స్కూల్ పెట్టాలని డిమాండు. చేస్తున్నాము.

7.30 వా. శ్రీ ఆర్. గాంధీ (దేపంజెరి) :- అధ్యక్షా అందరూ ముస్లిం మైనారిటి క్రిస్టియన్ మైనారిటీ గురించి మాట్లాడారు. అదేవిధంగా లింగ్విస్టిన్ మైనారిటీ, తమిళ్ మైనారిటి కూడా ఉంది. అది ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకు వస్తాను. చిత్తూరు జిల్లా తమిళనాడు బోర్డర్‌లో ఉంది.ప్రైమరీ నుండి అప్పర్ ప్రైమరీ, హైస్కూల్స్, ఇంటర్, డిగ్రీ, కాలేజీల చదువుల కొరకు యూనివర్సిటీలో తమిళ్‌డిపార్ట్‌మెంట్ కూడా అయింది. అయితే టీచర్స్ రిక్రూట్‌మెంట్‌లో ఎంట్రన్స్ టెస్ట్ తెలుగులో పెట్టినందుకు తమిళ భాషలో ట్రైనింగ్ పొందినవారు సెలక్ట్ లేదు. లింగ్విస్టిక్ కమిటీ ఆడిట్ ప్రకారం నాగులాపురం, చిత్తూరు, సత్యవీడు, కాళహస్తి కప్పం మొదలైన బోర్డర్ ఏరియాలలో ఉన్నటువంటి తమిళనాడు మైనారిటీలకు తమిళలంలోనే తమిళంలోనే టెస్ట్ కండక్ట్ చేయాలి కాని తెలుగులో టెస్ట్ పెట్టినందు వల్ల వీరు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు తమిళులకు తమిళంలోనే టెస్ట్ పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ జి.ఎమ్. ఎన్.వి ప్రసాద్ (తాడికొండ) :- క్రిష్టియన్ మైనారిటీ విషయంలో ముఖ్యమంత్రిగారు వారి బాధలు తెలుసుకొని వాళ్ల యొక్క అన్ని సమస్యలనుతీరుస్తామని హామీ ఇచ్చినందుకు నా ప్రత్యేక అభినందనలు .క్రిష్టయన్‌మైనారిటీలకు కోట్లాది రూపాయల అస్తులు ఉన్నాయి. పూర్వం రోజులలో ఆ అస్తుల ద్వారా మంచి విద్యాబోధన గాని వైద్యంగాని చేశారు. ఇప్పుడు ఈ ఆస్తులన్నీ పట్టణాలలో ఉన్న కొద్ది మంది చేతులలో ఉండిపోయాయి. చాలా వరకు అన్యాక్రాంతం అయ్యాయి. కోస్తా బేల్ట్ లో విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరులలో మొత్తం లీజుకు ఇచ్చుకోవడం గానీ అమ్ముకోవడం గానీ జరుగుతోంది. పల్లెటూర్లలోఉన్న దళిత క్రైస్తవులకు మాత్రం ఇవి ఏమీ అందడం లేదు.వాళ్ళకు ఉద్యోగాలలో రిజర్వేషన్ బి.సి.సి. క్రింద 1 శాతం మాత్రమే ఉన్నది. వాళ్ళ అభివృద్ధి కుంటుపడుతున్నది; వక్ఫ్ బోర్డ్ వంటిది ఒకటి ఏర్పరిస్తే ఈ దురాగతాలను కంట్రోల్ చేయగలము . ఈ ఆస్తులన్నింటినీ లెక్క పెట్టి కబ్జాదారుల చేతులలోనుండి క్రిష్టియన్ మైనారిటీలు ఉపయోగించుకొనేట్లు చేస్తే మంచిది. మైనారిటీ కాలేజెస్, స్కూళ్ళలో ఉన్నత

కుటుంబాల వారే వాటిని ధారాదత్తం చేసుకుంటున్నారు. ఈ సౌకర్యం మిగతా వారికికూడా కల్పించాలి. ముఖ్యమంత్రిగారు ఎ.సి. కాలేజీని సందర్శించినపుడు కాలేజీలలోఉన్నటువంటి చాలా విషయాలు వెలుగులోకివచ్చాయి. రూ. 76 లక్షలు తినివేసే ప్రిన్సిపాల్ వద్ద నుండి గాని తినిన వారి వద్దనుండి గాని రాబట్టడానికి ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోలేదు. రూ. 86 లక్షలు అక్కడ తేలాయి. ఈ విషయంలో స్పెషల్ ఆఫీసర్‌ను అక్కడ నియమించితే అతను నాన్ క్రిష్టియన్ క్రిష్టియన్‌లకు యాంటీగా పని చేస్తున్నామ అది మేము హయ్యర్ ఎడ్యుకేషన్ మంత్రిగారి దృష్టికి కమీషనర్ దృష్టికి తెచ్చాము. ఇప్పుడు కులాలో ఎ.బి.సి.డి లు వచ్చాయి. వీరికిచ్చే 1 శాతంలో కూడా ఎ.బి.డి లకు వచ్చే ప్రమాదం ఉంది. బుడిస్ట్ మైనారిటీలకు రిజర్వేషన్ ఇచ్చారు. సిక్ మైనారిటీలకు రిజర్వేషన్ ఇచ్చారు. నేషనల్ ఫ్రంట్ హెడ్‌గా ఉంటున్న ముఖ్యమంత్రి గారు తప్పకుండా ఈ విషయమై చర్యలు తీసుకోవాలి అని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు గ్రేవ్ యార్డ్‌ను ప్రతివల్లేటూర్లో ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా కొనిపెట్టించే పద్ధతి ప్రవేశ పెడతానన్నారు. ఈ అవకాశం ఉంటే దళితులకు మంచి జరుగుతుంది. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదములు.

శ్రీ డి. నాగేంవర్ :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఈ మైనారిటీలకు చేసినది ఏమిటని ప్రశ్నించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నేషనల్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ రూ 500 కోట్లు ఇవ్వడం జరిగింది. దీనిలో మన రాష్ట్రం కొంత మూచింగ్ గ్రాంట్ ఇచ్చింది. మనం రాష్ట్రంపేర్ ఎంత ఇచ్చిందో చెప్పమని అడుగుతున్నాను. ఆ డబ్బు తీసుకొని ఏమైనా ప్రయత్నం చేసిందా? అధ్యక్షా, డాక్టర్‌గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారిని ప్రభుత్వంను పొగుడుతూ, ఈరాష్ట్రంలో ఎవరూ చేయనంత పని చేస్తున్నామని అంటున్నారు.

(అంతరాయం)

మీకు చిత్త శుద్ధి అంటే మీరు ప్రాక్టికల్‌గా పనిచేసి చూపించండి. మీరు విమర్శలను ప్రక్కన పెట్టి చిత్త శుద్ధితో పనిచేయాలనికోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- పావం కాంగ్రెస్ వారు తమను సర్థించుకోవటానికిమాత్రమే ప్రయత్నం చేస్తున్నారు. అసలు అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయకుండా ఇప్పుడు నమర్థించుకుంటే ప్రజలు నమ్మే వరిస్థితిలో లేరు. ఇది వాస్తవం. కోదండరెడ్డి గారు ఒక మాట చెప్పారు. 1991లో ఒక కేబినెట్ సబ్ కమిటీ వేసామని రామచంద్రా రెడ్డి రిపోర్ట్ ఇచ్చారని ఏమి చేశారని అడిగారు. 1991 నుండి 1994 వరకు మీరే అధికారంలో ఉన్నారు. 4 సంవత్సరములు అధికారంలో ఉన్న మీరు ఏమిచేశారని మమ్మల్ని అడిగితే ఎట్లా ?

శ్రీ ఎమ్.కోదండరెడ్డి :- నేను అట్లాఅడగలేదు. ఆ రిపోర్ట్ ఏదో బయట పెట్టండని అడిగాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- రహస్యం ఏమిలేదు? ఆ రిపోర్ట్ అందరి ముందు

పెడతాము. మంచి మాటలు ఉంటే తీసుఉంటాము. దాంట్లో ఉర్దూ లాంగ్వేజ్ గురించి ఎక్కువ ఉంది. ఉర్దూ రిపోర్ట్‌లు లాకర్లలో పెట్టాలని మాకు లేదు. ఇప్పటికే 8 జిల్లాలో ఎనౌన్స్ చేశాను స్కాలర్ షిప్స్ కూడా ఇస్తున్నాము. లాస్ట్ ఇయర్ 50 లక్షలు ఇప్పుడు 25 లక్షలు ఇంకా కొన్ని ఇస్తాము. ఏదైతే జీవో ఇస్యూ చేశామో అది కంటిన్యూ అవుతుంది. ఉద్యోగాల గురించి కొందరు మాట్లాడారు. పుట్టుస్లామి కమీషను వస్తుంది. వచ్చిన తరువాత పరిశీలించి యాక్షన్ తీసుకుంటాము సెట్వీన్ విషయం గురించి మాట్లాడారు. గతంలో పని చేసినవారు దీనిని పనికొరాని సంస్థగా చేసి వెళ్లిపోయినప్పటికి దీనిని నేను సి.ఎమ్.ఇ.వై. క్రింద అర్గనైజ్ చేసి ఆ సంస్థను రివైవ్ చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నాము. సుబ్బ రాజు గారు నిమ్రా కాలేజీ గురించి మాట్లాడారు. ఇప్పటికే విజయవాడలో చాలా కాలేజీలు ఉన్నాయి. ఫస్ట్ ప్రయారిటీల ఏ జిల్లాలో ఇంజనీరింగ్ కాలేజీలు లేవో వాటికి ఇచ్చి మిగతా వాటికి తరువాత ఇచ్చే ప్రయత్నం చేస్తాము. ఇది కూడా ఆలోచించుకోవలసి ఉంది. జక్కా వెంకయ్య గారు ఒక కాలేజీ నెల్లూరులో కావాలన్నారు. ఫ్యూచర్ లో మరల ఎనౌన్స్ చేసినప్పుడు తప్పకుండా ఇచ్చేందుకు కృషి చేస్తాను. విద్యాసాగరరావు గారు ఎంత సమర్థించు కోవాలని ప్రయత్నించారో అంత ఎక్స్‌పోజ్ అవుతున్నారు. వారి పరిస్థితి చూస్తుంటే నాకే జాలేస్తుంది. మైనారిటీలను మీరునమ్మినా వాళ్లు మమ్మల్ని నమ్మరు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు :- మీరు ఎంతచేసినా చార్మినార్ సీటు మీకు రాదు. మాకే వస్తుంది.

7.40 రా. రాష్ట్రంలో మైనారిటీ సోదరులకు న్యాయం చేయాలను కుంటున్నాము. చేసి తీరతామని చెప్పి మీకు తెలియ చేసుకుంటున్నాను. అదేమాదిరిగా మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్స్‌ను అప్ గ్రేడ్ చేయడానికి కార్పస్ ఫండ్‌ను ఎగ్జెంప్ట్ చేయమన్నారు. కేస్ -బై-కేస్ ఎ గ్రంట్ట్ చేస్తాము. ఏవై తే అప్‌గ్రేడ్ చేయాలో అవన్నీకార్పస్ ఫండు లేకుండా అప్‌గ్రేడ్ చేస్తామని తెలియచేస్తున్నాను.

(అంతరాయం)

మీ పాలసీలు చూస్తే..అడ్మినిస్రేషను ప్రజల దగ్గరకు పెట్టమ ంటూంటే మీరు అడ్మినిస్ట్రేషన్ దగ్గరకు వస్తామంటున్నారు. రామజన్మభూమిని మరిచిపోయే పరిస్థితిలో లేరు.ఇలాంటివి మరిచిపోనంతవరకు ప్రజలు మిమ్మల్ని క్షమించే పరిస్థితిలో లేరని మీకు తెలియ చేసుకుంటున్నాను.

అదే మాదిరిగా శ్రీ అమానుల్లా ఖాన్‌గారు మాట్లాడుతున్నప్పుడు కొన్ని విషయాలు చెప్పారు. ఎంప్లాయిమెంటు గురించి వక్ఫ్ బోర్డు గురించి మైనారిటీ కమీషన్ గురించి మాడ్లాడారు.ఎవరిని వేయాలనేది ఆలోచించాలి. అవసరమైతే మిమ్మల్ని కన్‌సల్ట్‌చేస్తాము గాని అవన్నీవదిలిపెట్టమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మండల, జిల్లా పరిషత్ స్థాయిలో మొట్ట మొదటిసారిగా మైనారిటీ కో ఆప్షన్ కూడా తెచ్చాము. అదికూడా తెలుగుదేశం ప్రభుత్వం చేసిందని నేను మీకుతెలియ చేసుకుంటున్నాను.

(అంతరాయం)

అదేమాదిరిగా శ్రీ ఒవైసీ గారు మాట్లాడుతూ జిల్లాల్లో ఉర్దూ ట్రాన్స్‌లేటర్లను పెట్టాలని చెప్పారు. తప్పకుండా ఎంతమంది అవసరమౌతారో వాళ్లను రిక్రూట్ చేస్తామని తెలియచేస్తున్నాను. అదేమాదిరిగా శ్రీ రెహమాన్ గారు మాట్లాడుతూ ఒక మంచి విషయాన్నిచెప్పారు. అన్నిజిల్లా హెడ్ క్వార్టర్స్‌లోషాదీకానాలు కట్టాలని చెప్పారు. తప్పకుండా అన్ని జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో షాదీఖానాలు పెడుతున్నామని చెప్పికూడా మీకు తెలియ చేస్తున్నాను. ఇమ్మీడియట్‌గా శాంక్షన్ చేస్తాము. మొదటి దశలో అన్ని జిల్లాల్లో షాదీఖానాలు కంప్లీట్ చేస్తామని తెలియచేసు కుంటున్నాను. అదేమాదిరిగా శ్రీమతి సీతా దేవి గారు మంచి సజెషన్ ఇచ్చారు, ఖర్చు పెట్టే మొత్తం మైనారిటీ బడ్జెట్‌లో మూడవ వంతు మైనారిటీ స్త్రీల ఎంపాయిమెంటు కోసం ఖర్చు పెడతామని తెలియ చేస్తున్నాను. అదేమాదిరిగా వారికోసం పెట్టబోతున్న నాలుగు రెసిడెన్షియల్ స్కూళ్ళలో ఒకటి మైనారిటీ స్త్రీలకు మూడు ఐ.టి.ఐ. పాలిటెక్నిక్‌లలో ఒక్కొక్కటి చొప్పున స్త్రీలకు ప్రత్యేకిస్తున్నామని తెలియచేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యుల నుంచి చప్పట్లు)

(అంతరాయం)

(గౌరవ కాంగ్రెస్ సభ్యులు శ్రీ డి. నాగేందర్ గారి నుద్దేశించి)

మావాళ్లంతా ఓపెన్‌గా చప్పట్లు కొడుతున్నారు. మీరు కూడా మనసులో ఆనంద పడుతూ చప్పట్లు కొడుతున్నారు.అది మరచి పోతున్నారు. మంచి పనులు చేసినపుడు ఎవరైనా స్పందిస్తారు. ఒకరో ఇద్దరు కరుడుగట్టిన వాళ్ళు తప్ప అందరూ స్పందిస్తారు దానికి నేను ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అదేమాదిరిగా శ్రీ గాంధీ గారు మాట్లాడుతూ తమిల్ మైనారిటీస్‌కు రిజెన్ చెస్ట్ తమిళ్‌లో పెట్టాలన్నారు. తప్పకుండా పెడదామని తెలియచేస్తున్నాను. అదే మాదిరిగా శ్రీ ప్రసాద్ గారు దళిత క్రిస్టియన్ మైనారిటీ ప్రాపర్టీస్‌ను కాపాటానికి చర్యలు తీసుకోమని కోరారు ఇది రెలిజియస్‌గా వచ్చే ప్రమాదమున్నది. దీనినితప్పకుండా ఎగ్జామిన్ చేస్తామని తెలియ చేస్తున్నాను. శ్రీనాగేందర్ గారు చెప్పారు. నేను ఏమేమో మా సర్వేసెస్ గుర్తించలేదని ఇంతకుముందు శ్రీఅమానుల్లాఖాన్‌గా శ్రీ ఒవైసీ గారు చెప్పినట్లు మిమ్మల్ని మైనాటీస్ నమ్మడం లేదు బి.జె.పి. వాళ్లు బాభ్రి మసీదును కూలగొడుతున్నప్పుడు మొన్నశ్రీచవాన్‌గారు కూడా చెప్పారు. వాటి ప్రధాని శ్రీపి.వి. నిరసించారుగారు ఆర్మీని పంపిస్తానంటే వద్దని చెప్పారట. ప్రజలు మిమ్మల్ని నమ్మడం లేదు ఇది వాస్తవం.

(అంతరాయం)

ఇవన్ని దృష్టిలో పెట్టుకొని క్రిష్టియన్ మైనారిటీస్ గాని ముస్లిం మైనారిటీస్ గాని లింగ్విస్టిక్ మైనారిటీస్ గాని వారికి రాష్ట్రంలో ప్రత్యేక స్థానాన్ని ఇస్తారుని. వారి అభివృద్ధికి కోసం సాంఘికంగా పైకి రావడానికి ఈ ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకుంటుందని మీకు తెలియ చేసుకుంటూ మీదగ్గర సెలవు తీసుకుంటున్నాను.

ప్రభుత్వ బిల్లులు

(1) 1996 ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్నువిధింపు (సవరణ) బిల్లు

Sri P.Ashok Gajapathi Raju:- Sir, On behalf of the minister for Transport I beg to move:

"That the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 1996 be taken into consideration"

Mr. Deputy Speaker:- Motion moved

(అంతరాయం)

శ్రీ పి. అశోక గజపతి రాజు :- సార్, తమరికి న్యాయం అనిపిస్తోందా చెప్పండి. Filibustering for every thing ? This is a breach of privilege. They said in the afternoon session form 4.30 to 6.30 p.m. They will discuss minorties welfare issue and after that there will be discussion on Bills. అధ్యక్షా ఇది చాల సింపులు బిల్లు. నాలుగు బిల్స్ ఉన్నాయి. అందులో ఒకటి తీసుకోము. మూడు తీసుకుంటాము.

(Interrruptions)

What is this Sir, This is a total breach of privilege. We never breached their trust but they are breaching our trust.

అధ్యక్షా, పగలు అల్లరి, మధ్యాహ్నం అల్లరి. అన్నింటికి అల్లరి అంటే ఎలా సార్ ? ఇది ప్రజాస్వామ్యం అనిపించుకోదు సార్. అధ్యక్షా, ఇది చాలా సింపుల్ అమెండ్‌మెంట్ సార్. The then Government has amended the Motor Vehicles Taxation Act. Under this Act there are three schedules. One schedule deals with the plying of vehicles within the state, the second schedule deals with the vehicles entering into the state from outside states and the third schedule deals with non-transport vehicles. With regard to second schedule there was a mistake in calculation. We are now seaking to correct mistake. The formula was that 50% of the first schedule will be charged as taxation for a month for vehicles coming into the state from outside states and 15% for a week for vehicles plying within the state. This is an amendment to the second schedule which gives effect to that.

Mr. Deputy Speaker:- The question is

"That the Andhra Pradesh Motor Vehicles Taxation (Amnedment) Bill, 1996 be taken into consideration."

(Pause)

Motion was adopted and the bill was considered.

Clause 1

Official Amendment

Sri P.Ashok Gajapathi Raju: -Sir, I beg to move 'That in sub-clause (1) of Clause 1 for "1996" substitute "1997"

Mr. Deputy Speaker: - Motion moved. the question is 'That in sub-clause (1) of clause 1 for "1996" substitute"1997".

(Pause)

The motion was adopted and the amendment was carried. Mr. Deputy Speaker : The question is:

"That Clause 1, as amended do stand part of the bill.

(Pause)

Motion was adopted and Clause 1 as amended was added to the Bill.

Enacting Formula

Sri P.Ashok Gajpathi Raju:- Sir, I beg to move "That in the Enacting Formula for "Forty-Seventh Year" substitute "Forty-eight Year"

Mr. Deputy Speaker :- Motion Moved. The question is "That in the Enacting Formula for "forty-seventh Year" substitute "Forty-eight Year".

(Pause)

The motion was adopted and the amendement was carried. Mr. Deputy Speaker: The question is

"That the Enacting Formula as amended to stand part of the Bill".

(Pause)

The motion was adopted and the Enacting Formula as amended was added to the Bill.

Long Title

Mr.Deputy Speaker:-There is no amendment to the Long Title. The question is :

"That the Long Title do stand part of the Bill".

(Pause)

The motion was adopted and the Long Title was added to the Bill.

Sri.P.Ashok Gajapathi Rajju:- Sir, I beg to move: "That the Andhra Pradesh Motor Vehicles Taxation (amendment) Bill, 1996 be passed".

Mr. Deputy Speaker: -Motion moved. The quesion is: "That the Andhra Padesh Motor Vehicles Taxation(Amendment) Bill, 1996 be passed".

(Pause)

The motion was adopted and the bill was passed.

(శ్రీమతి కై. సీతాదేవి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

(2) 1996, ఆంధ్రప్రదేశ్ భవనాల (లీజ్, అద్దె మరియు తొలగింపు)నియంత్రణ (సవరణ) బిల్లు

Sri. P.Ashok Gajapathi Raju:- Madam,on behalf of the Hon'ble Chief Minister. I beg to move:

"That the Andhra Pradesh Building(Lease.Rent & Eviction) Control (Amendment) Bill, 1996 be taken into consideration".

Chair-Person: Motion moved. Sri P. Ashok Gajapathi Raju:

This bill is also a small and simple. There is a measure of protection giving to tenants who pay the rent of Rs. 1,000/- per month for a 10 years less than old building in the state. This bill seeks to extend this tenancy protection even to the newly created muncipal corporations like, rajamundry, Warangal, Guntur etc.

శ్రీ కె. సుబ్బరాజు :- అధ్యక్షా, ఈ రెంట్ కంట్రోల్ యాక్ట్‌కు సంబంధించి నంతవరకు ఈ బిల్లు పట్ల మాకు అభ్యంతరం ఏమీ లేదు కాని ఇదే సందర్భంలో కొన్ని గ్రామాలున్నాయి కాబట్టి వాటిని కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ సందర్భంలో ఒక

విషయాన్ని మాత్రం సభ దృష్టికి తీసుకు రావలసిన అవసరం ఉందని భావిస్తున్నాం. ఈ రెంట్ కంట్రోల్ యాక్టుకు సంబంధించినంతవరకు ఈనాడు అనేకమంది ఇల్లు లేనటువంటివారు అద్దె ఇవ్వలేనటువంటి విషయం మనకు తెలుసు ఈ ఇల్లు లేనటువంటి వారి పట్ల నుండి ఎప్పటికప్పుడు అద్దెలు పెంచడం జరగుతోంది. కాని పెంచేటటువంటి అద్దెలకు అనుగుణంగా కార్పొరేషన్‌లకుగాని, మున్సిపాలిటీలకు గాని చెల్లించినటువంటి సొమ్ము మాత్రం చెల్లించకుండఎగవేత చేయడం జరుగుతోంది. ఇటువంటి లొసుగులు సవరించడానికి దాని మీద చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ బిల్లును మేము బలపరుస్తున్నాం. అధ్యక్షా.

Sri P. Ashok Gajapathi Raju:- We will identify those loophcles and the Members's suggestions willbe kept in mind.

శ్రీ జక్కా వెంకయ్య :- ఈ రెంట్ కంట్రోల్ యాక్ట్ తెచ్చిన సవరణలను వ్యతిరేకించవలసిన అంశం ఏమి లేదు. కొత్త పురపాలక సంఘాలను కార్పొరేషన్‌లుగా ప్రకటించి వాటిని చేర్చడం. మిగతా పురపాలక సంఘాలకు వర్తింపుచేయడం అయినటువంటి ఈ చట్టంలో తెచ్చారు. దీనికి మాఅభ్యంతరం ఏమీ లేదు. ఆ రకంగా మేము బిల్లుని బలపరుస్తున్నామని ప్రకటిస్తున్నాను.,

శ్రీ పి. అశోకగపతి రాజు :- సార్, నాకు సరగా వినిపించలేక పోయింది.

చైర్ పర్సన్ :- బిల్లును బలపరుస్తున్నామని చెప్పారు.

శ్రీపి. అశోక గజపతి రాజు :- థాంక్యూ వెరీమచ్.

శ్రీ బద్దం బాలిరెడ్డి :- మేము రేపు మాట్లాడుతామంటే ఇపుడే మాట్లాడమంటారు. ఇపుడు సమయం లేదు. అవకాశం ఇవ్వరు. మీ ఇష్టం వచ్చినట్లు బిల్లులను పాస్ చేసుకుంటే ఎలా సర్. అధ్యక్షా, ఇపుడు కార్పొరేషన్ స్థాయిని అదే రకంగా ఇపుడు మునిస్సిపాలిటీ చుట్టు ప్రక్కల ఉన్నటువంటి గ్రామ లు ఏవైతే ఉన్నాయో వాటిని కలుపుతున్నారు. దానికి ఈ బిల్లును వర్తింపచేసేటట్లు 10 గ్రామాపంచాయతీలతో బాటు రాజమండ్రి పురపాలక స్థాయిని పురపాలక స్థాయికి పెంచడం జరిగింది.అంటే ఇపుడు కొన్ని గ్రామాలలో ఏరకంగా ఉన్నదంటే అధ్యక్షా, మున్సిపాలిటీ చేసినప్పటికి కూడా గతంలో గ్రామ పంచాయతీ ఉన్నపుడు అభివృద్ధి చెందింది. ఇపుడు మున్సిపాలిటీ చేస్తే అభివృద్ధి చెందడం లేదు అయితే మనకు పట్టణాలను మార్చాలనే ఉద్దేశం ఉంది. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయికి పెంచాలనేది మంచి పద్ధతే. కాని మున్సిపాలిటీలు ఏర్పాటు అయిన తర్వాత దానికి నిదులు లేక, దాని అడ్మినిస్ట్రేషన్ బాగోలేక, ప్రభుత్వం గ్రాంట్స్ లేక మరి ఘోరకంగా దిగజారిపోతుంది. గ్రామ పంచాయతీ అయినా వుంటే బాగుండేదని ఈవేళ ప్రజలు మొరపెట్టుకుంటున్నారు. అయితే కొన్ని గ్రామ పంచాయతీలు ఏరకంగా ఉన్నాయంటే వాటికి రెవెన్యూ బాగుంది. అక్కడ ఉన్నటువంటి టాక్స్‌కలెక్షన్‌బాగుంది. పట్టణ స్థాయికంటే బాగున్నది. కానిగ్రామ పంచాయతీ లను ఈరోజు వరకు టౌన్లలోకి తీసుకుపోవడం లేదు. ఉదాహరణకు ఆళ్ళగడ్డ గ్రామ పంచాయతీ ఉంది అధ్యక్షా, అక్కడ

రెవిన్యూ వస్తుంది. మున్సిపాలిటీగా ఏర్పాటుచేయలేకపోతున్నారు. గ్రామ పంచాయతీలు ప్రజల అభిమతం కొరకే ఉన్నాయి సర్. ప్రభుత్వం కొన్నిగ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా చేస్తున్నారు. ఇది మంచి పద్ధతే. అక్కడ ఉన్నటువంటి రెవెన్యూ ను బట్టి పరిస్థితులను బట్టి అక్కడ మున్సిపాలిటీ చేయాలనా, గ్రామ పంచాయతీ చేయాలనా అనే ఆలోచన ప్రభుత్వానికి రావాలి. మరి ఏది ఏమైనా మేము ఈ రెంట్ కంట్రోలు యాక్ట్‌కు వ్యతిరేకులం కాము. మరి ప్రభుత్వం ఏరకంగా పరిపాలనను నీతి,నిజాయితీగా నడుపుతుందనే అనుమానం మాకు కలుగుతున్నది. ఈ పాలనను, రెంట్‌కంట్రోల్ చట్టాన్ని పకడ్బందీగా నడపాలని మీద్వారా కోరుకుంటూ ఈ బిల్లును బలపరుస్తున్నామని మీకు తెలియ చేస్తున్నాను.

శ్రీ పి. అశోకగజపతి రాజు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది డిమాండ్స్. డిబేట్ గురించి వీటిని బలపర్చేందుకు అవన్నీడిమాండ్స్‌లో చర్చిద్దాం.

Chair-Person: The question is

"That the Andhra Pradesh Buildings (Lease, Rent & Eviction) Control (Amendment) Bill, 1996 be taken into consideration".

(Pause)

The motion was adopted and the bill was considered.

Clause 1

Sri P. Ashok Gajapathi Raju:- Sir I beg to move: "That in sub-clause (1) of Clause 1 for "1996" substitute "1997"

Chair Person: The question is : -

"That in sub-clause (1) of Clause 1 for "1996" substitute "1997"

(Pause)

The Motion was adopted and the amendment was carried.

Chair Person :- The question is :

"That clause 1, as amended, do stand part of the Bill

(Pause)

The motion was adopted and Clause 1 as amended was added to the Bill.

Clauses 2 & 3

Chair Person:- There are no amendments to Clauses 2&3.

The question is: "That Clauses 2&3 do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clauses 2&3 were added to the Bill.

Enacting Formula

Sri P.Ashoka Gajapathi Raju:- Madam, I beg to move " That in the Enacting Formula for "Forty -Seventh Year"

Chair Person :- Motion moved. The question is :

"That in the Enacting Formula for "Forty-sevent Year" substitute "Forty-eight Year".

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chair Person:- Motion moved. The question is

"That the Enacting Formula. as amended, do stand part of the Bill".

(Pause)

The motion was adopted and the Enacting Formula, as amended, was added to the Bill.

Long title

Chair Person:- There is no amendment to the Long Title.

The question is: "That the Long Title do stand part of the Bill".

(Pause)

The motion was adopted and the Long Title was added to the Bill.

Sri P. Ashok Gajapathi Raju:- Madam, I beg to move: "That the Andhra Pradesh Buildings (Lease, Rent & Eviction) Control (Amendment) Bill, 1996 be passed".

Chair Person :- Motion moved. The question is :

"That the Andhra Pradesh Buildings (Lease, Rent & Eviction) Control (Amendment) Bill, 1996 be passed".

(Pause)

The motion was adopted and the Bill was passed

(3) 1996, ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కమీషన్ (సవరణ)బిల్లు

Sri Y.Yella Reddy:- (Minister for Marketing) Sir, I beg to move

"That the Andhra Pradesh Commission for Backward classes (Amendment) Bill, 1996, be taken into consideration".

Chair Person:- Motion moved.

శ్రీ వై. ఎల్లారెడ్డి :- నేలియంట్ ఫీచర్స్ - చాలాకాలంనుంచి ప్రభుత్వోద్యోగాలో గాని, ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్ అడ్మిషన్స్‌లో గాని రిజర్వేషన్స్‌ను పాటించకపోవడమే కాకుండా అచకతవకలు జరుగుతున్నాయని మాకు వెనుకబడిన తరగతుల సంఘాలనుంచి చాలా రిప్రజెంబటేషన్స్ వచ్చాయి. వారు, ఏదైనా ఒక ప్రత్యేకమైన ఏజెన్సీగాని, ప్రత్యేకమైన అధికారిని గాని నియమించాలని డిమాండు చేస్తూ వచ్చారు. ప్రభుత్వం వారి యొక్క విన్నపాలనుపూర్తిగా పరిశీలించిన తరువాత ఒక సమర్థవంతమైన ఏజెన్సీ వుండాలని మొట్టమొదటిసారిగా ఈ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా ఈ 1993లో వెనుకబడిన చట్టం అవసరమని, ఆంధ్రప్రదేశ్ బాకువార్డ్ క్లాసెస్ కమీషన్ కింద పర్మనెంటుగా స్టాట్యుటరీ బాడీగా రిటైరు జడ్జి అధ్యక్షతన జరిగే టటువంటి సంస్థగా ఆ సంస్థకు ఏదైనా నిర్దుష్టమైన కంప్లయింటు వస్తే అభియోగాలు వస్తే వాటిని పరిశీలించడానికి ఆ కమీషన్ అధికారాలు ఇవ్వడం జరిగింది. ఆ అధికారాలను ఇవ్వాలని ప్రభుత్వం ప్రసాదించింది.కాబట్టి ఈబిల్లును కన్‌సిడరేషన్‌లోకి తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి. చిన మల్లయ్య :-మంత్రిగారు బిల్లును ప్రవేశ పెట్టారు.ఇంకాసంపూర్ణమైన అధికారాలు కల్పించాలని ఒక్క రిజర్వేషనులోనే కాకుండా బిసిలకు జరిగే అన్యాయాలపై పరిశోధన చేసి నిధులు కేటాయింపుచేసి, అమలు చేయడంలో తగిన చర్యలు తీసుకునేటటువంటి అధికారం ఆకమీషన్‌కు ఇవ్వాలని కోరుతూ కొన్ని ఎగ్జాంపుల్స్‌చెపుతాను ఇదివరకు బిసిలకు జరిగే న్యాయం ఆక్రమాలు ఏవి అయితే ఉన్నాయో అటువంటివి జరగకుండా కంట్రోలు చేయడానికి ప్రస్తుతం ఈ కమీషన్‌కు ఇచ్చే అధికారాలలో ఇమిడి ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాను. రిజర్వేషను గురించి ఒక మాట చెప్పదలచుకున్నాను. అధ్యక్షా, ఇది చాలా లోతుగా ఆలోచించవలసిన అవసరం ఉన్నది.దాదాపు మూడుకోట్ల జనాభాకు సంబంధించిన విషయం. వారికి జరుగుతున్న అన్యాయాలను దృష్టిలో పెట్టుకుని గత ప్రభుత్వం ఏమిచేసింది. ఏమి జరిగింది. అనే మీమాంస అనవసరం. బిసిలను నెగ్లెక్టు చేస్తున్నారు. బిసిలకు అన్నిటిలో అన్యాయాలు జరుగతున్నాయి.చెప్పాలంటే అవి కుప్పలు తెప్పలుగా ఉన్నాయి. ఉదాహరణకు నేను బి.సి కమిటిలో దాదాపు 17 సంవత్సరాలు

మెంబరుగా ఉండి అన్ని ప్రాంతాలను తిరిగాను. రిజర్వేషన్ పరిశీలనలో నాప్రయత్నం నేను చేశాను . రిపోర్టుకూడా ఇచ్చాము. జరగుతున్నది ఏమిటంటే. డెప్యుటేషన్ పేరుతో బిసీలకు రిజర్వేషన్ రాకుండా చేస్తున్నారు.అలాదే ప్రమోషన్ పేరుతో, వేరొకరికి ఇస్తున్నారు. ట్రాన్స్‌ఫర్ పేరుతో ప్రమోషన్ పేరుతో ఇవ్వకుండా చేస్తున్నారు. బిసీలకు రాకుండా చేసే సంఘటనలు ఉన్నాయి. రిపోర్టులోఏదో చూపిస్తున్నారు. చనిపోయినవారికి వారి కొడుకులకు ఉద్యోగాలు ఇచ్చి బిసీ పాయింటులో చూపి బిసిలకు లేకుండా చేస్తున్నారు. అంచె ఎంతో జాగ్రత్తగా తెలివిగా చేస్తున్నారు ఈ విషయాన్నికూడా రిపోర్టులో పొందుపరిచాము. వీటిపట్ల తీసుకున్నటువంటి చర్య ఏమిటని బాధ తపనతో దాన్ని మీ ద్వారా ప్రభుత్వం ముందు పెడుతున్నాను. ఇటువంటిది మళ్ళీ రాకుండా చూడాలి. కనీసం డేలీ వేజెస్ ఉద్యోగాలలో కూడా ఎగ్జాంపుల్ ఉస్మానియా యూనివర్శిటిలో దాదాపు 900 మందిని తీసుకున్నారు. బిసిలకు రావలసిన చోట 170 ఉద్యోగాలు రాకుండా కొట్టేశారు. అంటే. డేలీ వేజెస్‌లో కూడా బిసిలకు రిజర్వేషన్ కల్పించే పరిస్థితి లేకుండా గత ప్రభుత్వంలో జరిగిన తీరుతెన్నులు ఉన్నాయి. ఇటువంటివి మళ్ళీ ఏమైనా కనుచూపు మేరలో కనిపించకుండా ప్రచండేట్టుగా తగిన చర్య తీసుకునే అధికారం కల్పించి వుంటే తప్ప రిజర్వేషన్లు అమలు చేయలేము. లేకుంటే రిజర్వేషన్లు నామమాత్రంగా ఉండి పోతాయి., నిరుడు సంవత్సరం కూడా చూశాము. ఉద్యోగాల్లో విద్యార్థుల యొక్క సీట్లలో కూడా దాదాపు ఖమ్మం గుంటూరు ఈ ప్రాంతాలలో 15 మంది ఉన్నత కులాల వారు ప్రయోజనం పొందారు. తప్పుడు ధృవీకరణ పత్రాలుతెచ్చి ఉద్యోగాలు సీట్లు సంపాదించుకుని చేరుతున్న సంఘటనలు మీదృష్టికి వచ్చాయా? వీటన్నిటిని చూస్తే రిజర్వేషన్ నామమాత్రంగా ఉండి, మభ్య పెడుతున్నారు. దాదాపు మనకు స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు గడుస్తున్నాయి. రాజ్యాంగంలో 10 సంవత్సరాలు రిజర్వేషన్ పెట్టి బీదరికం లేకుండా చేయాలి అనుకున్నాము. రాజ్యాంగంలో పెంచుకుంటూ 50 సంవత్సరాలు అయింది. రిజర్వేషన్సును నామ మాత్రంగా చేపినటువంట్ దుస్సంఘటన ఈ రాజ్యాంగానికి తిలోదకాలు ఇచ్చేదిగా రాజ్యాంగాన్ని వమ్ము చేసేదిగా ఉంది. ఆచరణ యోగ్యంగా లేని పద్ధతి, కార్యక్రమాన్ని చూస్తుంటే గమనంలోకి తీసుకోవలసిన అవసరం ఉందని ఈ ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

8..10 రా. | శ్రీ డి. చినమల్లయ్య (కం) :- బిసిలలో దాదాపు 76 కులాలు చేరాలని ఉంది. బిసిలనుండి ఎస్.సి., ఎస్.టి.కి మారాలని ఉంది. బి.సిలలో ఏ.బి.,సి,డి లు మార్చవలసిన అవసరం ఉంది. ఈ విధంగా మార్పులు చేర్పులు జరపాలి. పుట్ట స్వామి నివేదికను తాత్కాలికంగా తీసుకున్నారు. ఆ కమీషన్ సంపూర్ణ నివేదిక ఇవ్వలేదు. ఇవ్వవలసినన అవసరం ఉంది. అనేక కులాలకు పరిశోధనలు చేయాలిసిన అవసరం ఉంది. కొన్నికులాలయితే ఆ ప్రాంతాల్లో కూడా ఉండవు. మా ప్రాంతంలో కొన్నికులాలు లేవు. అటువంటి కులాలనుగుర్తించి సవరించడానికి సమాయత్తం చేయవలసిన అవసరం ఉంది. కాబట్టి పుట్టుస్వామి కమీషన్ పొడిగించి అవకాశాన్ని కల్పించి అంతా సంపూర్ణం చేసి దీనినంతా సవరించవలసిన అవసరం ఉంది. బి.సిలకు కేటాయించిన నిధులు ఒకసారి

పరిశీలించాలి డిమాండ్ మీద మాట్లాడడానికి అవకాశం ఉన్నప్పటికి వారికి కేటాయించిన నిధుల జరుగుతున్న జాప్యం ఆంతా కూడా అన్యాయం అక్రమం, అధర్మం, అది ఇంతా అంతా అని చెప్పడానికి వీలు లేదు. ఎ.సిలకు గత కేంద్ర ప్రభుత్వం కేటాయించిన కేటాయింపుల తీరు వాటి ఆచరణ ఎలా ఉంటే చెబుతాను. మా కాంగ్రెస్ మిత్రులు బయటకు వెళ్ళిపోయారు. బిసిల మీద వారికి ఉన్న వాస్తవ దృక్పథం ఏమిటో అనేది ఒకసారి విజ్ఞప్తి చేయదలచుకున్నాను. 1983 లో గత కేంద్రప్రభుత్వం పనులు ప్రారంభిస్తామని డబ్బు ఇస్తామని చెప్పడం జరిగింది. 1983 నుండి 1988 వరకు వాయిదా పడ్డాయి. ఆ పనులు ప్రారంభించలేదు. 1985 లోపున: ప్రారంభించారు. తరువాత కూడా డబ్బులు విడుదల కాలేదు. 1995-96 లో 3 కోట్ల 27 లక్షలు ప్రకటించారు. అయితే ఒక్క నయాపైసా కూడా రాలేదు. ప్రకటించిన తరువాత డబ్బులు విడుదల కాలేదు. 1994- 95 లో 14 కోట్ల 93 లక్షలు ప్రకటించి 2 కోట్ల 24 లక్షలు విడుదల చేశారు. నిధులు ప్రకటించి కావలసిన కార్యక్రమాలుకు విడుదల చేస్తామని చెప్పి ఆ కార్యక్రమాలు తీసుకొన్న తర్వాత కూడా అమలుకి లేకుండా చేసిన పిరస్థితి గత కేంద్ర ప్రభుత్వ హయాంలో జరిగింది. 50 ,000 కుటుంబాలకు 81 కోట్లు ఎస్.డి.సి ఛైర్మన్ ప్రకటిస్తామని అన్నారు. ఒక నయాపైసా కూడా ఎస్.డి.సి. ప్రోగ్రామ్‌కి విడుదల కాలేదు. 3 కోట్లబిసి జనాభాను మోసం చెయ్యడానికి నమ్మించిన చర్య ఇది అవుతుందా కాదా ?దీని మీద ఆలోచించకపోతే కేటాయించిన నిధుల మీద ఆలోచన లేకపోతే కమీషన్ పరిధిలోకి తీసుకొని ఇంప్లిమెంట్ చేయడంలో దానికి సత్తా ఇవ్వకపోతే మనం చేసిన చట్టం నిరుపయోగమయ్యే అవకాశం ఉంది. గత ప్రభుత్వం రు. 100 కోట్లు వ్యవసాయ బావు లకోసం ఇస్తామన్నారు.అది విడుదల కాలేదు. బావులు మంజూరు కానివి ఉన్నాయి: బిసిలకు బావులు ఇచ్చినా ఇవ్వలేదు. ఇటువంటి విషయాల్లో ప్రకటనలకు పరిమితం కాకుండా ఇప్పుడున్న ప్రభుత్వమయినా ప్రాక్టికల్ అనుభవరీత్యా అమలు చేయడానికి లేకపోతే ఎందుకు చేయలేదని అడగడానికి కమీషనర్‌కి అధికారం కల్పించే పరిస్థితి కల్పిస్తే జాగ్రత్తగా అమలుచేయడానికి ఆస్కారం ఉంటుంది. అటువంటి నిధులను కేటాయించటంలో జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది. క్రిందటి సంవత్సరం మన వద్ద కేటాయించిన అంటే 41,568 బిసిలు 20జిల్లాలో రు. 81,36,045/-లకు సంబంధించి అప్లికేషన్స్ పెట్టుకుంటే ఇప్పటివరకూ వారికిచ్చిన పాపాన పోలేదు గత సంవత్సరంది, ఈనాటి వరకూ ఇవ్వలేదు. వాగ్దానాలు చేస్తున్నారు తప్ప లెక్కలు చూస్తే శూన్యం ఈ కేటాయింపులు మాటల వరకూ కాకుండా అమలు పరచాలని కోరుతున్నాను.రేపు డిమాండ్స్ లో మాట్లాడడానికి అవకాశం ఉన్నప్పటికీ దీనిని కూడాకమీషన్ పరిధిలోకి తీసుకువస్తే, ఇంప్లిమెంటేషన్‌లో లోపాలు లేకుండా జరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి ఇటువంటి సవరణలు తీసుకు రావడానికి కట్టుదిట్టమయినచర్యలు తీసుకోడానికి సాంఘిక భద్రత లేని ఈకులాలను సాంఘిక భద్రతలో ఇమడ్చేవైపుకు అవకాశాలు కల్పించి దీనిని బలోపేతం చేయాలని కోరుతూ ఆ విధంగా బలసరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(అంతరాయం)

శ్రీ జక్కా వెంకయ్య :- అధ్యక్షా బి.సి రిజర్వేషన్‌లలో అమలు చేయడానికి ఖాళీలను భర్తీ చేడయానికి సరయిన పద్ధతులు పాటించకుండా అనేక ఖాళీలను ఆపట్టి పెడుతున్నారు. అనేక మంది అనేక విధాలుగా దొంగ సర్టిఫికేట్లు పెట్టుకుని బిసీలకు కేటాయించిన ఉద్యోగాలలో చేరడం వల్ల అన్యాయం జరుగుతోంది. దీనికి సంబంధించి అనేక ఫిర్యాదులువచ్చాయి. దీనిని చట్ట రీత్యా నిరోధించడానికి బి.సి. కమీషన్‌కి కొన్ని అధికారాలు ఇచ్చామని అంటున్నారు. కానిపెట్టిన సవరణలో ఆ అధికారాలను సమగ్రంగా ఇచ్చినట్లు అర్థం కావడం లేదు. మంత్రిగారికి నేను చేసే విజ్ఞప్తి ఏమిటంటే ఆ ఖాళీలనుపర్తీ చేసే విషయంలో దొంగ సర్టిఫికేట్ల విషయంలో వారిని నిరోధించడానికి తగు చర్యలు అంటే ఈ బిల్లులో కమీషన్‌కి ఇచ్చే అధికారాలు నిర్దిష్టంగా చర్చించడంలేదు. నిర్దిష్టంగా సూచనలు చేయలేదు. అందువల్ల నిర్దిష్టతలేని కారణంగా ఈ బిల్లు అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చగలదని భావించడంలేదు చిన మల్లయ్యగారు కూడా అదేవిధంగా అన్నారు. మంత్రిగారికి ఇందుమూలంగా సూచనచేసేది ఏమిటంటే దీనిని పునరాలోచించి మరింత సమగ్రంగా తీసుకువస్తే బాగుంటుంది. దయచేసి ఈ నిర్దిష్ట సూచనతో ముందుకు వస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను. దీనికి సంబంధించి ఒక సవరణ కూడా ఇస్తున్నాము. ఆ సవరణ ఏమిటంటే ఎవరయినా దొంగ సర్టిఫికేట్ పెట్టి బిసీలకు చెందవలసిన ఉద్యోగాలను ఇతరులు ఆక్రమించినట్లయితే వారిపై నేరం రుజవయితే 6 నెలల జైలుశిక్ష కాని లేదారు. 5,000 /। పెనాల్టీ దానితోపాటు ఉద్యోగం నుండి తొలగించవలసినఅవసరం కూడా ఉంది. ఈ సూచనకు ఇంక్లూడ్ చేసి ఆ విదంగా చట్టాన్ని సమగ్రంగా చేయాలని కోరుతున్నాము. మా సూచనను దయచేసి మినిస్టర్‌గారూ ఆమోదిస్తారని ఆశిస్తూ ఇచ్చిన అవకాశానికి అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- అధ్యక్షా, ఈ బిల్లు ఉద్దేశ్యం మంచిదే కాని ఈ రిజర్వేషన్‌కి సంబంధించి అవకతవకలు జరగుతున్నాయి. దొంగ సర్టిఫికేట్ పెట్టి ఉద్యోగాలు సంపాదించడం ప్రమోషన్స్ పొందడం మొదలగునవి విద్యార్థిదశలోకాని ఉద్యోగ దశలో కాని ఎప్పడయినా కూడా వీటిని అరికట్టి సంబంధించిన వారికి శిక్షపడేలా చేసేందుకు ఒక ఏజన్సీఅవసరం ఉంది. గత సంత్సరంలో బి.సిల నుండి రిప్రజెంటేషన్స్ వచ్చాయి. వారికి న్యాయం చేకూర్చడానికి ఏజన్సీ అనేది లేదు. ప్రభుత్వం స్పష్టంగా చెబుతోంది. 1993 క్రింద ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కమిషన్ అధికారంఇవ్వాలని చెబుతున్నారు. ఈ బిల్లు విషయంలో నిర్దిష్టమయిన చర్యలు తీసుకోడానికి గాను మరొకసారి ప్రభుత్వాన్ని సదరు మంత్రిని కోరుతున్నాను. అయితే ఈ బిల్ యొక్క విసయంలో నిర్దిష్టమైన చర్యలు తీసుకోవడానికి మరొకసారి మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను - ఈ బిల్‌ను సెలక్టు కమిటీకి పంపిచడం భావ్యమని నేను భావిసున్నాను. ఎందుకంటే ఈ బిల్లు హరీబరీ పాస్ చేసుకవలసిన అవసరం లేదు. ఎందుచేతనంటే. ఇప్పుడున్న బి.సి. కులాల్లో ఇంకా ఎన్నో కులాల్ని చేర్చవలసి ఉంది. దానికి సంబంధించి పుట్టుస్వామి కమీషన్ ఇంకా రిపోర్టు ఇవ్వవ లసి ఉంది. వారి యొక్క నివేదిక పూర్తిగా అందలేదు. ఈ నివేదిక అందేలోపల చాల మందికి అన్యయం జరగవచ్చు, వారి యొక్కహక్కుల్ని కాలరాచిన వారమవుతాం. కాబట్టి

8.20 రా॥

దీనికిసమగ్రమైన ఆలోచనచేయవలసి ఉంది కాబట్టి. బిల్‌ను సెలక్టు కమిటీకి పంపించి సభ్యులచేత మరకసారి చర్చలు జరిపించి, పునరాలోచించడం భావ్యమని నేను భావిస్తున్నాను. బి.సి. రిజర్వేషన్ల అమలు తీరులో ఇవకతవకలు అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకోవడానికి అవకాశం కల్పించడానికి గానుమరొక సారి మీ ద్వారా కోరుతున్నాను. ఈ బిల్ సెలక్టు కమిటీకి పంపి పాస్‌చేసుకోవడం మంచిదని నేను భావిస్తున్నాను.

శ్రీ పి చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్) :- 1993లోప్రవేశ పెట్టబడిన చట్టానికి అమెండ్‌మెంట్ తీసుకొని వచ్చారు. 1993 లో ఉన్న ఎం.ఎల్.ఎ లు ఇప్పుడు ఇక్కడ ఎంత మంది ఉన్నారు ? మేము అయితే ఆనాడు లేము. కాబట్టి ఈ బిల్ తో ఆ పాత యాక్టను యాడ్ చేస్తే బాగుండేది . "దానిని స్ట్రెగంథన్" చేయడానికి అన్నారు. దినిని స్ట్రెగంథన్ చేయాడానికో ఇందులో పొందుపరచలేదు. కాబట్టి ప్రస్తుతం అమల్లో ఉన్నచట్టాలకు అమెండ్‌మంట్ తీసుకొని రావాలనప్పుడు ఆచట్టంకాపీని ఒక దానిని కూడ బిల్‌తోబాటు వెడితే సలహాలు చెప్పడాననికి పాజిబిలిటీ ఉంటుంది. లేకపోతే ఏ లైబ్రరీలోనో ఉంటుంది చదువుకోండి అంటే, చదువుకొంటాం కాని టైమ్‌ఏది ఉదయం బిల్ ఇచ్చారు. ఇప్పుడు పాస్ చేయమంటున్నారు.

ఇకపోతే, 1993 లో ఏర్పాటు చేసిన పుట్టు స్వామి కమీషన్ రిపోర్టు రాలేదు. ఇంకా ఎంక్వయిరీ చేస్తున్నారు. చిన్నమల్లయ్యగారు చెప్పినట్లు రాష్ట్రంలో సగం జనాభా ఉన్న ప్రజలకు సంబంధించి విషయం ఇది. మూడు, నాలుగు సంవత్సరాలై పోయింది. ఆయన రిపోర్టు ఎప్పుడు ఇస్తారో తెలియదు. ఆయన రిపోర్టు ఇచ్చినా బి.సి., జాబితాలో ఇంకా కొన్ని కులాల్ని చేర్చమని కోరతారు. కమీషన్ రిపోర్టు వల్ల కొత్తకులాల వారికి న్యాయం జరిగింది. అయితే ప్రస్తుతం ఉన్న కులాల వారికి అన్యాయం జరిగిందని మళ్ళి రిపోర్టు వస్తే, దాని మీద గవర్నమెంట్‌యాక్షన్ తీసుకొనేలోపల ఆ రిపోర్టు ఇన్ వ్యాలిడ్ అయిపోతుంది. ఫిర్యాదులు వస్తే కమీషన్ దాని మీద రిపోర్టు ఇవ్వవలసిన పని లేదు. ఆటోమ్యాటిక్‌గా ఆజిల్లాలోని కలెక్టర్లు ఆర్..డి.వోలు వాటి మీద ఎంక్వయిరీ చేసి రిపోర్టులు పంపిస్తారు. ఇది ఎలా ఉందంటే ఒక చిన్న సామెత చెపుతాను ఏమనుకోకండి. వెనకటి ఒక ఆడుక్కొనేవాడు ఒక ఇంటికి వెళ్ళి అడుక్కొంటే ఆ ఇంటి కోడలు ఏమి లేదు పొమ్మని చెప్పింది. ఆ తరువాత ఆ అడుక్కునేవాడు వెళ్ళి పోతూ ఉంటే, నీళ్ళకు వెళ్ళి వస్తున్న ఆ ఇంటి అత్తగారు అయ్యా మా కోడలు నీతో ఏమి చెప్పిందంటే, ఏమిలేదు పొమ్మంది అనిచెప్పాడు. దాంతో ఆ అత్త ఆమె ఎవరు చెప్పడానికి నేను ఉండగా పద మా ఇంటికి అంది. ఆ బిచ్చగాడు అనుకొన్నాడు ఏమైనా పెడుతుందేమో అనుకొన్నాడు. కాని ఆ అత్త నేను ఈ ఇంటి పెద్ద మనిషిని, నేను చెపుతున్నాను ఏమి లేదు... పో' అని అంది. కాబట్టి డింట్లో మనకు డైరక్టుగా కలెక్టరుగారే చెప్పగలుతారు. లోకల్ అథారిటీస్ చెప్పగల్గుతారు. అక్కడ న్యాయం జరుగుతుంది. మళ్ళీ దానికి కమీషన్ నుండి రిపోర్టు తెప్పించుకొనవసరం లేదు. ఏమి చర్య తీసుకుంటారో అమెండ్‌మెంట్‌లో చెప్పలేదు. జక్కా వెంకయ్యగారు చెప్పినట్లు పీనల్‌సెక్షన్ లేకపోతే రిపోర్టు వల్ల లాభం ఉండదు. కంపల్సరీగా పీనల్ సెక్షన్ పెట్టాలి.

తరువాత "అప్పాయిమెంట్", జరిగారు. అయితే జ్యుడిషియల్ లో జరిగే అప్పాయింట్‌మెంట్స్ గురించి కూడా విచారించే అధికారం ఈ కమీషనుకు ఉందా? హైకోర్టు జడ్జీల నియామకం కొరకు మనం ప్రెసిడెంట్‌కు, సుప్రీంకోరు చీఫ్ జస్టిస్‌కు రికమెండ్ చేస్తాం. అందులో ఎక్కడా రిజర్వేషన్ లేదు. ఇప్పుడు హైకోర్టులో దాదాపు 40 మంది జడ్జీలున్నారు. వారిలోఎంతమంది బి.సి.లు ఉన్నారు ఈ విషయంలో మనం ఏమైనా చేయగలమా? అదేవిధంగా లా ఆఫీసర్స్‌ను నామినేట్ చేస్తూ ఉంటాం. నామినేటెడ్ పోస్టుల్లో కూడా రిజర్వేషన్ అప్లయ్ చేయడానికి ఇందులో ఎక్కడా ప్రొవిజన్ లేదు. మీరు చెప్పిన అప్పాయింట్‌మెంట్స్ కేవలం గవర్నమెంట్ జాబ్స్ వరకు మాత్రమే అప్లయ్ అవుతాయి. కాబట్టి జ్యుడిషియల్ డిపార్టుమెంట్‌లోని పోస్టులకు కూడా వర్తిస్తుందని క్లియర్‌కట్‌గా పెడితే సరిపోతుంది. అదేవిధంగా భవిష్యత్‌లో ప్రమోషన్ల విషయంలో కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది. చాలా మంది చాల చోట్ల బాధ పడుతున్నారు. తమకు కాలసిన వారిని దగ్గర ప్రాంతాల్లో వేసుకొని ఇతరుల్ని శ్రీకాకుళం, ఆదిలాబాద్ వంటి దూర ప్రాంతాలకు బదిలీ చేస్తున్నారు. ఇది ఒక్క పోలీసు డిపార్టుమెంట్‌లోనే కాదు. ఆన్ని డిపార్టుమెంట్స్‌ల్లో ఉంది. ఈ ప్రాబ్లమ్స్ సాల్వ్ చేయడానికి ఇందులో స్కోప్ లేదు. కాబట్టి వీటన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి ఇంకా డిటేల్డ్ గా పర్‌ఫుట్ చేసి, అమెండ్‌మెంట్ తీసుకొని రావలసిన అవసరం ఉంది. దీనిని అర్జంటుగా పాస్ చేసుకోవలసిన అవసరం లేదు. బిల్‌ను సమర్థించమంటే. సమర్థిస్తాం. అదేమి పెద్ద క్వశ్చన్ కాదు. కాకపోతే ఎగ్జిక్యూటివ్ తో బాటు జ్యుడిషియల్ వంటి అన్ని డిపార్ట్‌మెంట్స్ కవర్ అయ్యేటట్లు కమీషన్‌కు అధికారం ఇచ్చి తద్వారా అప్పాయింట్‌మెంట్స్‌తో అవకతవకలు జరగకుండా ఉండేటట్లు చూడాలని మంత్రి గారిని కోరుతున్నాను,.

శ్రీ బద్దం బాల్ రెడ్డి :- ఆయన (శ్రీ పి.చంద్రశేఖర్) ఉద్దేశ్యం కూడా సెలక్టు కమిటీకి పంపించమనే.

శ్రీ పి. చంద్రశేఖర్ :- సెలక్టు కమిటీ అని నేను చెప్పలేదు.

శ్రీ వై. ఎల్లారెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చిన్న మల్లయ్యగారు, జక్కా వెంకయ్య, పి. చంద్రశేఖర్‌లు కొన్ని సలహాలివ్వడం జరిగింది. చిన్న మల్లయ్యగారు మాట్లాడుతూ, రిజర్వేన్ అమలులో లోపాలు ఉన్నాయి అని ఎత్తిచూపడం జరగింది. అవకతవకలు, ఇబ్బందులునందు వల్లే వాటిని పరిష్కరించడానికి కమీషన్‌కు ఈ అధికారం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కమీషన్ రిపోర్టు ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. నేను ఒకటే వారితో మనవి చేస్తున్నాను - జుడిషియల్ సంస్థల్ని మనం ఆదేశించలేం. అయితే వారు చెప్పిన విషయాల్ని పరిశీలన చేయగలమని మనవి చేస్తున్నాను.

జక్కా వెంకయ్యగారు మాట్లాడుతూ నిర్దిష్ట సమయంలోపల రిపోర్టు ఇవ్వాలని గాని, చర్యలు తీసుకోవడానికి గాని కమీషన్‌కు అధికారం ఇవ్వలేదన్నారు. అదేవిధంగా కొన్ని సవరణలు ఇచ్చినట్లు వారు చెప్పారు. కమీషన్ అన్ని విషయాల్ని క్షుణ్ణంగా పరిశీలించిన

తరువాతనే గవర్నమెంట్‌కు రిపోర్టు ఇస్తుంది. వాటి పై గవర్నమెంట్ చర్య తీసుకొంటుంది. ఈ సెషన్స్‌లోపలే ఎస్.సి., ఎస్.టి. మరియు బి.సీల రిజర్వేషన్‌కు సంబంధించి ఒక సమగ్రమైన బిల్‌ను ప్రభుత్వం ప్రవేశ పెట్టబోతున్నది. కాబట్టి, దయచేసి, ఆ సవరణలను విత్‌డ్రా చేసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను.

బద్దం బాల్‌రెడ్డి గారు మాట్లాడుతూ సెలక్టు కమిటీకి పంపించాలన్నారు. ఒక పవిత్రమైన మంచి, సదుద్దేశ్యంతో ఈ సవరణను ప్రవేశ పెట్టాం. కాబట్టి సెలక్టు కమిటీకి పంపించవలసిన అవసరం లేదని నేను మనవి చేస్తున్నాను.

చంద్రశేఖర్‌గారు మాట్లాడుతూ, ప్రత్యేకమైన ఏజెన్సీ అవసరం లేదన్నారు. కాని అనేక బి.సి. సంక్షేమ సంఘాలు ప్రభుత్వానికి రిప్రజెంట్ చేసుకొన్నాయి " ఏదైనా ప్రత్యేకమైన ఏజెన్సీ పెడితేనే న్యాయం జరుగుతుంది. లేకపోతే జరగదు" అని కోరడం జరిగింది. కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకుని ఈ కమీషన్‌కు అధికారం ఇస్తే రిజర్వేషన్ అమలులో అవకతవకలు జరగవు అనే ఉద్దేశ్యంతో ఇప్పుడు ఈ సవరణ తీసుకొని రావడం జరిగింది. కాబట్టి ఎట్టి సవరణలు లేకండా, ఈ బిల్‌ను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

మిగతా డిమాండ్స్ చర్చకు వచ్చినప్పుడు మాట్లాడుకోవచ్చు, కాబట్టి ప్రస్తుతం ఈ బిల్‌ను పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

8.30 రా. | శ్రీ జక్కా వెంకయ్య :- అధ్యక్షా, బి.సి. కమీషన్‌కు లోపాలను సరిదిద్దే దానికి పవర్స్ ఇస్తామని అన్నారు. ఏ పాయింట్ పరిశీలించి ఏ రకమైన చర్యలు తీసుకొంటారనేది చెప్పకుండా వేరే ఎస్. సి., ఎస్.టి., బి.సి. అప్పాయింట్‌మెంట్స్‌లో ఉన్న లోపాలను సరిదిద్ది సక్రమంగా అనులు పరిచే దానికి ఒక సమగ్రమైన చట్టం తీసుకు వాస్తమంటున్నారు. ఈ చట్టంలో ఆ కమిషన్‌కు అధికారం వర్తించదు. అందువలన ఆ కమీషన్‌కు నిర్ధిష్టమైన సూచనలు చేయనంతవరకు ఇన్‌ఎఫెక్టివ్ కమీషన్‌గానే ఉంటుంది. మేము చెప్పిన దానిని వారు ఆలోచించాలి. వేరే చట్టం తెచ్చి తద్వారా ఈ కమీషన్‌కు అధికారాలు దఖలు పరుస్తామనే మాట మాత్రం కాంట్రడిక్ట్ అవుతుంది. చాలా ఇబ్బందులకు దారి తీస్తుంది. కమీషన్ కు ఇచ్చే అధికారాలను నిర్దిష్ట పరుస్తూ ఇంకొక నాలుగురోజులో, వారం రోజులో టైమ్ పెట్టుకుని సవరించి తెచ్చుకోవచ్చు. ఇప్పటికిప్పుడే బిల్లు పాస్ కావాలంటే నిరుపయోగమైన బిల్లు అవుతుంది. అజాగ్రత్తగా పాస్ చేస్తే ఏమీ ఉపయోగం ఉండదు. అందుకని ఆలోచించడం మంచిదనేది మా సూచన.

ప్రభుత్వం పరంగా ఒక బిల్లు ఇదే సెషన్‌లో తీసుకురావడం జరుగుతుంది.ఆ ఉద్దేశ్యంతో ఇందులో మనం పొందు పరచలేదు. కనుక బి.సి. కమీషన్‌కు వచ్చిన కంప్లెయింట్స్‌ను మాత్రమే ఇమీడియట్‌గా విచారణ చేసి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు రాగానే గవర్న్‌మెంట్ నవరేట్‌గా ఒక బిల్లు ఈ సభలోనే ఈ సెషన్‌లోనే తెస్తాము. దీనిని అర్థం చేసుకోవాలని గౌరవ సభ్యులకు తెలియ చేస్తూ ఈ బిల్లు పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు :- అధ్యక్షా, ఈ బిల్లును మేము పూర్తిగా సమర్థిస్తున్నాము. ఈ సందర్భంగా రెండు క్లారిఫికేషన్స్ అడగదలచుకొన్నాను. ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నతమైన న్యాయస్థానం స్థాయి వరకు కూడా ఈ సర్టిఫికేట్ దుర్వినియోగం కాబడుతున్నాయనేది స్పష్టం. అలాగే అనేక ఉద్యోగ సంఘాలు కావచ్చు. లేక ఇతర సంఘాలు కావచ్చు. ఒక ఏజెన్సీని నియమించాలనే కోరికతో కమీషన్‌ను ఏర్పాటు చేయాలని కోరడం సరైనదే. అలాగే దీనిని పటిష్టవంతంగా నిర్దిష్టమైన రూపంలో తీసుకు రావలసిన అవసరం ఉంది. బి.సి.కి సంబంధించి రిజర్వేషన్ అటు చట్ట సభలో పార్లమెంట్‌లో కావచ్చు, శాసనసభలో కావచ్చు 33 శాతం చేయాలని తీర్మానం చేసినది భారత దేశంలో మన హౌస్ ఒక్కటే. అందువలన ఇవన్నీ ఖచ్చితంగా అమలు జరగడం కోసం నిర్దిష్టమైన పవర్స్ ఇవ్వాలి. ఇదే సందర్భంలో వాయి బ్రాహ్మణ సంఘాలు అలాగే రజక వృత్తి దారుల ఫెడరేషన్‌లు గతంలో వుండేవి. వాటివి రద్దు చేశారు. మరల వాళ్ళందరు కోరిన తరువాత మరల పునరుద్ధరించారు. ఈ రంకగా లేకుండా ఖచ్చితమైన పద్ధతిలో బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటు వడాలని విజ్ఞప్తి చేస్తూ దీనిని సమర్థిస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- అధ్యక్షా, ఇప్పటి వరకు అందరు సభ్యులు కోరేది కూడా అదే. ఈ బిల్లును మేము సమర్థిస్తున్నాము. బి.సి. రిజర్వేషన్‌లో అక్రమాలు అన్యాయాలు జరుగుతున్నా దానికి ఈ బిల్లు తెస్తున్న దానికి మేము సమర్థిస్తున్నాము. చట్టరీత్యా వాళ్ళకు హక్కులు కలగాలి. చట్టరీత్యా జుడిషియరీ పవర్స్ రావడం లేదు. వెనుకబడిన కులాల్లో ఇంకా కొన్ని కులాలు చేరాలని పుట్టుస్వామి కమీషన్ కూడా సమగ్రమైన నివేదిక ఇచ్చినా ప్రభుత్వానికి అందలేదు. మరి పుట్టుస్వామి కమీషన్ నివేదిక అందకముందే ఎందుకు తొందరపాటని అడుగుతున్నాను. అదే రకంగా అన్ని పార్టీల సభ్యుల యొక్క అభిప్రాయాలు తీసుకోండి. ఈ బి.సి రిజర్వేషన్‌లో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి. మనకు స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అవుతున్నది. ఇప్పటికీ అన్యాయాలు, అక్రమాలు జరుగుతున్నప్పటికి కూడా మనం ఏమీ చర్యలు తీసుకోలేక పోతున్నాము. నిస్సహాయత ప్రకటిస్తున్నాము. కఠిన చర్యలు తీసుకోలేక పోతున్నాము. కాబట్టి నేను మరల, మరల ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పుట్టు స్వామి కమీషన్ నివేదిక పూర్తిగా అందేవరకు ఈ బిల్లును ఆమోదించక పోవడం మంచిది. బి.సి. వాళ్ళ వెల్ఫేర్‌కు సహాయం చేయాలంటే దీనిని సెలక్ట్ కమిటీకి పంపడం భావ్యం అని మా పార్టీ తరపున కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. రాజి రెడ్డి :- అధ్యక్షా, ఈ బిల్లు అందరు ఆమోదిస్తారనే సంగతి అందరికీ

తెలుసు. కానీ ఈ బడ్జెట్ సమావేశంలో ఈ బిల్లు కు సంబంధించి నిబంధనల తోటి పూర్తి సంపూర్ణమైన బిల్లును ప్రవేశపెడతామంటున్నారు. ఈ కొద్ది కాలంలోనే చిన్న, చిన్న సవరణలు చేయడం వలన ప్రభుత్వం ఏమి ఆశించి చేస్తున్నదో నాకు అర్థం కావడం లేదు. దీనిని పైకి తీసుకరావడానికి ఒక అధికారం ఇవ్వాలనుకుంటే గతంలో అనేక కమీషన్లు వేశాము. బి.సి.లో ఉన్న అనేక సెక్షన్స్ తమకు ఉన్న సమస్యల విషయంలో ప్రభుత్వానికి రిప్రజెంటేషన్స్ ఇవ్వడం జరిగింది. దీని మీద బి.సి. కమీషన్‌ను వేయడం జరిగింది. ఇప్పటికే కొత్త రిపోర్టు వచ్చి ఉంటుంది . అదనంగా ఈ ఒక్క నెల కాలంలోనే దీనిని ఇవ్వడం వలన వారుఏమి ఆశించి పెట్టాలనుకుంటున్నారో అర్థం కావడం లేదు. ఈ నెలలోనే వెనుకబడిన తరగతుల కమీషన్‌కు సంబంధించిన ఈ సవరణ ఎందుకుచేయాలని అనుకొంటున్నారు? అంత త్వరాగా చేయవలసిన అవసరం ఏమి వచ్చింది ? ఒక నెలలో రిపోర్టు ఇస్తామని వాళ్ళు ఏమయినా ప్రభుత్వానికి హామీ ఇచ్చారా? వెనుకబడిన తరగతుల కమీషన్‌కు అధికారం ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నదని ఇందులో క్లియర్‌గా వ్రాసారు. ప్రభుత్వానికి ఈ కమిటీ రెకమెండ్ చేయడానికి,ఈ బిల్లు పెట్టే దానికి అసలు కొనసాగింపు ఆనేది ఉన్నదా?ఎండ్ అనేది ఉంటుందా ? అందుకనే దీనిని నిశితంగా పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ :- అధ్యక్షా, టెక్నికల్‌గా ఇంకో పాయింట్ ఉన్నది. ఈ సంస్థ క్రింద గల పదవుల సేవలో నియామకం రిజర్వేషన్ అని ఉన్నది. బి.సి. పోస్టులో వేరే వాళ్ళను అప్పాయింట్ చేస్తే ఆయనపైన చర్య తసుకోడానికి ఈ కమిటీకి అధికారం కల్పిస్తున్నారు. కానీ అప్పాయింట్ పొందిన వారిపైన ఏమి చర్య తీసుకొంటాము. Whoever gest the job is not going to be punished. What action is proposed for that? He can escape punishment under the Act. you must add that. ' whoever gets the job'. జుడీషియరీ చర్య తీసుకోడానికి బిల్లులో వారికి అధికారం వున్నదా ? మన కంట్రోల్‌లో అన్నీ లేవు. మన కంట్రోల్‌లో ఉన్న వాటి విషయం గురించి కమీషన్‌కు ఇవ్వవలసిన అవసరం లేదు.

శ్రీ వై. ఎల్లారెడ్డి :- అధ్యక్షా, గౌరవనీయులైన పెద్దలు బద్దం బాల్‌రెడ్డిగారు పుట్టుస్వామి కమీషన్ నివేదిక అందలేదు, మరల ఆ కమీషన్‌కు ఈ అధికారం ఇస్తున్నారు,. అని అంటున్నారు. కానీ ఆ కమీషన్‌లో కులాలను చేర్పించే నివేదిక వేరు. అప్ప చెప్పతున్న బాధ్యత వేరు. దానికి దీనికి సంబంధం లేదు కాబట్టి మరల సెలెక్ట్ కమిటీకి పంపించవలసిన అవసరం లేదని నేనుభావిస్తున్నాను. అదే విధంగా రాజిరెడ్డిగారు, చంద్రశేఖర్ గారు సలహా ఇచ్చారు. కాని రాజిరెడ్డిగారు చెప్పినట్లు నేమ తొందర పడడం లేదు. మేము పూర్తిగా సమగ్రంగా అన్నీఆలోచన చేసిన తరవాతనే ఈ నిర్ణయానికి వచ్చాము. దాదాపు 5 లేక 6 నెలల కిందటనే ఈ బిల్లు అసెంబ్లీలో ప్రవేశ పెట్టడం జరిగింది. అన్ని విధాల ఆలోచన చేసిన తరువాతనే ఈ సవరణ ప్రవేశ పెట్టాము కాబట్టి దయ చేసి సభ ఆమోదించాలని కోరుతున్నాను.

Chair-Person: - Now, the question is:

"That the Andhra Pradesh Commission for Backward Classes (Amendment) Bill, 1996 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

Clause 2

Chair Person:- For Clause 2 there is one non-official amendment given by Sri N. Raghava Reddy and others..

Sri P. Ashok Gajapathi Raju:- Madam, the Hon'ble Minister for Backward Classes Welfare has made a request to him to withdraw it.

Chair Person:-(Pointing attention to Sri jakka Venkaiah) Your clause is before the House.

శ్రీ జక్కా వెంకయ్య :- మేము స్పష్టమైన అభిప్రాయానికి బద్దులం. చట్టం చేస్తాము అన్నారు. కానీ మేము చెప్పేది ఏమిటంటే ఏ ఉద్దేశ్యంతో అయితే ప్రవేశ పెడుతున్నారో దానిని ప్రైంగ్రన్ చేయడానికి ప్రయత్నం చేయాలి. అందువలన మంత్రిగారు అంగీకరిస్తే మంచిదని మా విజ్ఞప్తి.

శ్రీ వై ఎల్లారెడ్డి :- ఈ సెషన్‌లోనే సమగ్రమైన బిల్లు తెస్తున్నాం కాబట్టి దయచేసి దీనిని విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

Sri Jakka Venkaiah:- Madam, I beg to move:

"That in the proposed sub-section (4) of Section 9 of Clause 2 add the folowing at the end: 'Proposing the action to be taken against those responsible for violation of the rule of reservation, which may include imprisonment upto a miximum period of 6 months and/are a maximum penalty of upto Rs. 5,000/-'."

Chair Person:- Amendment moved. now, thequestion is : "That in the proposed sub-section (4) of Section 9 of Clause 2 add the following at the end: 'Proposing the action to be taken against those responsible for violation of the rule of reservation, which may include imprisonment upto a maximum period of 6 months and /are a maximum penalty of upto Rs.5,000/-'."

(Pause)

The amendment was lost.

Chair Person:- Now, the question is: "That Clause 2 do stand part of the Bill."

(Pause)

The moion was adopted and Clause 2 was added to the Bill.

Clause 1

Sri Y. Yella Reddy :- Madam, I beg to move:

"That in sub-clause(1) of Clause 1 for '1996' substitute '1997'."

Chair Person:- Motion moved. The question is: "That in sub-clause (1) of Clause 1 for'1996' substitute '1997'."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Chair Person:- The question is: "That clause 1, as amended, do stand part of the bill."

(Pause)

The motion was adopted and clause 1, as amended, was added to the Bill.

Enacting Formula

Sri Y. Yella Reddy:- Madam, I beg to move:

"That in the Enacting Formula for 'Forty-Seventh year' substitute 'Forty-Eighth year'."

Chair Person:- Motion moved. The question is:

"That in the Enacting Formula for 'Forty-Seventh year' substitute Forty-Eighth year'."

(Pause)

The amendment was carried.

Chair Person:- The question is:

"That the Enacting Formula, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was carried and the Enacting Formula, as amended, was added to the Bill.

8.40 రా॥

Sri Y.Yella Reddy:- Madam, I beg to move:

"That the Andhra Pradesh Commission for Backward Classes (Amendment) Bill, 1996 be passed."

Chair Person:- Motion moved. The question is:

"That the Andhra Pradesh Commission for Backward Classes (Amendment) Bill, 1996 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

Chair Person:- The House is adjourned to meet again at 9.00 A.M. tomorrow.

(The House then adjouned at 8.41 P.M. to meet again at 9.00 A.M. Tuesday, the 25th February, 1997.)

7.	ప్రకటన:	427
	బోగస్ ఎన్.సి., ఎస్.టి., సర్టిఫికేట్స్ గురించి	
8.	అర్జీల సమర్పణ	428
9.	ప్రకటన:	431
	18-2-97నాడు జవాబు చెప్పబడిన ఎల్.ఎ.క్యూ.నెం.4082కి సంబంధించి ఇచ్చిన ఇతర వివరముల గూర్చి.	
10.	లఘు చర్చ:	431
	అల్ప సంఖ్యాక సమస్యలు మరియు వక్ఫ్ ఆస్థులపై	
11.	ప్రభుత్వ బిల్లులు :	502
	1. 1996, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను విధింపు (సవరణ) బిల్లు (ఆమోదించడమైనది.)	502
	2. 1996, ఆంధ్రప్రదేశ్ భవనాల (లీజ్, అద్దె మరియు తొలగింపు) నియంత్రణ (సవరణ) బిల్లు (ఆమోదించడమైనది.)	504
	3. 1996, ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కమిషన్ (సవరణ) బిల్లు (ఆమోదించడమైనది.)	508

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."